UNIVERSAL
LIBRARY
OU_204498
UNIVERSAL
LIBRARY

AUM

# Sree Jeeva Yatra.

**BY**

## Sreemathi

## Kanchanapalli Kanakamma

PUBLISHED BY

PANGANAMALA. TIRUMALA.
JAGANNADHA RAO.

PRINTED AT THE

SREEHARI PRINTING WORKS, MADRAS.

All Rights Reserved

Price Rs. 3-8-0] [Postage Ex.

శ్రీరస్తు

శ్రీభాష్యాయనమః.

# శ్రీజీవయాత్ర.

శ్రీమతి

## కాంచనపల్లి. కనకాంబా ప్రణీతము

---

పంగనామాల తిరుమల జగన్నాథ రావుచే ప్రకటితము.

---

చెన్నపురి.

శ్రీహరి ముద్రాక్షరశాలయందు ముద్రితము.

౧౯౨౭

సర్వస్వామ్యసంకలితము.

వెల. రూ. ౨-౮-౦.] [తపాలాకర్చులు ప్రత్యేకము.

# విజ్ఞాపనము

క॥ ఎక్కువమక్కువఁ బెంచిన
చక్కికిసచ్ఛాంతినొసఁగుకనకాంబరునిన్
మ్రొక్కి భజించెద నతఁడే
దిక్కగునిక్కముగమాకు స్థిరసంపదలీన్ ॥

క॥ అబ్బమ్మకుమాకందలి
కబ్బయుగున్ వేంకటేశుఁడతనిచరితనాన్
గబ్బంబచ్చొత్తించుట
కుబ్బఁడెయునఁదేనిపరమునొందెదు వేడ్కన్ ॥

క॥ ఘన తేజోమానంబుల
ధనసంపూర్ణతనురామదాసులఁబ్రోవన్
గనకముకనకమనిజముగఁ
గనకాంబసుతోడిపుట్టుఁగాంచినకతనన్ ॥

ఆ. వె॥ "చెట్టుక్రిందపక్షి జీవుండుపైనున్న
పక్షినాత్మఁజూడఁబైకినెగురఁ
దథ్యమాత్మయొకఁడు తానునీడయటంచుఁ
దెల్పుజీవయాత్రకల్పనగము.॥"

క॥ వినిపింపఁగబ్రహ్మాత్మనవ
మునసీకృతిబ్రాహ్మణముఖమునశ్రీపతికిన్
బనివడియచ్చొత్తించుటఁ
గనినన్ బొరపాటు దిద్దఁగలరుమహాత్ముల్ ॥

2/11, ఆలంగత్తపిళ్ళై వీధి,
త్రిరువల్లిక్కేణి, మద్రాసు.

పం॥ తిరుమలజగన్నాథ రావు,
☞ సంపాదకుఁడు.

శ్రీ రామ

శ్రీ జీవయాత్రయనుమహాప్రబంధమును జూచితిని. అందుఁగల "పదానాం సౌభ్రాత్రాదనిమిషనిషేవ్యం శ్రవణయోః" అను రీతినిఁబడసౌభ్రాత్రలాలిత్యములను గణయతిప్రాసలక్షణ పూర్తిని నమృతతుల్యార్థపౌష్కల్యమును "సారవద్విశ్వతోముఖమ్" అను రీతిననేకార్థప్రదత్వమును "అస్తోభమనవద్యంచ" యనురీతిని నిరర్థకపదరాహిత్యనిర్దుష్టతలను నపూర్వాతివిచిత్రకథాసందర్భమును జూడగ "నిస్సారసరస్వతీ" "ననువ్యాసప్రాచేతసపరిషదర్వాక్స్వచిదియం సుధాసిక్తాసూక్తి స్స్వయముదయమన్విచ్ఛతిజనే" యనురీతిని నాపద్మభవునిరాణియతివిలాసంబున తానైయీవిదుషీరత్నము శ్రీమతి కాంచనపల్లి కనకాంబముఖారవిందమునుండి యావిర్భవించినట్లు తోఁచుచున్న దేగాని లోకరీతిగ విద్యాభ్యాసమొనర్చుటచే నీ కవయిత్రి రచియించిన ప్రబంధముగాదనఁగాఁ గేవలమా సరస్వతీ ప్రసాద మేయీగ్రంథరచనాముఖ్యకారణమని నానమ్మకము.

విద్వాన్. సేనాపతినరసింహాచార్యః.

నిజాం దేశస్థ
కురుట్లగ్రామం
13-9-1925

వేదాంతద్వయవర్ధనీ సంస్కృతపాఠశాలా
శ్రీరామ స్థాపకః

— శ్రీమత్పరదేవతాయైనమః —

శతావధానులు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారిచే

రచియింపఁబడిన జీవన్మాత్రా ప్రశంసా

# పద్యరత్నములు

ఉ॥ భారతఖండమందుఁ బ్రభవంబును గాంచిన మాత్ర దేహికిం ।
గారవుఁ గబ్బమల్లిననుగాక మఱొక్కటిఁ గట్టినన్ బహి ।
స్సారము తోఁబనేమి యది శాంతినొ దాంతినొ యంతరార్థవి ।
స్తారము చేతఁ దెల్పుట మహత్త్వముగాఁ గనుపట్టునెల్లెడన్ ॥

సీ॥ భారతమెన్నాళ్లు పఠియించినను దాని
సారంబు తుదకు మోక్షంబుగాదె ।
భాగవతంబెంతగాఁ గమనించిన
దానిసారము పరతత్త్వముకద
రామాయణంబెంతగా మది నెంచినఁ
సారంబు ముక్తి ప్రశస్తియకద
ఎన్ని పురాణము లెంత శోధించినఁ
దేలు సారంబొక్క దేవుఁడుకద॥

గీ॥ అటవి సంద్రంబు ఋతురాజు లయ్యనంగుఁ
డల్ల చందురుఁ డలమలయానిలుండు
వర్ణ్యమనుకొను వారు కావ్యపరమార్థ
మెఱుఁగలేని పండితులంట యేధ్రువంబు ॥

తే. గీ॥ అర్థవాదముగాఁగ పదార్థమొకటి
యున్నదియొ లేనిదియొ పట్టియొక్క విషయ
మునకె కవులెల్ల శ్రమ చేసి మనకు పరము
ముఖ్యమని బోధ చేసిరి మునులు మొదలు ॥ 3

ఉ॥ ఇంత వచింపనేల కడు నేవమునంజనుజార తాపరి
శ్రాంతికి గోపకామినులనాఁ తములంగ గుజ్జిచేసి దానినిం
తింతనరాని ముక్తిపదమే కదసారముగాఁగఁ దేల్చెన [టీకి
శ్రాంతముప్యాసమౌని పెలుచం దమటిమొం దడుగణింపనే

తే. గీ॥ ఒకటి చెప్పుచు మఱియొకటి దెల్పు
టన్నమనవారికిది సహజానుభావ
మైనసాత్త్వికిందమియ్యర్థమందు
యిమిడియుండెను వేదములింత నిజము ॥ 4

మ॥ ఇది యిట్లుండఁగఁగొంత సందితమకుం దేఁ బ్రీతియాం దానికా
స్పదమై నట్టి గ్రంధసారమును సంపాదింపఁగా నెంచి తత్
త్పదవాచ్యంబు నెఁగ్గు ముల్ నడిపి తత్త్వజ్ఞత్వముం జాటి నా
మదికిం శాంతిఘటించి సద్విలసంభావింపసత్యల్పముల్ ॥ 6

క॥ ఆకృతుల కేమి మఱియా
యాప్రకృతులకు నేమి కర్తలెల్లఁబురుషులై
రే కాని స్త్రీజనులలో
నేకొంచెమొ కాని లేమి యేయెల్లెడలన్ ॥ 2

ఉ॥ కారణమేను సంగమన కాలమునందు నెకాక మున్న సం
సారిఖిలాత్మసంసరణ సాగరవిరాఁదు బయం జెగాని వి
ద్యారమణీమణీహృదయతత్త్వము బొంగుట యందు లేకమున్
గూరుపకైరి సేసపునుగోటకినొక్క తెయున్న నేనుగున్॥ ౮

ఉ॥ కోటికిగాదు నూటికను కొందము పోయిన దేమియట్లు వి
ద్యాటనమాచరించినను నందుఁగవిత్వముఁ జెప్పదగ్గనా
క్పాటవమున్న నారెవరు? పాండితిగల్గినఁ గల్గుఁగాక త
త్పాటవమబ్బ నేమియగుఁ దత్పదవిజ్ఞతసాధ్య మెట్లగున్॥ ౯

చ॥ వెనుకటికన్న నేఁటి ప్రకృతిన్ విను పేను తెచ్చు గాఁగనుం
డినయది నిక్క మేము సుఘటించిన సాంద్ర ధనంబు స్వర్ణమై
పనుపను విద్దెలన్ జనని పాడొనరించె నెకాని బాగు చే
సినయది లేదు నాముది కిసీయని సెంచెడువారి పోకడల్॥ ౧౦

తే. గీ॥ ఇట్టిమర్భిత్తు కాలమం దెపుడొ పూర్వ
ముపనిషత్తులవినఁబడును విదలతల
మానికంబులఁబోలెడి మగువయొక తె
పుట్టిమనభారతీయులపుణ్యవశముగ॥ ౧౧

చ॥ కలిమికి తానకంబయిన కాంచనపల్లికులంబునందు గాం
తలతలమానికంబయితె నర్చిసించిగ మకున్ సుపుత్రిక
కలితుఁడు సంగనార్యునకుగ దక్షిణామూర్తుసగాజనించె నా
నలకునునక్క జంబుమదినూలొక్క నఁజేయు వెలంది వేమిన్

తే. గీ॥ ఆపెనామంబుకనకమ్మయల్లజ్ఞాన
వతికిబాల్యమ్మునన దైవనశతసంస
రణపుమూలంబుభర్తస్వర్గతికిఁబోయె
భాగ్యవశముతప్పింపనెవ్వరివశంబు ॥ ౧౩

క॥ ఇలఁగలతరుణులకదిదు
ర్బలతాహేతువనియెల్లవారెఱిఁగినదే
తొలిబాముసగలవిజ్ఞా
నలవంబునకసహాయముకుమనముచెడదయ్యెన్ ॥ ౧౪

క॥ ఆపదలసిసంపదలని
ప్రాపించినయపుడుదుఃఖపడిసుఖపడితా
నీపాడుసంసృతినిఁబడి
యేపామరుఁడేఁబరమిాదంగలఁడే ॥ ౧౫

క॥ ఆపదసంపదసంపద
యాపదగాఁదలచుఁనట్టియనఘులువముం
డాపంబన్నదియెఱుఁగఁక
సోపానములన్ఘటింత్రుసుఖభూమికకున్ ॥ ౧౬

క॥ ప్రకృతమునునకనకాంబకు
వికలతకున్హేతువైసవిధురతవిద్యా
ధిక్కృతికిసాధనమయ్యెన్
ముకురమువలెనదియుజ్ఞానమూలముఁదెలిపెన్॥ ౧౭

క॥ కలిగిన నజ్ఞానప్రతతికి
బలమొసఁగెఁ గురులఁ గొలిచి వడసిన విద్యా
విలసనమది యేతుదకి
మ్ములనీ పాత్రమ్ముగాఁగఁ బొడమెఁ బుడమిన్॥ ౧౮

ఉ॥ పాత్రములెన్ని యోగలవపూర్వవిశేషములందునందువి
ద్వత్తములైనవారలకుఁ దద్దయు బోధ్యములౌచునుండునీ
విత్తముగల్గు పాత్రములు పృథ్వి నిమృగ్యములౌట దీనికిన్
విత్తములైనవారలు వివేకము మైనతి సేయుటొప్పగున్॥ ౧౯

ఆ. వె॥ పేరుజీవయాత్రధారణిసరళంబు
తప్పుగాన రాదు తత్వమెల్ల
యెడల వేద్యమిట్టి యెడద యే సాధ్వికిఁ
గలుగుఁబున్నె మొంతొ సలుపకున్న॥ ౨౦

ఉ॥ ఈయనుపాండితీగరిమ యీయమజ్ఞానవిశేష మీమహా
ధీయుతురాలి వర్తనవిధేయత యోగ్యతనీతియుక్తి యీయాం
గ్లేయకళాప్రవిష్టత మలీమస కార్యపరాఙ్ముఖత్వమున్
ధీయుతులీ ప్రకృతిన్ గనినఁ దెల్లముగాఁ బొడకట్టు సర్వమున్॥ ౨౧

ఉ॥ కావునవిస్తరింపక యికన్ విరమించెదఁ గబ్బమిద్దిస
ద్భావులకున్ ముదంబిడుచు భావికలార్థుల భాగ్యరాశియై
యీవిపులన్ యశమ్ముగని యెల్లెడలన్ జయమందుఁగాక యీ
కోవిదురాలిపుట్టువునకున్ ఫలమబ్బెడిఁగాతఁ బూర్ణమై॥

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి శతావధాని

9-[illegible]-1925

శ్రీరామ.

బ్రహ్మశ్రీ కవిరాజు శ్రీపాద. కృష్ణమూర్తి శాస్త్రిగారిచే రచి
యింపఁబడిన జీవయాత్రా ప్రశంసాపద్య రత్నములు

ఉ॥ కాంచనపల్లివంశమునఁ గాంచన మైత్రగురంగమూర్తికిన్
గాంచనగంధి రంగమకు గాదిలి కూఁతురు సద్గుణంబులన్
గాంచన మేయనంగఁ గనకమ్మ యనంగను బేరుగాంచి వి
ద్యాంచితమూర్తియైన పరమాత్మమతిన్ సతి సన్నుతించెదన్॥

మత్తకోకిల॥
వింటిఁ గంటిఁ గవిత్వముం గడు వేడ్కమీఱ రచించు వా
ల్గంటులన్ భువి వార లెవ్వరు గాని యీ కనకాంబకే
వెంట నేనియు సాటి రాని వివిధంబులఁ జెప్పఁగాఁ
నుంటి నాయమ జీవయాత్ర మహోన్నతిన్ గనియుండుటన్॥

క॥ గీతాశాస్త్రము వెనుకన్
సీతారామాంజనేయ చిరసంవాద
ఖ్యాతగ్రంథంబిపుడీ
భూతలమున జీవయాత్రఁ బోలుం బోగదన్॥

ఉ॥ పద్యములెల్ల హృద్యములు పండితపామర వేద్యముల్ పవి
త్రోద్యమబోధకంబులన నొప్పెడు నెప్పుడు నాత్మచింత యే
విద్యయటంచుఁ జెప్పు గుణవిశ్రుతురాలల కాంచనాంబ కా
వ్యాద్యముగా రచించిన మహోత్తర తత్త్వము జీవయాత్రలోన్॥

సీ॥ సంస్కృతాంధ్రంబుల సరణి యెల్ల నెఱింగి
విదుషీమణిత్వంబు వెలయఁగాంచి
పురాణవిద్యావిశేషోచితత్వంబది
సాకల్యముగ నేర్చి సౌరుగాంచి
చెన్నపురంబునఁ శ్రీకళాశాల నాం
ధ్రమున నుపాధ్యాయితను వహించి
సద్గామినరుగాఁగ నెన్నఁ కోఁబడుచుండి
తనదు వైదుష్యంబుఁ దనరఁజేసి॥

గీ॥ పెక్కుగ్రంథములను వ్రాసి పేర్మిఁగాంచి
సతతపరమార్థచింతయే సద్వ్రతంబు
గాఁగ నిస్సాగరిష్ఠమై కాంతిగాంచు
వినుతసద్గుణనికురుంబ కనకమాంబ ॥ ౫

చ॥ యమకము వచ్చునట్టి సమయంబున భాగవతంబు పోలికన్
గమకమురీతులన్ గనినకాలమునన్ మనువట్టులర్థచి
త్రముగలచోటులన్ వసువుదారిని భావగభీరతన్ హరి
క్రమము నజీవయాత్రకుతుకంబు ఘటించుఁ గవీంద్రకోటికిన్॥

మ॥ మొదలుంబట్టిన దాదితుట్టతుదకున్ బోకంత యేఁగొంకి పా
టొదవం జేయదు హాయిహాయియననై యొప్పించు నెప్పట్టునన్
బదసందర్భము బూలదండగరిమం బాళింగు బాళించెడిన్
జదువం బూనిన జీవయాత్రజగతిన్ సంతానము బోలెడిన్॥ ౬

చ॥ సహజము పాండితీగరిమ సాధుతరంబు పురార్జితార్థమున్
సుహితము సర్వముఖ్యమగు చొప్పన మొప్పనగూర సజ్జనో
ద్వహన మొనర్ప నేర్పు మెయి వ్రాసిన కావ్యము జీవయాత్ర తా
నిహపరసాధనంబగుచు నేర్పడు నెల్లజగంబులన్ బ్రభన్॥ ౧

తే. గీ॥ సాధుసమ్మతముగ నిట్లు సర్వమాన
వోపయోగముగాఁ దత్వ ముత్తమార్థ
బోధకంబుగఁ గనకాంబ పొందుపఱచె
నెల్లరకు దీన నానంద మొసగుఁ గాత ॥ ౨

శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి

10-5-25 రాజమహేంద్రవరము.

---

*

శ్రీరస్తు

శ్రీభాష్యాయనమః

# విషయసూచిక.

## ప్రథమోల్లాసము.

—: జీవాధికారము :—


| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| 1 | పీఠిక ... | ... 1 |
| 2 | కథాసంగ్రహము | 5 |
| 3 | స్వాత్మనివేదనశ్లోకసహిత శ్రీవేంకటేశ్వరస్వామి | 26 |
| 4 | జీవయాత్ర ... | ... 27 |
| 5 | కథాప్రారంభము .... | ... 33 |
| 6 | పినాకినీతీరంబున యోగిని యేకాంతంబున నీశ్వరు ధ్యానించుట .... | ... 33 |
| 7 | హంసయోగినితో రాజశేఖరచరిత్రంబు సెప్పుట | ... 38 |
| 8 | రాజశేఖరుఁడు వేంకటేశ్వరస్వామిని స్తుతించుట | ... 41 |
| 9 | రాజశేఖరుఁడు జయంతాశ్రమమునఁ బరమహంస నుదర్శించి స్తుతించుట ... | ... 47 |
| 10 | పరమహంస గురుధ్యానరూపముగ రాజశేఖరునకుఁ దత్త్వ ముపదేశించుట ... | ... 50 |
| 11 | పరమహంసబోధవిని రాజశేఖరుండు కృతజ్ఞతా పూర్వకంబుగ స్తుతించి నిజపురంబునకరుగుట | ... 60 |
| 12 | రాజశేఖరుఁడు మార్గమున హరిహరులస్మరించుట | ... 64 |
| 13 | రాజశేఖరుండు మంత్రికి గురుప్రభావంబు దెల్పుట | ... 65 |
| 14 | పారమార్థిక స్నేహప్రశంస ... | ... 66 |
| 15 | రాజశేఖరునకుఁ బుత్రుఁడుదయించుట | ... 69 |

విషయము. పుటసంఖ్య.

16 నిరంజనుండు శివుఁడనుపరనామంబును బొందుట ... 70

17 రాజశేఖరుఁడు నిజకుమారుని గురుకులంబునకుఁ బంపుచు నీతిగఱపుట ... ... 71

18 నారాయణభట్టు నిజకుమారుఁడగు నన్నంభట్టును రాజసుతునితోఁ బంపుట .... ... 77

19 సుశీలుఁడు శివునకు నన్నంభట్టునకు నీతిఁగఱపుట ... 78

20 శివుఁడన్నంభట్టును విద్యార్థము దేశాంతరమునకుఁ బోఁ బ్రేరేపించుట ... ... 82

21 రాజసుతుఁడు సుశీలునియొద్ద సెలవుపడసి నిజపురంబునకరుగుట .... ... 84

22 రాజశేఖరుండు జయంతంబునకు వెడలుట ... 85

23 రాజశేఖరుఁడు మార్గంబున గురుబోధము స్మరించుట ... 86

24 మంత్రి నిరంజనుని వివాహోన్ముఖునిం జేయుట ... 98

25 నిరంజనుండు వివాహము వలదని స్త్రీనిందచేయు నన్న మంత్రి వారించుట .... ... 101

* 26 నిరంజనుండు జయంతంబునకరుగుట ... 114

27 నిరంజనునకు రాజశేఖరోపదేశము ... 118

28 ధర్మాంబ నిరంజనునిఁ బెండ్లియాడుమని ప్రోత్సాహపఱచుట .... ... 191

## ద్వితీయోల్లాసము.

—: సేవాధికారము :—

29 నిరంజనుఁడు గురుస్తవముఁ జేయుట ... 196

30 నిరంజనుఁడు గురుబోధంబును స్మరించుట ... 199

31 నిరంజనునివివాహము ... .. 216

32 నిరంజనుఁ డేకాంతంబున భార్యతో స్త్రీప్రశంస చేయుట ... ... 217

విషయము, ... పుటసంఖ్య.


33 నిరంజనుని సన్నిధికి నన్నంభట్టువచ్చుట ... 220

34 నిరంజనుఁడన్నంభట్టును మందలించుట .... 225

35 అన్నంభట్టారకుని పశ్చాత్తాపము ... 245

36 నిరంజనుం డన్నంభట్టు ననుగ్రహించుట ... 251

37 నిరంజనుం డన్నంభట్టునకు మంత్రిపదం బొసంగుట ... 256

38 శారదజయంతోత్సవముఁ జేయుట .... ... 257

39 శారదజ్ఞానాంబకుఁ దత్త్వోపదేశముఁ జేయుట .... 261

40 నిరంజనుండు తీర్థయాత్రలకు వెడలుట

* కాంచీపురమున కామాక్షిని స్తుతించుట .... 274

41 శ్రీరంగయాత్ర .... ... 287

42 మధురయాత్ర ... ... 294

43 కాశీయాత్ర .... ... 301

44 నిరంజనాదు లయోధ్యదర్శించుట ... ... 314


## తృతీయోల్లాసము.

—: పూర్వాధికారము :—


45 వేంకటాచలయాత్ర ... ... 335

46 నిరంజనాదులు జయంతమునకుఁ బోవుట ... 346

47 నారదాగమనము ... .... 348

48 శారదపూర్వవృత్తాంతము ... ... 350

49 అన్నంభట్టుపశ్చాత్తాపము ... ... 358

50 శారదభట్టునకుఁ దత్త్వోపదేశంబు చేయుట ... 362

51 పరమబోధ ... ... 391

52 భట్టుశారదాంబను స్తుతించుట ... .... 394

53 పరమహంస నన్నంభట్టుస్తుతియించుట ... 402

54 శ్రీకాళహస్తియాత్ర ... ... 408

55 శాంతివచనము ... ... 417


శ్రీ రా మ.

# శుద్ధపత్రిక.

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు. |
|---|---|---|---|
| 2 | 14 | కందమ్మెత్త | కంపమ్మెక్క |
| 11 | 18 | తోఁడ | తోఁడ |
| 15 | 18 | చిత్రఫలపుష్ప | చిత్రపత్రఫలపుష్ప |
| 17 | 2 | ఆతండున | ఆతండును |
| 19 | 11 | యుండిరి | యుండెను |
| 19 | 13 | వారినెల్ల | వారినెల్లర |
| 20 | 16 | నాపుడునమ్మంభట్టి | నాపుడునమ్మంబట్టి |
| 23 | 2 | యానతీయ | యానతిచ్చెనన |
| 24 | 15 | భక్తుక | భక్తునక |
| 27 | 6 | గంగాదిస | గంగాలస |
| 28 | 2 | కర్ణికాంత | కర్ణికార |
| 29 | 3 | నూతము | నూఁతము |
| 33 | 21 | మేకాంత | మేకాంతం |
| 41 | 3 | లంశ్రీ | లక్శ్రీ |
| 42 | 1 | మురచే | మఱచే |
| 45 | 20 | బ్రాహాణోఁ | బ్రాహ్మణో |
| 47 | 1 | హంసన | హంసను |
| 48 | 13 | యొసంగెద | యొసంగద |
| 59 | 5 | ప్రాప్తా | ప్రవక్తా |
| 61 | 31 | భవపాగర | భవసాగర |
| 63 | 10 | నాఁడనునీకృపఁ బడసినాఁడ | తిగదయ్యనీకృపఁ బడసితయ్య |
| 69 | 3 | మది | మదిఁ |

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 70 | 6 | నంశసయు | నసంశయ |
| 72 | 5 | మూకన్న. | మూఁకన్న |
| 73 | 12 | గ్రథ | గ్రంథ |
| 74 | 2 | పండతుఁడు | పండితుఁడు |
| 79 | 14 | నొక్కి త్తె | నొకఁతె |
| 81 | 16 | సుసుకురు | కముకులు |
| 84 | 6 | సువిదిగ్యలు | ఘనవిద్యలు |
| 84 | 7 | గీ॥ | ఆ॥ వె॥ |
| 86 | 21 | నిలిచినాఁడు భక్తిఁ గొలిచినాఁడు | నిలుచువాఁడు భక్తిఁ గొలుచువాఁడు |
| 87 | 18 | తదితరముతో | తదితరవిషయ |
| 90 | 13 | ప్రాప్తికి | ప్రాప్తికి |
| 91 | 1 | పరాయణు | పరాయణు |
| 91 | 18 | దానిచర్చింప | దానిఁజర్చింప |
| 96 | 2 | భక్తింసంగ | భక్తింపంగ |
| 103 | 5 | జవ్వవి | జవ్వని |
| 104 | 17 | తే॥ | ఆ॥ వె॥ |
| 105 | 19 | శృంగారంబున | శృంగారంబున |
| 107 | 3 | పెద్దరిక | పెద్దఱిక |
| 108 | 9, 10 | ఆలించు, చాలించు | ఆలింపు, చాలింపు |
| 113 | 7 | సీ | చీ |
| 114 | 4 | స్వాత్త్ర | స్వగురు |
| 114 | 16, 17 | పంక్తులుమృగ్య | నిరంజనుఁడుజయంతమునకరుగుట |
| 118 | 2 | మోదా | మేమో |
| 118 | 12, 13 | పంక్తులుమృగ్య | నిరంజనునకు రాజశేఖ రోపదేశము |

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 126 | 3 | నందబిచ్చు | నందంబిచ్చు |
| 131 | 16 | దూరబోపు | దూఱఁబోవు |
| 151 | 1 | పాత్రను | పాత్రము |
| 151 | 11 | [illegible]ాంతు | వేదాంతు |
| 152 | 19 | వాత్మ | నాత్మ |
| 167 | 3 | పజ్తి | పంక్తి |
| 167 | 18 | గానట్లు | గాన్నట్లు |
| 170 | 14 | రొఱుఉంగ | రొఱుఉఁగున |
| 175 | 14 | చెపుఁజే | చెడఁజే |
| 179 | 2 | జీపుఁడా | జీవుఁడా |
| 180 | 12 | మహులుఁడ | మహాబలుండ |
| 181 | 3 | శీలలగ | లీలగ |
| 181 | 8 | గడుచుణే | గడచుణే |
| 184 | 15 | దొఁచమి | దోఁచమి |
| 185 | 13 | అత్మ | ఆత్మ |
| 186 | 4 | కల్గ | కల్ల |
| 189 | 2 | గ్రింవగ | గ్రింపఁగ |
| 182 | 17 | స్యస్వ | స్వస్వ |
| 189 | 18 | లోలుకుల | లోకుల |
| 191 | 6 | కత్యాయని | కాత్యాయనీ |
| 191 | 6 | కంజంబారల | కంజంబుల |
| 192 | 4 | ప్రాణ | ప్రాణద |
| 193 | 5 | వూర్ణ | పూర్ణ |
| 199 | 12, 13 | పంక్తులమధ్య | నిరంజనుఁడగుసుబోధమును స్మరించుట |
| 209 | 4 | మూర్తులు | మూర్తులను |

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 216 | 16 | రింప | రింపు |
| 217 | 13 | జెంద్రుఁడుఁ | జంద్రుఁడుఁ |
| 219 | 1 | నారస | సారస |
| 219 | 8 | సరసామృత | సరసన్మధు |
| 223 | 11 | సోక్తి | సూక్తి |
| 272 | 6 | నీచుఁజూప | నీచుసాచు |
| 320 | 18 | మార్జింపుటు | మార్జించుటసత్ |
| 232 | 13 | సోక్తి | సూక్తి |
| 233 | 10 | శృగా | శృంగా |
| 233 | 20 | దీనిఁ | దీనఁ |
| 236 | 18 | సత్స్వరము | సాంబార్స్వన |
| 237 | 8 | దెలుపవె | దెలుపవె |
| 239 | 10 | చదుః | చదువు |
| 241 | 22 | బోటుల | బోఁటుల |
| 244 | 16 | సైక్యంపుందు | సైక్యముందు |
| 248 | 18 | సిరసం | సిరసం |
| 250 | 14 | సంసారబ | సంసారంబ |
| 251 | 1 | మొని | మొఱ |
| 256 | 2 | నడపడి | నడల |
| 265 | 13 | శాంతిసెబెంచు | శాంతిఁబెంచు |
| 266 | 16 | బాపుచుందురు | బాపఁజూతురు |
| 267 | 3 | నూటి | నూటి |
| 267 | 20 | కృపచూ | కృపఁజూ |
| 269 | 18 | వ్సామి | స్వామి |
| 280 | 7 | బలికినాఁడ | బలుకువాఁడ |
| 281 | 6 | రసగలసాటు | రసఁగలసాటు |

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 284 | 19 | జనులకా నిర్భాగ్య | వులనెల్ల శ్రేష్ఠ |
| 290 | 2 | నవ్వడు | నెవ్వఁడు |
| 290 | 20 | సత్యమె | న్యాయమె |
| 292 | 8 | నళిన | నాళీక |
| 295 | 7 | లవుగాము | లఁగావుము |
| 302 | 19 | చాఁకెడు | దాఁకెడు |
| 305 | 8 | యేలుకో | యేలుకొా |
| 308 | 12 | ఁగెలుచు | గెలుచు |
| 319 | 14 | భ | భక్తి |
| 320 | 10 | నళ్లు | నయటులు |
| 350 | 17 | జేపద | శ్రీశ్రిత |
| 362 | 14 | మెంతము | మంత్రము |
| 364 | 11 | తనతోప | తనతోడ |
| 371 | 19 | చిత్రవు | చిత్తరువు |
| 379 | 17 | పెంచుచు | పెంపుచు |
| 383 | 11 | పేద | పేఁ |
| 383 | 20 | పగుకెవ | మగుఁగవ |
| 399 | 20 | ద్వద్వంబు | ద్వంద్వంబు |
| 407 | 12 | ముదమునా | ముదమునగా |
| 415 | 3 | సదమూల | పదపుల |
| 417 | 17, 18 | పంక్తులమెక్క | శాంతివచనము |
| 418 | 16 | హృదయాబ్జ | హృదయాబ్జ |

N. B. తద్దుష్టతప్పులుగను ఏమాత్రములైన సకారశకారములవలెను, పకారవకారములకును భేదము స్పష్టముగాఁ గనఁబడమిఁ జూచి వారు సందర్భానుసారముగ దిద్దుకొన ప్రార్థితులు.

# అనుబంధము.

| పుట. | పంక్తి. | తప్పు | ఒప్పు. |
|---|---|---|---|
| 2 | 19 | బగుటకుఁ | బగుటకు |
| 4 | 3 | పెంచఁగ | పెంపఁగ |
| 24 | 16 | గలుగజేయుగద | గలుగఁజేయుఁగద |
| 29 | 6 | హారినిపద్రా | హారినిఁబద్రా |
| ,, | 16 | యుగాతప్రీతి | యుఁగాతఁబ్రీ |
| ,, | 17 | మెదిఁ | మెది |
| 36 | 10 | ణంబుఁగా | ణంబుగా |
| 36 | 5 | విడుకొని | నందిడి |
| 41 | 17 | గాంచు | కాంచు |
| 45 | 4 | జుఁమి | ఁజుమి |
| 47 | 3 | కితర | కిఁదర |
| 49 | 4 | న్నుబట్టి | న్నుఁబట్టి |
| 53 | 5 | జ్ఞప్తికిత | జ్ఞప్తికిఁద |
| 56 | 1-2 | ఫలముగుతె | ఫలముగుఁదె |
| 57 | 14 | ఎల్లేపోనీ | ఎల్లేఁబోనీ |
| 72 | 11 | చేఁత | చేత |
| 74 | 14 | లరుగమి | లఱుగమి |
| 79 | 19 | కయగుందు | కయకుంగు |
| 86 | 11 | మునతనయుం | మునఁదనయుం |
| 89 | 10 | మా!రాతేశా | మారామేశా |
| 90 | 9 | చరాణా | చరణా |
| 91 | 12 | పొడమూపు | పొడచూపు |
| ,, | 20 | లినతద్భిన్న | తినఁబద్భిన్న |
| 108 | 6 | గొర | గొఱ |
| ,, | 12 | కర్మసలిపి | ధర్మమందు |

| | | | |
|---|---|---|---|
| 104 | 12 | మాతుడిగా | మాఁదుడిగా |
| 107 | 20 | భాసింప | భాసిల్ల |
| 112 | 15 | వడకె | వడఁకె |
| 116 | 4 | తత్త్వమసి | ఁదత్త్వమసి |
| 122 | 12 | టింపగా | టింపంగా |
| 132 | 15 | భ్రమసి | ్రమసి |
| 138 | 11 | జనలుం | జనమును |
| 145 | 9 | క॥ | గీ॥ |
| 146 | 5 | డనము | డనుము |
| 148 | 3 | బ్రహ్మతేజ | బ్రాహ్మణతేజ |
| 155 | 2 | జరగెడు | జరిగెడు |
| 156 | 15 | గమపద | గమపథ |
| 157 | 10 | గతము | గతమ్ము |
| 168 | 19 | చనిన | గనిన |
| 178 | 1 | విషయ ॥ తి | విషయమునుడి |
| ,, | 20 | చేఁత | చేత |
| 181 | 15 | గాలోచిత | కాలోచిత |
| 189 | 16 | గడిచి | గడచి |
| 196 | 15 | భక్తిఁబొఁగడెమక్రె | విభక్తిఁబొఁగడెఁగ్రె |
| 201 | 19 | గడిపె | కడపె |
| 210 | 19 | నుండ | ఁజేర |
| 217 | 14 | స్నేహపాత్రుఁడ | స్నేఁబాత్రుఁడ |
| 220 | 16 | దోఁచమి | దోపమి |
| 230 | 9 | క॥ | గీ॥ |
| 236 | 12 | నెట్లుఁదెలి | నెట్లుతెలి |
| 237 | 18, 19 | పుణ్యులు...తనకు | ఁబుణ్యులు ... దనకు |
| 239 | 16 | మహానీయా | మహనీయా |
| 250 | 7 | ప్రాజ్ఞత | ప్రాప్తియ |

| | | | |
|---|---|---|---|
| 254 | 11 | తోఁచ | తోఁప |
| 259 | 1 | శ్రీఘ్రు | శీఘ్రు |
| 264 | 11 | మూర్తైన | మూఁర్తైన |
| 265 | 8 | నినుము | గరిటె |
| ,, | 13 | శాంతిని బెంచు | శాంతిఁ బెంచు |
| 268 | 14 | బరమదీ | పరమతీ |
| 278 | 9 | నజనియుం | మునజనిం |
| 300 | 11 | గడిచిరి | గడచిరి |
| 302 | 14 | బూ॰ాకములు | బూటకముల |
| 314 | 13 | తాడక్కుల్ | తాఁడక్కుల్ |
| 322 | 1 | శుద్ధమైన | శుద్ధమయిన |
| 326 | 7 | కష్టముల్ | నష్టముల్ |
| ,, | 9 | పోకలఁ | పోకలుఁ |
| 333 | 4 | నిజ | పని |
| 338 | 12 | కల్బన | కల్పన |
| 343 | 13 | సద్గురురు | సద్గురు |
| 345 | 9-10 | మేమియుండోఁచకపూ- | మెద్దయేఁదోఁచినఁబూ |
| 355 | 5 | వెదకి | వెదకి |
| 366 | 16 | గురిగా | గుఱిగాఁ |
| 376 | 10 | రీతిత | రీతిఁద |
| 380 | 4 | విప్రవరా | విప్ర!హరిఁ |
| 383 | 3 | బనిరెు | బూనె |
| 388 | 8 | కుండునె | కుండును |
| 390 | 20 | హరినినెంచు | హరినెంచు |
| 403 | 13 | వాణిం | వాణీం |
| 413 | 3 | దోఁచమి | దోఁపమి |
| 414 | 1 | గొమరుఁడు | గుహుఁడోం |
| 424 | 5 | క్రింద | క్రింది |

శ్రీ రా మ.

కం॥ సాధులువినిచినశ్రీహరి
గాధలుబోధలునుగాంక్ష్యాకల్పనమునవా
రాధనమొనరిచివేంకట
నాధునిసంప్రీతుఁజేసి నడపెదయాత్రన్ ॥

శ్రీ రా మ.

శ్రీరామ.

శ్రీభాస్వ్యాయనమః. శ్రీవేంకటేశాయనమః.

శ్రీశారదాగురుభ్యోనమః. శ్రీమత్పరాభట్టారికాయైనమః॥

# పీఠిక.

గణపతికిని వాణికి
శ్రీగౌరీపతికి భక్తశేఖరగతికిన్
శ్రీగరుడవాహనునకున్
శ్రీగురుమూర్తికిని భక్తి జేజేజేజే ॥ ౧

శ్రీరఘుకులసోమంసీ
తారామం జీవ దశరథాత్మజ మాద్యమ్
నారాకారం సకలా
ధారం వాయూత్మజవరదం భజ సతతమ్ ॥ ౨

క॥ వరదుఁడు నాగాభరణుఁడు
పరమాప్తుఁడు యోగినుతుఁడు బ్రహ్మాంబచలా
కరుఁడును బిల్వప్రియుఁడగు
తిరుమలహరిహరుఁడుమమ్ముఁదీరముజేర్చున్ ॥ ౩

క॥ సంకల్పపంకజాతక
శంకుఁడు జీవుండు కర్మలాంఛనుఁ డంత
శ్శంకోత్పాదితదేహుఁడు
వేంకటపతిసర్వమనుచు విశ్వము మఱచున్॥ ౪

క॥ శేషాచలపతికిన్ స
ద్భాషలుగా భక్తికావ్యముల్ రచియింపన్
దోషంబుల నరయుట కవి
దోషాకరులకును జెల్లదు సకలభూషా ॥ ౫

క॥ కందము కందంబై యా
నందంబున నొసఁగు గుణనిధానముల సదా
విందగుఁ గవిజనముల చెవి
కిం దగుఁ బరిపూర్ణబోధకే గురుమూర్తీ ॥ ౬

క॥ కందమ్ముల సందమ్ముల
కందమ్మనట్టి చిట్టికావ్యమ్మున నా
కందమ్ముల కందమ్మగు
చందంబున నీదుమూర్తిఁ జూచెద నెందున్ ॥ ౭

క॥ గురుమిత్రరుచిని దెల్పఁగఁ
బరమార్థమరందమొసఁగ భక్తాళికి మో
క్షరమానిలయం బగుటకుఁ
నరవిందంబయ్యె సహృదయహృదయ మాధా ॥ ౮

క॥ గురుమిత్రచరణసేవా
చరణాతురశిష్యహృదయజలజము విచ్చన్
బరమార్థైకపరాయణ
వరభక్తాళి యమృతంబుఁ బడయుచు మెచ్చన్॥

ఉ॥ తిక్కనఫక్కియంద్రు కవిధీరుఁడునన్నయ పండితుండు తా
నొక్కివచించెనంద్రురమణుల్ గొని యాడఁగ బోతనందుర
మ్మక్కప్రపూర్ణభావమున వ్యక్తులభేదములున్న యూరకా
ఫక్కినిబల్కుచుంద్రు తలఁపన్ బుధకోటికి సద్రసంబులే
చక్కనిఁబొలుచున్నఁ గవిచంద్రులచంద్రిక యాట నేకమై
మక్కువగల్గఁ జేయునొగిమాన్యతఁగాంచునుదత్త్వసృష్టిచేన్॥

ఉ॥ దేహివసించుదేహమున దీనునిభంగిఁ గృశించుఁ గలో
నూహజనించు సద్గురునినుత్తముఁ గొల్వఁదదీయబోధచే
నీహనశించు యోగమున నెంతయుశాంతివహించుభక్తితో
శ్రీహరినెంచు మించు భవసింధువు వేగఁదరించురాముఁడై॥

ఉ॥ కాంచనపల్లివంశమునఁ గాంచిరి రంగఁడురంగమాంబయున్
గాంచనచేల నీకృపను గన్యలమువ్వుర వారిలోనన
భ్యంచితరీతిఁ బ్రీతిఁ గనకమ్మని పేరిడినారు నామదిన్
నించిరి నీదుతత్త్వమవనిన్ననుఁ బ్రోవగఁ నిన్నుఁజూపి చా
లించిరి జన్మముల్ మఱలలేవు భవాబ్ధినివారినీవ దాఁ
టించితి మేలుమేలు ప్రకటించెద నీచరితల్ బుధాళియా

లించి సుఖించి యెంచి యవలీలఁగ సాధులలీల నిన్ను బూ
జించి తరించి శాంతినిభజించుచుఁ జల్లగఁజూచినన్ను దీ
వించి ముదమ్ము పెంచఁగఁ బవిత్రతగాంచెద లోననిన్ను ధ్యా
నించెద నేర్పువైభవము నీకృపదాఁటి సదామదిన్ వినో
దించెద సద్గురూక్తులఁ ద్వదీయపదాబ్జ మధువ్రతంబనై॥

గీ॥ దుష్టకీర్తనకాంతారదూరగమన
పాంసులయగు వాక్కుఁ బవిత్రపఱుతు నిఁక
హరికథాలాపగంగ రంగమ్మతల్లి
హేమకల్పకవల్లి సాధ్వీమతల్లి॥ ౧౩

ఉ॥ రాముఁడుసద్గురుండు రఘురాముఁడుతండ్రిభవాబ్ధిదాఁటుచో
రాముఁడుకర్ణధారుఁడు విరామమునిచ్చును రాముఁడాత్మకున్
రాముఁడు సర్వకాముఁడు విరాజిలుసర్వముఁదానయైపరం
ధాముఁడు నిత్యరక్షునిజధర్మముఁబాయనిభక్తకోటికిన్॥ ౧౪

ఉ॥ కోరిభజించుసాధులకుఁ గోవిదులుజ్వలపూర్ణతత్త్వమున్
సారపువాక్కులందెలిపి శాశ్వతసౌఖ్యమునిచ్చిప్రోచుచున్
బారముఁజేరుసంతకు నపారకృపాకరదృష్టిచే సహ
స్రారమునందునిల్పఁగలరాప్తులసాటియెవండుధారుణిన్॥ ౧౫

క॥ బాల్యంబున నెట్టెటూహరి
కల్యాణ గుణములఁ బలుకఁ గలిగితి నవి సౌ
కల్యంబుగనేఁడిటకై
వల్యామృతపానకలనఁ బల్కెద భక్తిన్॥ ౧౬

క॥ అచ్చపుభక్తిని ధీరుం
డిచ్చరితముఁ జదువ ముక్తియే సిద్ధించున్
సచ్చరితుల నడవడి గని
యుచ్చైఃపద మందుచుందు రుత్తము లెందున్ ॥ ౧౭

క॥ అది గురుముఖాబ్జపదకో
ముది యీదృగ్భోధసారపూరితమోక్షా
స్పదమగుశ్రీహరికరుణా
ర్ద్రదృష్టిసంపూర్ణవృష్టి రహిఁదోడ్పడఁగన్ ॥ ౧౮

క॥ జీవుఁడు ముక్తిం గనియెడు
త్రోవల నన్నింటి భక్తితో వర్ణింపం
గా వ్రాసెదఁ గావ్యంబు సు
ధీవర మానసగమన మదియు యొసరించున్ ॥ ౧౯

కథాసంగ్రహము

క॥ అంబాతనయునిగజముఖు
లంబోదరువిఘ్ననాథులక్ష్మ్రగణనా
థుంబ్రహ్మపదవినిడిప్రో
వంబ్రార్థించెదనుభక్తవత్సలుసతతమున్ ॥ ౨౦

ఆ-వె॥ పరమహంసవేద్య పదహంసకోజ్జ్వల
హంసయాన రాజహంసయాన
నలినభవునికొమ్మ నారాయణుని కోడ
లమ్మ లోకములకు నాత్మ మాత ॥ ౨౧

శారదరాత్రి నిండుచందురుండు పండువెన్నెల గాయు చుండెను. సోమశిలాక్షేత్రంబునం గార్తికోత్సవదీపంబులు సహస్రంబులుగ వెలుంగుచుండెను. జనులు కోలాహలంబుగహర హరమహాదేవ యనుచు సోమేశ్వరుందర్శించుచుండిరి. ఆలయ మునంటి యిసుకతిన్నెలనడుమం దేటనీటితోం బినాకినీనది పాఱు చుండెను. అయ్యేటియొడ్డున దేవళమునకనతిదూరంబున వైదిక జనంబులు సంజవేళల ననుష్ఠానంబులుసేయు తాతితిన్నెపై నొక యోగిని దీర్ఘాలోచనతత్పరయై యుండెను. అట్లొకింతసే పొం టరిపాటుననుండి తనలో "నెన్ని చదివిన, నేమి నేర్చిన, నెంతయున్న నేమిప్రయోజనము? చిత్తశాంతియు నానందమ్ము లేనిజన్మమ్ము వమ్ముగదా! ఈ సంసారదుఃఖసాగరంబుం దరించుమార్గం బేమి? గురుమూర్తికరుణలేక సుఖమార్గంబలవడదని పెద్దలండ్రు. నాకట్టి మహానుభావుదర్శించుసుకృతం బెట్లుసిద్ధించు ఆపాదమస్త కంబుందపింపంజేయు నీసందేహదవానలం బేఘనుండు తన బోధామృతవర్షంబున శాంతింపంజేయునొకదా! అట్టివాం డెందుండు నో నాకేమియుం దోంచకున్నది. భగవంతుండె నాకొక్కదారిం జూపవలయు" ననుకొనుచుండెను.

అత్తఱి జ్ఞానాంబయను బాలిక యొకత్తుక పొల్లనవచ్చి యానారీమణికి నమస్కరించి "తల్లీ నీవెవ్వరవో నేనెఱుంగను. నీవు లక్ష్మివో! పార్వతివో! ఆపరస్వతివో!.. విన్నుంజూ వేః

నాటినుండియు నీకుంబరిచర్యనొనరించుచు నీచెంతనుండిన నాకు సకలార్థంబులు సిద్ధించునని తోఁచుచున్నది. సోమేశ్వరుండును నిన్న స్వప్నంబునఁగనఁబడి నాకటులనానతిచ్చెను. నేను ప్రత్యహంబు సోమేశ్వరునకుఁ దోమాలియలు రచియించి సమర్పించుచుందు. నన్ను జ్ఞానాంబ యందురు. దాసురాలిం జేసికొను" మని ప్రార్థించె. అదివిని యాకాంతారత్నంబు "అమ్మా! నిన్ను జూచిన నాకును బ్రియంబుగలుగుచున్నది. నేనే గురుదర్శనంబు గాంక్షించుచుఁ జిత్తశాంతి గుదరకయున్నదాన, నీకేమియొనరింపఁగలుగుదు" ననియెను. అంత జ్ఞానాంబయు "తల్లీ! నీతోఁడన నేనుందును. వలదనకుము. ఇతరచింత లేదు. నీకుఁగలుగు ఫలంబే నాకునుజాలును. చేకొను" మని యర్థించె. "ఇది దైవయోగంబుగ నున్నది. నిన్నుఁ బ్రియంబునఁ జూతు నేనింతియ యిప్పుడు చెప్పఁదగినమాట" యని యాకాంతారత్నంబు పల్కుచుండఁ బైనుండి వాయువశంబున వీడిపడిన మబ్బు తునకయో యననొప్పు నొక్క హంసరాజంబా యంచయానచరణతలంబునకు వ్రాలి మోమెత్తి మనుజభాషణంబుల "నన్యనీరంబొల్లక తొలికరి చినుకులకై యెదురుచూచుచాతకంబుం బలె గురుబోధామృతమునకై తపించు నోసాధ్వీమణీ! నీకుశుభంబగు. ఏలచింతించెదవు. నీకుఁబరమేశ్వరియనుగ్రహంబున మనోరథసిద్ధి శీఘ్రంబ యగు" ననియె. ఆయంచలరాయని పలుకులాలించి యక్కాంతామణి యచ్చెరువంది "హంసరూపంబున నాకు శుభసందేశము

దెలుపనున్న పుణ్యమూర్తీ! నీ యాగమనప్రకారంబు నీ మాటల తెఱంగును నాకు నబ్బురపాటు నానందంబు గలిగించు చున్నవి దయగలదేని నామదిలోని కొదదీఱ త్రోవ నీ వెఱుంగుదేని నాకుం దెల్పు" మని యడిగెను. ఆహంసరాజంబు నాసతీమణి సమ్మానింపఁ జెంతనున్న తిన్నెపైఁ గూర్చుండి యిట్లని చెప్పఁ దొడంగె.

"అమ్మా! నీ తత్వజిజ్ఞాసకు మిక్కిలి యానందించితి. నీ వంటిమహానుభావకు నాయెఱింగిన యుత్తమవిషయంబుం దెల్పు టయె పరమధర్మంబు జన్మపావనకరంబుం గావున నేనిప్పుడొక్క వృత్తాంతంబు నీప్రయోజనంబున కనుకూలమగుదానిం బ్రకటింతు. సమాహితవై యాకర్ణింపుము.

శ్రీచరణ శ్రీశరణసేవాచరణపరాయణ సకల సరస సుకవికేసరివిరాజితంబై భారతీక్రీడోద్యానంబునాఁ బరఁగుభరత ఖండంబున నాంధ్రదేశంబున శేషాద్రియను నొక్కమహీధరంబు గలదు. దానికాద్యంతంబులై యెఱమల నలమలలొప్పు. ఆ రెండుకొండలనడుమ సకల సంపదలచే విరాజిల్లు కళ్యాణపురంబను నపరనామంబుగల యానందపురమును రాజధానిగఁ జేసికొని రాజశేఖరుఁబోలు రాజశేఖరుఁడను రాజు పరిపాలించుచుండెను. ఆరాజశిఖామణికి సుదర్శనుఁడను మంత్రియు ధర్మాంబయను ధర్మపత్నియుఁ గలరు.

ఒకసమయమున రాజశేఖరుండు వేంకటాచలయాత్రఁ జేయ నిచ్చగించి ధర్మాంబా సుదర్శనులతో బయలుదేఱి స్వామిసన్నిధిం జేరెను. శ్రీనివాసులఁ ద్రికాలార్చనల సేవించుచున్న యారాజశేఖరుండు యాతాయాతజనంబులచే నచటికనతిదూరంబున జాబాలితీర్థంబున జయంతాశ్రమంబొండు కలదనియు నందుఁ బరమహంసయను మునీంద్రుండు వసించుననియుఁ దత్త్వము దెలుపుటలో నతఁడసమానుఁడనియు విని యామహర్షిం జూడనేగెను. ఈతఁడేగునప్పటి కాపరమహంసయుఁ గొందఱుభక్తులకుఁ దత్త్వంబు కరతలామలకంబుగ నుపన్యసించుట గాంచి, తన జన్మము సార్థకంబుగ నెంచి, భవంబు మించ నుత్సహించి, మంత్రియు భార్యయుఁ దన్ననుసరింప, మునికి సాష్టాంగప్రణామంబొనర్చి యోరంగ నిల్చి యంజలిఘటియించి "స్వామీ! నిరంతరవిషభవాబ్ధి మునింగి దరి గానక తపియించు నీదీనుని నీకటాక్షవీక్షణంబను తెప్పచే రక్షింపవే. ఇహసౌఖ్యములన్నియు, దుఃఖపరిణామంబులేయగుట నెందును సారంబరయనైతిని. అనిత్యమైన కాయముతో నిత్యానందమార్గము నన్వేషింపవలయుఁగదా! సంపదలరోసితిని. విషయములవిసిగితిని. తత్త్వమర్థించితిని. కావునఁ బరమపదంబొసఁగి నను బరిపాలింపవే మహాత్మా" యనిడగ్గుత్తికతో వేఁడికొనెను. మునియు నతనిమాటలయందలి సత్యమెఱింగి మహాత్ములమనంబులతికోమలంబులగుట నారాజుం గరుణించి చేరఁబిలిచి లలితవాక్కులచే ధర్మాంబకు సైతము భక్తిబోధపడునట్లు తత్త్వము

నెఱింగించెను. అంతట ముప్వురునాతనికినమస్కరించి యమ్మహా నుభావునుపదేశంబునఁ గృతార్థులుగాఁదలఁచి మంత్రంబర్థింప నతఁడనుగ్రహించె. ఐదుదినము లాయాశ్రమంబున నివసించి బోధాకరుఁడగు నప్పరమహంసయనుగ్రహంబున విగతమోహుం డై రాజునిజస్థానంబునకుఁబోఁదలఁచి,యాతనియనుజ్ఞవడసిపయన మయ్యెను. మార్గమధ్యమున మంత్రియుఁదాను నమ్మహాశీయుం డొనర్చినబోధలఁ బ్రశంసించుచు నీయాత్రచేఁ దమజన్మము సార్థ క్యముగాంచెనని యెంచుకొనుచుఁ బూర్వమువలె వ్యావహారిక మైనమిత్రత్వమేకాక యిఁకనమ్మహాశీయునిచేఁ గలిగినపారమా ర్థికమైనస్నేహము కూడఁబోషించుచు జగమున నిందాస్తుతుల గణింపక యుండవలయుననుకొనుచు నిజపురంబునకరిగిరి.

వేంకటాచల యాత్రనుండి వచ్చినసంవత్సరములోపల ధ ర్మాంబకొక్కసంతనముదయించెను. ఆబాలునకుఁ దండ్రినిరంజ నుఁడని నామకరణంబొనర్చెను. ఐదేండ్లప్రాయమున నొక్కనాఁ డు నిరంజనుండుమంత్రియొద్దకేగి తన్ను జనులునిరంజనుండని యేల పిలిచెదరు ? ఆనామంబునకర్థమేమని యడిగెను. మంత్రియు నబ్బాలునితో నిరంజనుండనఁగా శివుఁడనియుఁ బాపరహితుండ గుట నాపేరతనికిఁగలిగినదనియుఁ జెప్పెను. అట్లైననేనుశివుండనా యనిబాలుఁడడిగెను. మంత్రియుఁ "నాయనా శివుండు దేవుండగు. మనముజీవుల"మని ప్రత్యుత్తరమిచ్చెను. అంతనక్కుమారుండు తాను దేవుఁడు కాఁడుగావునఁ దన్నందఱు జీవుండనిపిలువవలెనని

చెప్పుచురాఁగ నందఱాబుడుతని గారాబమునన ట్లేజీవుఁడని పిలుచుచుండిరి.

విద్యాభ్యాసమునకుఁ దగినవయస్సు వచ్చిన కుమారుం గాంచి తండ్రి గురుముఖమున గురుకులమున విద్యనభ్యసించినఁగాని పరిపూర్ణుఁడుకాఁడని శుశ్రూషావిధుల బోధించి నిరంజనుని సుశీలుఁడను పండితునికడకనిపెను. ఆస్థానపౌరాణికుండగు నారాయణభట్టుతన తనయుఁడగు నన్నంభట్టును రాజనందనునకు సహాయార్థము పంపెను. నిరంజనుఁడట నచిరకాలముననే తండ్రి ప్రోత్సాహమున సకలవిద్యలను సంప్రదాయానుసారంబుగ నభ్యసించుచున్ననులోకసంగ్రహబుద్ధిగలవాఁడగుటచేలౌకికవిద్యలను మతాంతరము నన్వేషించుకోర్కె గలవాఁడుగ నుండెను. రాజకుమారుండగుటచే రాజాజ్ఞనుల్లంఘింపఁజాలక తనకుఁజెలికాఁడైనయన్నం భట్టు విద్యలం బ్రవీణుఁజేయనెంచి తనతోఁజదువుటమాన్పించి యితర గురువులయొద్దకుఁ బోయి విశేషంబులు నేర్చువఁ బ్రోత్సాహపఱచెను. అతఁడావిద్యల నెఱిఁగి వచ్చినఁ దానాతని సాయంబున లోకంబును సంస్కరింపఁ దలఁచి కొని యుండెను.

తనవిద్యాభ్యాసము పూర్తియైనతోడనే నిరంజనుండు గురుననుమతినిఁ బొంది నిజగృహంబునకరుగుదేఁగాఁ దండ్రియు సమ్మదంబంది తానిశ్చయించుకొనినటులఁ గుమారునిపై రాజ్య భారము మోపి తానుభార్యాసహితముగఁ బరమహంసాశ్రమము

నకుఁ బోసమకట్టి మంత్రినిఁ బిలిచి "నిరంజనుఁడు బాలుఁడు రాజ్యపరిపాలనభారమంతయునీది. నేను శాంతముగఁ బరమహంస సమీపంబునఁ గాలంబుంగడిపెద. నీవంటిమిత్రుఁడుండుట నేను నిశ్చింతగ మునిజనసన్నిధి నాత్మానుసంధానము గావింపనవకాశ ములభించెనని చెప్పి రాజ్యమును, నిరంజనుని సుదర్శనున కొప్పగించిభార్యాసహితుఁడై జాబాలితీర్థమున కేగెను.

ఇటసుదర్శనుఁడు రాజచక్రము ద్రిప్పుచుండ నిరంజనుఁడు పరోపకారమునందును విద్యాగోష్ఠియందును గాలముగడపుచు రాజ్యమేలుచుండెను. రాజకుమారుఁడుయుక్తవయస్కుఁడైనం దున వివాహముఁజేయుభారము తనపైనుండినందున మంత్రిసత్తముఁడు రాజకుమారుని మేనమఱఁదలగుబుద్ధిమతిని వివాహమా డుమని ప్రోత్సాహపఱచెను. రాజనందనుండందులకునవ్వి వివా హముతనకు ముక్తికంతరాయంబనియు, విషయసుఖంబులునరక హేతువులనియుఁ, బరోపకారమునజన్మముసార్థక్యముఁజెందునని యు భూతదయయే ప్రధానముగనుండవలసినగుణమనియు, సం ఘమిట్టి యధమస్థితి యందుండఁదాను వివాహమాడుట యుస మంజస మనియు, బ్రహ్మచర్యమునందే తనజీవితము గడపనిశ్చ యించుకొంటి ననియుఁ, జెప్పెను. మంత్రి యామాటలవిని తా నెంతబోధించినను బ్రయోజనముఁగానక బాలునికేమియులోక జ్ఞానము లేదనియు, నతనిమనస్సుత్రిప్ప గురువులెతగుదురనియు నిశ్చయించి యాతనిజాబాలితీర్థమునకుం గొంపోయెను.

రాజకుమారుఁడు తలిదండ్రులకు నమస్కరించి పిదపఁ బద్మాసనస్థుండై యున్న పరమహంసపాదంబుల కెరఁగి "మహాత్మా మాతలిదండ్రులందరింపఁజేసినమీకరుణ నాపైఁగొంతఁ బ్రసరింపఁజేయుఁడు. ఏమహాత్కార్యములఁ జేయుటచేజీవుండీభవవార్ధిఁ దరించు. గమ్యస్థానంబెయ్యది యెఱింగింపవే" యనుఁడు నప్పరమహంస "బాలకా! స్వాత్మధర్మమునిర్వహించుటలో జనకునింబోలు నీజనకుఁడే నీసందేహముల నన్నిటినిదీర్పఁగలండని" యానతిచ్చెను. రాజశేఖరుండు తన్నర్థించిన కొమరునకు గృహస్థవిధుల నుపదేశించి యింటనుండియే ముక్తినిసాధించుమార్గము బోధించెను. తల్లియుఁ దనమేనకోడలగుబుద్ధిమతి బుద్ధమతియనియు నతనికిఁదగినదనియు నామెనుబరిగ్రహింపుమనియుఁ జెప్పెను. నిరంజనుండాబోధలవిని తనకన్నులపొరలువిచ్చినట్లు స్వస్వరూపానుసంధానంబున సర్వసిద్ధులంబడసెను. ప్రపంచమునంతయు నూతనముగఁ గనుఁగొనెను. రాజకుమారుఁడు తత్త్వబలసంపన్నుండై యానందపురమునకు మరలివచ్చి సుదర్శనుఁడు సంతోషింపఁ దల్లిచెప్పినబుద్ధిమతిందనకుధర్మపత్నిగ గ్రహించెను.

నిరంజనుఁడు వివాహముచేసికొనినవార్త దేశాంతరమున నున్నయన్నంభట్టువిని రాజనందనునియొద్దకువచ్చి "ఏమోయీ మనము లోకసేవఁజేయ జీవితమువినియోగింప నెంచినమాటల వ్యర్థవుచ్చితివి. నిన్నుజూడ మునుపటివాఁడవుకావని తోఁచుచున్నది. నీవు పూర్తిగ మాఱిపోయితివి, మఱచితివి. మఱచితివి ఈ

నడుమ జాబాలితీర్థమునకుఁ బోయివచ్చితివఁట. అచటిపరమ హంస సామాన్యుఁడుకాఁడని విందు. నీవుతప్పక తత్త్వోపదేశము నాతనివలనఁబొందియుందువు కాఁబోలు. ఆతని దర్శించునంతటి పుణ్యము నాకులభింపదయ్యెఁగదా!" యనుచుండ నిరంజనుండు "ఔనౌను. ఆతఁడు శివపరావతారము. రాజశేఖరుండౌట మా తండ్రి యాతనిం జేరఁగలిగెఁగాని యితరులెట్టులోపుదురు. తదా త్మజుండనగుట నాకునమ్మహాత్మునిదర్శనములభించె"నని యూర కుండెను. అన్నంభట్టు రాజకుమారునితో "మిత్రమా! మనము యావజ్జీవము చెలికాండ్రుగనుండ నిశ్చయించుకొంటిమి గదా! నీవు తత్త్వసిద్ధిం గాంచియుండ నేనిట్టి యజ్ఞానదశయందుండిన మనకెట్టులు సఖ్యముపొసఁగు. నాకును జ్ఞాననేత్రంబుం బ్రసా దింపవే" యనుడు నిరంజనుండు తాను యాత్రార్థము మఱు నాఁడు భార్యాసహితుండై బయలుదేఱునట్లు చెప్పి యాతఁడు కూడఁ దనతోవచ్చినయెడలఁ ద్రోవలో నావకాశముగఁ దావిన్న బోధలనెల్ల విస్తరించెదనని చెప్పెను. అన్నంభట్టందుల కంగీ కరించెను.

మంత్రియగుసుదర్శనుండు వృద్ధుండగుటచేతను, మంత్రి త్వమునకుఁదగిన లక్షణంబులచే నన్నంభట్టొప్పుచుండుటచేతను, నిరంజనుఁడన్నంభట్టును మంత్రిగానియమించితానుదీర్ఘయాత్రలఁ జేసికొని తిరిగివచ్చువఱకు రాజ్యమును సుదర్శనునికొప్పగించి మిత్రునితోఁడను గళత్రముతోఁడను దీర్ఘయాత్రలకు నిర్గమించి

తీర్థంబుల సేవించుచు నాయాక్షేత్రంబులందలి మాహాత్మ్యంబుల నెన్నుచు ముక్తులసందర్శించి ప్రశంసించుచుఁ గాలంబుగడపుచున్నాఁడు.

జయంతాశ్రమంబునఁ బరమహంసయు, రాజశేఖరుండును సాధుబృందసేవితులై యున్నారు. నీవునా వెంటవచ్చితివేని నిటఁ గొనిపోయెద.

ఆపుణ్యాశ్రమంబున నమ్మహనీయులవలన నీకుసర్వసంశయంబులు వీడి స్వస్వరూపజ్ఞానంబు కలుగు నని హంస చెప్పిన ప్రత్యుత్తరకథా విధానంబున కాసాధ్వీలలామ యద్భుతానందంబులఁబొందుచు "ఆడఁబోయినతీర్థ మెదురయ్యె నన్నట్లు నామనోరథంబునకనుకూలంబగుస్థానంబును మహనీయుల నెఱింగించితివి. నాకొండుశంకయు నాలోచనయు లేదు. నన్నా జయంతాశ్రమంబునకుం గొనిపొమ్ము. పుణ్యంబుఁ గట్టుకొమ్ము," అనుచు లేచి యయ్యండజంబునడుగులజాడంబడి జ్ఞానాంబతన్ను వెంబడింప నమందగమనంబున దేవతాజనాతిశయంబునఁ దెల్లవాఱువఱకు జయంతాశ్రమప్రాంగణముం జేరెను.

ప్రశాంతంబగు నుపవనంబున మనోహర కాసారతటంబున విరాజిల్లువిశాలపర్ణశాలయు, నల్గడల బహువిచిత్రఫలపుష్ప విరాజితంబగు నారామంబుం గాంచిరి. ఆశ్రమంబున బ్రహ్మచారులు ప్రభాతంబున నుచ్చైస్స్వరంబున భగవత్కీర్తనంబుఁ.

శ్లో॥ శాంతాయ సాధువరదాయ పరాత్పరాయ
గోపాంగనాహృదయపంకజ భాస్కరాయ
యోగీంద్రవేద్యనటనాయ భవప్రియాయ
ధర్మాయ ధర్మనియమాయ నమోనమస్తే॥ ౧

శ్లో॥ నందాత్మజాయ నళినాయతలోచనాయ
దుర్యోధనాదినరవైరికృతాంతకాయ
రామానుజాయ పరితోషితదేశికాయ
ధర్మావలంబనధియా మహసేనమస్తే ॥ ౨

శ్లో॥ శ్రీవేంకటేశాంఘ్రియుగాశ్రితానా
మస్మాకమానందభుజాం గురూణామ్
సత్సేవకానాం భవతారకాణామ్
కిందీయతే దీనజనేన కామ్యమ్ ॥ 3

ఇట్లొనరించుచుండ దత్పరయై నిలువంబడియె. ప్రార్థనా పర్యవసానంబున నల్లడలఁగలయఁజూచి హంసంబుంగానక ముందుఁజేయునదియుంగానక దిగ్భ్రమఁజెంది యుదయించుచున్న మిత్రమూర్తిం ధ్యానించుచుండె.

అంతలో లోపలసమాధిఁజాలించి కన్నులు తెఱచి పరమహంసయొక్క బ్రహ్మచారినిఁబిలిచియంగణమునన్న యంగనామణిం దోడ్కొనిరమ్మని నియమించెను. ఆవడుగువచ్చి నమస్కరించి యాసతీమణిని లోనికిఁ దోడ్కొని పోయెను. జ్ఞానాంబ

వెంబడింప నామె యటకరిగి వినయామృతంబులు సందడింప నా పరమహంసకు నమస్కరించెను. ఆతండును దల్లీ! శారద! కృతార్థురాలవయితివని యాశీర్వదించెను. అంతలోఁ దనధ్యానంబు నుండివిరమించి రాజశేఖరుండును బరమహంసకు వందనంబాచరింపవచ్చెను. పరమహంస యాతనిం జూచి "రాజశేఖరా! నిన్నటి దినము సాయంసంధ్యోపాసనాంతంబున మనము ప్రస్తావవశంబున ననుకొనిన దీపుణ్యశీలయ సుమా!" యనెను. శారద లేచి రాజశేఖరునకు నమస్కరించెను.

అంత సూర్యోదయంబగుటయు, నమ్మహనీయుఁడు శారదకు మంగళస్నానాదికంబు గావింపం, దగువారలనియమించి మంచిముహూర్తంబున నుపదేశవిధిస్వస్వరూపనిరూపణ సమర్థంబగు విజ్ఞానంబు గటాక్షించి యాశీర్వదించె. సకలవిద్యాస్వరూపిణియు, వాగ్వధూచూడామణియు ననందగు నాశారదగురుకటాక్షమాత్రంబున స్వస్వరూపంబుం దెలిసికొని సర్వసంశయంబులడంగ నిర్విచారంబుగ నయ్యాశ్రమంబున జ్ఞానాంబ శుశ్రూష సేయుచుండఁ దపంబొనరించుచు సుఖంబుండె. జ్ఞానాంబయు సమయోచితముగ శారదాబోధామృతంబున సంశయదవానలం బార్చికొనుచుండె.

ఇట్లుండఁ గొండొక దినంబునఁ బ్రభాతసమయంబున జపావసానంబునఁ బ్రతిహారియొక్కరుఁడు వచ్చి రాజశేఖరునితో

"మహాప్రభూ! రాజకుమారుండు సపరివారుండై తీర్థయాత్రలం బూర్తిగావించుకొని తెల్లవాఱునటకుఁ దుంబురుకోనవిడిచి తత్తీర్థంబునఁ గృతస్నానుండై పరివారంబునక్కడనయుంచి తానును బట్టమహిషియు, నన్నంభట్టారకుఁడును దమదర్శనార్థము వచ్చుచున్నార"ని విన్నవించెను.

పరమహంసరాజశేఖరు లానందించిరి. రాజనందనుండును బుద్ధిమతియు, నన్నంభట్టును గతిపయవైశ్వాసిక పరిజనమాత్ర పరివృతులై పెద్దలకునమస్కరించి యాశీర్వాదంబుఁబడసి లోనికింబోయి ధర్మాంబకు వందనంబాచరించి వచ్చి యాదటను బరమహంసంగొలిచి కూర్చుండిరి.

ధర్మాంబ బుద్ధిమతినిలాలించి, యన్నంభట్టును గుశలం బరసి, నిరంజనుని దీర్థయాత్రవిషయంబులడిగెను. నిరంజనుండు, తానుబట్టాభిషిక్తుండైన కొలఁదిదినములకే యన్నంభట్టు తన యొద్దకువచ్చుట మొదలగు విషయంబులెఱిగించి యాయాదివ్యస్థలంబుల విశేషంబుల వర్ణించి యన్నంభట్టునకుఁ దానొనరించిన బోధలను గుఱించియుఁజెప్పెను.

అంతలో శారదయనుష్ఠానంబునుండివిరమించి మంత్రరాజంబులం బరమయోగానుభూతిం దేజరిల్లు తనదివ్యరూపంబుతో జ్ఞానాంబాసేవితయై యుయ్యెడకువచ్చి పూజ్యులకు నమస్క

రించి వారలసన్నిధిం గూర్చుచుండెను. నిరంజనుం డమ్మహానుభావకు వందనం బాచరించెను. ఆతని వెంటబుద్ధిమతియు, నన్నంభట్టును శారదకువందనంబులాచరించి దీవెనలువడసిరి. రాజశేఖరుం డమ్మహానుభావురాలి విజ్ఞానవిశేషంబును, యోగానుభూతియుఁ బ్రస్తుతించెను.

శారదాపరావతారంబుం బోలె వెలుంగు నీనారీమణి యెవ్వరీ మహనీయురాలివృత్తాంతం బేమి యని యన్నంభట్టు తనలో యోజించుచుండెను. అంతలో బ్రహ్మనందనుండుగ వీణాగానంబు సేయుచు నారదుండక్కడకు వచ్చెను. గోష్ఠి యెల్ల లేచి నమస్కరించి నారదుం బూజించి యర్ఘ్యాసనంబుసంగూర్చుండఁ బెట్టి పరివేష్టించియుండిరి. నారదుండు పరమహంస రాజశేఖరులం బ్రశంసించి, ధర్మాంబం గటాక్షించి మ్రొక్కిన వారి నెల్ల దీవించి శారదాంబను సబహుమానంబుగఁ జూచుచు నిట్లనియె. "ఈగోష్ఠి నాకు నేత్రపర్వంబుఁగా నున్నది తాత యనుగ్రహంబునఁ గదా మిమ్ముం గాంచుట. ఎట్లన నేటియుదయంబు బ్రహ్మలోకంబునఁ బితామహునిం గాంచి లోకంబునఁ గలివ్యాపకంబున వాటిల్లిన యధర్మంబునకు వగచి యక్కడక్కడ ముక్తికాంక్షతోఁ దత్త్వాన్వేషణ పరులైనవారలకు శరణం బేమియని యడిగితిని, నన్నుం గరుణించి విరించియిట్లనియెను. "వత్సా! అజ్ఞానావృతంబైన యీకలియుగంబున జిజ్ఞా

సువులకు విజ్ఞానంబొసంగుటకు జయంతాశ్రమంబు గల్పింపఁబడియె. అయ్యాశ్రమంబున నాదిశేషుండే పరమహంసగా నవతరించె. కలియుగంబున నారాయణుండె వేంకటేశుండై శేషాచలంబున జాబాలితీర్థంబుననున్న యీ జయంతాశ్రమంబుం గటాక్షించుచుండు. ఆపరమహంసశిష్యుండగు రాజశేఖరుండు రాజశేఖరుండె. పరమేశ్వరుండు రూపరహితుండయ్యు బహురూపధారిగాఁ గ్రీడించుట సహజంబుగదా!" నిరంజనుండు నారదుని మాటలాలించి "ఋషిపుంగవా! అస్మద్గురుపరంపరా ప్రభావంబుదాము వర్ణింపవినుటచే ధన్యుండనైతి" నని నమస్కరించెను, అన్నంభట్టు నిరంజనునివైపు చూచెను నారదుండదిగాంచి "నీ సంశయంబు నేఁదీర్చెద. ఈశారదచరిత్ర వినఁగుతూహలపడుచున్నాఁడవు. ఈమె దివ్యచరితంబంతియు సర్వజ్ఞమూర్తులైన పరమహంస రాజశేఖరాదులెఱుంగుదురు. నీసంప్రశ్నంబునకు సమాధానంబగునట్లుగ నేఁడేనలినభవునిచే విన్నవాఁడనగుట నీశారదదివ్యచరితంబుఁగీర్తించి సంతుష్టాంతరంగుండనగుదును" నాపుడన్నంభట్టు మహాప్రసాదం బనియెను.

నారదుండంత "నీశారద పూర్వభవంబున సకలవిద్యాస్వరూపిణియగు సరస్వతీదేవి సీమంతంబున జీవమణియై ప్రకాశించుచుండు. చతుర్ముఖుండొక్కనాఁడు తనకొలువుఁజాలించి శైలార్థంబద్దేవింజూడఁబోయి సర్వాలంకారభూషితయగునా జగ

న్నాత సీమంతమున నున్న జీవమణిం బ్రతిబింబించు తనరూపంబుం గాంచి భ్రమంజెంది "ఏమేమి! వేఱొక్క బ్రహ్మను శిరసావహించితివే" యని యలుకంబూనెను. వాణియు నందులకు నవ్వి "నాథా! నాసీమంతమణిం బ్రతిబింబితంబగు దేవరరూపంబది కాని వేఱుకాదు" అని సమాధానముం జెప్పెను. బ్రహ్మయుం దన భ్రాంతికి విస్మయంబొంది "నాకు భ్రాంతియు నీకు దోషాకరత్వంబుం గలిగింపంజాలు ప్రకాశముంగల యీసీమంతమణికించుక జడత్వంబొక్క ముహూర్తమాత్రంబు సిద్ధించిన బాగుండును జుమా" అనియెను. ఆమాటలాలించి ప్రక్కనసడచుచున్న హంస నవ్వెను. విరించి యదిగుఱుతించి నీవేల నవ్వితివని యడుగ "సర్వజ్ఞులనం బ్రసిద్ధిగాంచిన దేవరకు నిట్టి భ్రాంతిగలుగుటంజూడ నవ్వువచ్చిన దనెను. నీకు నవ్వు గనున్నదా. నాయనుగ్రహవిశేషంబున నొదవినది నీకీకించిద్విజ్ఞానంబని యెఱుంగవు. భ్రాంతిలోబాధ యించుకేనియుం దెలియక నవ్వితివి నీకుంగూడం గొంత భ్రాంతి యాజీవమణి జడత్వముతోడన యొక్క ముహూర్తము సిద్ధించిన బాగుండునని తోంచెడిని." సరస్వతి యీవాక్యంబులకచ్చెరువంది "నాథా! ఎంతమాటాడితిరి. పరిహాసమునకన్నను మీమాట నిక్కువంబు గాకుండునే. మదాశ్రయంబు వడసి నిత్యప్రకాశముగాంచు నీజీవమణికిని, భవద్వాహనమై విజ్ఞానంబునొప్పు నీరాజహంసమునకును, జడత్వభ్రాంతులు సిద్ధించుటకు నామనంబొర్వకున్నయది. నాయందుం గరుణించి యిందులకు బరిహారంబనుగ్ర

హింపవే ”యనుటయుబ్రహ్మ యామాటలాలించి “ఆశ్రితపక్షపా
తంబు నీకింతయొప్పునే! భూలోకంబుననాంధ్రదేశంబునఁ బినా
కినీతీరంబున సోమశిలాప్రాంతంబున నీసీమంతజీవమణి నీశిరము
నుండి చ్యుతంబై శారదనా నయోనిజయై జన్మించి, హంసో
పనీతంబై జయంతాశ్రమంబునఁ బరమహంస రాజశేఖరులచే
స్వస్వరూపంబు దెలిసి మనుష్యమానంబునఁగల దేవముహూర్త
శేషంబున జన్మపరిపూర్ణతకొఱకునిలిచి భక్తులకు జ్ఞానబోధంబు
చేసి లోకంబునసపారయశంబుంగాంచి యాపరమహంస మునీం
ద్రునికరుణవలన శారదాపీఠంబునిర్మించి తిరిగి నీకుశిరోభూష
ణంబు కాఁగలదు. ఈహంసయు రాజర్షిసత్తముఁడగు రాజశేఖ
రునకుం గుమారుండై యాతనివలనన స్వస్వరూపజ్ఞానంబును
సకలసిద్ధులను బడసి సపరివారంబుగఁ దీర్థరాజంబుల సేవించుచుఁ
గామరూపుండై హంసరూపంబున శారదను బరమహంసాశ్ర
మంబుం జేర్చు, మంత్రియగునన్నంభట్టారకుండు తత్త్వమస్యాది
మహావాక్యములనుభవమునకుఁ దెచ్చికొనినసనీవునిరంజనుండవే
గాని జన్మింపఁగాదని రాజుం బొగడి యాతని నిరంజననామధే
యమును లోకమునవ్యాపింపఁ జేయుచుండ నిజరాజ్యంబు
స్వధర్మపురస్సరంబుగఁ బాలించి యార్తులకుజ్ఞానంబుపదేశించు
చు రాజధర్మంబున జయంతాశ్రమంబును రక్షించుచు నాక
డకుఁ జేరఁగలడు. కావున వీరలకుయశంబును, వీరలవలన జిజ్ఞా
సువులకు మోక్షంబును సిద్ధించును. అట్టిలోకోపకారకంబులగు

జడత్వభ్రాంతులు కేవలనిమిత్త మాత్రంబులుగాని దోషాకరంబులు కావు." అని బ్రహ్మయానతీయువిని వారలసందర్శించుభాగ్యము నాకెట్లులభించఁగలదని యడిగితిని. పితామహుండు "పరమహంసరాజశేఖరులు జయంతాశ్రమంబున బ్రహ్మానుభూతిం బ్రవర్తిల్లుచున్నారు. నిరంజనుండు సచివోత్తముఁడగునన్నంభట్టుతో స్వధర్మదీక్ష రాజ్యంబుఁ బాలింపుచున్నాఁడు. శారద, పరమహంస రాజశేఖరులచేఁ బోషింపఁబడుచు జ్ఞానాంబ సేవించుచుండ నాత్మానుభూతిం దేజరిల్లుచున్నది. వీరందఱిపుడు జయంతంబున నున్నవారు. జాగుసేయక యటకేగెదేని యందఱ నచ్చటన కాంచనగు"నని యె. అనుటయు తడవుగ నేనిటకువచ్చి మిమ్మెల్లరంగాంచి యానందించితినని నారాయణ స్మరణఁ జేయుచు నానందంబున వీణమీటుచు నారదుండు బ్రహ్మలోకోన్ముఖుండయ్యె.

అంతనన్నంభట్టు శారదవలన నుపదేశంబుఁ బడయఁ గోరి యర్థింప నామెయు మంత్రము నుపదేశించి తత్త్వముబోధించెను. పిదప భట్టును, బుద్ధిమతీసహితుండైన నిరంజనుండును నానందపురినిఁ జేరి నిజరాజ్యంబు సుఖంబుగఁ బాలించుచు సుదర్శనుని వానప్రస్థంబున కనుకూలంబుగఁ బనిచి జయంతాశ్రమంబున శారదాపీఠంబు తమకును, తాము పీఠంబునకును నన్యోన్య సంరక్షణంబుగాఁగఁ గాలంబు శాంతంబుగఁ గడపుచుండిరి.

నిరంజనునకు జీవుండనునపరనామధేయము గల్గుటం బట్టియు, నితనిచరిత్ర రాజమాత్రులొనర్చు దండయాత్రాదులతోఁ, గూడియుండక తీర్థయాత్రాదులతో నిండియుండు టంబట్టియు ననేకజీవు లాత్మాభిముఖులగుట యిందు వర్ణింపఁ బడుటను జీవమణియగు శారద జీవచరిత్ర యిందుఁగీర్తింపఁబడుట నీకథ జీవయాత్ర యనంబరఁగె.

ఈకథయందు ధర్మతత్త్వంబుల నుపదేశించు భాగంబు లనెత్తి వ్రాయుచు నితరవర్ణనాదులు గలభాగంబుల సంగ్రహంబుగా వ్రాయుటచే నీగ్రంథంబునకు జీవయాత్రా సంగ్రహంబను పేరొసంగఁబడియె.

క॥ నామాకృతులను గృతులను
గామింపుమటకె పులకువలక విహారసలకో
భూమానసపద సగుర్శ్రీ
నామాత్రె త్రిత్వయోగరాజసుకృతినిన్ ॥

క॥ శ్రీనిజభక్తుకద్రిఁ
జ్ఞానాబ్ధిఁ గలుగఁజేయుగద వాచాశ్రీన్
దానఁగవియగునఁ పులసన్
మానంబేజపముసకలమంగళములకున్ ॥

క॥ నిర్మలమతి మాయువ్వన
లక్ష్మెలమ్మను దదీయ లలిత వచస్స
ద్ధర్మము భజియించి కవిత
నర్మిలినాయమ్మ వేలె హారి! వినిపింతుఁ ॥ ౨౪

క॥ ఆచంద్రార్కము వసుమతి
నీచల్లనిచూపుకలిమి నిలుచుచు శ్రీశే
షాచలపతి జయముండెడు
నీచరితము నీచరితము నేఁదెల్పుటచే ॥ ౨౫

క॥ ఆశ్రితరక్షక! దీనిస
దాశ్రయముగఁజేయుమయ్య న్యాయమునకదవి
శ్వశ్రేయఃకావ్యమ్మని
సుశ్రీలన్ బెంచుఁ బెంచు స్తోత్రప్రియముల్ ॥ ౨౬

క॥ శ్రీలక్ష్మీపతిసన్నిధిఁ
గాలక్షేపంబు సేయఁగల్గితి నల్పం
బే లక్షవిధంబులనా
కాలక్ష్యంబెఱుఁగఁబల్కితాచార్యుఁడవై ॥ ౨౭

☞ క॥ వేంకటకృష్ణకవీంద్రుల
వేంకటరంగార్య నాప్త విద్వన్మణిశ్రీ
వేంకటపతికృప నీకృతి
పొంకంబున్ మదినిఁజేర్చు బుధులనుతింతున్ ॥ ౨౮

క౦॥ కనకమ్మ

మన్నారాయణచర
ణౌఘమత్తారహితహృదయనళినవసంత
రామ! శరణం ప్రపద్యే
భూమానందప్రదవిభూధుమహాంత

శ్రీరస్తు.

# జీవయాత్ర.

(సంగ్రహము.)

సీ॥ శ్రీపతిపదపద్మసేవానుభూతిప్ర
శస్తమేమహనీయుహస్తయుగము
కాశీప్రయాగగంగాదిసత్తీర్థకృ
పావృష్టియెవనియపాంగదృష్టి
నిగమశాస్త్రపురాణనిర్మలసద్ధర్మ
పుంవ్యక్తియెవ్వానిపుణ్యమూర్తి
తత్త్వమసిహరిచందనతత్త్వఫలసార
కలితవాగ్భ్యాషయెఘనునిభాష ॥

గీ॥ యట్టిసుగుణాలవాలుదయాసుశీలుఁ
బార్వతీజానిమృదుపాదపద్మలోలు
నతజనావనునిసస్మృతానందనాథు
సతతమారాధనముఁజేసిశాంతినుందు ॥

క॥ శివకేశవవినుతంబై
కవిజనహృత్కమలకర్ణికాంతస్థంబై
ప్రవిమలమై భవహరమై
శివశంకరమైనపదముఁజేరి సుఖింతున్ ॥ ౨

క॥ శివదంబును శాంతిదమును
కవిజనభవనంబు జన్మకలుషహరంబున్
నవరసమృదునాదాత్మక
నవయౌవనమోక్షలక్ష్మినాళీకంబున్ ॥ 3

క॥ గురుచరణము గురుశరణము
సరసము ప్రణవార్థసారసంగ్రహ మజరా
మరణము విముక్తికాంతా
పరిణయమందిరమునందు భక్తివసింతున్ ॥ ౪

క॥ యోగులకును రోగులకును
భోగులకును పామరులకు బుధులకునొక్కటై
శ్రీగురువరనాయాసంబే
వేగూర్చున్ బలము దోషవితతి నడంచున్ ॥ ౫

క॥ శ్రీనాథుని గణనాథుని
మానాథుని విశ్వనాథు మాయానాథున్
దీనావనసద్బోధల
నానందంబిచ్చుకొఱకు నారాధింతున్ ॥ ౬

క॥ ఆతేజము గజ మగజో
ద్భూతము పంచాస్త్రసృష్ట శోకమెవరికే
నూతము ప్రత్యూహతమో
జాతాపహ మ్మాత్మఁ గొలిచి శాంతిభజింతున్ ॥ ౭

క॥ పద్మాసనస్థుఁ బద్మా
త్పద్మాసనుఁ డైన హరిని పద్మాసహితున్
బద్మములఁ బ్రీతి నిలయము
పద్మంబున నిజపూజ లొనరిచి భజింతున్ ॥ ౮

ఆ. వె॥ ఒక్క నాల్కనుండి యొక్క వాక్యంబులఁ
గొలఁది యక్కరములఁ గోటిసంఖ్య
శబ్దజాల మెల్లఁ జెక్కని రీతుల
గలుగఁజేయు ఘనుఁడు కమలభవుఁడు ॥ ౯

ఆ. వె॥ చంద్ర శేఖరత్వ జలజాసనత్వముల్
గలిగి శ్రీయనంగఁ జెలఁగులోక
మాతవాణి నన్ను మహనీయవైభవో
పేతఁ జేయుగాత ప్రీతిచేత ॥ ౧౦

క॥ ఆసేతుహిమాచలమెదిఁ
వాసించున్ జీవకోటి వదనమున సదా
యాసీతారామపదం
బీసేతువు భవమహాబ్ధి కిలలో మాకున్ ॥ ౧౧

క॥ నేనెఱుఁగనీసుతుఁగంటివి
లే నీవని మేలమాడ లేనగవున మే
లోనాథా! నీవేగద
మేనాత్మయునొకఁడను శివమిథునముగొలుతున్ ॥ ౧౨

క॥ అజురాణిహంస వెంబడి
ఋజువర్తనఁ గమలపట్కమే స్థానముగా
భుజగాకృతిలోఁగనుఁద
ద్భుజన సహస్రారమందుఁ దత్త్వముగందున్ ॥ ౧౩

క॥ శక్తిత్రయమున కాదిమ
శక్తి పరావాక్కునైజశబలతఁబలుకన్
శక్తిని నిచ్చెడుఁగద యా
సక్తిం బూజింతుశక్తి సరసపుసూక్తిన్ ॥ ౧౪

క॥ లంకారిభక్తశేఖరు
సంకటపరిహారు సాధుసంఘవిహారున్
హ్రీంకారప్రియు లోకవ
శంకరు హనుమంతుఁ బరమశాంతు భజింతున్ ॥ ౧౫

క॥ కుజనుల కేది చక్రంబై
సుజనులకు సుదర్శనంబు శుభకరమయ్యెన్
గజవరద దాని నీకళ
భజియించెద మెపుడుమాకు భద్రముకాఁగన్ ॥ ౧౬

క॥ ధీరుండై గురునాజ్ఞన్
నీరధులడలంగ వైరినికరమ్ముసడలన్
బారలు చెదరఁగ వెడలెను
శూరుఁడుభద్రుండురక్షసుజనులకెందున్ ॥ ౧౭

క॥ అంజలిఁ జేసి నుతింతుఁ బ
తంజలి సద్వైద్యగురుని ధర్మాత్ముఁ దమో
భంజను నాగేంద్రుని యో
గాంజను శబ్దార్థవిదు సహస్రవదనునిన్ ॥ ౧౮

క॥ ఇనశశికుజరాహులనున్
ఘనగురుశనిబుధుల భక్తిఁ గవికేతులనా
జననముసఫలముఁ జేయఁగ
ననుకూలత నుండుకొఱకు నారాధింతున్ ॥ ౧౯

క॥ రంగన్మంగళవిగ్రహుఁ
డుం గరుణాళుండు రంగఁడు న్గురుఁడు న్నా
రంగాక్షి రంగమాంబయు
నంగని సౌఖ్యాబ్ధిఁ దేలినారఁట రంగా ॥ ౨౦

క॥ మంగళములుసమకూర్చుచు
సంగంబెడఁబాపి ముక్తిసంపదలీయన్
ముంగలముదమునఁదోఁచిన
యుంగన రంగమ్ముఁ గొల్తు నాత్మతభక్తిన్ ॥ ౨౧

క॥ సుకవులసంస్మరియించుచు
వికలాత్ములనవ్వి వేదవిదుల నుతింతున్
సకలాళిప్రీతికినే
నొకకావ్యముఁ బల్కఁ జో శుభోదయమొందఁగన్ ॥ ౨౨

క॥ వ్యాసవశిష్ఠాదుల హరి
దాసుల వాల్మీకి కాళిదాసాదుల వా
క్యాసను దిక్కనను సుకవి
కేసరిసోమనను గవులఁ గీర్తింతు సదా ॥ ౨౩

క॥ పంచమమునఁ బాడుచు మ్రో
యించుచుఁ దంత్రికలను బరమేశ్వరినిన్ ధ్యా
నించుచుఁ బ్రపంచముల్ క
ల్పించునజునిరాణిఁ గొలిచి లీల సుఖింతున్ ॥ ౨౪

క॥ అక్షరమెఱుఁగనినన్నిటు
లక్షలుపద్యములువల్కఁ లాలించెదు నీ
దక్షతఁ జెప్పఁగవలెనా
సాక్షాన్మోక్షప్రదానచతురనిదానా ॥ ౨౫

క॥ నీసత్సంకల్పంబే
నాసత్త్వంబైన తన నాదీక్షభవ
ద్దాసాశీర్వచనంబునఁ
జేసెదుసఫలంబునైక్య సిద్ధిఁబలికెదన్ ॥ ౨౬

—: కథాప్రారంభము :—

క॥ శ్రీవేంకటగిరివల్లభ!
కావేరీరంగ! కనకకలితశుభాంగా!
సేవకతమఃపతంగ! స
దావాస! రమేశ! ఈశ! యనిమిషభూషా ॥ ౨౭

క॥ బాలికవలెం బలుకుచు నీ
లీలల్ విబుధాళి మెచ్చ లీలన్ నాలో
నాలింపుము నిన్నే వే
బాలేందుకలాపమిత్ర పరమపవిత్రా ॥ ౨౮

క॥ అమృతాబ్ధినిశయనించును
కమలాపతి యోగనిద్రఁ గమలజుఁడతఁడై
సుమిసృష్టించు సనజగము
తమిసగుప్రకృతిముఖశశి చదల వెలుఁగొందన్ ॥ ౨౯

క॥ ఆకాశము సహృదయహృద
యాకాశము పొబ్బపోక హరిపదతీర్థం
బేకడఁజూడ నగస్త్యుని
రాఁక శివార్చనమునకు శరన్నిశలందున్ ॥ ౩౦

:పినాకినీతీరంబున యోగినియేకాంతంబుననీశ్వరు ధ్యానించుట:

క॥ సోమశిలాక్షేత్రంబును
సోమేశ్వరుదర్శనంబు శోభనగంగాం
భోమజ్జన మేకాంత
బేమహానీయుండుగూర్చె నెన్నెద నతనిన్ ॥ ౩౧

క॥ అనుచున్నేత్రోత్సవముగఁ
గనుచుఁ బసద్భక్తకోటి కాంతయొకత తాం
తిని గనక సర్వకళలన్
గనియుం దను మాఁపరించెనా శశిఁబోలెన్ ॥ ౩౨

క॥ శారదరాత్రిని నిగమవి
శారద యోగానుభూతిసారద నిజసం
సారదవానలనీరద
ధీరదయాహృదయసన్నిధిన్ గోరిమదిన్ ॥ ౩౩

క॥ కనవలెగురుచరణంబులు
వినవలెఁ దన్ముఖమునుండి వేదాంతోక్తుల్
చనవలె నజ్ఞానంబట
మనవలె సుజనాళిమెచ్చ మహినులుపెచ్చన్ ॥ ౩౪

క॥ గురుమూర్తిని గురుభక్తిని
గురుకృపకైకొల్చుభక్తకోటులకెందున్
బరమాప్తుఁడు పరమాత్ముఁడు
ధరజీవుఁడు యోగశక్తిఁదగులున్ వానిన్ ॥ ౩౫

క॥ జ్ఞానంబొక్కఁడు గురుకృపఁ
గానందగునంచు నెంచి కాంబోలు నిట
జ్ఞానులు గురుచరణములన్
గాన రనుభవమునకు గుఱిఁగాంతురు విజ్ఞుల్ ॥ ౩౬

క॥ అభిమానము నశియించిన
శుభదంబగు గురునిపదముఁ జొప్పడుఁగాదే
ని భయము శోకంబు గలుగు
విభవంబుల్ ప్రభయుఁ జెడును వెఱ్ఱియుపట్టున్ ॥ ౩౭

క॥ గురుచరణము సుఖకరణము
శరణము భవతారకంబు సత్పురుషులకా
భరణము నిగమచయాలం
కరణము భవహరణము శివకైవల్యదమున్ ॥ ౩౮

క॥ ఒకమాఱైననులోలో
వికలతఁగాంచంగవలెను విజ్ఞతలేమిన్
సకలార్థసిద్ధినొసఁగెడు
ప్రకటితగురుభక్తి యవలఁ బ్రాప్తించవలెన్ ॥ ౩౯

క॥ దేశికసాన్ముఖమున నుప
దేశవిధిన్ దత్త్వమెల్లఁ దెలిసికొని తదా
దేశమున మెలఁగవలెను స
దాశీర్వాదంపుబలిమి నానందమునన్ ॥ ౪౦

క॥ గురునామస్మరణంబే
గురుదోషంబడఁపఁజాలు గురుతరభక్తిన్
బరమౌషధమని సేవిం
తురుగదదానిని ఘనులు మునులు నీమహిలోన్ ॥ ౪౧

క॥ గురుభజనముల సేవింపక
పరమార్థముఁ గొఱకు గ్రంథభాండాగారం
బరయుట వీణెమృదంగము
గఱసుర్ధించెడుగతిగద గానంబునకై ॥ ౪౨

క॥ పాకమునొందనిజీవులు
లోకమునన్ శోకవార్ధిలో మునుఁగఁగ న
స్తోకానందంబొసఁగుచు
సాకన్ సవరింప శివుఁడు సద్గురుఁడౌరా ॥ ౪౩

క॥ తనపూర్ణతఁ దాఁగనుఁగొన
ఘనగురుఁడే కారణంబుఁ గావున నతనిన్
గనునప్పుడె ముక్తిపదం
బునుగను భక్తుండు ధైర్యముంగని రామా ॥ ౪౪

క॥ అనిమోహింపఁగ మోహినిఁ
గనిశుశ్రూషయొనరింపఁ గౌతుక మొప్పన్
జని తచ్చరణంబుల శిర
మునఁదాజ్ఞానాంబభక్తిమ్రొక్కియిటులనెన్ ॥ ౪౫

క॥ అమ్మా! దయనాపై రా
నిమ్మా! నీసుతనుజుమ్మా! యిహపరసౌఖ్యం
బిమ్మా! నాదాస్యముగై
కొమ్మా! భక్తులనునేలుకొమ్మా! యమ్మా! ॥ ౪౬

క॥ సోమేశ్వరునకు భక్తిం
దోమాలియల్లరచింప దురితము దొలఁగెన్
స్వామియు సంగరుణించెను
సీమూర్తింగొల్వఁబనిచె నిన్నటిరేయిన్ ॥ ౪౭

గీ॥ నన్ను జ్ఞానాంబయందురు కన్నతల్లి
చిన్ననాటనుగోలె సంప్రీతిమెఱయ
శివునిబూజించుచుండు నీక్షేత్రమందుఁ
గోవెలనిడుప్రసాదంబు గోరికొందు ॥ ౪౮

క॥ అనివిన్నవించు జ్ఞానాం
బనుగని విస్మయముఁజెంది మానిని నాకే
ల [illegible]యొసఁగెదు నేనే
ఘనగుణుఁడన్నిసము మదినిగాంక్షించియుంటిన్ ॥ ౪౯

క॥ వనమధ్యమందుఁ దిరుగుచుఁ
గననెందున్ శాంతి నీవుకాంక్షించిన దా
నిని ముక్తినీయఁగల నా
ఘనునొక్కనిఁగొల్చి శాంతిగనుమా వినుమా ॥ ౫౦

క॥ ఎందాఁక గురునివినవలె
నందాఁకన్ శిష్యకోటినందిన దుఃఖం
బందును సాధారుఁడు చే
నందినపాత్ర నుదకంబులల్లాడుననన్ ॥ ౫౧

క॥ వినిసంభ్రమంబు మనమునఁ
బెనఁగొన జ్ఞానాంబయిట్లువినయమ్మునఁదా
ననియెను మును నేవినిచిన
వినియునునాచరిత తగునె విడఁనాడ ననున్ ॥ ౫౨

క॥ శివునాజ్ఞ శిరమునిడుకొని
శివదంబగునీదుపదముఁ జేరిననాకున్
భవమైన మోక్షమైనను
జవదాఁటన్ వశమె కరుణ నాకుము జననీ ॥ ౫౩

క॥ అనవిని యది దైవికముగ
మనమున గణియించి మంచిమాటలతో నా
పెను బెను నెనరునఁ బెంచుచు
ననుకూలతనుండఁదలఁచి యాంసన నాలోన్ ॥ ౫౪

—:హంస యోగినితో రాజశేఖర చరితంబుఁ జెప్పుట.:—

క॥ కంసారిస్మరణంబున
సంసారముగడచుహంసచాయను జగమున్
హింసించెడు నజ్ఞానము
ధ్వంసంబొనరించుహంస తెలుకున వ్రాలెన్ ॥ ౫౫

గీ॥ వ్రాలి మనుజభాషణముల వనితఁజూచి
పలుకదొడఁగెను బ్రీతిసద్భక్తిమెఱయ
నమ్మసత్యమ్ము నీవాంఛితమ్ము తెలిసి

సచ్చరిత్రంబుఁ దెలిపి నీ సంశయంబుఁ
దీర్చి దేశికస్వామినిఁ జేర్చుకొఱకు
వచ్చితిని దాని వినుమమ్మ హెచ్చుశుభము ॥ ౫౬

క॥ జనసంబాధిగ నివ్విధి
జననీ సర్వార్థసారసంగ్రహపురయున్
వనిమునిజనములఁగనుఁగొనఁ
జనుదెంచెద నిన్నుఁబోలు సాధ్వులు గలరే ॥ ౫౭

క॥ అనవినియోగిని హంసం
బునుఁగని విధివశమునని టు పుణ్యాత్మా! నా
జననముసఫలముఁ జేయుఁగఁ
జనుదెంచితి చెప్పు మట్టిచరిత యననన్ ॥ ౫౮

క॥ శ్రీశేషాచలమందునఁ
గాశికిఁ బ్రతిగాఁగనొప్పుఁ గల్యాణపురం
బాశాంతకీర్తిమంతం
బై శివములఁ బెంచుఁబరమహంసలకిలలోన్ ॥ ౫౯

క॥ జనులచ్చటఁగల్యాణం
బునుఁగాంచఁగ యోగిజనులు ముక్త్యానందం
బునుగనఁ గల్యాణపురం
బని యానందపురమనియు నందురుధాత్రిన్ ॥ ౬౦

క॥ ఆనందపురినినుండురు
జ్ఞానులు యోగులును సర్వకాలంబుల వి
జ్ఞానముఁ గృపసజ్ఞానికి
దానముసేయఁగ భవముదాఁటింపంగన్ ॥ ౬౧

క॥ శుకముఖముల సుకవీంద్రులు
ప్రకటించెద రాత్మబోధ ప్రాప్తనపుణ్యం
బొకయింత గల్గినన్నరుఁ
డకలంకత నప్పురంబునందు వసించున్ ॥ ౬౨

క॥ ఆపురము రాజధానిగ
శ్రీపతిభక్తుండు రాజశేఖరుఁడనుస
ద్భూపతి రాజ్యము చేయుచుఁ
గాపాడున్ బ్రజలశాంతిఁ గలియుగమందున్ ॥ ౬౩

క॥ తిరుమలవరదునికరుణన్
బరముం బడయఁగలండు పతితుండైనన్
ధరనని గురువులు దెలుపఁగ
నరిగెన్ శేషాద్రికతఁడు హరిదర్శింపన్ ॥ ౬౪

క॥ ధర్మాంబ నిజకళత్రము
ధర్మజ్ఞుఁడు మంత్రియగుసుదర్శనుఁడు హితుం
డర్మిలిసేవించుచు రా
నిర్మలమతితోడ ముక్తినిన్ హరివేఁడన్ ॥ ౬౫

— రాజశేఖరుఁడు వేంకటేశ్వరస్వామిని స్తుతించుట. —

క॥ చనికాంచి రాజశేఖరుఁ
డినకులసద్భూషుఁ గృష్ణు నిరుగడలంశ్రీ
నినురమ్మునఁనిల్పినయ
య్యనిమిషపతివరదు నిట్టులనికీర్తించెన్ ॥ ౬౬

క॥ జీవత్వం బిలఁదాల్చుచు
నీవిధి భ్రమియించువాఁడ ఏవానేనా
దేవా! తెలియఁగ నీవే
యీవే నీపదము ముక్తినీవే శాంతిన్ ॥ ౬౭

ఉ॥ శక్తులఁజేయుచోఁ బరమశాంతినినిచ్చితరింపఁజేయుచో
యుక్తులఁజేయుచోఁబ్రబలయోగముకల్పనఁజేయుచో మదిన్
భక్తినినిల్పుచో మదనబాధహరించివరించుచో మమున్
ముక్తులఁజేయుచో వివిధమూర్తులుదాల్చెదు వేంకటేశ్వరా॥

ఉ॥ శ్రీనినురమ్మునన్నిలిపి చేసెదుమాకభయప్రదానమున్
బూనిభుజంగభూషణము బోధయొనర్చెదవైక్యమెంతయున్
దీనులమ్రొక్కులందుకొని తీర్చెదుకోర్కెలుశక్తిజూపుచున్
జ్ఞానిశివంకరుండవని గాంచుప్రపూర్ణత వేంకటేశ్వరా॥ ౬౯

ఉ॥ చేసినలోకజాల మం చేతిని నిల్పి రమింపలేమినో
వేసమునందుఁ బ్రీతినో ప్రవీణత లేమినో వేఱు లేమినో
దోసమటంచు నీమదిని దోఁచమినో యిటు చిత్రమూర్తివై
వాసుని భంగి నొక్కయెడ దైవతమట్లు మఱొక్క చోట నా
యాసమునొందుచుండుట దయాపర నీకిది క్రీడయే సుమీ ॥

క॥ నీలీల లోకజాలము
నీలోనం గల్గునుండు నీలోనడఁగున్
నీలోనిది నీకల్పన
శ్రీలోలా నీవెయనుచు సిద్ధాంతంబుల్ ॥ ౨౧

క॥ నుతియించిన నతిఁజేసిన
పతిసుతులన్ విడిచి జపము సల్పిన నదినీ
మతికింపుగాదటో శ్రీ
పతి! నిజధర్మంబుఁ బూనుభక్తివిధమునన్ ॥ ౨౨

క॥ నిన్నుం గనియెడు వేడుక
కన్నన్ నిజధర్మమెపుడు కాచుట కన్నన్
బన్నగశాయీ! వేఱొక
టున్నే? ముక్తియనిబంధ మున్నే? యవలన్ ॥ 23

క॥ లోచనగోచరమైన చ
రాచరమంతయును నీవ యనినిశ్చింతన్
జూచు తపస్వికి నజ్ఞత
వేచను సాయుజ్యమబ్బు వేంకటనాథా ॥ ౨౪

క॥ ప్రారబ్ధమనఁగ నీచే
బ్రారంభమునందుఁగోరఁబడుసంసారం
బౌరా మరలింపఁగలరు
వీరా? యటనున్నవార? వేంకటరమణా ॥ ౭౫

క॥ నగమున మొగమిడి తాఁకెడుఁ
బొగరునఁ దగరా పొడుపునఁ బోవుచునుదననే
నగుబాటగుఁ బ్రారబ్ధము
నోగిఁదాఁకక జీవుఁడెందు నుత్సాహమునన్ ॥ ౭౬

క॥ ద్వైతంబన్ని విశిష్టా
ద్వైతంబో నిన్నుఁగోరు వైరాగ్యంబ
ద్వైతం బూరక యుండియు
నీతోఁ గైవల్యమందు నిజము మురారీ ॥ ౭౭

క॥ అన్నియుఁగోరును మొదలన్
నిన్నేగోరెడునుబిదప నియతాత్ముండై
కన్నయ్యా నినుఁబోలుట
కన్నన్ గోరుకునకు వేఱుకలవే శుభముల్ ॥ ౭౮

క॥ కావుమని నిన్ను వేఁడెద
జీవన్ముక్తునిఁగ వేగఁజేయుమటంచున్
నీవలెనుండెద నూరక
కైవల్యంబద్దిఁగోరక యసిద్ధించున్ ॥ ౭౯

క॥ కోరెదరు మూఢులూరక
కోరికలన్నియును ముక్తిఁగోరుదురు బుధుల్
కోరక యెద్దియునూరక
ధీరులు నిన్గనెద రాత్మతృప్తికి శ్రీశా! ॥ ౮౦

క॥ జీవత్వమునినుమఱచుట
దేవత్వంబరయనిన్నుఁ దెలియుటభక్తిన్
కేవలదృక్కై నిలుచుట
కైవల్యంబగును గరుడగమనా! నీతోన్ ॥ ౮౧

క॥ రామా! జీవుఁడు నీయెడఁ
బ్రామాణికబుద్ధిఁగలిగి భక్తుండైనన్
గామాదులఁజిక్కఁడుగద
వేమాఱున్ బుద్ధినిమ్ము వేంకటనాథా ॥ ౮౨

క॥ ఔదాసీన్యంబెందును
మోదావహ మార్యమతము మోక్షప్రదమున్
నీదయకుమూలమదియును
నీదయ నీదయ ఫలంబు నీదయ రామా! ॥ ౮౩

క॥ తెలిసినపిదపన్ నీతోఁ
గలిసినయందాఁక జపముఁగావించుటయే
వలసిన కార్యము సిద్ధుల
వలచుట దోషంబు భక్తవత్సల! యెందున్ ॥ ౮౪

కం॥ నీచరణాభజనమన నా
లోచనములుమానుటయుఁ ద్రిలోచనుఁడగుటన్
దోఁచుట దిగంబరుఁడునై
చూచుట స్వాత్మన్ బరాత్మఁ గమిసిన్ శ్రీశా! ॥ ౧౫

కం॥ అంతశ్శాంతికిమూలం
బెంతయు సుజ్ఞానమగుటనేగద విబుధుల్
చింతింతురు నీపదముల
నంతా! నీమూర్తిజ్ఞానమగుటన్ గాదే ॥ ౧౬

కం॥ ఏయేరూపముఁదాల్చుచు
మాయార్తిన్ బాపి ముక్తిమా మాకిడెదో
యాయామూర్తులునీవని
పాయనిసద్భక్తిఁగొల్చుప్రాజ్ఞత నిమ్మా ॥ ౧౭

కం॥ తొలినినుస్మరియింపనుగద
యిలలోజన్మించుటను హరీ! యిఁకముందున్
దలఁపనుజన్మములేమిని
దలఁచెద రెండున్ దలఁపక తత్త్వముఁదెలుపన్ ॥ ౧౮

కం॥ హరినిటునుతించిగృహమున
కరిగిరి ముప్పురును భోజనార్థంబాలో
నరవరుదర్శింపఁగన
ప్పురమునఁగలబ్రాహ్మణోత్తములు సంప్రీతిన్ ॥ ౧౯

క॥ వచ్చిరి యాత్రికనరవరు
హెచ్చుగ గుమిగూడి వెంటనే తేఱఁగవే
చొచ్చిరి నృపుగృహము నక్షత
లిచ్చిరి జాబాలితీర్థమే మెచ్చిరొగిన్ ॥ ౯౦

క॥ వెండియు నా తీర్థంబున
నుండున్ మహాసీయుఁడొక్కఁడుత్తమపదమున్
దండిగ భక్తుల కిచ్చుం
జుండీ యతఁడుండుస్థలముఁ జూచిరఁజాలున్ ॥ ౯౧

క॥ సదసద్వస్తువివేక
ప్రద మానందపదము శివరాముగురుకృపా
స్పదము జయంతాశ్రమమును
పదము పరమపదము భక్తభాజనమొసఁగున్॥ ౯౨

క॥ నావిని నృపతియు శ్రీపతి
సేవలకున్ ఫలము నేఁడు సిద్ధించెనువే
పోవలెను బరమహంసన్
శ్రీవిద్యన్ వేఁడి భక్తిసేయఁగ ననుచున్ ౯౩

క॥ చివ్వున లేచి మహీపతి
జవ్వనియున్ మంత్రివరుఁడు సరసనడువఁగా
నవ్విభునిఁ జూచు వేడుకఁ
బువ్వులు పత్రియును మార్గమునఁ గొనిచనియెన్ ॥ ౯౪

## రాజశేఖరుఁడు జయంతాశ్రమమునఁ బరమహంసను దర్శించి స్తుతించుట.

క॥ చని భవజలధికితరణం
బనఁదగునామూర్తి నాత్మనారాధింపన్
జననము సఫలంబగునని
వినుతించెన్మునిని ముక్తివేఁడుచుభక్తిన్ ॥ ౯౫

క। మదిఁగలశంకలుగ్రుంకఁగ
నుదయించితిమమ్ముఁబ్రోవనుత్సాహముపన్
గదమిత్రవరుఁడవీవే
సదమలకరుణాంతరంగ సద్గురులింగా ॥ ౯౬

క॥ భారంబైతోఁచెను సం
సారంబిఁకఁ జేయఁజాల సద్గురుమూర్తీ
సారం బేమియులేదట
నీరమొ క్షీరంబొ చాలు నీకృపగలుఁగన్ ॥ ౯౭

క॥ విసిగితి దుర్విషయంబులఁ
బసచెడి ప్రాణంబులుండు భవదావాగ్నిన్
వ్యసనము నసియింపదు నీ
దెసబుద్ధిఁ ద్రిప్పకున్న ధీసంపన్నా! ॥ ౯౮

క॥ ఉత్తది గేహముబలగం
బుత్తది స్వర్గము శరీరముత్తది జీవం
బుత్తది సర్వంబుత్తది
సత్తొక్కటి చిత్తుమాయ సద్గురురాయా ॥ ౯౯

క॥ సర్వస్వము సద్గురునకు
నిర్వంచనబుద్ధినిచ్చి నియతాత్ముండై
గర్వమువిడిచి భజించిన
నిర్వాణమునొందఁగలఁడు నిశ్చలభక్తిఁ ॥ ౧౦౦

క॥ పరిపూర్ణభావమెవ్విధి
నరుఁడొందెడు జగతినుభయనాదానుభవం
బరయక వేదాంతోక్తుల
పరసోక్తుల మిథునమునసంతతిగలదే ॥ ౧౦౧

చ॥ గురుచరణాభివాదనము కోటియొసంగదెముక్తిగిరీటికిన్
బరులనువేఁడివేఁడి బహుభంగుల నీచులుభంగమొంది నీ
చరణముఁగాంచలేమి భవసాగరసంపదనమ్మికో ప్రభా
కరచరణమ్ములన్ భయమొకాకప్రమాదమొదేశికోత్తమా॥

క॥ బాఁపనికినిగమచయమును
దాపసులకుమంత్రమూర్తి దైవజ్ఞులకున్
బ్రాపగుగణితము శిశువులఁ
గాపాడఁగఁదల్లి నన్నుఁగావఁగనీవే ॥ ౧౦౩

క॥ వలలిలఁ జేఁపలఁబట్టఁగఁ
జెలులు౯ రసికాళిఁబట్ట సిద్ధులు రసము౯
నిలుపం బెట్టఁగ నీని
ర్మలదృష్టియు నన్ను బట్టి మనసుంగట్టె౯ ॥ ౧౦౪

క॥ ఎప్పుడునీపదపద్మము
లొప్పఁగ భజియించుచుండునుత్తమునకు వే
తప్పుంగద భవబంధం
బప్పులనుప్పుంచ నుదకమయ్యెడుభంగి౯ ॥ ౧౦౫

క॥ దుష్టజనమధ్యమందునఁ
గష్టమునిల్వంగ నిన్నుఁగాంచినపిదప౯
గష్టముద్విగుణంబగుఁగద
శిష్టులభజనంబులేమిచే గురుమూర్తీ ॥ ౧౦౬

క॥ వినుతించునృపతిఁగనుఁగొని
కనుగొనల౯ బాష్పవారి గడలుకొనంగాఁ
గనలేకలోకమాత్మం
గననెంచినయట్టులుండెఁ గౌతుకమొప్ప౯ ॥ ౧౦౭

క॥ మునిగురువరుచరణంబులు
మనమునధ్యానించి తత్త్వమార్గము కృపతో
జనపతికిఁదెలుపనెంచుచు
వినుతింపఁదొడంగె గురుని వేవేగతుల౯ ॥ ౧౦౮

## పరమహంస గురుధ్యానరూపముగ రాజశేఖరునకుఁ దత్త్వ ముపదేశించుట.

క॥ ఓపరమపురుష గురుకృప
నీప్రాపే కోరి మనము నిజధర్మంబుల్
గాపాడఁగఁ బ్రణవంబను
దేవన్ భవవార్ధిఁదాఁటితిన్ భక్తులతోన్ ॥ ౧౦౯

క॥ ఓమ్మనసాత్మార్పణమగు
నోమ్మనసాంబునిస్మరణము నోమ్మననిజరూ
పమ్మగు ననధాన్వర్థము
నోమ్మనిస్మరియించు భక్తుఁడుత్తముఁడెందున్ ॥ ౧౧౦

క॥ ఓంకారముశివనాదమ
హంకృతి జీవునికిసహజమగుట సతతమా
యోంకారముశ్రుతియాట న
హంకృతి నిజకృతులనాత్మ నందెడువీఁకన్ ॥ ౧౧౧

క॥ అతులితగతి జగతిగశ్రీ
పతియగు తనుదానఁ దెలియఁబలుకుచు నొకచోఁ
గతిలేక నిలుచుఁ గాష్ఠా
కృతి నతనిం జూచుజగము కృతకృత్యునిఁగన్ ॥ ౧౧౨

క॥ ఆలోచనమునజీవుం
డాలోచనమెఱుఁగకునికి నజ్ఞుండగుఁగా
నాలోచనమేయుండినఁ
గైలాసము వానినెలవుగద పరికింపన్ ॥ ౧౧౩

క॥ తోఁచినసర్వముహరిగాఁ
దోఁచును దనలోనఁదాను దోఁచకయున్నన్
వాచామగోచరుండై
తోఁచునులోకులకుగుణముతో ముక్తుండై ॥ ౧౧౪

క॥ కృతకృత్యునిగన్గొనఁగా
నతిశాంతుఁడు పొందడెందహంభావము సం
తతముదితాత్ముఁడు విబుధ
తతిసేవాచింతనపరతన్ విదితుండౌ ॥ ౧౧౫

క॥ సతిసుతులిరువురకెందున్
స్మృతిలేనిసమయమునఁగద క్షేమప్రసవ
బతులధ్యానంబుననా
గతిస్మృతిలేకుండు నాత్మ గాంచు విముక్తిన్ ౧౧౬

ఆ. వె॥ పారదంబుమసము పరుగిడుచుండెడు
నొకటకట్టివైవ నొకటజారు
బాటగట్టనేల బంధింపనగుఁగాక
దానసిద్ధిశుద్ధి తత్త్వమమరు ॥ ౧౧౭

క॥ వైరాగ్యమగ్గిచురుకీ
సారామలభక్తిరసము స్వరసమగు మన
స్సేరసము తనువుమూఁకుడు
ధీరుండిరుగడలనూద దేవుఁడునిలుచున్ ॥ ౧౧౮

క॥ ఇతరములేదని తెలియుసు
మతియున్నటులుండునుగద మఱువకతత్త్వం
బతనికినదియే సర్వము
హితమున్ నైజంబు ముక్తియే వేయేలన్ ॥ ౧౧౯

ఆ. వె॥ ఉన్నయట్టులుంటనున్నయట్లుండును
లేనివాఁడయగుట లేక యుండు
వృత్తిరహితుఁడై నిమిత్తమాత్రంబుగఁ
దత్త్వబుద్ధ రామదాసుఁడొకఁడు ॥ ౧౨౦

క॥ తలఁపుల కెడమీయక లో
పలిదిక్కై ప్రబలుతపసి బయలుపడెడుచో
నడువకదుమికెడుమృగమటు
కడువేగన్ గడచి పూర్వగతి శాంతించున్ ॥ ౧౨౧

ఆ. వె॥ ఆత్మమూర్తియైన నమ్మహనీయుండు
చేయరానిదెద్ది చేయునెద్ది
సర్వతంత్రములనుస్వాతంత్ర్యమునుగల్గి
యాత్మశాంతినుండునాత్మఁగాంచు ॥ ౧౨౨

ఆ. వె॥ మాటలాడ వెఱచు మైమఱచియుఱచు
మౌనమ్ముదఖిలుల మత్తుచెఱచు
నసులఁజూచిపఱచు నళిననేత్రుఁదఱచు
తలఁచి యాత్మనాత్మవలచి నిలుచు ॥ ౧౨౩

క॥ మఱచినదానినిజ్ఞప్తికి
తఱచు తరుచులోనఁదాను దజ్ఞులబోధల్
గఱచుచుఁ గాష్ఠాకృతితోఁ
దెఱచునజ్ఞానయవన ముపదేశంబిదియే ॥ ౧౨౪

క॥ కాత్యాయనిమృదుపదములు
సత్యముగామదినినిల్పుసజ్జనుఁడైనన్
నిత్యమ్ము తీవ్రగతితో
నృత్యమ్మొనరించు నాత్మఁదే యగుణాత చేన్ ॥ ౧౨౫

క॥ దుర్జయమగుదృశ్యమును వి
సర్జింపన్ బోధఁజేసె సారథిగాఁదా
నర్జునునకు శ్రీకృష్ణుఁడు
మార్జాలముకాష్ఠమట్లు మఱచినభంగిన్ ॥ ౧౨౬

క॥ చొక్కపుసౌఖ్యముజగమున
నెక్కడఁదక్కమికిఁ బొక్కు నెంతయువిరతిన్
నొక్కనుదృశ్యము జీవుఁడు
దృక్కైసృష్టిక్రమంబుఁదెలిసి సుఖించున్ ॥ ౧౨౭

క॥ ఆలంబమొల్లకునికియు
కాలాదులమించుకలికంబగుఁగాదే
యాలంబరహితుఁడయ్యును
గ్రీడించుఁజిత్రరీతిఁ గేవలుఁడాత్మన్ ॥ ౧౨౮

క॥ జీవుఁడవా కాలంబెటో
కావరమడఁగించు శుష్కకర్మము పెంచున్
దేవుఁడవా లోకంబే
దీ వైతె తెలియలేవె యిదితపమునకున్ ॥ ౧౨౯

క॥ కనుమూసి కీర్తనము వా
క్కునమూయుచు మంత్రము గురుకులముసస్థితి యా
సనమున యోగము జ్ఞానం
బునమౌనము ముక్తిసర్వమున్ హరికృపచేన్ ॥ ౧౩౦

సీ॥ నేతినేతిమహావాక్యనియతి సర్వ
దృశ్యజాలంబుకడద్రోఁచి ధీరుఁడాత్మ
నాలకింపంగఁ దాదాత్మ్యమమరునట్లో
బుధులుదీనినిదపమండ్రు పూర్వబుధవి
దారి సూరిమనోబ్జవిహారి శౌరి
కరుణఁజూచినఁగాదె తత్పరతగలుగు ॥ ౧౩౧

తే. గీ॥ చిత్తవృత్తినిరోధించు నుత్తముండు
తనకుఁదనవారికొకరీతి తారకంబు
నూరకుండియు కల్పించుచుండునోర
యాత్మపౌరుష మాలంబమైనకతన ॥ ౧౩౨

క॥ ఎవ్వనిమాటలుమంత్రము
లెవ్వనినడవడియెబోధ మెవనిసుదృష్టిన్
జువ్వేతరింత్రతనికినతి
యెవ్వండాచార్యమూర్తినిలజనియించెన్ ॥ ౧౩౩

ఆ. వె॥ వార్ధినలలవలెనె బ్రహ్మమందునజీవు
లుద్భవింతురనుటయుత్తమాట
జలము ఫేనమలలుగలిసిసఁగడలియా
జగముబ్రహ్మమయము శాంతినయము ॥ ౧౩౪

క॥ నిద్దురలోఁగలయుండును
నిద్దురకలలోననుండు నిజముగనటులే
య ద్దేవిలోననేనున్
మ ద్దేహమునందు దేవి మసలుటవినుమా ॥ ౧౩౫

క॥ బీజమువృక్షంబందున
బీజమునన్ వృక్షముండుఁ బృథివీస్థలిలో
బీజంబోమ్మందురుకద
బీజములన్నిటను బ్రణవబీజము వెలయున్ ॥ ౧౩౬

క॥ తెలిసిన తెలివికి ఫలముగు
తెలియమి దానికి ఫలంబు ధీరతయు మనో
విలయము కేవలదృక్కై
నిలుచుట హరియందుభక్తినిఁబుచుటసుమ్మా ॥ ౧౩౭

తే. గీ॥ సంతతాత్మావలోకన సంపదాప్త
ముక్తికాంతాపరిణయ ప్రమోదమగ్న
మానసేంద్రియసమితిసమాధి దేవ
గురువిబుధసేవ భక్తుఁడు పరముగాంచు ॥ ౧౩౮

క॥ తపమనఁగనాత్మయజ్ఞము
తపమునకధ్వర్యుఁడుగురు దైవతమజస
త్కృప ధనముసాధనంబును
చపలుఁడుజీవుఁడుపశువు శాంతిఫలంబౌ ॥ ౧౩౯

తే. గీ॥ స్వస్వరూపానుసంధానసరణిజగము
నీకునాకునులోకులకేకముగను
స్వగతి స్వస్థితి ద్వంద్వంబుబ్రహ్మమొకఁడ
యాత్మయోగంబునందు నోమ్మందువిందు ॥ ౧౪౦

సీ॥ జీవత్వమూలేదు దేవత్వమూకాదు
భావింపసర్వంబు బ్రహ్మమగుట
చింతయూలేదు నిశ్చింతయూకాదు
శాంతంతపోయనుట విశ్రాంతికాంతి

ధనకాంక్ష లేదుగా తనకాంక్ష లేదుగా
తనుకాంక్ష లేదుగా తనువైనేపు
పరమేశ్వరప్రీతి ప్రభవించుటకునీతి
కాకున్న మతికోఁతి కమలసూతి

గీ॥ బ్రహ్మమనెడ రస్మత్పదవాచ్యుఁడెందు
నెందుఁగనుగొందు వేఱు నేనెందునుండుఁ
దావులేలేవునాకెందుఁ దత్త్వమందు
సచ్చిదాత్మకముఁజగత్తు స్వామిసొత్తు ॥ ౧౮౧

క॥ జీవమువదలినవానిని
నేవైనన్ బద్ధుఁజేయునే విధులెటులే
జీవత్వశంకవదలినఁ
గేవలుఁడై మించు నురక క్ష్మితి ద్వంద్వంబుల్ ॥ ౧౮౨

క॥ పైపైనఁద్రిప్పుచుండుట
యేపని మనమేకెపుడది యెట్లేపోసి
యీపగిదిమంత్రపఠనం
బేఁని జీవాత్మనీకు నేమేఁ గానీ ॥ ౧౮౩

క॥ అటునిటుఁజూడకకదలుచుఁ
దటుకుననిజధర్మమునందుఁ దద్దయుఁబ్రీతిన్
బటుతరభక్తినినిల్పిన
ఘటికామాత్రమునఁ గల్గుఁగైవల్యమిలన్ ॥ ౧౮౪

క॥ ఓంకారముస్మరియింపుము
హంకారమువిడువుబుంకనైననుద్వరలో
శంకలువాయు భవానీ
శంకర మానందకరము సాధులకదియుః ౧౫

క॥ కృతకృత్యుఁడుండుఁగాస్థా
కృతినిర్వృతినొందుచుండుఁ గేవలమాస్మ
స్థితినుండు నెందుఁగనమత
దితరమునిరుపాధికుఁడయి యిలఁగల్గెనేనః॥ ౧౪౫

తే. గీ॥ బోధఁజేయుటమాని చిన్ముద్రఁబూని
కాలమొకరీతిఁగడుపు విష్ణాని వాని
హృదయమగు నిజముగవిష్ణుపదము తత్త్వ
బుద్ధిహెచ్చును సర్వసంసిద్ధిగలుగు॥ ౧౪౬

తే. గీ॥ తత్త్వవిదులము మాకేల ధర్మచయము
చెలఁగి యష్టాంగయోగముల్ సేయనేల
మంత్రతంత్రమ్ములేల కర్మమ్ములేల
నున్న లేమున్ననొక్కటే యునికిగాదె॥ ౧౪౭

చ॥ సరసము సాత్త్వికంబు ఫలసారసమన్విత మార్యసన్నుతం
బరమరలేనిహేస్తముల సాదరమొప్పఁగ సబ్బుఁబట్టడో

గిరమది శాంతిజాయుక మకిల్బిషమచ్యుతసుప్రసాదమై
పరముసుఖః ఖ్మనీఁగలుగుపావనవస్తువు గానదాని కై
కరతలభిక్షఁ జేసెద సుఖమ్ముగఁ బుణ్యగృహాంగణమ్ములన్॥

మాలిని॥ జయ శ్రుతిపరాత్మా సర్వవేదాంతరాత్మా
నిఖిల వనకర్తా నిశ్చలానాంప్రవర్తా
బుః జ భజనీయః స్వోక్తకీర్త్యానః మేయః
జనః ఃవరభర్తా జన్మకర్మాపహర్తా
నిఖిలకలుష సేతుః నిత్యసౌభాగ్యహేతుః
సుదక్ష్యమపాశ స్సోసూమాకాశ కేశః
రతిపతిజనక శ్రీ రామరామేతిసంజ్ఞః
పరమపురుష ఈశః పార్వతీపార్శ్వదేశః ॥ ౧౫౦

క॥ అనిచల్లగధర్మాంబుం
గనిభక్తికిమెచ్చియిట్లుకౌతుకమునఁదా
ననియెన్ శుభవాక్యముజగ
మునఁబతిసద్భక్తిఁగొల్చుముదితలకరుదే॥ ౧౫౧

క॥ శ్రీకరుణావీక్షణమున
పాకంబడుచుంట వాక్కు సత్యముసుమ్మా
నీకెప్పుడానఁగిప్రోచుత
లోకైకగురుండు జ్ఞానలోచనమమ్మా ॥ ౧౫౨

పరమహంసబోధవిని రాజశేఖరుండు కృతజ్ఞతాపూర్వకంబుగ స్తుతించి నిజపురంబున కరుగుట.

క॥ గురుదేవ స్తవరూపక
పరమాద్భుతబోధ కరుణఁబల్కెన్ దనకై
పరమాప్తుఁడనివినిస్తుతి
కరమానందించి ముట్టెఁగైవల్యంబున్ ॥ ౧౫౩

క॥ కృతకృత్యుండయ్యును దన
కృతజ్ఞతఁదెలుపుచునిట్లుకీర్తించెన్ భూ
పతిపరమహంసపుఁడా
కృతిఁదాల్చినబ్రహ్మమనుచుఁ గేవలభక్తిన్ ॥ ౧౫౪

క॥ దంగలనార్గురఁబట్టెర
సంగంబెడబాసి శాంతిసమకూరెన్ శ్రీ
రంగనికృపనాకిటుఁదెలి
యంగఁబలికిలేనిమెఱుకినదిమితివివిభూ ॥ ౧౫౫

క॥ స్వామీనినుఁగొలుచుచునే
నేమంబేమియునులేమి నిష్ఠయులేమిన్
గామించినఁగేవలకృపఁ
గామించితి భక్తులట్లకాగురుమూర్తీ ॥ ౧౫౬

క॥ జేజేమొక్కులుదక్కఁగన్
నేఁ జేసినదేమిగలదు నిజముగ నీకున్
యోజన లేక యనీపద
రాజీవములిచ్చినావురా గురుమూర్తీ॥ ౧౫౭

క॥ వాసన నాశముఁ జేసితి
దోసంబెడబాసె నీవతోఁ జెదవెందున్
గాసిలఁ జేసితి దండము
తోసరి నన్నుఁ గైకొనుకృపతో గురుమూర్తీ॥ ౧౫౮

క॥ నీసరినీవేసరి గురు
కేసరి భవమత్తదంతికేసరి ధరనే
నీసరికింగననీసరి
నీసరనన్ నిలుపఁబ్రదుకనే గురుమూర్తీ॥ ౧౫౯

క॥ శరణంబై భవసాగర
తరణంబై ధన్యులకిలఁ దత్త్వప్రాప్తిః
గరణంబై భక్తులకా
భరణంబైసట్టి పాదపద్మముఁ గొలుతున్॥ ౧౬౦

క॥ జీవత్వంబజ్ఞానము
భావింపఁగ లేనిదయ్యెఁ బ్రారబ్ధమునన్
నీవిధములఁ దలఁచూపెడు
వేవేయుపసంహరింపవే గురుమూర్తీ॥ ౧౬౧

క॥ మౌనంబున ధ్యానంబున్
ధ్యానమున జ్ఞానమబ్బు ధన్యుల కెందున్
మౌనమునీ వాక్యంబుల
చేనగు నవి గల్గు భక్తిచే గురుమూర్తీ ॥ ౧౬౨

క॥ దేహాదులు నేఁగానని
మోహంబును వదలి మొదటి మూర్తింగని సం
దేహము విడుచుచు లోనన్
సోహమ్మని జపము చేయనౌ గురుమూర్తీ ॥ ౧౬౩

క॥ సోపాధికుఁడాభాసుఁడు,
రూపంబులు లేని యాత్మ రూఢిగ నొకఁడై
దీపించు స్వేచ్ఛారాముఁడు,
పాపంబీ జీవుఁడెవఁడు భ్రమ గురుమూర్తీ ॥ ౧౬౪

క॥ మన మేకాగ్రత లోకం
బును సంహారంబుఁ జేయుఁ బూర్ణంజేయున్
దనుతత్త్వ మబ్బఁ జేయున్
ఘన తేజఃపుంజమట్లుగా నొగిఁ జేయున్ ॥ ౧౬౫

ఆ॥ వె. పరులఁ జూడకునికిఁ బాపంబు నశియించు
గురుని బోధమహిమ గుఱినిఁ గాంచు
నాత్మ నాత్మఁ గనిన నానంద ముదయించు
నాత్మ కాత్మ విడున కంతరంబె ॥ ౧౬౬

క॥ తప్పనుభవబంధంబులు
తప్పక నీపాదసేవ దప్పక సేయన్
జెప్పా నీకది వానికి
గొప్పా నీమహిమఁ జెప్పఁ గోరితి నప్పా ॥ ౧౬౭

క॥ స్తుతిఁ జేసి స్వధర్మముఁ బాలన
స్తుతిఁ జేసి స్వధర్మపాలనముకన్నన్ శ్రీ
పతి మెచ్చఁ బడయ వేఱొక
గతి లేమిన్ దెలిసి గురునిఁ గని యిట్లనియెన్ ॥ ౧౬౮

గీ॥ పోయివచ్చెద నిఁక సంపూర్ణవిద్యఁ
బడసినాఁడను నీకృపఁ బడసినాఁడ
నీదుసన్నిధి పెన్నిధి నిజము నాకుఁ
గాన సెలవిమ్ము తిరిగి రాఁగలుగువలను ॥ ౧౬౯

క॥ ఓమ్మనియె నంత సద్గురుఁ
డమ్మానిని మంత్రివరుఁడు నాజ్ఞవడసి దై
వమ్మొందఁ దలంచుచుఁ దద్ఘట
నమ్మున [illegible] గమ్ముచు [illegible] వెడలెన్ ॥ ౧౭౦

క॥ నిజరాజ్యమునకుఁ జేరఁగ
నిజవర్గముతోడ నృపతి నియమాత్ముండై
నిజధర్మాచరణంబున
ప్రజల నవరతమ్ము బ్రీతుఁ జేయఁగ గురుభక్తిన్ ॥ ౧౭౧

క॥ చనుచుండి మాటిమాటికి
మనమూరక దేశికేంద్రు మఱలుకొనంగాఁ
దనలోఁ దానిట్లుస్మరియిం
చెను దేశికు సతనిబోధ శ్రీపతిగాథల్ ॥ ౧౭౨

— రాజశేఖరుండు మార్గంబున హరిహరులస్మరించుట.;—

క॥ ఓమ్మనఁగా గురుమంత్రం
బోమ్మనమంగళకరంబు నూహింపంగా
నోమ్మనసంగీకారం
బోమ్మనిజపియించిపరము నొందెదనింకన్ ॥ ౧౭౩

క॥ సంకటములు తొలఁగింపఁగ
శంకలుహరియింపఁ బరమశాంతినినింపన్
గింకరులకుఁ గలియుగమున
వేంకటపతిగాక బ్రహ్మవేత్తలుగలరే ॥ ౧౭౪

ఉ॥ చక్కనివాఁడు సాధువులఁజల్లనఁజేసెడుసద్వ్రతంబువాఁ
డొక్కఁడు సద్గురుండునయనోత్సవముంబొనరింపసాఁటితోఁ
దక్కినలోకముంగనఁగ దాసునకేమిటికొక్కటక్కటా
దిక్కులఁబెట్టకింక ననుఁజేర్పుమునీపదపంజరంబునన్
మక్కువతోఁడనిల్చి యనుమానమువీడఁగ భక్తకోటికిం
పెక్కఁగఁబల్కుచుందుజననీ భవదీయమహాత్మ్యమెంతయున్ ॥

ఉ॥ అంతయునీప్రభావమని యారయు శాంతమునాకునిచ్చుప
ర్యంతము దీక్షితుండనయి యానెదనీపదపద్మసారమ
త్యంతముభక్తితోడఁబరమాత్ముఁడవాప్తుఁడవీవయాటశ్రీ
మంతులఁజేయకిట్లు జనమాత్రులఁజేసెదెరామదాసులన్ ?

—: రాజశేఖరుండు మంత్రికి గురుప్రభావంబు దెలుపుట:—

క॥ ఓమంత్రివర్యకంటే
యామహనీయునిసుమూర్తి యామఱుబోధల్
నీమదికేమో సాక్షా
ద్దామోదరుఁడట్లు నాకతండునిజంబౌ ॥ ౧౭౭

క॥ ప్రామాణికబుద్ధిఁగల
భూమిసురుల్ గలరుగానిబుద్ధింబోలన్
సామాన్యమెందు లేదను
నీమహనీయునకుసాటియే మంత్రివరా ॥ ౧౭౮

ఉ॥ అంతటివాఁడు లోకములయందునునెందునుఁగానరాఁడు వి
శ్రాంతిపరాయణుండు భవసాగరతారకమార్గరక్షశ్రీ
కాంతుఁడుమానవుండెకద జ్ఞానమునన్ సకలాఖిమెచ్చ వా
క్కాంతుఁడు విద్యలందుమమకారవిహీనుఁడహీనతేజుఁడున్

క॥ వదలించెసంశయంబులు
సదయుండాపరమహంస సద్బోధలచే
మదినిల్పెనాత్మతత్త్వము
గదతద్భజనంబె మనకుఁగైవల్యంబౌ ॥ ౧౮౦

## —: పారమార్థికస్నేహప్రశంస :—

క॥ తత్త్వజ్ఞుల మిత్రత్వము
సత్త్వముతోఁగూడియుంటసత్యము నిర్వ
క్రత్వముతో నడచును బం
ధుత్వమ్మహలికి పరమతుచ్ఛంబిలలోన్ ॥ ౧౮౧

క॥ అమలంబై వికసితహృ
త్కమలంబై నానుపాళిత త్త్వబలంబై
సమలంకరణంబై వే
దమయంబై యాప్తమూర్తిధన్యునిఁ జేయున్ ॥ ౧౮౨

క॥ దేహంబులు వేర్వేఱఁట
స్నేహితులకునాత్మయొకఁడు సిద్ధంబఁట సం
దేహము లే కిటుఁగనియుఁట
మోహముహరియించి మొదటిమూర్తింగనుటల్ ॥ ౧౮౩

క॥ స్నేహితులు లేనిపశువుల
కూహింపఁగనగునె బ్రహ్మము నెడురీతుల్
దేహముविడవలె మోహము
సోహమ్మనుజపముకుదురుచో మంత్రివరా ॥ ౧౮౪

సీ॥ మిత్రుఁడు లోకబాంధవుఁడు మేటినృపుండుభిషగ్వరుండు వే
దత్రయమూర్తి ముక్తులకుద్వారముదీయుమహాత్ముఁడాత్మ
జిత్రవిభూషణుండు దరిఁజేరసహింపరుసన్నిధిన్ గటా (దుర్

మిత్రుఁడులేనిజీవనము మేదినిఁగల్గునెయెఱికైననీ
చిత్రముగాంచిపుత్రులనుఁజేర్పుటచేరుటవట్టిమాట స
ర్వత్రనిజార్తిఁబాపఁగ నవశ్యముదెంతొ భజింతురంతయే ॥

క॥ పరవశతఁ జరియించుచు
గురుపుత్రులుగలియుశాంతికుదురుసుధరలోఁ
బరరంధ్రాన్వేషణత
త్పరులగుదుర్జనులు గలియఁ బాడియె సుంత్రీ ॥ ౧౨౬.

క॥ ఎప్పటికైననుసాహస
మొప్పుగజనియింపవలె నపాయపాత్రంబుల్
దప్పకగురునిఁ గొల్వఁగ
ముప్పేఁగోకులకుఁదనకు మోక్షమునిజమౌ ॥ ౧౨౭

క॥ కోరినదానివిచారణ
సేరక జేయఁగనేల హితమదివేత్తై
దూరంబైనను బోధలఁ
గోరుక గాధలనుదూరుఁ గోరనికతనక ॥ ౧౨౮

క॥ నిష్కల్మషహృదయులకగు
నిష్కారణమైనప్రేమనిర్వృతినొందక్
ముష్కరుఁడెవ్విధిఁదెలియున్
శుష్కపువాక్కులనుమించుచుక్ మతనుఁగుచునుక్ ॥ ౧౨౯

ఉ॥ పాదుపడెన్ జగంబు భవపాశమువిప్పెడుబాంధవుండు కా
పాడెదుబాంధవుండొరునిపాపముచూచిసహించుబాంధవుం
డేడనుగావరాఁడు పరమేశ్వర సద్గురుమూర్తినిన్ వినా
లేఁడుహితుండులోకమున లేఁడనిచాటెదమాటిమాటికిన్॥

క॥ నీచుండిల నాఁచుంబలె
నే చెఱచున్ జీవనంబు నెప్పుడుఁబైగాఁ
దోఁచున్ గదస్వామింబలె
దాఁచున్ గదమిత్రమూర్తి త్రాఁచుంబలెనే॥ ౧౯౧

ఉ॥ వెన్నలరాత్రులందుఁ గడువేడుకతోఁ జెలికాండ్రఁగూడిసం
పన్నులుక్రీడసల్పగఁ బ్రపన్నులుసద్గురుగొల్వఁ జల్లగాఁ
గన్నులఁగానలేమిఁ దనకాకబయల్పడ దుష్టవార్తలన్
బన్నడునీచునిన్ జదుఁడుపాసనఁజేయును బాపవృత్తికై॥

క॥ ఆగురుకృపఁదన్ బాత్రుల
పై గర్వమువిడిచి పారమందెదుమనకున్
బాగగున కపటసఖ్యము
తోఁగాలముగడపుటింకఁదోలివలె సచివా॥ ౧౯౩

క॥ మనసఖ్యముపూర్ణంబై,
కనునీచులమనము నెంతకలఁచినకైనన్
మునిజనులకు ముదమొసఁగిన
మనమింతయుమంతలేక మనమలెననున్॥ ౧౯౪

క॥ పురిఁ జేరి శాంతి నుండిరి
పరమార్థ మరంద పానపరవశులై స
ద్గురువర చరణంబుల మదిఁ
గరమారాధించు వేడ్కఁ గలకాలంబుల్ ॥ ౧౯౫

—: రాజశేఖరునకుఁ బుత్రుఁడుదయించుట. :—

క॥ ప్రాక్తనవాసనలన్ గురు
శక్తినిఁ బోఁ దోలి నూత్న సామగ్రిసం
యుక్తుల భోగాసక్తుల
ముక్తులఁ జేయుబుతు రాట్లు బుధులు నుతింపన్ ॥ ౧౯౬

గీ॥ రాజశేఖరుండు రాజీవనేత్రవ
సంత కాలమున వనాంతరమున
సంతు లేని చింత చాల బాధింపంగ
హరినిభక్తి మ్రొక్కె సంతవింత ॥ ౧౯౭

క॥ మలయాచలపవమానుఁడు
కలఁచెన్ గామానలంబు కాంతయుమదిలో
వలచెను పెనిమిటిఁ గొలిచెను
నిలిచెను గర్భంబు మానినీ! మానినికిన్ ॥ ౧౯౮

గీ॥ దేవకార్యంబు సాధింపభావజుండు
జీవరూపంబుఁ దాల్చె నా భూవిభునకుఁ
బుట్టెఁ బుత్రుండు పురజనుల్ పొంగియాడఁ
దల్లిదండ్రుల యుల్లంబు చల్లఁగాగ ॥ ౧౯౯

క॥ రంజనమీాఅనతనిని ని
రంజనుఁడనిపిలిచి యబ్బురంబుగఁబోషిఁ
పం జన్న నాఁడెమ్మాత్రివ
రుంజేరి ప్రసంగముఁబొనరుచు నవ్వించుః ॥ ౨౦౦

క॥ చన వెఱ్ఱిడై నకొలఁదిని
మనమునంశసయమువిడిచి మాటికిఁదానే
మనబుజ్జగించుచుండుటఁ
గని యొకనాఁడతనిఁ బ్రశ్నగావించెనిటుల్ ॥ ౨౦౧

—:నిరంజనుండు జీవుఁడను నపరనామంబును బొందుట.:—

క॥ నన్ను నిరంజనుఁడని యెద
రన్నా యుద్దాని కేమియర్థంబనఁగాఁ
దన్నామము శివపరముగ
నెన్నంబడునంచుఁబల్కె నెంతయుఁబ్రీతిః ॥ ౨౦౨

క॥ అనుటయు నేజీవుఁడనగు
దునుగద నాకెట్లుచెల్లుధూర్జటినామం
బని తననుజీవుఁడనవలె
ననిపట్టుఁబట్టు పట్టియాశ్చర్యముగః ॥ ౨౦౩

క॥ గారాబుపట్టిగాపుస
నారీతిః జీవుఁడంచు ననసాగిరిగా
పౌరులుజననీజనకులు
ప్రేరేపఁగఁ బాలునకుఁబ్రీతిజనింపః ॥ ౨౦౪

రాజశేఖరుఁడు నిజకుమారుని గురుకులంబునకుఁ బంపుచు

నీతిగఱపుట.

క॥ యుక్తవయస్కునిసుతునా
సక్తినినునీతుఁ జేసి సద్విద్యలవి
ధ్యుక్తముగ గురుకులంబున
భక్తింబఠియింప నృపుఁడు పనుపుచుఁబలికెన్ ॥ ౨౦౫

క॥ సరసంబై భక్తాళికిఁ
బరుసంబై యెద్దిరోఁచు భ్రష్టాత్ములకున్
ధరనాఖ్యంబే లేనిది
గురువాగ్ఝరిగొల్వు మాత్మకుశలతఁదనయా ॥ ౨౦౬

గీ॥ గురునిసన్నిధినైన సంకోచమున్న
గుణముకుదురునె లక్ష్మితోఁగూడియున్న
విష్ణువేపేదయైనచో విత్తమేల
గురుఁడు పరదైవతంబనుకొనుము మనుము ॥ ౨౦౭

ఆ. వె॥ తల్లిమాత్రసాని తండ్రియుగురుఁడైన
వారివారిపనులు వారొనర్ప
లేరు మోహమాపలేరుగా నిజమిది
మమతమబ్బుఁదెచ్చుమహిమచచ్చు ॥ ౨౦౮

ఆ. వె|| పరులధర్మమెంతబాగనితోఁచిన
దానిఁ జేయకుంట ధర్మబుద్ధి
చూచువానినెల్ల నాచరించిచెడును
స్వీయధర్మమందుఁ జింతమందు || ౨౦౯

ఆ. వె|| లోకమన్న పెద్దకాకులమూకన్న
ముద్దకైననఱచు గ్రద్దకైన
దెబ్బకైననఱచు దీనినైజంబింత
లోకమందు దూఱఁబోకు జీవ || ౨౧౦

ఆ. వె. అఱచువానిఁజూచి వెఱచువాఁడెవ్వఁడు
అఱచువారు పనులుచెఱచువారె
అఱచుకాకిచేఁత నదలింపనదెపోక
పెద్దవానిఁజూచి ప్రేలబోకు || ౨౧౧

ఆ. వె|| బుద్ధిలేనివాఁడుబుధునిసేవింపంగ
మెచ్చునంచుఁదలఁచు మెచ్చఁడతఁడు
ధన్యుఁడైనవాఁడుదత్త్వంబుమెచ్చుగా
భక్తపాదపద్మబంభరంబ || ౨౧౨

క|| పంటన్ గలిగిననాలుక
మంటన్ బాపంగమందు మహినెపుఁడైనన్
గంటన్నమలునె గురుకృప
కంటెన్ శరణంబువేఱకలదే జీవా || ౨౧౩

క॥ వేసముతో సేవించుచు
నాసలు నెర వేరకునికి నసమర్థునిఁగాఁ
జేసెను గురుఁడని కుందున్
దోసము పలుకంగ నెంచు దుర్జనుఁ డటు పై ॥ ౨౧౪

క॥ వేసముతో యత్నించిన
వీసము లాభంబు లేను వెతకలుగుట యే
దోసము గుణమ్ముఁ దెలియక
జేపన యుపదేశ మెట్లు సిద్ధించునొకో ॥ ౨౧౫

క॥ గురునుపదేశము వడయక
పరమార్థము లనుభవించు పండితు లకలా
ధరలో వెలసిరి నేటికిఁ
దరణోపాయంబు గ్రంథతతియే చూపున్ ॥ ౨౧౬

క॥ తమతమవాదంబులచేఁ
దమ మెచ్చెడుఁగాని దానఁ దత్త్వజ్ఞానం
బమరునె సద్గురుదీక్షల్
భ్రమలని వచియింప వారి ప్రారబ్ధంబే ॥ ౨౧౭

ఉ॥ కాంచిన మాత్ర నే సుఖము గల్గు నె కల్గు నె పూర్ణభావమున్
గాంచిన దేశికేంద్రుఁహరిగాఁ బరుగా మదిఁ గాంచకున్న న
భ్యంచిత రీతి నర్చనల నార్తినివారణ గాంచకున్న స
త్కాంచనముల్ ప్రకీర్ణమున దాల్తురె భూషణనౌ నర్పకెవ్వరేన్ ॥

క॥ ఎటులున్నను గురుమూర్తిని
బటుతరసద్భక్తిఁగొల్చు పండితుఁడైనన్
దటుకున మోక్షంబబ్బున్
గుటిలుండై చెడును బరమకోవిదుఁడైనన్ ॥ ౨౧౯

క॥ శైష్యోపాధ్యాయికచే
ఋష్యాదులుమున్నుఁగాంచి రిహపరసుఖముల్
పోష్యముగాదని కలిని మ
నుష్యాధములదివిడిచి వినోదింత్రుగదా ॥ ౨౨౦

క॥ పుత్రుండై గురుబోధకుఁ
బాత్రుండగుఁ గానితనదు పాండితినా స
ర్వత్రయిది యెనిశ్చయ మి
ద్ధాత్రిన్ గురుకరుణకన్నఁ దారకమున్నే ॥ ౨౨౧

క॥ నూటిననాదముమ్రింగిన
జాటున్ బ్రాణములరుగమి శాస్త్రార్థములన్
జూటిననూరక చెవిలో
నాటునుజ్ఞానాసలంబహో శీఘ్రగతిన్ ॥ ౨౨౨

క॥ ఈరీతిగాంచి యోగులు
ధారణనభ్యాసముననుదార్ఢ్యముకలుగన్
జేరుదురు శ్రీనివాసుని
ధీరతగురుబోధమునాత్మఁ దెలియుచు నెపుడున్ ॥ ౨౨౩

గీ॥ భేదబుద్ధినిహరియింప వేదవిదులు
సేయుచుందురుచిత్రముల్ శిష్యవరులఁ
గూర్చి యద్వానికెంతయుఁగుండకునికి
యొగదా సర్వసంసిద్ధి యెంచిచూడ ॥ ౧౧౪

కం॥ గురుదేవత్వ స్థితిగలుగఁగఁ
గరమారాధనము చేయుఁగలుఁగుదువనుచున్
గరువముఁజెందకుజీవా!
కరుణాలుండాతనిన్నుఁగాచునతండై ॥ ౧౧౫

గీ॥ పాలుపిసుకగోవునకగు భంగపాటు
వత్సముకుడువంగనగు మహోత్సవంబు
పండితుఁడు ప్రజకజ్ఞానిభంగినుండు
విద్యనిజభక్తులకునిచ్చు వేడ్కఁబాల ॥ ౧౧౬

కం॥ పండితులనుగపటముతో
మెండుగసేవించియైన మేలుఁబడయునే
దండుగయాతనిశ్రమమది
పెండియుఁ బాపంబుసర్వవిధములఁబెంచున్ ॥ ౧౧౭

కం॥ త్రుంచున్బుణ్యము సభలన్
వంచన మొనరించు దుష్టవాసననించున్
జించున్గొంతుక పెద్దఁగ
ముంచున్ భ్రష్టత్వుఁజేసి ముల్లోకములన్ ॥ ౧౧౮

క॥ కానన్ జ్ఞానము నిచ్చెడు
వానిని వదిగొనువాఁడు వైరాగ్యంబున్
బూని భజింపఁగ నగుని
త్యానందముతోడ శుద్ధుఁడై సతతంబున్ ॥ ౨౨౯

॥ ఉన్నదున్నట్లు దెలుపంగ నుత్తములిల
యత్నమొనరింత్రు తమవారలన్యులనెడు
భేదబుద్ధిని బ్రియము నప్రియము నెందుఁ
జేయరు మహాత్ములకిది విశేషగుణము ॥ ౨౩౦

మ॥ వరమాగ్రంథములందగు లోకానుట సంవాదంబు చేముక్తినీ
తరమా మానము మానుమా కృపల సత్తత్త్వంబు బోధించు శ్రీ
గురుమూర్తిన్ భజయింపుమా మదిని సంకోచింప "కాచార్య
వాన్
పురుషోవేద" యటంచుఁ బల్కఁగద సంపూజ్యంబులౌ
వేదముల్ ॥ ౨౩౧

క॥ అనుజసఖుని బోధంబు విని
వినయంబున రాజసుతుఁడు వెడలఁగ నారా
యణపౌరాణికుఁ డంతన్
దనసుతునిన్ నిల్పి చెప్పె ధరణిపు నెదుటన్ ॥ ౨౩౨

నారాయణభట్టు నిజకుమారుఁడగు నన్నంభట్టును
రాజసుతునితోఁ బంపుట.

క॥ నీసుతునకుసాయంబుగ
భూసురునిసుశీలుఁగొల్చి పూర్తిగవిద్యా
భ్యాసముచేసి తరింపఁగ
నాసుతునిన్ వెంటఁబంపు నరపతి!కృపనన్ ॥ ౨౩౩

క॥ అంగీకరించెభూపతి
మంగళకరమంచువిప్రమాణవకునితో
సంగము నిజసుతునకు, ను
ప్పొంగుచుభూసురుఁడు తన్నుఁబొగడుచునేఁగన్ ॥ ౨౩౪

క॥ నృపసుతుఁడువిప్రసుతుఁడును
నృపునాజ్ఞసుశీలుకడకు నెయ్యమునన్ దో
నుపచారకులెవ్వరులే
కపయనమైచనిరి విద్యఁగఱచెడు వేడ్కన్ ॥ ౨౩౫

క॥ గురుకులముఁ జేరియిరువురు
గురుతరసద్భక్తి దేశికునిపదములమ్రొ
క్కిరికరుణాళుండగుభూ
సురుఁడున్ సంప్రీతివారిఁజూచి గ్రహించెన్ ॥ ౨౩౬

క॥ కాలోచితకృత్యంబుల
బాలురుసక్రమముగాఁగఁ బ్రతిదినమున్శ్రీ
లోలార్పణముగఁ జేయం
జాలిరి గురుపాదపద్మషట్పదవృత్తిన్ ॥ ౨౩౭

—: సుశీలుఁడు జీవునకు నన్నంభట్టునకునీతిగఱపుట. :—

క॥ ఒకనాఁడుగురుఁడువారల
సకలాత్ములఁజేయనెంచి సద్వాక్యములన్
బ్రకటించెనిట్లు సత్కృప
నకలంకస్థితినివార లాలింపంగన్ ॥ ౨౩౮

ఆ. వె॥ అందఱన్నిగోరి యాస్తులెల్లలోకంబుఁ
దెలియలేరు హరినిఁగలియలేరు
కన్నుముక్కువలెనె కాంచునావాసనల్
జగముదూఱవాదు శాంతిరాదు ॥ ౨౩౯

ఆ. వె॥ సర్వముహరియంచు సాధులు తెలిసిరి
మున్ను నేఁటికిట్లుమూఢతతికి
వేఱులేదటంచు విజ్ఞానమీయంగఁ
జిత్రమూర్తిఁదాల్చె శ్రీధరుండు ॥ ౨౪౦

క॥ చదివెడుశాస్త్రంబులచే
వదలదుసంశయము హరియవంచించినచోఁ
గదుపురలోనుబ్రవీణుఁడుఁ
గదయని లోఁగుందుచుండుఁ గద చిత్రముగన్ ॥ ౨౪౧

క॥ చదువులుచదువఁగఁజదువఁగ
వదలదుసంశయము శాస్త్రవాసన హెచ్చన్
మదిశివపదములనిల్పఁగఁ
గుదురునుగుదురైనకుమరు గురుతరభక్తిన్ ॥ ౨౮౨

క॥ అన్నముతినవలెనాఁకలి
సన్నంబౌనంతవఱకు సత్యముఁదెలుపన్
సన్నతిగురుఁగొల్వఁగవలె
నున్నంతవఱకుశరీరముండును రెండున్ ॥ ౨౮౩

క॥ భక్తియనికొందఱంద్రు వి
రక్తియయనికొందఱంద్రు రహిరెండొకటే
రక్తివిరక్తులయోగము
యుక్తినిసాధింపఁదాను యోగమనఁగున్ ॥ ౨౮౪

క॥ రెండునునొక్కటనుండును
రెండింటనునుండునొకటి రెండునునొక్కై
యుండును సిద్ధులకున్ లే
కుండును భేదంబు తెలియకుండుటజీవా ॥ ౨౮౫

క॥ లోకముమెచ్చులకై తాఁ
దాఁకునువిభ్రాంతి దానితత్త్వముఁదెలియన్
లేకయగుందును కాకను
శ్రీకాంతునిభూరికరుణచేఁ జల్లఁబడున్ ॥ ౨౮౬

క॥ కట్టెఁ గట్టెఁ రాచినఁ
బుట్టునద్దాన నగ్నిపుట్టునదాఁకన్
బట్టువిడకుండవలెఁదాఁ
బట్టినపాదంబు నట్లుపట్టఁగవలెఁగా ॥ ౨౪౭

క॥ పండినఁదనభక్తికిఫల
మొండినగురుమూర్తివానిహేతువనెడువాఁ
డుండునిలనొక్కశిష్యుఁడు
ముండనమొనరించుకొనఁగ మూఢుఁడుతానై ॥ ౨౪౮

క॥ తనుమెచ్చినసద్గురుఁడను
దనుఁదిద్దిన దాపరించెదాంభికుఁడనుగా
మనసిచ్చిన మందుండను
వినయమ్మునయమ్ము విడిచివేయును శఠుఁడున్ ॥ ౨౪౯

క॥ వినయముగా సేవించుచు
ననయముయత్నించుచుండు నాచార్యునిలో
ఘనదోషములగణింపఁగ
వినయమ్ము నయమ్ము విడిచివేయును భళిరే ॥ ౨౫౦

క॥ ఛాత్రుండనఁగా గురునకుఁ
బుత్రుంబలె సంచరించిపోషణచేయన్।
ఛాత్రతగలవాఁడేత
న్మాత్రుఁడె గురుసేవఁజేయు మాన్యుఁడుజీవా! ॥ ౨౫౧

క॥ అక్కఱపట్టనివానికి
నొక్కి వచింపంగ వినఁడు నొచ్చెడు లోలో
జొక్కెడుఁ దమమద్దానన్
జిక్కగు దుఃఖములఁ బొక్కుఁ బేర్మిఁ దక్కన్॥ ౨౫౨

క॥ ఏనరుఁ గాంచిన లోకము
లోనెద్దియుఁ గానరాదు లో చూపునవి
జ్ఞానము గలుగును నాతం
డౌ నాచార్యుండు సర్వమౌ హరికృపచేన్॥ ౨౫౩

క॥ వేదాధ్యయనం బేజ్ఞా
నోదయజనకమని బాధ నొందుదురజ్ఞుల్
కాదది మార్గము జీవా!
యీఁదుచుభవ మాత్మధర్మమే పూనఁగనౌ॥ ౨౫౪

క॥ సద్వంశమందుఁ బుట్టక
హృద్వ్యథన్ హరిని నిల్పకిల నేఁగొ భ్రాంతిన్
విద్వాంసుఁడైనమాత్రన్
సద్వాదుండగునె ముక్తి సమకురునె సుతా॥ ౨౫౫

గీ॥ క్రమముఁదప్పిన సఫలతఁ గాంచకుండు
నెంతసామగ్రిగూడిన నెట్టిపనియుఁ
బిదపఁ జేర్చినరుచిదెచ్చు మొదలఁ జేర్ప
మొదలు చెఱచు నుప్పది సూక్ష్మము నిజంబు॥ ౨౫౬

క॥ పాపాత్ముఁడు సద్గురునకు
వ్యాపారమునందుదించి వైరాగ్యంబున్
లోపముఁ జేయంజూచును
గాపాడఁడుగదయతని నకారణముగహో॥ ౨౫౭

క॥ ఆలింతురుసద్బోధల
సోలింతురుగురునిమనము శుభవాక్యములన్
జాలింతురు తత్స్మరణము
చాలునెమఱియొకఁడువీనిసవరింపంగన్॥ ౨౫౮

క॥ వీలున్నయంతవఱకున్
గాలించెద రతనియందుఁ గలమహిమలనున్
జాలింతురతనిసేవలఁ
జాలఁగఫలియించు వెనుకసత్యంబసఁగన్॥ ౨౫౯

క॥ ఆలించిరిసద్బోధల
గాలించిరిశాస్త్రములను గలిదోషముగాఁ
బోలును బాలకులాలో
నాలోచనములకుఁగడఁగిరాటోపమునన్॥ ౨౬౦

జీవుఁడన్నంభట్టును విద్యార్థము దేశాంతరమునకుఁబోఁ బ్రేరేపించుట.

క॥ రాచకొడుకనియెఁ గంటే
యీచదువులరీతినిప్పుడెన్నియొచదువుల్
పూచెనఁటవానిఫలములు
నాచందములెఱుఁగమైతి మన్నంభట్టా॥ ౨౬౧

ఆ. వె॥ రాచకొడుకనొట బ్రాహ్మణునట్టుల
నేడ కేనిచనుట కెడములేదు
చిన్ననాఁటిసఖుఁడవన్న నీవైనపో
మ్మన్న! క్రొత్తత్రోవ లరసిరాఁగ ॥ ౨౬౨

గీ॥ అచిరకాలంబుననురాజునొదు నింత
లోననీవును లోకంబులోనివింత
లరసివచ్చితివా మనమిసుపురమును
సంస్కరింపంగవచ్చును సంఘమెల్ల ॥ ౨౬౩

క॥ అనియస్సంభట్టారకుఁ
ననిపెనుబరిగురులబోధ లాఁసిరాఁ
జ్జనపతిసుతుఁ డాతఁడుగన్
జనియెన్ వేమికి లోకసంగ్రహబుద్ధిన్ ॥ ౨౬౪

ఆ. వె॥ అరిగవిప్రసుతుఁడటం చనుశీలుండు
తెలిసి తెలియనట్లు పలికెనిట్లు
రాజసుతునిగూర్చి రమ్మనియోదార్చి
కలినిహితుఁడులేఁడుగద కుమార ॥ ౨౬౫

గీ॥ స్నేహమునఁబెంచు నుంచును శిరముమీఁదఁ
జిక్కువదలించుఁ బూవులప్రక్కనుంచు
నెంచుదోషంబునే గుణఘుంచునాత్రి
యుంచుకొనియున్న విడిచెనాముంచుపొంపి
వెంద్రుకలఁబోలెఁ గుటిలులవీరుఁడిలను ॥ ౨౬౬

## రాజసుతుఁడు సుశీలునియొద్ద సెలవువడసి నిజపురంబున కరుగుట.

క॥ వినిరాజసుతుఁడుమనమునఁ
దనదోషముఁదానెఱింగి తద్దయుశీఘ్రం
బునసంప్రదాయపద్ధతి
ఘనివిద్యలసంగ్రహించెఁ గదలెడుబుద్ధిన్ ॥ ౨౧౭

గీ॥ నిజసుతుండువిద్య నేర్చినాఁడని విప్ర
వరునివలనభూమివరుఁడువినుటఁ
బం పెమంత్రిఁ బెక్కుబహుమానములతోడ
గురునిసత్కరించికొడుకురాఁగ ॥ ౨౧౮

క॥ వచ్చినయమాత్యునింగని
చెచ్చెరజీవుండు గురులసేమంబరసెన్
దెచ్చినకానుకలన్నియుఁ
బుచ్చుకొనెన్ దేశికేంద్రుఁబూజింపంగన్ ॥ ౨౧౯

గీ॥ కానుకలనుభక్తిఁ గైకొని దేశిక
స్వామిపాదములను ప్రాలనతనిఁ
గుక్కుటమును మత్స్యకూర్మంబులనుబోలె
నంటె చూచెఁ దలఁచె నాత్మవిదుఁడు ॥ ౨౨౦

క॥ దీవించి సగురుమూర్తిని
జీవుండటసత్కరించి సెలవిండ్లోదే
వా! వోయివచ్చెదనునేఁ
గావించినదోసములనుగణియింపకుఁడీ ॥ ౨౭౧

క॥ మార్తాండజపపరాయణు
లార్తిధ్వంసకులు శంకరాత్ములు విద్యా
మూర్తులును దమోహర్తలు
స్మార్తులు భువికీర్తనీయసజ్జనులగుటన్ ॥ ౨౭౨

క॥ ఈతంత్రంబామంత్రం
బోతండ్రీ! యనఁగనేలనుత్సాహముతో
మాతలలనించితన్నియు
నీతత్త్వంబెఱుఁగుదీవనిజముమహాత్మా ॥ ౨౭౩

క॥ అనిగురుననుమతిఁబడయుచుఁ
జనియెన్నిజగేహమునకు సచివాగ్రణితోఁ
గనిజననీజనకులగ్రము
క్కనుజీవుండాడలెఱుఁగక కేవలభక్తిన్ ॥ ౨౭౪

—: రాజశేఖరుండు జయంతంబునకు వెడలుట. :—

క॥ మిత్రుండఁటసచివాగ్రణి
పుత్రుఁడుగుఱుఁగొల్చిపూర్వపుణ్యంబున వే
దత్రయిసాంగముఁగనినప
విత్రుండఁట, భవలతాలవిత్రుఁడుగుఁడున్ ॥ ౨౭౫

క॥ పరలోకముఁ గొనియాఁడని
తరుణీమణి నాకు సర్వదాతోడఁట శ్రీ
హరిపరమహంససన్నిధి
కరుగుటకింకొక్క తరుణమరయఁగలదే ॥ ౧౭౬

క॥ అనితనయునినిజరాజ్యం
బునకభిషిక్తునిఁగఁజేసి మోదంబునమం
త్రినిగనిసచివా! చెప్పవ
లెనా సకలమీ వెఱుఁగుదు లే యనికపెలెఁ ॥ ౧౭౭

క॥ కదలెడునిజపతి వెంబడి
మదిసంశయమింతలేక మానినియునుదా
ముదమునఁ తనయునిరాజ్యము
వదలుచునే తెంచె నింత వైరాగ్యంబే ॥ ౧౭౮

క॥ చనుచుజయాత్రికనుమును
మునిపరు దేసతెలిసి గురుమూర్తినిబోధఁ
దనమనమునఁగొనియాడెను
జనపతియువ్విధినిభక్తి సమరససూక్తిఁ ॥ ౧౭౯

—:రాజశేఖరుఁడు మార్గంబున గురుబోధము స్మరించుట:—

ఆ. వె॥ రమకు నెలవు లేమి రమణువక్షముఁజేరెఁ
గాళిఁజేరశివుని కాయమట్లు
నాకు నెలవు లేమి సీకృపాదృష్టిని
నిలిచినాఁడభక్తిఁగొలిచినాఁడ ॥ ౧౮౦

క॥ కేవలదృక్కై పురుషుం
డీవసుధఁ గొంతతడవ దెట్లో శాంతిన్
జీవించుచుఁ గ్రీడించిన
జీవన్ముక్తుండటండ్రు సిద్ధమువానిన్ ॥ ౨౮౧

తే. గీ॥ దృశ్యమెందాఁక దోఁచు నవశ్యమంత
దనుక శాంభవి నభ్యసించిన నరుండు
దృక్కుగా నిల్చు శాంతిని నిక్కముగను
సాధుజనకల్పభూజ! విస్తారతేజ! ॥ ౨౮౨

క॥ చక్కెర నెక్కడనుంచినఁ
జిక్కుంగ దచీమ నోటఁ జిక్కునె కుక్కిన్
దక్కినచోఁ గర్మంబునఁ
జిక్కఁడు జీవుండు హరిని జిక్కిన యేనిన్ ॥ ౨౮౩

ఉ॥ చెప్పినదానినే తిరిగి చెప్పుచునున్నను రామరామ! క
న్గప్పనుమాయ చిత్తము వికారముఁ జెందెడు సద్గురూక్తులన్
దప్పను జన్మబంధమని తద్జ్ఞులు వల్కుట దేశికేంద్ర! నా
కెప్పటికైన నీపదములే గతిగా నెరనమ్మి కొల్చెదన్ ॥ ౨౮౪

క॥ యోగంబననాత్మనిత్యో
యోగము తదితరముతో వియోగము మనమా
యోగవియోగముల పరి
త్యాగముఁ జేయఁగఁ బరాత్మయౌఁ బూర్ణతచేన్ ॥ ౨౮౫

క॥ ముక్తీచ్ఛన్ సద్గురువుల
భక్తిన్ సేవించి బోధఁబడ సెదువాఁడా
సక్తిన్ గలిగియునీచేఁ
వ్యక్తుండై ముక్తిగనఁడుతథ్యమురామా ॥ ౨౮౬

క॥ జ్ఞానముగలిగిన దానికి
మౌనము పరిపూర్ణశాంతి మానుటలోక
జ్ఞానముఁ బూనుటమౌనము
తానుండియులేకునికి యుదాసీనుండై ॥ ౨౮౭

క॥ ఓరీజీవుఁడనీవిఁక
లేరా పోయెదముమనము లేలెమ్మిఁక వే
యారామంబులఁదిరుగుచు
నీసైరన్ ద్రావిబ్రదుక నేరమె శాంతిన్ ॥ ౨౮౮

క॥ దేహంబానిత్యమ్మొ
గేహంబా బంధుజనుల కీర్తియ నీకీ
మోహంబా పోలెమ్మిఁక
సాహసమునఁబరమపదము సమకుఱుఁజుమ్మా ॥ ౨౮౯

క॥ మేలేయాలోచనమిఁక
నేలేయిదియంత విష్ణుఁడేలేతలఁపన్
జాలేయోగముఁబూనగ
వేలేమార్గములు వేనవేలేమనసా ॥

కం॥ జీవా! నిజబంధులవిడ
లేవా? నేఁ జెప్పినట్లు లేవఁగ లేవా?
లేవా? సౌఖ్యములటవిని
రావా? నాతోడ నాత్మ రమణుఁడు కాఁడా ॥ ౨౯౧

ఉ॥ సిగ్గొకయింత లేక వనసీముల కేగక దుర్మదాంధులన్
దగ్గఱఁ జేర్చి పేర్చితివి దారుణకర్మము నింక నైన నీ
బొగ్గులలోన మానికముఁ బొందెడు దుర్భ్రమమాని భక్తితో
సద్గురుమూర్తిపాదముల యాశ్రయ మొందుము మేలుఁ జెంద(మా॥ ౨౯౨

కం॥ ఆరామమందునా రా
మారాధనఁ జేయుమనము మా! రామేశా
కారత నొందుచు దుస్సం
సారానల మార్చు నమృతసారముఁ గ్రోలన్ ॥ ౨౯౩

కం॥ నేనొక పురుగును లోకము
లోనన్నియాజ్ఞ చెల్లు లోలన మేలా
జ్ఞానము బూనెద రామా!
నేనున్న దిసున్న నీవు నేననికన్నన్ ॥ ౨౯౪

ఉ॥ అన్నివిధమ్ములం దెలియ నయ్యెను జ్ఞానము సర్వసాధనం
బన్న గురూక్తి మోక్తి పరమాత్మత మొప్పయథార్థదృష్టిచేఁ
గన్న సమస్తమాత్మయగుఁ గాన విశేషము వాఙ్మయంబుచే
నున్నఫలంబు? దోషమగు నూరకయుండుట మేలుఁ జెందమా॥

క॥ తొట్టెన్ హాయిగ నాడెడు
పట్టికిఁ గన్నమ్మ చిలుకపందిరిఁ గూర్చెన్
నెట్టుచు సర్వంబుం బను
గుట్టుగ భజియింప భక్తకోటులఁ గూర్చెన్ ॥ ౨౯౬

క॥ కింకరుఁడే నిజమ్మైనన్
జంకంబని లేదు వానిచర్య యేమైనన్
శంకరమా నిజభవనా
శంకరమా శాంతికరము సంశయహరమా ॥ ౨౯౭

క॥ గురుచరణాన్వేషణత
త్పరవశతన్ సంచరించు భక్తులు గూడన్
వరమగు శుభకరమగు శం
కరమగు సకలార్థసిద్ధికరమగు దేవీ! ॥ ౨౯౮

క॥ జ్ఞానప్రాప్తికి సూచన
మౌనము బాహ్యాంతరంబు మఱచుట నిత్య
ధ్యానము నీపైఁ గుదురుట
యానందరసంబుఁ గ్రోలనాత్మస్థితియున్ ॥ ౨౯౯

క॥ కలకాలము హరిపదముల
నిలిచి జగంబులను జూడ నేరని కతనన్
గలవో లేవో తెలియక
వలెనను వాదంబు భక్తవరులకు నేలా ॥ 300

క॥ పరమార్థైకపరాయణుఁ
డరయంగాఁబోఁడులోక మాత్రస్థితిచేఁ
దరియించునుసంసారము
విరమించు రమించు మించు విభుఁడై శ్రీశా!॥ 30౧

క॥ గురుకేసరి! భూసురకే
సరి! నరకేసరి! త్వదీయసత్త్వము మాకే
సరి యిటుసద్యోగముతో
సరి కదపుట్టువులుమాకు సరిసరినీకున్॥ 30౨

క॥ పంకంబునఁబుట్టితినని
జంకెడుపద్మినికిముక్తి సమకూర్చుటకై
శంకరసహస్రకరుఁడై
పొంకంబునమిత్రమూర్తి పొడసూపుఁగదా॥ ౩౦౩

క॥ మనమునవాక్కునఁగాయం
బునఁజలనంబెట్టిదైన మూఢత్వంబే
యనఁదగులోనెలి శాంతిని
గనినంగదముక్తిపదముఁగను జగదంబా॥ 30౪

సీ॥ శ్రీపరమేశ్వరక్రీడయా లోకంబు
దానిచర్చింపనధర్మమగును
జర్చింపనెంచియోఁజాలువాఁ డెవ్వండు
చాలినతద్జ్ఞన్న జంతువెద్ది

లేనిభారముపైనఁబూనినజీవుండు
చేయుచుండునుదుష్టచేష్టితంబు
లనరాదువినరాదుకనరాదువేఁడొండు
తత్సత్తనుటనువేదంబులెందుఁ

గీ॥ జేయునదిలేమిఁ దెలియుటఁ జిత్తరువటు
దాల్చియున్నాఁడ దేహంబుదైనఘటనఁ
జేయుచున్నాఁడఁ జేయమి సేతరెంటి
మాయగాదోఁచుఁ బ్రదుకిట్లుమానుహేశ॥ ౧౯

క॥ సాదరముగఁ దాఁగోరిన
దేదియొయదిగల్గుఁ దపము నెచ్చుగఁ జేయన్
దాదాత్మ్యబుద్ధినిల్చిన
రాదగుపరిపూర్తివచ్చురా గురుమూర్తీ॥ ౨౦

ఉ॥ ఏమదిఁ దాత్మదృష్టులను నెంతయు శాంతినినించు సంచునా
కేమహనీయమూర్తికృత కేతరమూర్తిమనమ్ము నమ్మున
న్నేమరకేసుకీర్తి ప్రతియేమగువారికి రామరామశ్రీ
రామపదత్రయాత్మకులఁ బ్రస్తుతిఁ జేసెద మాటిమాటికిన్॥

సీ॥ పరమేశ్వరధ్యానపారీణుఁడైనస
ద్భక్తుండుసంసారపంకజాతఁ
సుమనస్సునాసర్వశుభములనిచ్చుబు
ధాళికిని బ్రధానమౌదునాఘ్నఁ

ై సూర్యనారాయణాఖ్యసర్వేశుండ
తనుఁ జేర నెడమిచ్చుజనముమెచ్చు
నిజధర్మపోషణనిరతాత్మమూర్తియై
తిరుగుచుజగముల తెగులుమాన్ప

గీ॥ నాత్మవిదుఁడౌట నాత్మయందణఁగియుండు
బయలుపడుచుండుదర్శిగఁ భక్తవరుల
మౌనముద్రనుబూనినజ్ఞానమూర్తి
శాంతికర్మాగసాసపర్యంతమూర॥ ౩౦౮

క॥ అయినది కాకుండఁగఁ జే
సియూరక చెడినది బాగుచేసెదనీ వే
నియమము లేకిటుచిత్రము
భయమేలా మాకు సర్వభద్ర! ముకుందా!॥ ౩౦౯

క॥ నేరమివిరతియు నేరుపు
సారామలభక్తిశక్తిసామీప్యంబుల్
సారూప్యము సాయుజ్యము
ధీరున కొకఁడౌటఁదపము దృక్కైక్యచేయుఁ॥ ౩౧౦

క॥ అలలుడగినసంద్రంబున
వలనుగలుగు మజ్జనంబు వలదందాఁకన్
వలనుగదా సంకల్పము
లడఁగిననీస్మరణఁ జేయునౌననుకొనిన॥ ౩౧౧

క॥ లంకెగదా జీవునకును
సంకల్పంబులకునవియు సమసినచో నే
వంక౯నిలుచునుజీవుఁడు
కింకరపరివృత్తినిన్నుఁ గీర్తింపహరీ! ॥ ౩౧౨

క॥ అలలవలె౯ సంకల్పం
బులుతన్నుఁ౯జుట్టిముట్టఁ బురుషోత్తముఁగే
వలభక్తిమంత్రరాజం
బులఁగీర్తనఁజేయు శక్తిముక్తియుఁగలుగు౯॥ ౩౧౩

క॥ శివరామబ్రహ్మలనొగి
శివరామబ్రహ్మలట్లచేయఁగనీవే
భువనములందీవ్రగతితో
నవిరళముగసంచరింతువనమాలికరా?॥ ౩౧౪

క॥ ఆదిమమూర్తికిఁబ్రకృతివి
గాఁదెలియుదురాత్మవిదులుకళ్యాణి!నిను౯
మాదృశులకునాధారముఁ
నీదయయనిచెప్పనేలనేయిందందు౯ ॥ ౩౧౫

క॥ కోరనివికోరఁదఁగనివి
యూరకచేయించిచేయుచుండెదవీసం
సారమునీదనిశాంతిని
గోరికల౯విడిచినిన్నుఁగొలుచువఱకజా!॥ ౩౧౬

క॥ మిన్నకయుండుమునీకను
సన్నలమెలఁగెదము పరమసాధులలోనన్
బన్నగశాయీ! యెవరే
మన్నన్ భక్తులకులోపమా! నినుఁగొలువన్॥ ౩౦౮

ఉ॥ యోజనమాని శ్రీధరుఁబయోజభవార్చితు భక్తకల్పస
ద్భూజు స్వధర్మవర్తనముతోనలరించి తరించుచుండుస
ద్రాజితదీయవృత్తిఁగసి తత్తరపాటదిన్యాయమానెని
ర్వ్యాజసుభక్తికల్పితశివార్చనలన్ భవతాపమార్చెదన్॥

క॥ గురుబోధమహేశచరణ
సరోజసేవాచతురతసత్సంగతియున్
దరుణీమణిఘనయోగము
పరాపరసుఖములనొసఁగిపాపునుభవమున్॥ ౩౦౯

క॥ కరమనురక్తింబెంచును
పిరామమాత్మకునొసంగు విజ్ఞానంబున్
గరుణించిదానమిచ్చును
సరోజదళనేత్ర దేవి సద్గురుఁడిలలోన్॥ ౩౧౦

క॥ ఘనులుందురు మునులుందురు
వనమందిరమందు లక్ష్మి వసియించుఁగదా
తనుతాపమతనుతాపం
బునుబోవును వారిసేవపుణ్యముమనసా॥ ౩౧౧

క॥ ద్విజవర్గముద్విజవర్గము
భజియింపఁగరామఫలముభక్షింపగ౯
విజనస్థలిముక్తిఁగన
భజియింపంగల్గునెట్టిభాగ్యమునునసా॥ ౩౨౨

క॥ సత్యమునమ్మినవారిని
నిత్యమురక్షించువేడ్క నిజరూపముతోఁ
బ్రత్యక్షంబగుటనునా
కాత్యాయనిపదముఁ గొలుతు ఘనతరభక్తి౯॥ ౩౨౩

క॥ సర్వాత్మునిసర్వేశుని
శర్వునిదర్శించువేడ్క సద్గురుపదము౯
సర్వావస్థలఁగొలునఁగఁ
బార్వతి కృప శక్తినాకుభక్తునకిమ్మా॥ ౩౨౪

క॥ తపియింపఁగృపనుబెంచెదు
కపటంబు౯విడునశాంతిఁగాపాడెదవే
నెపముననైననన్బ్రోచెదు
చపలతలేకుండఁగొల్వఁజాలినదేవీ!॥ ౩౨౫

సీ॥ నిజధర్మమందుననిల్కడచే సర్వ
ధర్మంబులందునాదరముకరము
గురుమూర్తిసద్భక్తిఁగొల్చుటచేబేల
తనమదియెందేనికనమువినము

క్షమకల్మిఁబరులదోషంబులఁ దెలిసియుఁ
దెలియనివానియట్టులమెలంగి
తాఁజేయునుపకృతిఁదలఁపఁడెన్నఁడొరులఁ
దెలియనీఁడాత్మశుద్ధినిదలంపఁ

గీ॥ సర్వతంత్రస్వతంత్రత్వసరణిధరణి
శివపరావతారమనఁగఁజెల్లుఁగాని
మనుజమాత్రుఁడె యద్వైతమండనుండు
శాశ్వతుఁడు మద్గురుండు యోగీశ్వరుండు ॥ ౩౨౬

క॥ భగవద్భాగవతులసే
వగదానేనింకఁగోరవలెనుసదా ప
న్నగభూషణ యొఱుమరగిన
నగుబాట్లగు జన్మమెల్ల నానాగతులన్ ॥ ౩౨౭

క॥ దోషములఁబాపినిజపద
భూషలమముఁ జేయ నెంచిపుణ్యాత్ములసం
తోషమునకుఁదగువేషము
శేషాచలవాస! కలుగఁజేసితి జేజే ॥ ౩౨౮

క॥ ఎన్నదరెన్నదరెన్నద
రెన్నఁగ నీరూపులన్నియేయని తెలియన్
పన్నగపతినగపతి! యే
మన్నన్ విన్నఁగనుగొన్న నానందంబౌ ॥ ౩౨౯

చ॥ చల్లనినీటితో మనసుచల్లనఁజేసెడుపాటతోడమీ
తల్లియొసంగుసాదమునుఁదద్దయుభక్షణసేయునోటితో
ఫుల్లసరోజనేత్రుఁబరిపూర్ణుభజించుసుభక్తకోటితోఁ
బల్లవపాణితోఁబరమపావనమౌగురుమూర్తివాణితో
నుల్లముచల్లఁజేసినయయూరసుఖంబెద వేంక టేశ్వరా!॥ 330

క॥ మనమునని టుతలపోయుచు
జనపతినిజభార్యతోడజని యమ్మునిశాం
తినిగని తపమొనరించుచు
వనమునమునివృత్తినుండె వనజదళాక్షీ! ॥ 331

—: మంత్రి నిరంజనుని వివాహోన్ముఖునిం జేయుట :—

గీ॥ రాజ్యభారంబునహియించి రాజసుతుఁడు
మంత్రినసుసంప్రతించుచు మహిముఁగాంచి
ప్రజలఁబాలించుచుండె నృపతిమశక్తి
హేమకల్పకవల్లి! సాధ్వీమతల్లి! ॥ 332

గీ॥ అంతటునమాత్యుఁడాగి వివాహప్రయత్న
మునొనరింప నిరంజనుఁడనుమతింప
కునికినెంతయు మనమునవోర్వలేమి
బుజ్జగించుచునివ్విధిబోధఁజేసె॥ 333

ఉ॥ భారతమందు సత్కథలపారముగావినుచుండునీకు సం
సారమసారమంట యపచారముగాదె తలంచిచూడఁగఁ
ధీరచరిత్రముల్ బుధవిధేయపవిత్రపతివ్రతామణీ
చారుచరిత్రముల్ సకలసాధుచరిత్రలు కృష్ణకీర్తనల్॥ 334

క॥ శంకరుఁడర్థంబయ్యెన్
బంకజనాభునిహృదయ మభావంబయ్యెన్
బంకజభవుఁడున్ మ్యూకై
జంకిరి సద్భార్యలకయి సంశయమేలా! ॥ ౩౩౫

క॥ నమ్మవలెరాముసైనన్
నమ్మంగావలెను రాముసగుడిపమటియున్
నమ్మందగు నారాపుము
నమ్మంగారాదు సువ్వో!నయవిరహితులన్ ॥

క॥ అనుకూలపుసతియైనన్
మనమునురంజించు సుగనిమార్గంబింగున్
గానియగాపెదుపరలోకముఁ
దనపెనిఘటితసకుఁదాన దైవంబగులన్ ॥ ౩౩౭

క॥ నిర్వాణపదమునిచ్చున్
గర్వములేనట్టిరమణి కపటమువీడన్
సర్వముఁదెలియంబల్కున్
శిర్వంగాఁజేయుఁ దానుశక్తియయగుటన్ ॥ ౩౩౮

క॥ భ్రమరముకమలమునొక్కట
సమకూర్చినదేవుఁడిచ్చు సకలశుభంబుల్
అమరత్వమైననొల్లమి
సమరసమిథునము తనయెడసర్వంబుంటన్ ॥ ౩౩౯

క॥ తేజోబలయశములకై
భూజనులు భజింపఁ గల్పభూజముభంగిన్
దాఁ జేయును బరిపూర్ణుల
రాజీవదళాక్షి! మిత్రరత్నంబిలలోన్॥ ౩౮౦

క॥ గురుకృప సత్పథముంగని
తరుణీమణియోగమునను ధైర్యంబబ్బన్
బరమాత్మతోడ నైక్యము
నరపతి! హరికరుణచేత నరుఁడందుఁగదా॥ ౩౮౧

క॥ తనకిల శాంతి నొసంగెడు
వనితామణిగల్గియున్న వైరాగ్యంబున్
ఘనబోధమిచ్చుగురువరు
ననుకూలపువాక్యమొసఁగు నాత్మప్రీతిన్॥ ౩౮౨

క॥ నిజధర్మము భజియించుట
భజియించుట దేశికేంద్రు భామామణినిన్
భజియించుట భక్తాళిన్
భజియించుట యాత్మమూర్తిభజనము జీవా!॥ ౩౮౩

గీ॥ ఈశ్వరేచ్ఛవలన విశ్వంబుమఱచిన
గురునికరుణవలనఁ దరుణివలన
భక్తకోటివలనఁ బ్రాప్తించు మోక్షంబు
జాతరూపమూర్తి! సాధుకీర్తి!॥ ౩౮౪

-: నీరంజనుండు వివాహమువలదని స్త్రీనింద యొనర్చుట. :-

క॥ అనవినిజీవుండను మా
నినులఁ భువినమ్మరాదు నీచెప్పినచొ
ప్పనగానరారు ముదితలు
మనమునకుఁ శాంతినీరు మంత్రివరేణ్యా! ॥ ౩౪౫

క॥ కట్టింతురు కొట్టింతురు
పుట్టింతురు లేనిమాటఁ బూఁవుంబోఁడుల్
పెట్టింతురు విషమైనన్
గట్టా! యిటువంటిచిత్రకర్మము తగునే॥ ౩౪౬

క॥ మందుండై కాంతలకుఁ
సందిచ్చినఁజావునిజము సంశయమేలా
మందైనఁబెట్టుకుందురె
విందునకేయొప్పుకొన్న వెలఁదులుమంత్రీ! ॥ ౩౪౭

ఆ॥ వె॥ సమ్మతంబుసున్న స్వాగతంబేదన్న
నమ్మకంబులేదు నవ్వరాదు
బొమ్మరీతినుండు బొందికోమాత్రంబు
కొమ్మపట్టువిడుకొమ్మ గాదె ॥ ౩౪౮

ఉ॥ లేదుగదా కృపాలవము లేమలయందునఁ గాముకాళికిన్
లేదుగదా సుఖంబులవలేశము వారలయందు ధైర్యమా
గాదుగదా యథావిధిగఁ బ్రాంజలులై భజియించి మ్రొక్కినన్
బోదుగదా మనోమలినముఁ దరిజేరగ నెట్లుపూరుషుల్

ఆ. వె. చదువఁజదువఁజదువ సంసారమూఁబోదు
వంట లేదు కడుపుపంట లేదు
మంటమగనిజూడ మహిళాసభలనుంటఁ
జదువునకుఫలంబుశాంతిగాదె ॥ ౨౯౦

ఆ. వె. కంటనిద్ర లేదు ఘనముద్రయూగాదు
తిండిలేదు యోగముండికాదు
కరుణగలదుమెండు కామంబు లేదండ్రు
ధర్మమునకుఁగాంతిదాంతికాదె ॥ ౨౯౧

క॥ కాంతలుకాంతులనమ్మరు
కాంతునినోదార్ప వారుఁగైకొంద్రకటా
యంతఃకరణాంబుధులం
సుంతైననుఁగరుణలేదుసుమి మంత్రివరా! ॥ ౨౯౨

క॥ కాంతలహృదయముమాయా
క్రాంతము నిజకాంతహృదయరంజనకేళీ
భ్రాంతం బంతశ్శూన్యము
కాంతము హరిభక్తుఁడొకఁడు గడచునుసచివా॥! ౨౯౩

క॥ గాసిలజేసినఁగాంతలు
మోసముఁజేయంగనెంచి మోహములోఁబడఁ
ద్రోసినఁదెలియుగవశమే
కాసునకుంగాఁడునరుఁడు కష్టంబవలన్ ॥ ౨౯౪

క॥ ఎక్కువమక్కువఁజూసిన
గుక్కలవలెఁద్రిప్పుచుండ్రు గోలలుధరలోఁ
జిక్కులఁబెట్టఁగవారికి
నక్కలుచాలవ్వగ బుద్ధినైపుణ్యమునన్ ॥ ౩౫౫

క॥ జవ్వనిముందరపురుషుఁడు
గవ్వకుఁగొరగాఁడు వట్టికష్టంబేలా
గువ్వవలెగూఁటనుండిన
నివ్వసుధన్గొంతబ్రదుకు నెట్లోసచివా!॥ ౩౫౬

ఆ. వె. కామియైనవాఁడు కల్లసంసారంబు
లోభమునఁగుంగు నాత్మలోఁగలంగుఁ
గామిగానివాఁడు రాముఁడై నిశ్చింత
సహజకర్మసలిపి శాంతిఁజెందు ॥ ౩౫౭

క॥ మగవాఁడుపిచ్చివాఁడై
మగువలనెఱనమ్ముచుండు మాయాక్రాంతం
బగునఁటస్త్రీరూపంబహా !
తగునేయద్దాన భ్రాంతిఁదగులన్ వగలన్ ॥ ౩౫౮

క॥ అనవినిసచివుఁడునరపతిఁ
గనియెంతయుమనమునందుఁ గటకటఁబడియు
ట్లనియెను నిరంజనునితో
వినయమ్మునయమ్ముఁదెలియవే యిటుకలదే ॥ ౩౫౯

క॥ ఓజలసన్నిధినిన్ ని
ర్వ్యాజపుసద్భక్తిని సకలాగమములనున్
రాజా! నేర్చియునీవి
యోజన్ బలుకంగమెచ్చునో జనమనుచున్ ॥ ౩౬౦

గీ॥ ఇతనికింకొక్కసారినే హితముదెలిపి
చూచెదనుగాకయంచు సంకోచమెడల
నూదిచెప్పనాగెను సచివోత్తముండు
రాజునకుఁజూడ నేజాడరక్షమంత్రి ॥ ౩౬౧

ఉ॥ లోకముఁజూచిచూచి మదిలోఁగలగంబనిలేదు జీవుఁడా
లోకులుకాకిమూకలు సులోచనదృష్టిఁగనంగనన్ సదా
కేకలువేయుచుండెదరు కీర్తికిఁబిండప్రాప్తికిన్ గటా!
ప్రాకెదువారిఁబట్టుకొని పాపముదుఃఖముకష్టసహాతుదిన్ ॥

చ॥ గురునుపదేశశక్తి ననుకూలసతీమణిసేవ భక్తిచేఁ
గరమనురక్తిచేఁ బ్రబలకామముచే మహనీయసూక్తిచే
సరసపుదృష్టిచే విమలసాత్త్వికభావముచే సదామనో
హారముగఁగొల్వ జీవుఁడుపరాత్మనుజెందెడు రామసత్కృపన్ ॥

తే. వారిమార్గమందు వీరిమార్గమునందు
జారిపడగనేల సజ్జనునకుఁ
దనకుభద్రమగును దనమార్గముంబట్టు
జాతరూపమూర్తి సాధుకీర్తి ॥ ౩౬౪

క॥ చదివినపండితులగుదురు
విదితముగాకున్న యెడల వెఱ్ఱులెపురుషుల్
చదివినఁజదుపక యున్నన్
ముదితలువిద్వాంసురాండ్రుపుట్టుకస్మృతీ ॥ ౩౭౯

క॥ చదువుచుగ్రంథంబులనే
వదరెడుపురుషులనుగనరు వనితలుభువిలో
ముదమునఁదమహృదయంబున్
జదివినఁ జూచెదరువారి నాత్త్వికదృష్టిన్ ॥ ౩౭౮

క॥ చదువనఁగాశ్రీహృదయము
చదువుట వేఱొండుగాదు చదువిలదానిన్
ముదితల కృపలేకుండిన
విదితంబగునెట్లు బ్రహ్మవేత్తలకైనన్ ॥ ౩౮౧

క॥ మునివరులుయజ్ఞపురుషుని
మనమునసద్భక్తినిలిపి మాధవుఁడడుగన్
మనసారనన్నమిడమినిఁ
గనిమునిసతులతనిఁబ్రీతుఁగావించిరొగిన్ ॥ ౩౭౫

క॥ అంగనవిభజించిభజిం
చుంగదతత్త్వజ్ఞధర్మసూక్ష్మజ్ఞ ఘనున్
శృంగారంబునఁబాలిం
చుంగలచిజడపతి నేలఁజూపించుఁగదా ॥ ౪౨౮

క॥ అంగనకును హంసంబున
కుం గమనంబొకఁడు తెలిసికొనఁదగు భేదం
బంగనపురుషోత్తముఁగొ
ల్చుంగతి హంసమెపుడు నడుచున్ విధి వెంటన్ ॥ ౩౨౦

క॥ దారువుఁదొలిచెడు భ్రమరము
నీరజబంధంబునందు నిలుచుఁగదలకే
ధారుణిఁ బెక్కులు బంధము
లారయఁగాఁ బ్రేమబంధ మదియుస్వ్యముఁగా ॥ ౩౨౧

క॥ కుంతియు సాక్ష్యంబిచ్చున్
గాంతల సాహసపుఁబనికిఁ గఠినతకు దయన్
గాంతునిఁగాపాడుటకున్
శాంతింబొందింపఁగల్గు సమరసమునకున్ ॥ ౩౨౨

క॥ వింతా? కాంతయ తలఁచిన
నెంతైనన్ జేయఁజాలు నిహపరములకున్
శాంతిం జెలుపన్ మనుపన్
గాంతారత్నంబు విలువగట్టన్ శక్యమే ॥ ౩౨౩

క॥ ధనహీనులు పరతంత్రులు
ననువగు సామగ్రిలేమి నన్నివిధములన్
వినయంబుగాంచినారఁట
మనసారగ నిట్టినీతిమంతులుగలరే ॥ ౩౨౪

ఆ. వె. శక్తిలేమి యూరజగమున నీతియూ
భీతియైన దాని పేరుగాంచు
పెండ్లిగామిఁ గొంత పెద్దఱికంబబ్బు
నీతికొఱకు వేఱ నియమమేల॥ ౩౭౫

క॥ పురుషార్థము స్త్రీయనస
త్పురుషార్థముగాక వట్టితుంటరికొఱకా
పురుషార్థంబె యిచ్చినఁ
బురుషార్థంబగుట నిజము భూపతి వినుమా॥ ౩౭౬

క॥ మతిలేక కొంపెఱుందురు
గతిలేకయు గొందఱట్లు గణ్యతకొఱకై
చతురత వేషంబుందురు
క్షితివాంఛారహితులైన సిద్ధుల భంగిన్॥ ౩౭౭

క॥ కాంతలు సంతోషంబున
ముంతురు తమపతుల నెపుడు మోహపువార్ధిన్
ముంతురు వైరమ్ముంతురు
నింతురు విజ్ఞానదృష్టి నిఖిలముఁ బతిలోన్॥ ౩౭౮

క॥ వాసవసంపద గలిగిన
దాసుని బలెఁ గొల్చుచున్న ధర్మంబున్నన్
గాసునకుం గాఁడాతఁడు
భాసింపఁడు కాంతలందు భగవన్మాయన్॥ ౩౭౯

క॥ ఏకాంతబోధ మొసఁగెడు
నాకాంతయముక్తికాంత యాస్థానంబే
నాకముశూన్యస్థానము
శ్రీకామేశ్వరుఁడుగురుఁడు సిద్ధముజీవా ॥ ౩౮౦

వ॥ మాటలనిపుణతఁగొంతయు
నీటగురూపమునఁగొంత నీతినిబ్రీతిన్
బాటవముననొకకొంతయుఁ
జేటున్ దొలఁగింపఁగలవుచేడియలందున్ ॥ ౩౮౧

క॥ అలించుము మేలెంచుము
చాలించుము దౌష్ట్యమింక సంసారములోఁ
గీలెంచుముసద్గురుకృపఁ
బాలించుములోకిమెల్లఁబ్రాజ్ఞతజీవా ॥ ౩౮౨

క॥ జగమునుశోధింపఁగనీ
కగునేవగపేల చాలునాత్మారామున్
దగురీతిగూడిశాంతిని
విగతాఘుఁడవైన సర్వవిధములమేలౌ ॥ ౩౮౩

క॥ ఎద్దియుఁగోరమితానై
యుద్దికయొనరింతుసర్వముత్సాహముతో
సుద్దులచేముద్దులచే
దిద్దన్ మనవశమెయాత్మ తెలుపదెజడులన్ ॥ ౩౮౪

క॥ కాంతాముఖమదిసుమన
స్సంతాపహరంబుసకలసత్త్వనిధానం
బంతఃకలుషంబయ్యెన్
జింతారహితంబువిబుధసేవ్యముశశియే॥ ౩౮౫

క॥ వినివిననొల్లనిచందం
బుననిట్టులఁబల్కెమంత్రిపుంగవుతోన
జ్జనపతి ధీరునిభీరుగ
నొనరించుటనైజమందురువిదలకెందున్॥ ౩౮౬

క॥ ఎన్నేనిచెప్పుమయ్యా
పున్నెంబునకంతరాయమువివాహంబౌ
గన్నులఁగనమే ఈఁగలు
తన్నుకొనన్ శ్లేష్మమందుఁదగులుకొనంగన్॥ ౩౮౭

క॥ పురుషార్థముజనియించిరి
ధరఁగామినులన్నమాటతథ్యంబనఁగన్
హరియింతురుమానసమో
వరమారుతపంచకంబోవలచినకతనన్॥ ౩౮౮

క॥ బొంకులమరగినటంకులు
జంకుచుసంసారజలధిసర్వవిధములన్
సంకటపడిశంకలచేఁ
గ్రుంకుదురేగానిభక్తిఁగొల్వరెవరినిన్॥ ౩౮౯

క॥ జలజాక్షులవరియించిరి
జలజాతభవుండుహరుఁడుజానకిపతియున్
వలఁజిక్కి కాదువారటు
బలవంతులఁజేయుచుంట బ్రాజ్ఞతనుంటన్ ॥ ౯౦

క॥ వారెక్కడపేరెక్కడ
నారీమణులందుఁజిక్కి నారుభయమునన్
భారంబైతోఁచునుసం
సారంబద్దానరసముసత్వములేమిన్ ॥ ౯౧

ఆ. వె. మిడుతయగ్గియందుమిక్కిలిప్రీతినిఁ
గన్నుగానకెట్లుకాలిపోవు
ధరణిమూఢజనుఁడుతరుణులకూటమిఁ
దత్త్వమరయలేమిఁదన్నుకొనఁడె ॥ ౯౨

గీ॥ బ్రహ్మచర్యంబునేటికిఁబ్రతిగనుండు
నేటిబీరకుగాహ్రస్వమేతగునిఁక
బోల్చిచూడంగనిదెంతబోధపఱుప
మంత్రి! యీప్రయత్నఁబింకమానుమనఁగఁ
జింతచేసెనీరీతినిమంత్రియంత ॥ ౯౩

ఉ॥ ఎన్నిదినంబులీజగతినేవజనింపఁగనాశ్రయించినం
పన్నులపంచఁబొంచియుపసర్గముకోల్పడిదుష్టవాసనల్
చిన్నగపెంచినీపదముఁజేరగలేకకృశించుచుంటయు
న్నన్నసహింపఁజాలముదయామయరామయ్యపోవవేమయా॥

క॥ ఇతరులఁబోధించుటలో
మతిచాలునేకాక బుద్ధమూఱనుసుమిమ్మా
గతిలేమిఁ జెప్పఁబూనుట
మతిహానియెడనిల్పనేనినురగుదురతనిన్ ॥ ౩౯౫

క॥ గుట్టుగనేకాక్షరినే
గట్టిగజపియించునల్లుశాననసీమన్
గట్టింపుముపూరిండ్లన్
బుట్టింపుమువాననుండుబుద్ధిమఁకుందా! ॥ ౩౯౬

క॥ జాలిన్ వాలముద్రిప్పుచు
నేలన్ గూలంగనేలనేమెతుకులకై
చాలున్ జాలునుగిరిజా
లోలున్ గనుమనము! యాత్మలోముక్తిఛ్ఛన్ ॥ ౩౯౭

క॥ తనువా! రోగాస్పదమది
మనువా! పరగృహములందు సుతియిల్లాలా
ధనమా! బందుగులా! ఛీ
మనమా! శాంతింపుమా! సమాధినిమనుమా ॥ ౩౯౮

క॥ వనమా! యిటనుందిరమా
జనమా! భక్తాళిఁగొల్వఁజనుమా! గనుమా!
వినుమా! తచ్చరితంబులు
ఘనమా! శాంతింపుమా! సమాధినిచునుమా! ౩౯౯

క॥ అనుమానంబేజన్మం
బనుమా యభిమానమున్న నజ్ఞానంబే
యనుమా గురుమూర్తిఁగనుమ
మనమా శాంతింపుమాసమాధినినుమా ॥ ౪౦౦

క॥ జననీజనకులుకరుణన్
గననీ నిజకాంతప్రీతిఁగననీ ధనమున్
గొననీ శిశువులఁగననీ
మనమా శాంతింపుమాసమాధినిమనుమా ॥ ౪౦౧

క॥ చనెదో క్షేత్రంబులకిఁకఁ
గనెదో పుత్రులనుజన్మకాంక్షహరింపన్
వినెదోపురాణములఛీ!
మనమా శాంతింపుమాసమాధినిమనుమా॥ ౪౦౨

క॥ మనువా జపియింపవుగద
చనవా నిన్నెవరుచేయఁజాలరుఘనభం
జనమూ నడకెదవేటికి
మనమా శాంతింపుమాసమాధినిమనుమా॥ ౪౦౩

క॥ తినునా పెట్టినసాదము
కనునా నీముఖముఁదానుగనఁబడునా తె
మ్మనునా తెచ్చిన ధనమది
మనమా శాంతింపుమాసమాధినిమనుమా॥ ౪౦౪

క॥ వినియెదవా చుట్టంబులఁ
గనియెదవా దుష్టచరితఖులులంగలియన్
జనియెదవా హాసిగ్గగు
మనమా శాంతింపుమా సమాధినియనుమా!॥ ౪౦౫

క॥ చనునే కర్మముఁ బెంచఁగఁ
జనునే లోకంబునెంచనాథులవిడఁగాఁ
జనునే! తెలియవుగదఛీ
మనమా శాంతింపుమా సమాధినిమనుమా! ॥ ౪౦౬

క॥ తలిదండ్రులసద్బోధలఁ
బడయనియీవడుగుఁదెలియఁబలుకన్వశమే
తడయకసీతనిఁగొనినే
వెడలెదజాబాలిబ్రహ్మవేత్తలఁగనఁగన్ ॥ ౪౦౭

క॥ అనుమానముచేఁగుందుచు
ననుకూలంబైనమార్గమందుననడువన్
గనినవ్వననుచులోకం
బునుగనిసౌఖ్యంబుఁగోలుపోవునుజడుఁడున్ ॥ ౪౦౮

ఆ. వె. చదివినాఁడుగానిసంశయమాపోదు
చదువఁజదువఁదెలివిసన్నగిల్లెఁ
బిదపఁజూడవీఁడుమొదటినిబోలుఁగా
గుణముకుదురదేమికొట్టుకొందు॥ ౪౦౯

ఆ. వె. ధర్మమెఱుఁగరామి దయయుసత్యములేమి
నీశ్వరేచ్ఛలేమి నెఱుకలేమి
గుణముకుదురదేమికొట్టుకొందునుసామి
స్వాత్మధర్మనిరతభక్తకామి ॥ ౪౧౦

క॥ అనుకొనుచు రాజసుతునిం
గనియిట్లను మంత్రివరుఁడు కొలంబెంతేఁ
జనియెనుసీతలిదండ్రులఁ
గని యనఘా వారిఁజూడఁగాఁజనెదమునాఁ ॥ ౪౧౧

క॥ దైవవశమ్మునవోయునఁ
గావల్లెయటంచు నూచెఁ గాతలనృపుఁడుఁ
వేవేపయనముచేసెఁ
భూవిభునిఁ మంత్రిపుంగవుఁడుసంప్రీతిఁ॥ ౪౧౨

మ॥ దినముల్ దీర్ఘములై ప్రసూనలతలుఁ దేజోవిహీనంబులై
ఘనకాంతారములగ్నినాహుతములై గాలింబరాగంబులుఁ
మినుముట్టఁ బ్రబలంబులై హ్రదములన్నీరంబుశూన్యంబునై
చనఁదాపంబొనగూడుఁబాంధులకుభీష్మంబై నగ్రీష్మంబునఁ॥

క॥ చనికాంచెంజనపతిసుతుఁ
డనఘపనుసత్తెజుఁబరమహంసమునీంద్రుఁ
గనిజన్మముమాఁననదో
యునమ్రముక్కుచునాత్మశాంతినర్థించియునెఁ ॥ ౪౧౪

ఆ. వె. సాధుదర్శనంబుసన్మంగళంబను
మాటసత్యమాత్మమహిమగలిగెఁ
జదువులెల్లనిపుడుసఫలత్వమునుఁగాంచె
మనమునందుఁదగిలెమఱపురాదు ॥ ౪౧౫

ఆ. వె. పట్టినంగమొంతగట్టిగాఁబిత్తల
పాత్రనుంచిరుద్దఁబట్టుఁగొనును
కాలిక్రిందనొక్కఁగట్టిగాఁదోమిన
నగ్ని యోగముననయుంటుఁగాక ॥ ౪౧౬

క॥ గురుచరణశ్రీశరణము
శరణముభవతారకంబుశాశ్వతశుభముల్
గరమర్థించినవారిక
నిరాపలుకులఁగలనిజమునేఁడిటఁగంటిన్ ॥ ౪౧౭

శ్లో॥సకలగుణనిధానంస్వానుభూత్యేకమానమ్
నిజగురుచరణాబ్జధ్యానలోలంసుశీలమ్
నిఖిలనిగమసారంవీతసంసారభారమ్
పరమపురుషమీశంభావయేబాలవేషమ్ ॥ ౪౧౮

క॥ శ్రీదంబై బుధజనులకు
మోదదమై భక్తకోటిమోహముబాపన్
వేదార్థంబనదగునీ
పాదద్వయిఁగొల్వనీ కృపన్ గురుమూర్తీ ॥ ౪౧౯

క॥ పరమాత్మయుగురుమూర్తియు
హరిహరులునుశిష్యతతియునజుఁడునుసకలం
బరయఁగనీరూపంబై
పరఁగెడుతత్త్వమసివాక్యపరగురుమూర్తీ॥ ౪౨౦

క॥ సాధులువర్ణింతురుగురు
బోధలుభవబాధఁబాపుపురుషోత్తమునా
రాధనకుఁబాత్రునిగా
శోధనజేయఁగలుగుననుచుఁగురుమూర్తీ ॥ ౪౨౧

క॥ గురు దేవదేవు విశ్వం
భరుఁ జిన్మయు సకలభక్తపరిపాలనతత్
పరు మోక్షశ్రీచేత
స్సరసిజసుచారుధీరు శాంతిభజింతుఁ ॥ ౪౨౨

గీ॥ కొంతకాలమైనశాంతినిచ్చెదునీదు
మూర్తిగాంచనిమ్ము కీర్తిగాంచు
మాయువల్పమగుటహాయిగాబ్రతికెద
భక్తకుతుకసాంద్ర పండితేంద్ర ॥ ౪౨౩

క॥ హేయపుసంసారాబ్ధిని
గాయంబనునీతకాయకడతేర్చునట
య్యాయయూరక మోహామునం
ద్రోయకనీపాదయుగములోడ్పడనిమ్మా ॥ ౪౨౪

శా॥ ఈ వేసద్గురుబోధలన్ మఱచితే నేమందు నేనుందు సం
సేవింపందగునెద్ది బుద్ధిమమతన్ ఛేదించువిజ్ఞానమే
కైవల్యంబని చెప్పిచూపుగురునిన్ గామించి సేవింతు శ్రీ
దేవీపాదసరోజపూజనపరాధీనార్థచింతామణీ ॥ ౪౨౫

క॥ సద్వంశమందుబుట్టిన
విద్వాంసులుమౌనముద్ర వేల్తురుసర్వం
బద్వైతసిద్ధిఁగనియెడు
సద్వాదులచరితమిట్లుసమరససమూర్తీ ॥ ౪౨౬

క॥ ఎన్నందగుసద్గుణముల
వెన్నైనన్ సున్నతత్త్వమే లేకున్నన్
నిన్నున్ మెప్పించుటలో
నన్నా నీచరితమెన్న నానానన్నా ॥ ౪౨౭

క॥ ఎప్పుడునీపదభక్తికిఁ
దప్పన్ మనమపుడె తప్పుఁదత్త్వంబునకున్
గప్పినమాయనువిప్పఁగఁ
దెప్పైరక్షింపనీసుదృష్టియచాలున్ ॥ ౪౨౮

క॥ పట్టుదలబంధమందురు
పట్టున్ విడుచుటయె మోక్షపథమందురు చే
పట్టుముననునీపదములఁ
బట్టితిముక్తిచ్ఛజన్మబంధము విడఁగన్ ॥ ౪౨౯

క॥ శాంతియిల నేరికబ్బున్
శాంతియనఁగ నెద్ది శాంతిసాధన మేదో
శాంతికిఫల మేమిటియా
ద్యంతంబుల శ్రుతులఁగనెద ననవినిమునియున్ ॥ ౪౩౦

క॥ నీజనకుండాజనకుని
యోజన్ రాజర్షి యతనియొద్దఁబడయుమా
రాజసుత విద్యలన్నిఁటి
నాఁజేరి భజించెగురుని నందాత్ముండై ॥ ౪౩౧

ఆ. వె. అంతలోన మంత్రిఁయాతురంబున సైగఁ
జేయ నృపతి రాజశేఖరుండు
బుద్ధిమలముఁబాప బోధింపఁదొడఁగెస
ద్గురునియాజ్ఞ ప్రీతిఁగొమరునకిటు ॥ ౪౩౨

తే. గీ. సకలమూర్తిస్వరూపుఁడౌ శంకరుండు
గ్రహములకురాజు సూర్యనారాయణుండు
నాత్మమూర్తియుబ్రహ్మంబు నైనగురుఁడు
భక్తవరదుండుసులభుండు బ్రహ్మచారి
సర్వశక్తులనీకిచ్చు శరణమొందు ॥ ౪౩౩

క॥ అంధుండెవ్వఁడిఁగనునను
బంధచతుష్టయము ప్రేమబంధమునందున్
బంధురగతిగురుసేవల
బంధమువిడక హరికృప శివమగుటజీవా ॥ ౪౩౪

క॥ రాగంబున యోగంబున
భోగంబున నలరుమిథునముం గొనియూఁడన్
వాగర్థంబుల రెంటిని
బాగుగవివరింపఁగలుగుప్రాజ్ఞత గలుగున్ ॥ ౪౩౫

క॥ తనతోడ నైక్యమొందిన
మనుజుల సేవించి వారిమైత్రిని శాంతిం
గను శాంతియబ్రహ్మమగుటఁ
గనును గరతలామలకముఁగా మోక్షంబున్ ॥ ౪౩౬

క॥ అన్యోన్యముకృపగలిగిన
ధన్యులుదంపతులుగాక తథ్యముభువిలో
నన్యాయముకపటవచో
విన్యాసముఁ జేయువారు వెడఁగులుగారే ॥ ౪౩౭

క॥ మానినివిషయము దెలిసియుఁ
గానఁడుతదనుభవముసతిగలుగమి నగుత
జ్జ్ఞానముపూర్ణముమిథునము
చే నటుసర్వంబుగురునిచే శిష్యునకున్ ॥ ౪౩౮

క॥ కానన్ జ్ఞానముగలిగిన
మానవులేమిథునమందు మాయన్ దాఁటన్
బూనుదు రజ్ఞులుఁ శరణము
మానీ యహంకారమొందు మానరుజీవా! ॥ ౪౩౯

క॥ పరలోకముఁగొనియాఁడక
పరమాత్మున్ గురునిభక్తవరులన్ దరుణిన్
గరమర్థించినఁజాలున్
బరమార్థముకొఱకుఁబాట్లుపడఁగానేలా ॥ ౪౪౦

క॥ శ్రీరామమంత్రమభవున
కారామజపంబుమునుల కారామమునన్
శ్రీరామరమణజనులకు
నారాయణతత్త్వబుద్ధి నయముగనొసఁగున్॥ ౪౪౧

క॥ ఆరామపదముఁజేరక
పారముగనుఁగొనఁగవశమె భవజలనిధికా
దారినిఁజూపఁగగురుఁడా
ధారంబని పెద్దలంద్రుతథ్యముజీవా!॥ ౪౪౨

క॥ సత్యపువర్తనలేమిన్
నిత్యముదుఃఖించుచుండునీచుఁడుపాతి
వ్రత్యముగల్గిననాతిని
సత్యముగాఁగాంచఁడయ్యొ!సమరసదృష్టిన్ ॥ ౪౪౩

క॥ నవరసభరితస్వాంతుఁడు
భవసాగరతారకంబుభవ్యాత్ముఁడునున్
నవయౌవనకాంతుండై
భవుఁడనఁగన్ దగిననరునిఁ దరుణివరించున్ ॥ ౪౪౪

క॥ సత్యంబ ప్్రత్యక్షము
నిత్యము సౌఖ్యంబు నిచ్చు నీరజముఖి తాఁ
బ్రత్యక్షంబీ రెంటన్
బ్రత్యయమే లేనివాఁడు భవశోఁటుదాఁటున్ ॥ ౧౧౫

క॥ దేశికుఁ డుపదేశమున స్వ
దేశమునన్ హంసయాన ధీవృత్తికి నా
వేశముఁ గల్పించి భ్రమల
నాశముఁ జేయంగఁ దాఁటు నరుఁడిల భవమున్ ॥ ౧౧౬

క॥ మన మెపుడు శాంతిఁ జెందునొ
తనువపుడే చేయుఁగా స్వధర్మం బెందున్
దనలో వెలినైక్యంబునఁ
గనఁ జెందున్ జీవుఁ డుండఁగాఁ దావులనన్ ॥ ౧౧౭

క॥ కాలోచితనిజధర్మము
లాలోచన మేలఁ జేయు మనిశమ్మున్ శ్రీ
లోలునిభక్తులఁ గొల్వుము
చాలున్ సంపూర్ణశాంతిసమకురు జీవా ॥ ౧౧౮

క॥ ఆత్మారాముండును బు
ణ్యాత్మారాముండగు సకలాత్మారాముం
డాత్మయెయితరవస్తువు
స్వాత్మన్ గణియింపఁ డుండునో రాజీవా ॥ ౧౧౯

క॥ స్థూలముసూక్ష్మముధర్మము
స్థూలముభేదంబుధర్మసూక్ష్మంబొకఁడే
కాలమ్ముకర్మముకర్తయు
వేలీలలువిశ్వముగుచువిభుఁడొకఁడుండున్ ॥ ౪౫౦

క॥ సూక్ష్మమునసైక్యముండున్
సూక్ష్మపుదృష్టిఁబరికింప స్థూలముభేదం
బేత్మ్నాతలమందంతట
లక్ష్మినరుఁడొకఁడతనివిలాసమెజగమౌ ॥ ౪౫౧

క॥ పాత్రలకల్పనలొందన
సూత్రమునంగట్టవచ్చుఁ జుమ్మందఱనున్
బాత్రగనటియించెడువోఁ
బాత్రతలేకుండుస్వేచ్ఛపాటింపగన్ ॥ ౪౫౨

ఆ. వె. పశువుకసవుమేయ వర్ధిల్లుక్షీరంబు
పాముపాలుద్రావఁ బ్రబలువిషము
మంత్రముచ్చరింప మహానీయుఁడెట్లగు
సర్వమెంచఁబెంచుసహజగుణము ॥ ౪౫౩

క॥ సరసుండైజననముచేఁ
బరుసములంబలికినైన భవ్యాత్మకుఁడౌ
ధరసంగీతమునేర్చిన
నరుఁడేడ్చినబాగెయంద్రు న్యాయంబేగా ॥ ౪౫౪

ఆ. వె. పగయుమంచిదెచ్చుఁ బన్నీరువానితోఁ
జెలిమిసేయఁదెచ్చుఁజెట్టపాఁకి
సరసుఁడైనవాని సన్నిధిబాగొప్పు
జాతరూపమూర్తిసాధుకీర్తి ॥ ౪౫౫

క॥ లోకవ్యవహారంబున
కేకద పూర్వోత్తరముల నెంచుటపరమా
ర్థైకపరాయణులొనరిం
త్రేకర్మమునైన నూరకేయోగిజీవా ॥ ౪౫౬

క॥ చేయమిజ్ఞానంబగునా?
చేయుటయజ్ఞానమెట్లు? చేయఁగవలయుఁ
జేయుటలోఁగామములే
కేయెడసుజ్ఞానమిద్దియేసుమిజీవా! ॥ ౪౫౭

ఆ. వె. పువ్వారాలిపోకబూడిదెగుమ్మడి
వడియమునకుఁనగునె? వడిగఁద్రుంచఁ
గర్మమూపరాదు కాలంబుగాకుండ
సహజధర్మమరయశాంతికరము ॥ ౪౫౮

ఆ. వె. మూతిమీసమున్న నాతికిరోఁతది
మగనికదియులేమి నగవుకాదె
ధర్మబుద్ధిఁదలఁపఁ దత్త్వంబుతత్త్వంబు
జాతరూపమూర్తి! సాధుకీర్తి!॥ ౪౫౯

ఆ. వె. పాత్రలందఱొకటెపాడినరంగంబు
పాత్రమగునె? యదియపాత్రులెఱుఁగ
రేమిసేయనచ్చునీశ్వరమాయయ
మోహవార్ధిజడుల ముంచుచుండు ॥ ౪౬౦

క॥ తనధర్మముతనుగూడిన
ఘనశక్తియుశివుఁడుగూడుగతి శంకరమై
మనమాత్మంజేయుటచేఁ
గనుహానింబరమపదము కవిపూర్ణుండై ॥ ౪౬౧

క॥ తానేలాభముఁబొందక
దానిన్నరుఁడేలఁజేయుఁ దాఁదాఁగాఁగా
దానిగుణమేమయినఁజు
క్కానియలేకుండఁబడవ కాదుగజీవా ॥ ౪౬౨

క॥ తనభర్తృత్వముఁబ్రోవఁగఁ
దనభార్యన్ బ్రోవవలెనుదక్ష్యంబట్లే
తనతత్త్వముఁగనినిల్వఁగ
మనవలెనిజధర్మమందు మనుజుఁడుసతమున్ ॥ ౪౬౩

క॥ కారణమునఁగార్యంబగుఁ
గారణమెపుడాత్మధర్మకలనన్ శాంతిన్
గూరును సఫలంబప్పుడె
ధీసులజన్మముసఫలము దేవస్వాముచేన్ ॥ ౪౬౪

క॥ కృపగలదుహింసవలదని
తపమొనరుచుమృత్యుదేవతకుఁదప్పెనె? యే
నెపముననైనను విపరీ
తపుధర్మముమెచ్చరాదు తప్పదు తప్పా॥ ౪౬౫

క॥ తనువునిజధర్మమొనరుప
మనమిటునటుఁజెదరనీక మాటికిహరినే
కనువాఁడు యోగనిద్రం
గనువాఁడిలముక్తిపదము గనువాఁడుగదా॥ ౪౬౬

క॥ అనుటయుననుకొనుటయుఁదా
ననుకొన్నట్లాచరించి యలయుటయును గా
ననుటకుగుర్తులు గావున
మునినిశ్చింతనిజధర్మమును బూనుము బో॥ ౪౬౭

క॥ అధికారమునకుమించిన
పథమునఁదిరుగుచునరయక బాగోగుల్ తా
బృథుకార్యారంభంబది
వృథఁజేయుఁ వ్యథనుబొందుఁ బృథివినెవండేఁ॥ ౪౬౮

క॥ మనమునవాక్కునఁగాయం
బుననేద్దియుఁజేసినైన ముందునువెనుకన్
జనుఁడెంచఁడెట్టులేనియు
ననఁదగుదానినిస్వధర్మమునినిజమిలలోఁ॥ ౪౬౯

క॥ లోకములో దూరితివా
శోకముగలిగించుఁ దానిఁజూచితివా యు
స్తోకానంద బిచ్చున్
లేకుండఁగఁజేయుభ్రాంతి లేములఁబాపున్ ॥ ౪౨౦

క॥ స్వేచ్ఛాన్వృతుఁడగు దేవుడు
స్వేచ్ఛాయంజీవుఁడయ్యె స్వాతంత్ర్యంబీ
ప్రచ్ఛన్నునకగు నెవ్విధి
వచ్ఛంబుగ వెలిఁగెడుపరమాత్మకుఁ దక్కన్ ॥ ౪౨౧

క॥ చింతయునిశ్చింతయుని
శ్చింతగనేకలుగుచుంటచే నారెంటన్
సుంతయుస్వాతంత్ర్యములే
దంతయుఁ బరమేశ్వరేచ్ఛనగుటన్జీవా ॥ ౪౨౨

క॥ పూర్వాపరములఁదెలియక
సర్వజ్ఞత్వంబుతోడఁజచ్చెడుదాఁకన్
సర్వమునన్స్వాతంత్ర్యము
నిర్వర్తించుటకునగునె నీకిటు జీవా ॥ ౪౨౩

క॥ అకలంకులు యోగీంద్రులు
సకలాత్మలు దెలియువారు సర్వములోలో
బకముంబలెజపియించెదు
వికలాత్ములు దెలియుటెట్లు విశ్వేశ్వరులన్ ॥ ౪౨౪

క॥ గురుచరణము గనకుండుట
పరమార్థము తెలిసికాదు భ్రష్టాత్ములిలన్
బరువునకు లోపమునిగద
పరువులు వెట్టుదురు రచ్చఁ బల్కఁగ వినఁగన్ ॥ ౪౭౫

క॥ గురుచరణముపట్టెడువాఁ
డరయఁగఁ దత్త్వంబుఁ దెలియనలయఁడు బోధా
కరుతర్కంబును బరులకు
గురువై తెలుపంగ మదినిగోరుట జీవా ॥ ౪౭౬

క॥ అభిమానంబునువిడువక
యభివాదముఁ జేయుచుండునజ్ఞుండిలలో
శుభమొందఁడు గురుసేవల
సభలన్ వాదించువారిచందమునఁజుమీ ॥ ౪౭౭

క॥ రచ్చలఁబల్కెడుపల్కులు
పిచ్చఁబుట్టించు బుద్ధిపీచమడంచున్
విచ్చలవిడిదిరుగునరుఁడు
సచ్చరితులఁగొల్వలేఁడు సమరసదృష్టిన్ ॥ ౪౭౮

క॥ ముచ్చటమాటలఁజెప్పఁగ
వచ్చినఁదనకెట్లు శుభమువచ్చును ధరలో
నిచ్చలువాగును రచ్చల
మెచ్చులకై పడయఁగలఁడె మేలద్దానన్ ॥ ౪౭౯

క॥ రోగాపవాదభీతిన్
రేఁగెడుకోర్కెలను నంచురిక్తునకౌరా
రాగము లేదని చెప్పఁగ
బాగునులోకంబు దానిసాక్ష్యం బేలా ॥ ౪౮౦

గీ॥ సిగ్గువిడిపించు ధైర్యంబు నుగ్గుఁ జేయుఁ
గాంతిఁ దగ్గించు మొగ్గించుఁ గామమునకు
బాసఁ జేయించు వేయించు వేసములొగి
వాసనాబలం బెంతదుర్వార మకట ॥ ౪౮౧

గీ॥ నలయుగతిఁ గారణంబులఁ బన్నుచుండుఁ
గారణంబులఁ బట్టి తాఁ గాంక్ష సేయుఁ
డు విధువఁడు తెలియక జడులు వచియింత్రు
కార్యకారణసరణి జగానదానఁ
దత్త్వబుద్ధియు శాంతంబుఁ దగుల వెందు ॥ ౪౮౨

ఆ. వె. చూడఁ జూడ జగముచోద్యంబుఁగాఁ దోఁచు
దీనుఁడగునుగాఁడె దానిఁడగుబఁ
గాంచకున్నలోనఁ గైవల్యమబ్బురా
లోకమందు దూరఁబోకు జీవ ॥ ౪౮౩

క॥ ఉన్నదియున్నట్లుండఁగఁ
దిన్నఁగఁ దనత్రోఁవబట్టు ధీరుఁడు జగమున్
దిన్నం జేయఁగ యత్నము
కన్నన్ దుఃఖంబు లేదుగదరా జీవా ॥ ౪౮౪

క॥ కసవును మేయుచు నమృతము
పసరంబేయిచ్చు మనుజపశువగటా ష
డ్రసముల భుజియించుచు నీ
రసవాక్కుల్ పల్కుచుండు రా చిత్రముగన్ ॥ ౪౮౫

క॥ పశుపతి సేవలఁ జేయఁగ
వశమా పశువులకు నొడ్డలువంగదుగద దు
ర్యశమున్ దెచ్చెదుపని పర
వశతన్ జేసెదవు వారిభాగ్యముజీవా ॥ ౪౮౬

క॥ గాలింపుమింక లోకము
నాలింపుము గురునిబోధ మాత్మారామున్
లాలింపు మంబుపదములఁ
జాలింపుము జీవ! భవము సాయుజ్యమునన్ ॥ ౪౮౭

క॥ చాలు నికఁ జాలు దుష్టుల
నేలా సేవింప నీకు సేవ గలుగదే
ఈలోకోక్తిని వినుమా
హాలాహలమునకు మందు హాలాహలమే ॥ ౪౮౮

క॥ బాధించెదు లోకంబున్
బాధింపుము జ్ఞానదృష్టి భగవత్కృపచే
సాధింపుము సద్గురువరు
బోధలనాలించిముక్తిభోగముజీవా ॥ ౪౮౯

క॥ అనుబంధచతుష్టయమే
లని బంధములోనఁ జిక్కి యజ్ఞానులనేఁ
గని విని నవ్వెద వారల
మునుచేసినపాప మిట్లుముంచె నటంచున్ ॥ ౪౯౦

క॥ స్వీయగుణదోషజాలం
బే యితరులయందుఁజూచి యెంతయుభ్రాంతిన్
డాయున్ బాయును దనలో
మాయం గనునంగలేఁడు మానవుఁడిలలోన్ ॥ ౪౯౧

క॥ ఈశ్వరసంకల్పంబే
శాశ్వతసౌఖ్యంబు నీయఁజాలును గాకే
నశ్వరమగువిశ్వంబున
విశ్వాసంబెట్లు బ్రహ్మవిదులకు జీవా ॥ ౪౯౨

క॥ లోకాళిఁ ద్రుంపఁగల్గిన
శ్రీకంఠునిఁజూచియైన సిగ్గుపడర హా హా
యాకుల మొందుచు జీవుల
మూఁకలు మర్యాదకొఱకు ముఱుఁగుదు రకటా ॥ ౪౯౩

క॥ పరలోకమునకుఁ జూచున్
బరమాత్ముం దెలియలేమిఁ బరలోకంబున్
బురుషుం డెఱుఁగనికతమునఁ
బరులన్ వీక్షించు నెంచుఁ బాషండుండై ॥ ౪౯౪

క॥ ధరజన్మ మొందుటరయఁగ
హరికార్యముఁ జక్కఁబెట్ట నంతియ కాకీ
పురుషుల కిలలో వేత్తె
పురుషార్థం బొక్కఁడుండఁబోలునె జీవా॥ ౪౯౫

క॥ పురుషుండన హరియగుఁ గా
పురుషుండీనరుఁడు దుష్టబుద్ధిన్ విడువన్
బురుషోత్తమాంశమున భువిఁ
జరియించున్ భక్తకోటి శాంతిని నించున్॥ ౪౯౬

క॥ అనుకొనుచు జీవుఁడుండఁగఁ
దనమార్గము తానుబట్టు దైవము భళిరే
కని కనఁడు రెంటినాత్ముఁడు
తనకన్యంబొండులేమిఁ దాదాత్మ్యమునన్॥ ౪౯౭

ఆ. వె. మందుగాల్చిచూడ విందగుఁ గంటికిఁ
గాని దానిఁ దాఁకఁ గాల్చివైచు
లోకజాలమందు లోలత్వమటువలె
లోకమందు దూరబోకు జీవ॥ ౪౯౮

క॥ క్షమసారులు సాధువులని
కమలాక్షునికళయ యీజగంబని విని తా
రమలాత్ములవలెఁ బరులనె
పములం బ్రకటింప లోకబాంధవు లటహో॥ ౪౯౯

ఉ|| చేసెడువాడు లేఁడుసరి చేయఁగఁ గార్యములేదు లేదహో
చేసెడుమార్గమల్లె యిఁకఁ జేసెడిదేమని చింతసేయుటే
దోసము వాసుఁడైనఁ గనుదోయినిగుడ్చి నిరీక్ష సేయమున్
జేసినకర్మమేఁగుఁ గృపసేయునురాముఁడు సద్గురూక్తులన్
వాసనఁబాసి శాంతిఁగని వర్ధిలఁగాఁ దగఁదెల్పు సత్యమున్||

క|| కాదుసుమీ యాపథమిది కా
మాందులలోఁ దొట్రుపడెడునజ్ఞానకిలలో
లేదుసుమీ సుజ్ఞానము
పాదుసుమీ వానిబ్రదుకు పాషండతకున్ || ౫౦౧

ఆ. వె. తెలియలేనిచింత తెలిసినగోరంత
పట్టలేనివింత బెట్టుకొంత
వట్టియావులింత పట్టి చూచినయంత
దంభినాశ్రయింప దండుగగద || ౫౦౨

క|| శేషగిరివాసవిగ్రహ
వేషములంజూచి భ్రమసి వేఁడరుముక్తిన్
దోషాకరములు గోరిక
లీషచ్ఛాంతియును నీయవిందునునందున్|| ౫౦౩

క|| విషయేంద్రియసంయోగము
విషయముఁ జర్చించుమనము వేదాంతంబున్
మిషలోఁగృషిలేమినినగు
వృపయిఁదియని యాత్మఁ జేర్పుమీ కోరికలన్ || ౫౦౪

గీ॥ శక్తిఁగల్గియునేర! యశక్తుఁడయగు
సక్తిలేమిని నభిమానసక్తివలన
శక్తిచాలమిఁ బ్రతినిధిచాలవెదకు
యుక్తులనుబన్ను రిక్తుండు శక్తికొలఁది॥ ౫౦౫

క॥ ఎద్దైనఁజాలుననువాఁ
డెద్దైనన్ జేయుఁ జేయునెద్దియునైనన్
ఎద్దియొయొకఁడనుమూఢుం
డద్దియచేయఁగలఁడు జడుఁడన్నియుఁజేయున్॥ ౫౦౬

ఆ. వె. సర్వధర్మములకుసాహసంబె పెద్ద
యదియు శాంతిమూలమైనసంద్రము
తత్త్వవిదుఁడొకండు దానిఁబూనునుగాక
మనుజమాత్రునకు బ్రమాదకరము॥ ౫౦౭

ఆ. వె. స్వేష్టసిద్ధికొఱకు దుష్టుండుజీవుండు
సేయరానిదెద్దిచేయునెద్ది
యాజ్ఞకష్టమంచు నాచార్యునిందించు
మోహమాపలేమి మోక్షకామి॥ ౫౦౮

క॥ సర్వేంద్రియములవిషయము
లుర్విన్ సంపూర్ణసృష్టి నొదవియునకటా
నిర్వాణపదమునీయవు
సర్వజ్ఞులఁజేరి భక్తిసలుపక యున్నన్॥ ౫౦౯

ఆ. వె. ఐక్యబుద్ధిలేనియధముల సేవించి
సంచితంబు పెంచి సంశయించి
ముంచి ముంచుకొనుచు మోహాబ్ధిఁ గ్రుంకుట
దాంభికకుల సంప్రదాయసరణి॥ ౫౧౦

క॥ లోలోఁ బ్రేరణఁ జేయఁగఁ
జాలిన దేవుండు చేయఁజాలును జీవుం
డేలాజాలినిలోకులఁ
గూడుక విడుచుండు పేరుకొ అకుజితారీ ॥ ౫౧౧

---

క॥ గురుఁడై పరుఁడై బోధా
కరుఁడయి పావనకరుఁడయి కమలాకరుఁడై
హారుఁడై భవసంహారుఁడై
వరుఁడై వాణికిని మనకువరదుండయ్యెన్ ॥ ౫౧౨

క॥ శ్రీగురుపాదాబ్జంబుల
బాగుగమదినమ్మినట్టిభక్తులకిలలో
రాగాదులునశియించున్
భోగముయోగంబు నొకటఁ బూర్ణతఁజెందున్ ॥ ౫౧౩

క॥ గురువచనంబాలించియుఁ
బరులంబ్రార్థించుచుండ్రు పాపంబకటా
తరియించు నెభవజలనిధి
పరశిష్యుఁడు గురువునందు వైరాగ్యమునన్ ॥ ౫౧౪

క॥ పరమార్థముశరణార్థిని
బరమార్థపుదృష్టిగురుఁడు పటుతరభక్తిన్
గరమర్థింపకమునుపే
పరమా? తెలుపంగ వానివశమా తెలియన్!॥ ౫౧౫

ఆ. వె. కట్టలోననున్న కాల్వకుబంధంబు
వదులుకట్టుకట్ట వదులకగునె
గురునిసూత్రమెన్నఁగూళలకేయున్న
జాతరూపమూర్తి! సాధుకీర్తి! ॥ ౫౧౬

క॥ ఏమైనఁజెప్పనీతాఁ
బ్రామాణికబుద్ధిఁగలిగి ప్రభువాక్యములన్
బ్రేమించినఁగోపించిన
గాపుంచఁగవలెను ముక్తిఁగామించినచోన్ ॥ ౫౧౭

క॥ విధియునిషేధములేకీ
విధినింగురుమూర్తినరుఁడు విజ్ఞతఁగొల్వన్
విధియునిషేదముకలుగని
విధిచోదితమైనపథము వేగమలవడున్ ॥ ౫౧౮

క॥ మంత్రంబైననువేఱొక
తంత్రంబేమైన శుద్ధతత్త్వంబైనన్
యంత్రంబైననుస్వగురుని
యంత్రితుఁడైనట్టివానికలవడుఁగాదే । ౫౧౯

క॥ శాంతాకారముసుమన
స్సంతాపహారము సమరసపారముకవితా
కాంతాగారము మననై
కాంతస్థలము గురుచరణకమలముజీవా! ॥ గీ_౨౦

ఆ. వె. విష్ణుఁగొల్చుచుంటవిజ్ఞానముదయింపఁ
బగయులేదు భోగిఖగములకిల
స్థానమందుఁ గొంతసత్వంబుగలదంద్రు
సరససుజనసేవ చాలుజీవ ॥ గీ_౨౧

క॥ తనువుండియునిజమూర్తిసి
గనుయోగికి దేహబాధకలుఁగమిఁగదదీ
నినిగనగురుపదములనే
గనవలె సకలార్థసిద్ధిఁగనవలె వానన్ ॥ గీ_౨౨

క॥ సరసముచెఱకుంబలెలో
విరసముకఠినంబుపైన వెఱ్ఱియెఱుఁగున్
సరసుండుదంతపుష్టిన్
గురుసేవలలోనిరసముఁగ్రోలునుగాదే ॥ గీ ౨౩

క॥ గురుబోధకుఁజెఱకునకున్
వరభేదంబొండుగలదు వలచికఱచినన్
గురుబోధమఖండంబొ
నరయంగానిక్షుఖండ మదిఖండంబే॥ గీ_౨౪

సీ॥ గురుపాదుకాదీక్ష గురుపాదుకారక్ష
గురునిగాంచినవాఁడు గుఱినిగాంచు
గురుపాదుకాదీక్ష గుఱినిగాంచినవాఁడు
గూఢమంత్రార్థంబు గుఱినిగాంచు
గూఢమంత్రార్థంబు గుఱినిఁగాంచినవాఁడు
మంత్రాత్మకంబైన మహిమఁగాంచు
మంత్రాత్మకంబైన మహిమఁగాంచినవాఁడు
శూన్యస్థలంబును జూడఁగల్గు
శూన్యస్థలంబును జూడఁగల్గినవాడు
శివమిథునంబు దర్శింపఁగల్గు
శివమిథునంబు దర్శింపఁగల్గినవాడు
దర్శించుఁ దత్త్వంబుఁ దత్త్వమట్లు

గీ॥ తత్త్వదృష్టిని ద్వంద్వంబు దాఁటు దాఁటి
భవమహాబ్ధిని దాఁటు దాఁటి విమలమగు
శుద్ధచైతన్యమై సుప్రసిద్ధిగాంచుఁ
గాంచి విహరించు హరిపాదకమలమందు ॥ ౫౧౫

క॥ గురుమూర్తికరుణయింతని
తరమా తెలుపంగఁ? దెలియఁదరమా? వరమా?
పరమార్థమరయఁగోరినఁ
గరమర్థించుటయె కాని గణనలు తగునా ॥ ౫౧౬

క॥ మాటలుమరగినముక్తిక
వాటంబున్ మాయుగురుఁడు వైరాగ్యమునన్
సూటిందప్పకనొలిచినఁ
జేటుందొలఁగించు శాంతిఁ జేకుఱుచుఁగదా ॥ ౨౭

ఆ. వె. గురునిమూర్తియన్న గోవిందుపదమన్న
వేదమన్నఁ దత్త్వవేత్తలన్న
సరసులన్న భక్తవరులన్న నతిసేత
సకలసంప్రదాయసరణి ధరణి ॥ ౨౮

క॥ దినకరునింబలెగురుఁడిలఁ
దనశిష్యులబోధచేయఁదగు నట్టుపైనన్
జనులంబలెబుధజనలుం
గనిమెదరు తమతమవిధులు క్రమమునజీవా ॥ ౨౯

క॥ పరజనములపొగడొందఁగఁ
బరాత్పరునిభజనసేయుభ్రష్టులకిలలోఁ
బరతత్త్వమెఱుఁగరాదని
గురువులుగననీరొరుఁదమ గుట్టునుజీవా!॥ ౩౦

క॥ స్ఫోటముబ్రహ్మాంబాత్మక
వాటము మిథునాత్మకంబు వాంఛారూపం
బౌటన్ జిత్రము దృశ్యము
పేటిక కేవలదృగాత్మ ప్రీతివసింపన్ ॥ ౩౧

క॥ కింకరవృత్తికిబత్తెము
సంకల్పహరంబు ముక్తిసంపత్ప్రదమౌ
నోంకారమంత్రరాజము
వేంకటపతిఁగూర్చి పలుకవీనులవిందౌ॥ ని ౩౨

క॥ పనిలేనివాఁడుపూనిన
పనివారించుటకుఁ బరమపదమిచ్చుటకున్
బనివడనెఱవేర్చుటకున్
బ్రణవముగాయత్రితనువు రాముఁడమర్చున్॥ ని ౩౩

---

క॥ వేగముసాతత్యముతో
యోగంబునఁబూర్ణశాంతి యోగిజనులకే
యీఁగల్గెడునోడుదుడుకుల
శ్రీగురుచరణాబ్జయుగళసేవాఫలమున్ ॥ ని ౩౪

ఉ॥ అన్నియునున్నజీవతయునంతియయెన్నఁబరాత్ముఁడొక్కఁడే
యున్నది రామరామ యికనూరకచింతలఁగుందనేల? నీ
కన్నులుమూసి సర్వమయుఁగల్మషదూరుని నంతరాత్మునిన్
దిన్ననిచూపులంగనినఁదీరముఁజేరెదునమ్ము నెమ్మదిన్॥

క॥ జాగ్రన్నిద్రావస్థల
సాగమిజపమేరికేని స్వప్నస్థితిలో
యోగమునశుద్ధజీవుఁడు
శ్రీగురుకృపగాంచిశాంతిఁజేయునుజపమున్॥ ని ౩౫

గీ॥ స్వప్నగతుఁడైనజీవుండు ప్రణవసంజ్ఞ
శక్తిరూపంబుఁదాల్చును సతతమార!
జగముపాలింప, సేవింప శంకరాత్మ
నంతరాత్మనిఁబరమాత్మనాదిమూర్తి ॥ ౧౩౭

గీ॥ గట్టిదొక్కటి యొక్కటి వట్టిదగుట
రెంటిఁగట్టంగఁబుట్టి నావెంటనంటి
సదసదాత్మకరూపుఁడై శాంతినుండు
శుద్ధజీవుండు పురుషార్థసిద్ధిదుండు ॥ ౧౩౮

క॥ నిజమూర్తియునికిపట్టగు
గజవరదునకట్లుజగముకలిగిహరింపన్
భజియింపఁగనాధారం
బుజీవుఁడుకృతార్థుఁడనుట బొంకగునెభువిన్ ॥ ౧౩౯

క॥ తపము సమాధియుఁబఢ్యము
నుపకారకముల్ దలంపనుత్తమములు పా
పపరిత్యాగముఁజేసి భ
వపయోధిసిదాఁటు రామభక్తులకిలలోన్ ॥ ౧౪౦

క॥ మితిమించితినుట తిరుగుట
యతినిద్రయు నల్పనిద్ర యాశయుభయముల్
వెతలకుఁగారణములు స
ద్గతిగోరెడుయోగులకవి తగవండ్రుబుధుల్ ॥ ౧౪౧

తే.గీ. కర్మమీశ్వరార్పణముగా నిర్మలమతి
నొకటిమూసినయపుడు వేఱొకటి తెఱచి
నాసికారంధ్రములరెంటి మూసికొనుచుఁ
బీల్చురంధ్రానవిడువక విడుచుదానఁ
బీల్చుచుండియు స్థైర్యంబుప్రియమెసంగ
నొకటఁబూరించి నాల్గింటనుంచిలోన
రెంటవిడిచిసదాగతి వెంటనంటి
యుంట యోగమూలంబునా వింటిఁగంటి
మహిమపద్మాసనంబున మంత్రశక్తి
మాధవారాధనమున సమాధినిజము
గురునిఁగొల్వక యెద్దైనఁగుదురుపడునె?
గురుఁడుపరదైవతం బనుకొనుముమనుము ॥ ౫౮౨

ఆ॥వె॥ పాలువేఁడినీళ్లు పంచదారయుగోదు
మలునునేయిపెసలు వలయుయోగి
వరులకండ్రు యోగవర్ధకములగుట
వీనిఁదినుచు నియమవృత్తినున్న ॥ ౫౮౩

క॥ కనుగొన వేదముశాస్త్రం
బనంతమనియండ్రు తద్జ్ఞులాగొడవేలా
తనకనువగుసామగ్రిని
గనిధీరుఁడు గురునిచెంతఁగను గదశాంతిన్ ॥ ౫౮౪

క॥ సామగ్రీభేదమైనన్
సామాన్యపుశాస్త్ర మొండు జగముననుండున్
ధీమంతులచూఁక్కానది
యేమార్గంబైనఁబట్టనీ హరికరుణన్ ॥ ౫౭౧

త॥ నానావిధనిగమవ్యా
ఖ్యానములరయంగఁదరమె? కాలంబల్పం
బానావిఘ్నంబెక్కుఁడు
గానందగుఁదత్త్వ మాత్మఁ గవిహంసవలెన్ ॥ ౫౭౨

అ. వె. మతమదెద్దియైన మాధవార్పణబుద్ధిఁ
జేయుకర్మమొకఁడు చేయుముత్తుఁ
గానినాఁడుభవముఁగల్పించిభ్రమముంచు
నాసహెచ్చిహెచ్చి మోసపుచ్చు ॥ ౫౭౩

క॥ ఏకాక్షరమేకాంతము
శ్రీకాంతునికరుణ గురుఁడు సిద్ధాసనమున్
సాకెడుసుజనులుగూడినఁ
గాకెటుయోగానుభూతి కవులకునిలలోన్ ॥ ౫౭౪

క॥ యోగాంకూరముబుద్ధిఁద
పోగతిగురుసూక్తినాటఁబుఃశ్యావశమునన్
దీగెలువాఱుఁదదీయవి
రాగప్రసవమునముక్తిరమప్రభవించున్ ॥ ౫౭౫

క॥ అజ్ఞానాపహ మాత్మకు
సుజ్ఞానప్రదము ధర్మసూక్ష్మ ఫలంబుల్
జిజ్ఞాసామూలంబని
విజ్ఞులువర్ణించుచుంద్రు వినుమౌనంబున్ ॥ ౧౧౦

గీ॥ జపతపంబులమెచ్చఁడు శార్ఙ్గపాణి
భక్తిమెచ్చినచందాన భక్తిదలఁప
స్వస్వరూపాను సంధానశక్తి సూక్తి
మౌనముద్రాభిధానంబు మంగళంబు ॥ ౧౧౧

అ॥ వె॥ ఊరకుంటకంటె నుత్తమధర్మంబు
గానరాదుజగముఁ గలియరాదు
మౌనముద్ర సర్వమంత్రసారంబది
జాతరూపమూర్తి! సాధుకీర్తి! ॥ ౧౧౨

---

క॥ శమదమములయమనియమము
లమరును గురుమూర్తికరుణ నజ్ఞతయడఁగున్
విమలంబగుజ్ఞానంబున
సమరసముదయించుఁ బ్రబలసత్త్వముకలుగున్ ॥ ౧౧౩

క॥ సమరసమనసర్వంబున్
సమముగదర్శించుచుంట సత్యముదానిన్
గ్రమమెఱుఁగకశ్రమఁజెందెదు
కుమతులుదెలియంగలేరు కోవిదుఁడెఱుఁగున్ ॥ ౧౧౪

క॥ సమరసమగుసర్వంబున
సమబుద్ధియు భేదదృష్టి సర్వంబగుయో
గముకాని సర్వమొకఁడను
భ్రమఁద త్త్వమునుఱచి బాధపడిచెడనగునా? ॥ ౧౧౫

క॥ క్షమయే యోగముజ్ఞానము
క్షమయే దైవంబు శక్తి సారస్వతమున్
క్షమయే బ్రహ్మానందము
క్షమయే సమరసము శాంతిసర్వము క్షమయె ॥ ౧౧౬

క॥ ఆరూఢజ్ఞానంబున్
సారామలభక్తిశాంతిసమరసమునుసం
సారోత్తారకములు ధర
నారా! పర్యాయపదములగు రాజీవా! ॥ ౧౧౭

క॥ అండజవాహనభక్తిని
నిండినమనమెట్లు తెలియనేర్చునుభేదం
బుండునె మధువునఁ బూలం
దుండినగుణదోషజాల ముర్విన్ బాలా ॥ ౧౧౮

క॥ అమనస్కమనగమనమది
విమలమగుట వడినిమ్మమువిడు దిగఁబడమిన్
గ్రమమెఱుఁగమి లేకుంటని
ముముక్షులువచియింతు రదియుఁగూడునె జీవా ॥ ౧౧౯

క॥ మనమునకుసహజమగువశి
మనమదిసంశయముచేత మల్లడిఁగొనఁగా
మనమునకుమందగతియగుఁ
ఘనులధిజాడ్యంబటంచుఁ గనియెదరెందున్ ॥ ౫౬౦

క॥ కానసమనస్కమునఁగా
మానసమునసంశయంబుమానుట యెటులో
పూనుటపనులన్ జీవుఁడ
నేననుభ్రమలేమి హరినినెందుఁగనుటయే ॥ ౫౬౧

క॥ సచ్చిదానందరూపంబు జ్ఞానితాల్చి
సహజకాంతినిశాంతినిఁ జక్కవెలుఁగ
మనమునిర్వృతినొందునో మాయమగునో
నిశ్చలంబగునో తెలియునేవృధాభి
మాని జీవుండుమిన్నకెం దేనియణఁగు
రెంటివలెనుండియొక్కఁడౌచుంటనాత్మ॥ ౫౬౨

క॥ అమనస్కరాజయోగము
విమలాత్ములసొమ్ము దానివెలయించెడిధ
ర్మముగురునిది గురుశిష్యుల
సమకూర్చెడిశక్తిహరిది సత్యముజీవా॥ ౫౬౩

క॥ కోరికలమనస్కంబున
జారును హరిఁజేరునాత్మ సత్యముదేహం
బారబ్ధమనుభవించున్
శ్రీరామపదాబ్జభక్తిచే నిటుజీవా! ॥ ౫౬౪

క॥ అహమనిసోహమ్మనియున్
బహుగతులఁదెలిసి తెలియక పల్కెడునాత్ముం
డహహా! జీవునిఁగఁగనియు
నిహపరములలెక్కలిడుదు రిలభ్రాంతిజడుల్ ॥ ౫౬౫

క॥ అదియొక్కఁడనచుఁ దెలిసిన
పిదపన్ మదిసంశయములఁ బేర్చదు తావే
గదియుసమాధినినాత్మన్
గద యటఁగృత్యంబులేమిఁగద రాజీవా! ॥ ౫౬౬

క॥ బాధలకుఁదాళఁజాలమి
గాధలవినుచుండియుండి కళ్యాణంబొ
బోధజనింపఁగ సహజస
మాధియగున్ దక్షిణంబుమాధవకృపచేన్ ౫౬౭

క॥ తనువున్నయపుడుముక్తియు
జనులకుగోచరముకాదు శాంతిఫలించున్
దనువున్న లేకయున్నన్
గననికతంబున సమాధిగదసత్యముగన్ ॥ ౫౬౮

ఆ॥ వె॥ తావులెందులేమిఁ దద్దయునెఱిఁగిన
జీవుఁడాత్మయందు జీర్ణమగుట
నవలనునికిలేమి నాత్మతాదాత్మ్యంబు
గానియూహయేది? కర్మమేది? ॥ ౫౬౯

క॥ శంకలువాసిననరులకు
జంకంబనిలేదు లేదుసంసారంబే
వంకం దృష్టిమరల్చిన
సంకల్పములేమి నాత్మసాయుజ్యంబే ॥ ౫౭౦

క॥ ఉన్నాఁడని విన్నాఁడని
కన్నాఁడని జనులువల్కఁ గాఁగాననకే
యున్నటులేయున్నాఁడా
వెన్నునియందాత్మనాత్మ వేల్చెడునిష్ఠన్ ॥ ౫౭౧

క॥ జ్ఞానమవస్థాత్రయమున
మౌనంబామూటిఁదాఁట మమతహరింపం
గానరహరియగుటయుఁబ్ర
జ్ఞానముమూర్తీభవించి కైవల్యంబీన్ ॥ ౫౭౨

సీ॥ రామునికరుణసర్వంఖల్విదంబ్రహ్మ
యనుమహావాక్యంబుననుసరించి
తుల్యయోగముననతులితశాంతినిసర్వ
కాలంబులందువిజ్ఞానమహిమఁ
గాంచియేకాంగియైసంచరించుచుభక్త
సంఘంబునకుమేలొసంగుచుండి
సంతతాత్మానందజలధిమజ్జనశుద్ధ
దేహుఁడైసకలసందేహముడుఁగ

గీ॥ తెలిసి తెలియరాక ధీరుఁడై గురుమూర్తి
దాల్చునాత్మనాత్మ వేల్చుశక్తి
భక్తియుక్తిగల్గి ప్రబలు బ్రహ్మతేజ
మునననంతసత్త్వమునధరిత్రి ॥

క॥ యోజన వాసన యనుభవ
మోజన్ గూడంగ బ్రహ్మ మూరక వేత్తై
యోజనలఁ బెంచుచుండిన
చోజన్మపరంపరయగుఁ జుమ్మీ జీవా! ॥ ౫౭౪

క॥ మనమాత్మతోడ నొకఁడై
గననుండక లేక యుండుఁగద యెట్లో
యనుభవమునఁ దలఁచూపున
మనస్క యోగమిది ముక్తిమార్గంబదియే ॥ ౫౭౫

---

క॥ యోగానుభూతిలేకయ
శ్రీగురువాక్యములఁ దెలియఁ జెల్లునె బ్రహ్మాం
డాగారవిహారుండగు
భోగిని విభుడండ్రుగాదె బుధులుధరిత్రిన్ ॥ ౫౭౬

గీ॥ కార్యజాతంబుఁ జేయును గలతలేక
ధర్మసూక్ష్మపరుండగు ధన్యతముఁడు
కాననవ్వానిజన్మంబు జ్ఞానముద్రఁ
బూనినట్లుండు సర్వదా పూర్ణనుతఁడు ॥ ౫౭౭

క॥ ఆశారహితునిచర్యకు
నీశుఁడు కారణమనంగనితమగుశంకా
లేశమువలదదినమ్మినఁ
బాశుపతంబతనిచర్య భవహరమయుగున్॥ ౫౭౮

గీ॥ సంశయమువీడుమనమున శాంతిగూడుఁ
గర్మముహరించువసియించుఁ గాననమునో
యింటనో యెందో యొకటముక్కంటియగుచు
హరినిగొల్చెడుభక్తశేఖరుఁడుధరణి॥ ౫౭౯

క॥ పటమగునుగపటసూచన
నిటలాక్షుండదియలేమి నిష్కంబయ్యెన్
కుటిలుఁడదియోర్వఁజాలఁడు
కటకటకపటంబు మైత్రికారణమయ్యెన్॥ ౫౮౦

క॥ నిష్కపటవృత్తిఁదిరిగిన
శుష్కించెడుజగము వానిఁ జూచిభయమునన్
నిష్కపటులభరియింపఁగ
నిష్కపటుఁడుయోగిగాక సేర్తురెయలఁతుల్॥ ౫౮౧

క॥ తననిద్రతనకుఁదెలియుట
ఘనయోగమునందుఁదాను గాంచినబలమే
మునులుప్రబోధంబనిరది
గనువాఁడేభవముఁగనఁడుగా హరికృపచేన్॥ ౫౮౨

క॥ కలఁగాంచి మేలుకొనినఁ
దెలియును ముందుండు దానిఁ దెలియు నెకలలో
దెలిసిన యప్పుడె కలగాఁ
దెలియుట తత్త్వము దెలియుట ధీసంపన్నా! ॥ ౧౮౩

క॥ యోగికి యోగం బేయగు
భోగికి భోగంబయగును బుధుఁడా రెంటిఁ
ద్యాగముఁ జేసియుఁ గలిగియు
శ్రీగురుకృపఁ బొందు సిద్ధి సిద్ధము జీవా! ॥ ౧౮౪

క॥ అశారహితుని దేహం
బీశుని దేవళము వాని కెచ్చట నున్నఁ
గాశియు సర్వస్థలముల
నీశుండుండియుఁ గనఁగు నిచట నె జీవా ॥ ౧౮౫

క॥ లోవెలి యోగంబొక్కఁడు
గావలయును గురుని కరుణ గావలయునుగా
భావమున దేవి నిల్పం
గావలయు నటీశ్వరేచ్ఛ గావలయునుగా ॥ ౧౮౬

గీ॥ ఆత్మఁ డష్టాంగ యోగము నభ్యసించి
యాత్మతాదాత్మ్య మొంద బ్రహ్మానుభూతిఁ
గర్మవశమునఁ గాయంబు కదలియాడఁ
గదలదు మనము జీవుండు కానరాఁడు
తానునిల్వంగఁ దావులు లేనికతన॥ ౧౮౭

సీ॥ కనకపాత్రను బానకంబాన నేర్చిచినఁ
గంచుపాత్రలను బ్రయోగించనేల
అంబాప్రసాదంబు నారగించుఘనుండు
దేవళంబులనేల దేవులాడఁ
నుపదేశమునందుఁ దత్త్వంబుఁ గాంచినఁ
దంత్రజాలంబులఁ దగులనేల
పూర్వోత్తరము లైక్యముం బొందినట్లు సం
పూర్ణభావంబును బొందుపిదప
తే. గీ. లోకమే లేదు లేదు తల్లోలతయును
సచ్చిదానందరూపంబు సమరసంబు
దక్క వేరొండు మనమునఁ జిక్కకుండు
స్వాత్మధర్మంబు కంటె శ్రేయంబు కంటె ॥ ౫౮౮

క॥ ఆనందనందనుండై
యానందం బిచ్చె వెన్ను డందఱకు న్ని
త్యానందమీయఁ డేరికి
నానాత్వముఁ ద్రోచనట్టి నరునకుఁ దక్కన్ ॥ ౫౮౯

క॥ ముక్తివనితాపరమనము
శక్తియు యుక్తియును గెలువఁజాలవు శాంతిన్
భక్తిన్ గొల్చిన నదియా
సక్తిన్ జేర్చుఁ జుమి చెంత సాధులజీవా! ॥ ౫౯౦

క॥ విద్యాదాయకమాద్యము
సద్యఃఫలితంబు సకలసాధుహితంబై
యుద్యమరహితంబగుటన్
హృద్యముభిక్షాన్నమంచు నెంతురుధీరుల్ ౫౯౧

శా॥ శాంతిస్థానమునన్ సుఖించి పిదపన్ సంసారియైయుండియున్
భ్రాంతిం జెందఁడు చిక్కఁడెయ్యెడలఁ గర్మబ్రహ్మబుద్ధిన్ జుమా
వంతైనన్ స్పృహలేమి లేమియగదా యాతండె బ్రహ్మంబయౌఁ
జెంతన్నిల్చినజీవలోకమతనిన్ శ్రీమంతునిం జేయుచోఁ
స్వాంతంబందునఁ బూర్ణమై ప్రణవమై సర్గాదిసద్ధేతువై॥

క॥ తనస్థానముశూన్యముగా
ఘనయోగమునందుఁదన్నుఁ గాంచున్ హరిలోఁ
మనసారఁగఁదాఁదానై
మునిజనములువొగడనాఁడు ముక్తుఁడు జీవా॥ ౫౯౩

క॥ తనవలె నేపరులంగని
తనువుని పేధించుసాక్షి తత్త్వజ్ఞుండై
గనఁడాయెమృత్యువెందున్
దనకెందున్ దనువులేమి ధన్యుఁడు జీవా॥ ౫౯౪

క॥ అచలాధివాసుపదముల
నచలాకృతి దృష్టినిల్పునాత్మారాముల్
రుచిమింతురుపచరింతురు
సచరాచరసృష్టిజంతుసంతతికెందున్॥ ౫౯౫

క॥ కృత్యము నెఱి వేర్పుచుఁ దా
సత్యము తుద ముట్టఁ దెట్టి శక్తియుతుండున్
సత్యముగాంచినఁ దాఁ దన
కృత్యము లేదంచుఁ దెలిసి కృతకృత్యుఁడగున్॥ ౧౯౬

ఉ॥ వ్యక్తివిలాసముల్ గనుచు వస్తువివేకము గల్గియున్న సద్యథా
ద్భక్తుఁడు ముక్తుఁడున్ గురుఁడు తానయి తత్త్వము దెల్పుచున్
శక్తిఁ జరించు భూతముల సంతత తృప్తి నినించు మించు శా
స్త్రోక్త విధిన్ దరించు సరసోక్తుల ముక్తులఁ జేయు భక్తులన్ ॥

క॥ రాగద్వేషము లేకయు
శ్రీగురుకృప ద్వంద్వసమితిఁ జేరుచు విడుచున్
సాగించు లోకయాత్రన్
లోగుఱి హరి మీఁద నిల్పి లోలత విడుచున్॥ ౧౯౮

క॥ లీలాస్పద సద్వ్యక్తుల
లీలన్ గూడుచును విడుచు లేశంబైనన్
లోలత లేకయు చింతలఁ
జాలించున్ ముక్తుఁడాత్మజపమొనరించున్॥ ౧౯౯

గీ॥ వ్యక్తివైచిత్ర్యమున భయభ్రాంతులుడుగ
వస్తుదృష్టిని నెప్పుడు వదలకుండ
చింత లేకయు యిట్లుదాసీనుఁడైన
యోగివరుఁడుండు రెంటిని నొకటి చేసి ॥ ౨౦౦

క॥ ద్వంద్వజ్ఞానముగలిగియు
ద్వంద్వంబుసహించునరుఁడు ధన్యుఁడుభువినా
ద్వంద్వంబెఱుఁగనిమందుఁడు
ద్వంద్వంబుసహించుటన్న దబ్బఱగాదే॥ ౬౦౧

క॥ తత్త్వావలోకనంబున
సత్త్వముధర్మంబు పరమసాధుత్వముదా
తృత్వము వక్తృత్వంబుశి
వత్వముగల్గియునులేదు వాంఛయునౌరా!॥ ౬౦౨

క॥ గురునాజ్ఞజవదాఁటక
శిరమునఁదాల్చుచునుజేయసిద్ధుండై యె
వ్వరిఁజేరకతనయందున
మరుమహనీయుండు లోకమాన్యుఁడుజీవా!॥ ౬౦౩

క॥ జీవాత్మభిన్నరూపక
మైవిశ్వముచిద్విలాసమై పూర్ణంబై
కేవలమాభాసంబై
వేవిధములవెలయు బ్రహ్మవిదులకులోనై॥ ౬౦౪

క॥ ఆకసముంగబళించుట
శోకంబునకగునుగాని శుభదంబగునా
ఆకారముగలిగి యుఁడా
లేకుండుమహానుభావు డీకొనుటటులే॥ ౬౦౫

క॥ జరిగినదానినినింకను
జరుగగనున్నట్టిదాని జరగెడుదానిన్
నరహరివిలాసమనున
ప్పురుషుండరయుండు శాంతిఁబొందునఁజీవా ॥ ౬౦౬

క॥ పండితునకుఁగావ్యంబె
ట్లుండినబాధాకరముగ నుండనిగతిఁబ్ర
హ్మాండంబంతయుహరిమై
యుండుటఁదద్జ్ఞునకు భ్రాంతియుండదుజీవా ॥ ౬౦౭

ఆ. వె. ఆవుదూడలందు నాలపోతది మొద
లాలపోతుగానె యతిశయిల్లు
కోడెలరయ వేఱు గోజాతియొకఁడయ్యుఁ
బూవుతోడఁదావిపుట్టుఁజూవె ॥ ౬౦౮

క॥ చేయించెడికార్యంబులఁ
జేయించుచుఁజేయుచుండు సిద్ధుండిలలో
నాయాసంబొందకతా
న్యాయంబున జీవయాత్రనడుపునుజీవా! ॥ ౬౦౯

క॥ వాదములువదలిసద్గురు
పాదంబులఁదగిలి భక్తిపరవశులైదా
మోదరుకృపగాంచినవా
రీఁదెదరు భవాంబుధి వెఱవేదికుమారా! ॥ ౬౧౦

ఆ. వె. నదినిఁ జేరుమలము నశియించువేగాన
గుంటనంటనదియుఁ గుదుఱుచెఱచు
గొప్పవారిలోనిగుణదోషముల కేమి
కొద్దివారియందుఁ గొఱత చెందు ॥ ౬౧౧

క॥ సుజ్ఞానియైన దేవుం
డజ్ఞానిగఁబుట్టు జీవునట్టులవిధిస్వ
ప్రజ్ఞన్ మార్పఁగ లేఁడని
విజ్ఞుఁడుశాంతించుఁగోర్కెవిడుచునుజీవా! ॥ ౬౧౨

క॥ పనిలేదని తెలిసినజీ
వున కెప్పుడునాత్మతో నవుసుయోగంబ
ప్పని కెప్పుడునచలుండై
యునికియెమార్గంబుఁ దపమునుద్యోగంబున్ ॥ ౬౧౩

క॥ క్షమఫలరసపానోద్భవ
సమరసవిజ్ఞానదృష్టిసంపదవగతా
గమపదసంచరదానం
దముతో నైక్యంబుధన్యతమునకు జీవా! ॥ ౬౧౪

క॥ జీవునకుభ్రాంతి దెలియమి
దేవునికిం దెలియ శాంతి ధీసాక్షికినా
నావిధిసృష్టిపరంపర
లేవియు లేకుండుఁదజ్ఞుఁడీగతినుండున్ ॥ ౬౧౫

క॥ హరిస్మరియించుసమాధిని
హరితానై యుండుఁ గాలహరణముఁ జేయం
జరిషడ్వర్గంబులనీ
కరణిన్ హరియించుఁ బెంచుగైవల్యంబున్ ॥ ౬౧౬

గీ॥ ప్రకృతిమలినశుద్ధయనఁగఁ బరగు రెంటి
రాపిడియె తప మగ్ని హోత్రంబుపురుషుఁ
డన్నిటిలయించితుదిఁదాను హరినిఁ జేరు
జీవచరితంబు ముక్తిసంజీవనంబు ॥ ౬౧౭

క॥ శ్రుతిమార్గమనుసరించుచు
గతాగతములకునెందుఁ గందక సత్య
వ్రతుఁడైనతనియమానుష
గతి సత్వముసర్వసిద్ధికరము కుమారా! ॥ ౬౧౮

క॥ భీరుండితరముగోరున్
గోరున్మోక్షంబు బుద్ధికుశలుండెందున్
ధీరుండూరకయుండియుఁ
జేరున్ బారంబు నైక్యసిద్ధికుమారా ॥ ౬౧౯

క॥ తనువనుసరింపఁ బ్రకృతిని
మనమదితత్ ధ్యానమందుమగ్నముగాజీ
వునికెందునునికిలేమిని
గనిముక్తతయుండ్రు దానిఘనులు కుమారా! ॥ ౬౨౦

గీ॥ బ్రహ్మజిజ్ఞాసమఱఁగినపండితుండు
తొంటివిషయంబులంటునే? కంటనైన
బ్రీతిఁగాంచునె? యెంచునె? ప్రీతిఁదొలుతఁ
దిన్నయన్నంబుఁగ్రక్కినఁ దిరిగితినఁగ
శక్యమౌనెట్లు? పదివేలవాక్యతతుల ॥ ౬౨౧

క॥ కోరికలవిడిచిహరిపద
నీరజములమఱఁగి విడువనేరనిమనుజుం
డీరేడుజగంబులలో
ధీరుండై సంచరించు ధీసంపన్నా! ॥ ౬౨౨

ఆ. వె. భూమిఁదాఁకునీడ పురుషునిమలినఁగాఁ
జేయనేరనట్లు సిద్ధుఁగలఁత
పఱచలేదుమనము ప్రాక్తనదుష్టసం
కల్పసంగతి శతకల్పములకు ॥ ౬౨౩

క॥ తనుఁబూర్ణుఁజేయువాఁడే
తనునితరులదృష్టియందు ధన్యునిఁజేయున్
దనుఘనునిఁగనీచునిఁగాఁ
గనుజనములఁబొంచిద్రుంచిగౌరవమొసఁగున్ ॥ ౬౨౪

క॥ తెలిసినఁదెలియఁడుపరులకు
దెలియుటదుర్లభము స్వాత్మతేజము సాక్ష్యం
బిడుఁపరులకుఁదనలో వెలి
కడునిందున్ నొందుపండుఁగర్మము తనయా ॥ ౬౨౫

క॥ ఎటువంటిదైనఁ జేయున్
దటుకునఁ జాలించు జ్ఞాని తత్త్వంబదిరా
కటకటఁ బడఁడెన్నండున్
బటుతరహరిభక్తిఁ బరమపావనుఁడగుటన్ ॥ ౬౩౬

క॥ అంతయుఁ బ్రహ్మంబను తెలి
వెంతయుఁ బరిపూర్ణమైన నెదియెటులైనన్
జింతయొకయింత లేమిని
శాంతిన్ విహరించు మించు సాధువుజీవా! ॥ ౬౩౭

క॥ తనునితరులనిందాస్తుతు
ల నెంచుకొన కెంచకముని లలితాత్ముండై
కనికనకయుండుజగముల
ననిశముహరితోడ నైక్యమందుటజీవా ॥ ౬౩౮

క॥ కేవలశుష్కక్రియముల
కీవసుధన్ సంతసించునేయోగి క్రియా
కేవలముత్తరమని కను
లోవెలినైక్యంబు నెప్పుడున్ హరికృపచేన్ ॥ ౬౩౯

క॥ నోటన్ వెడలుచునడలుచు
సూటింబడలెపుపదములఁ జూచుచువిడుచున్
మేటికవీంద్రుఁడుమరలెడు
స్ఫోటముదర్శించువేడ్కఁ జుమ్ముకుమారా! ॥ ౬౪౦

క॥ కాలోచితకృత్యంబుల
లీలం జేయించుఁ జేయు లే తనలోఁ దా
నేలేమి నాత్మ నెలిగెడు
నేలా! భక్తుండు దేవుఁడేగద జీవా ॥ ౬౩౧

గీ॥ తన్మయుండైన యోగికితరులవలనఁ
గామరోషాదివృత్తులు గలుగుటెట్లు
కల్గినవ యేని విష్ణుసంకల్పములగు
నంబికాజానిచరణసేవాభిమాని ॥ ౬౩౨

గీ॥ తన్మయుండౌట దోషానఁ దగులుకొనమిఁ
దగులుకొనుచుంట రోషానఁ దథ్యమరయఁ
జేసిమానియు ధర్మంబుఁ జేయుచుండు
సిద్ధుఁడజ్ఞుండొ యొంటైనఁ జేసియుఁ జెడు ॥ ౬౩౩

క॥ మమకారమహంకారము
క్రమముగ విడువంగ సర్వకాలములందున్
సమతన్ సుస్థిరుఁడై వి
శ్వమునుఱచుచు నాత్మనాత్మసందర్శించున్ ॥ ౬౩౪

క॥ పతితుండని పావనుఁడని
కృతకృత్యుండెందు భేదమెంచఁడుగదని
త్యతపశ్చరణంబున శ్రీ
పతితో నైక్యంబు వానిభాగ్యము జీవా ॥ ౬౩౫

క॥ ఉనికియులేమియుఁదెలియక
మనమెట్టులొయట్టులుండు మహనీయుండున్
గషనగునాతనిమూర్తిని
మనుజాకృతిఁ జర్యలందుమాధవకృతియున్ ॥ ౬౩౬

క॥ ఉన్నపుడుమిన్నకుండున్
కొన్నుండై చేయుచుంట వెఱవఁడుభక్తుం
డెన్నఁగముక్తుండివ్విధి
నున్నన్ బరమేశ్వరేచ్ఛయున్నన్ జీవా! ॥ ౬౩౭

క॥ రతివస్తుతత్త్వమందు వి
రతినామాదులను యోగరాజంబిది స
ద్గతికిగురుమూర్తిఁగొల్చిన
మతిమంతులకబ్బు సులభమా! కాకున్నన్ ॥ ౬౩౮

క॥ తనతోనైక్యంబొందిన
మనుజులకుందనకు ముక్తిమా లభియింపన్
గనఁదగునొకమార్గంబది
ఘనగురుకృపచేత శ్రీశుకరుణన్ జీవా! ॥ ౬౩౯

క॥ ఆకాశంబునఁబోగవలె
నాకారములేనియాత్మయంతయువ్యాప్తం
బైకాంచును బూర్ణత్వము
లోకంబేకాంచకుంట లోలోనుంటన్ ॥ ౬౪౦

క॥ శ్రీగురునుపదేశంబున
బాగుగవిజ్ఞానదృష్టి ప్రబలినకొలఁదిన్
లోగుఱినిలుచునుభగవ
ద్భాగవతులసేవలు శుభదంబులగుఁజుమా ॥ ౬౪౧

ఉ॥ దాసులపాదధూళిసుఖదాయకమంచుఁదలంచికాదెమున్
వ్యాసుఁడునారదుంగొలిచిభాగవతంబురచించిభక్తివి
శ్వాసములొప్పదానిఁజనున న్నియమించెనుబుత్రకున్శుకున్
వ్యాసునికన్నమిన్నలగువారలుమీరలుభక్తిసేతురే॥ ౬౪౨

గీ॥ దయయుసత్యంబుశౌచంబు ధర్మతతికి
మూలమందురు తజ్జ్ఞులుమునులుఘనులు
మూఁటిసేవింప గూఁటినిదాఁటుసంద్రు
జన్మరోగికిమందెందు శాంతియందు ॥ ౬౪౩

ఆ. వె॥ చెడ్డవారిమంచి చేఁటుకేకరణంబు
మంచివారిచెట్టె మంచికల్లె
పుట్టువుననయుండుఁబుణ్యంబుఁబాపంబు
పురుషుఁడేమి చేయఁబోలుఁబుడమి ॥ ౬౪౪

క॥ ఒకమార్గముగురుకృపచే
నకలంకస్థితినిమనుజుఁడందునుభవమూ
రక దాఁటగ నకట మనో
వికలత్వముఁబొందుచున్నవిజ్ఞతసున్నా ॥ ౬౪౫

క॥ నియమాదులభ్యసింపఁగ
భయవిరహితమైనపదవి ప్రాప్తించునుద
న్మయమైతోఁచెడు లోకము
లయమొందునుమనము నిశ్చలంబగుకతనన్ ॥ ౬౪౬

క॥ కాయంబేమాయంబని
న్యాయంబుగఁదెల్పుగురుని నయహీనుండై
యీయాయర్థములడుగుట
న్యాయంబే? నందనంబు సరికదమగునే? ॥ ౬౪౭

క॥ జ్ఞానమెగదగుసురూపము
జ్ఞానమెగదతారకంబు సాంఖ్యంబదియే
జ్ఞానమెయోగంబనినీ
మానసమున గురునిఁగొల్చి మనుముకుమారా ॥ ౬౪౮

క॥ జ్ఞానముసౌఖ్యముదుఃఖము
తానీయఁగలుగు దానితత్త్వంబదిరా!
తానిత్యమువ్మృతినొందుచు
నానిద్రమృతియని తెలియనజ్ఞుండడలున్ ॥ ౬౪౯

క॥ తనజననముఁదానెఱుఁగఁడు
తనమృత్యువు తనకుఁదెలియఁదరమా? మనుజుం
డనయముజీవనపరుఁడై
యునికియె తానెఱుఁగునట్టు లూహించిచేడున్ ॥ ౬౫౦

క॥ మనమునఁ గాలుష్యంబది
ఘనదేవుని జీవునట్లుఁ గాఁ జేయును దా
నినివిడువ నాత్మ తా నై
ఘనకాంతిని బయలుపడును గాదే తనయా! ॥ ౬౫౧

క॥ గురునాథుని యెడఁ జేయున
పరాధములచే విశేష బాధలు కలుగన్
గురునామము తన్నాశం
కరమగు స్మరియింపు సర్వకాలము దాపిః ॥ ౬౫౨

క॥ దేహీహృదయజ్ఞానము
దేవునికిఁ దదీయసన్నిధిన్ వసియింపన్
జీవునికిం గల్గును గురు
దేవుని సన్నిధి వసింప దీక్ష వహింపన్ ॥ ౬౫౩

క॥ తోఁచిన శివశక్తుల వలెఁ
దోఁచుఁ బెరగఁ దత్త్వముగును దోఁచమి నెందేన్
వాచామగోచరంబై
యేచర్యలు లేమిఁ జిత్తదెట్లో సత్తై ॥ ౬౫౪

క॥ ఎన్నిటికైనను మోక్షం
బున్నది భేదంబు మిథ్య యున్నది హారియే
యున్నది స్వానుభవంబునఁ
గన్నన్ నిజదేశికేంద్రు కరుణన్ జీవా! ॥ ౬౫౫

క॥ ఆత్మయనఁగ దేహంబగు
నాత్మయు మనమగును బుద్ధియాత్మయు నగు నా
యాత్మయె జీవాత్మయుఁ బర
మాత్మయు హరిమూర్తియగుఁజుమా సర్వంబున్॥ ౬౫౬

క॥ శ్రీసద్గురూక్తవిధినిను
దాసీనుండౌచుఁగూర్చి యన్వాసనముం
దాసీనుండై ధ్యానముఁ
జేసిన సకలార్థసిద్ధి చేకురుఁ జీవా ॥ ౬౫౭

క॥ ఆధారము శ్రీవిద్యకు
సాధనములు నాల్గటంచు సాధులు మునులున్
భోధింపఁగ నేవిని యెద
బాధింపఁగనేల నిచ్ఛభగవంతునిదే॥ ౬౫౮

క॥ శమదమములలో చూపుల
సమతన్ హరిపాదపద్మసారముఁ గ్రోలన్
దమముం బాసినశశివలె
విమలాకృతిముక్తికాంత వెడలెడుజీవా॥ ౬౫౯

ఆ. వె. ఈశ్వరేచ్ఛయొక్కఁ డీశ్వరుఁడొకరుండు
శాశ్వతములు జ్ఞానసాధనములు
విశ్వమెల్లకల్ల నశ్వరంబేయగు
నిల్వఁదావులేవి నీకుజీవ ౬౬౦

క॥ ఎందాఁక లాభముండునొ
యందాఁక యమిత్రబంధ మటుపై మోక్షం
బందును గురుపదమందుఁ
బొందునన్గైవల్య మవలఁబూర్ణత నరుఁడుఁ ॥ ౬౬౧

సీ॥ స్థూలదేహంపుబంధంబు స్థూలమరయ
సూక్ష్మదేహంపుబంధంబు సూక్ష్మమట్లె
తత్త్వవిదులకుబంధంబు తత్త్వమట్లు
నిత్యనైమిత్తికములందు సత్యనిరతి
నిలిచియొకటిగానిలిచిన నిలువకున్న
నొక్కతీరునఁబ్రబలును జిక్కులెంత
యెక్కువైననుబోధంబ యెక్కుచుండు
భేదబుద్ధియ నైక్యంబుఁ బెంచుచుండు
లేమిపరిపూర్ణసౌఖ్యంపు సీమయట్టి
సఖ్యమేమనిచెప్పంగఁ జాలుమూఢుఁ
డవనిహరిహరపూజచే నదియుఁదెలియు
గురునిబూజింప నద్దానిగుట్టుఁ గాంచుఁ
భేదవాదంబులెప్పుడుఁ బాదుగొల్ప
విట్టిజ్ఞానంబుస్వానుభూత్యేకమాన
మనిరిపెద్దలు గురువులు ఘనులుమునులు
దానినీయంగ జాలునే ధరణినొకఁడు
స్వేచ్ఛసద్గురుమూర్తిగాఁ జేరఁదీసి

శివుఁడుబోధించుఁదత్త్వంబు శివకరంబు
ప్రేమహస్తంబుశిరమునఁ బెట్టిదృష్టి
పత్తిశిష్యునిజన్మంబుఁ బావనంబు
సేయుఁదనశక్తిఁదనశక్తి మాయఁజేయు
కుండనైక్యంపుసిద్ధిని నొసఁగిస్వీయ
పాదతీర్థప్రసాదము లాదరమున
నిచ్చిపోచినముక్తియే వచ్చునిజము
భక్తిమదినున్నసద్గతిఁ బడయుదన్న ॥ ౬౬౨

ఆ. వె. అఖిలదోషములను హరియించునభిజిత్తు
త్యాజ్యయుక్తమైనఁ ద్యాజ్యమంద్రు
వాసనాబలంబు వర్ధిల్లశాస్త్రిమా ?
చదువునకుఫలంబుశాంతిగాదె ౬౬౩

క॥ స్వచ్ఛంబేకముబ్రహ్మము
చిచ్ఛక్తిఁ దోఁచుచుండుఁ జిత్రముగనహో
స్వేచ్ఛావనమునఁదిరిగెడు
సచ్ఛాత్రుఁడుదక్కఁ దెలియసరసుఁడుగలఁడే ॥ ౬౬౪

క॥ ఉన్నదిబ్రహ్మంబేకం
బున్నట్లున్నది ప్రపంచముత్తది బీజం
బున్నది మాయం దెలియఁగ
నున్నదిజీవులకుముక్తియుత్తమసూక్తిఁ ॥ ౬౬౫

క॥ అన్నింటికిఁ గల్పనఁ జేయుఁగ
నన్నిటఁ దత్త్వంబు లేమియుని యందఱకున్
దిన్నఁగ స్వేచ్ఛకన్ దెల్పఁగ
నున్నది చిచ్ఛక్తి దెలియ నున్నదిగాదే॥ ౬౬౬

క॥ అంతయు నా చేఁ గల్పిత
మంతము మధ్యంబు నాది యానందంబౌ
శాంతంబని శివుఁడను ప
ర్యంతము సంశయము విడదు రామది! జీవా॥ ౬౬౭

క॥ వచ్చుట లేదసత్తైనది
చచ్చిన మఱి రాదు దాని చాయయు నటులే
చచ్చినవారలు మఱలన్
వచ్చెద రనుశంక వలదు వలదుర జీవా॥ ౬౬౮

క॥ తనకుం దాఁ దోఁచమి యే
ఘన మృత్యువు జీవునకటఁ గలుగదు జన్మం
బనయముఁ బుట్టుట చచ్చుట
తనలోఁ దాఁ దోఁచుచుంట తథ్యము జీవా॥ ౬౬౯

క॥ ప్రతిబింబము నశియించిన
గతి వేఱొక డుండఁ బోదుగా! వసియింపన్
బ్రతిబింబమును దలంచ నినఁ
బ్రతిబింబము గాదు దాని ప్రతిమయ జీవా॥ ౬౭౦

కం॥ అజ్ఞానమయుద్దంబగు
నజ్ఞానాభాసుజీవు నమరుచునుగదా
యజ్ఞానమునశియించిన
నజ్ఞుఁడుజీవునకుఁదావులా! యెందేనిన్ ॥ ౬౭౧

కం॥ చచ్చెడుచోనజ్ఞానము
చచ్చినజీవుండులేక చచ్చునుదానన్
వచ్చునెమఱల నతండట
వచ్చిన నవ్వానిఁబోలవచ్చును జీవా॥ ౬౭౨

కం॥ అజ్ఞానిగమృతినొందిన
నజ్ఞానంబున్నకతన నాభాసుఁడుతా
విజ్ఞానంబమరుదనుక
నజ్ఞతజనియించుచుండు నందునఁదనయా! ॥ ౬౭౩

కం॥ జీవుఁడుసుజ్ఞానంబున
జీవత్వమువదలు పిదప జీవుండేడీ?
యావిధమునఁదోఁచియునా
జీవుఁడుగాకుండు నొండుజీవుఁడసుమ్మా ॥ ౬౭౪

కం॥ దేవుండొక్కఁడునిత్యము
జీవులనేకులును లేమి సిద్ధించెడువా
రేవిధమునఁజూచినను ద
దావిర్భావంబుమాయయయా! వేయేలన్ ॥ ౬౭౫

క॥ ఆనందంబున్నదియని
తా నెట్టులఁ దెలియవచ్చుఁ దథ్యముగాని
త్యానందపుస్మరణముచేఁ
గానందగుదానియునికిఁ గాదే జీవా ॥ ౬౭౬

క॥ జీవుఁడుదిక్కుందోఁచక
గావించెడుజగములయము ఘనయోగమునన్
శ్రీవిద్యన్ హరికృపచే
గోవులుగతిలేమిఁ బులినిఁగ్రుమ్మెడు భంగిన్ ॥ ౬౭౭

క॥ ఒకపరిశూన్యస్థానము
సకలంకస్థితినిఁబొంది యటుపైమిథ్యన్
బ్రకటింపసత్యవాక్కుగుఁ
బ్రకటించుటమిథ్యయైన బాధయె! జీవా ॥ ౬౭౮

క॥ జ్ఞానప్రాశస్త్యంబున్
జ్ఞానియెఱుం గతనిఁగొల్వఁగలవాఁడెఱుఁగున్
లోనన్ గుణతతిగల్గుట
చేనందములేదు తెలివిచేనగు జీవా ॥ ౬౭౯

క॥ గుణదోషంబులఫలములు
గుణముల్జ్ఞానంబసుమ్ముకూర్చునుధరలో
ఫణిపైఁ బ్రాఁకఁగభయమే
ఫణిజూచినఁగల్గుఁగాక భయముకుమారా ॥ ౬౮౦

చ॥ తరిచిరి దేవదానవులు దారుణయత్నముతోడ క్షీరసా
గరమును మందరంబు పెనుకవ్వము చేసిరి పాము త్రాఁడుగా
మురహరుఁ గూర్మమూర్తిగను ముందుగఁ గోరిరి యీశ్వరేచ్ఛగా
గరళము గాంచి శంకరునిఁ గావఁగ వేఁడిన గౌరి ప్రేమతోఁ
గరము ననుగ్రహింపఁగ సుఖంబున మ్రింగెను దాని నాతఁడీ
కరణిఁ బరాత్పరుండు తనుగాన నివారినిఁ ద్రిప్పుచుండు సం
సరణమునందుఁ దుట్టతుద సత్వముగల్గిన బూర్ణ శాంతిచే
కురు నమృతంబు నిచ్చునటు కూర్చును వో యమృతంబుఁ దానతా
మరసదళాత్ముఁడంబయయి మాయగఁ బంచెను దేవతాళికిన్
వరకృపనన్ని రూపములు వారిజనేత్రుఁడు దాల్చుచుండు శ్రీ
కరుఁడు గురుండు భక్తులను గావఁగ సర్వమునంబయున్ గదా॥

క॥ దనుజుని ననుజుని చేతన్
దనయుని చేఁదండ్రి జంప ధర్మము దెలిసెన్
ఘన వైరంబనురాగము
గనుఁగొన నిలసున్న హరియకారణ మెన్నన్ ॥ ౬౮౨

క॥ విశ్వంబే నశ్వరమగు
విశ్వేశ్వరి యీశ్వరుండు వెలయుదు రెపుడున్
శాశ్వత సాంబాత్మకుఁడై
పశ్వర్థము మిథునమగును బరమాత్ముండే ॥ ౬౮౩

క॥ జీవుండా! ప్రతిబింబము
దేవుండా! గానరాఁడు దేహంబన్నన్
జావేనిజమైతోఁచున్
దేవీమాహాత్మ్యమేమిదెల్పుదు! జీవా ॥ ౬౮౪

క॥ రాగముబాధింపంగ వి
రాగముదానినిశమింప రమ్యంబగుచి
ద్యోగము దానన్ జ్ఞానము
భోగముజ్ఞానమున ముక్తిపూర్ణత జీవా ॥ ౬౮౫

క॥ సర్వేంద్రియములవిషయము
సర్వమునకుద్రష్టయాత్మ సర్వంబదియే
సర్వముదానహరించిన
నిర్వాణంబందునరుఁడు నిజముగజీవా ॥ ౬౮౬

క॥ దానికినవలయునుయోగము
ధ్యానముమంత్రంబులయముఁదలఁపఁగఁదత్త్వ
జ్ఞానముశాశ్వతపదవిన్
దానముజేయంగఁజాలుఁదథ్యము తనయా ॥ ౬౮౭

క॥ తనబరువెఱుఁగఁడునరుఁడిలఁ
దనబరువితరులకుఁదెలియుఁ దథ్యంబట్లే
ఘనునిమనముశూన్యంబై
గనపడునితరులకు భేదకర్మమువలెనే॥ ౬౮౮

క॥ జ్ఞానముబుధులకుముక్తిని
ధానము యోగానుభూతిదాయక మంబా
ధ్యానము విరక్తిమానము
దానిసకలదానమనఁగఁదగును ధరిత్రిన్ ॥ ౬౮౯

క॥ నియమము లేదీజగతిని
రయమునసక్కులుగనిన రామునియందే
భయవిరహితపదమబ్బున్
దయయును సత్యముగలుగు నధర్మముదొలఁగున్ ॥ ౬౯౦

క॥ తనయెఱుకయుఁ దత్త్వాప్తియుఁ
గనుఁగొనఁ డొకకాలమున నె గదమనుజుఁడుగా
వునఁదనతోలోకముగనుఁ
దనుఁగాంచమిఁదనువు లేమిఁ దన్మయతయగున్ ॥ ౬౯౧

క॥ నిద్దురనడఁగినజీవుఁడు
నిద్దుర బాయంగఁ దెలియనేరఁడుగద యా
నిద్దురయగుఁ బెదనిద్దుర
గ్రుద్దుచుకర్మంబు మేలుకొలుపకయున్నన్ ॥ ౬౯౨

క॥ బాగుగదీనింగాంచుచు
యోగమునకుఁబూనఁడయ్యయో చపలతచే
రోగముతోడుతనైనన్
భోగముమానంగలేని పురుషునిభంగిన్ ॥ ౬౯౩

క॥ సరసులుగానిమనుష్యుల
సరసన్ వసియించి మనముశాంతింగనుచే
సరసతజీవా! యీయా
సరసమువలదను వలదను సరగున దాసిన్॥ ౬౯౪

క॥ చచ్చినయటుకలగన్నన్
వచ్చునుమెలఁకువయు దానివలెనే పట్టున్
విచ్చిన వెనుక నెగద వే
నచ్చన్ హారిమహిమజీవునకిలకుమారా॥ ౬౯౫

క॥ పట్టినపట్టొడగూడుట
పట్టుదలయుభంగమగుట పరికించినచో
వట్టిదియైననుదానన్
గట్టిగవిజ్ఞానదృష్టి కలుగున్ జీవా॥ ౬౯౬

క॥ మదముడిఁగినరోదయడఁగున్
ముదమొదవును మోక్షలక్ష్మి మురియునుగదలోఁ
బదపదమునకుదయించున్
గదవిజ్ఞానంబు చిత్రగతితో జీవా॥ ౬౯౭

క॥ దుష్టుండై పలుభంగులఁ
గష్టములం దెలిసి పిదపఁ గాలముగూడన్
శిష్టుండై గురుకృప హరి
కిష్టుండౌ నదియుసతతనికిష్టంబైనన్॥ ౬౯౮

క॥ చెడిగానిబాగుపడఁడని
కడుదెలుపన్ వినక తానెఘనుఁడనుకొనుచున్
బుడమిందిరుగుచుఁగాలము
పడఁద్రోయన్ లేచి నరుఁడు భక్తుండౌఁగా ॥ ౧౯౯

క॥ తడిసినపిదపన్ గట్టున్
గుడిసెన్ దోషంబు దెలియఁగోవిదుఁడే యా
పడిలేచినఁబూర్ణుండగుఁ
బడిలేవనిజీవుఁ డెట్లుపండితుఁడౌరా ॥ ౨౦౦

క॥ పడకున్న నిలిచియుండున్
బడిలేవకయున్న బాధపడుచుండుఁగదా
పడిలేచినముక్తుండౌఁ
బడఁడాత్ముఁడు జీవుఁడన్నఁబడిలేవవలెన్ ॥ ౨౦౧

గీ॥ మంచిచెడ్డలు తెలియని మనుజుఁడెవఁడు
మంచిచెడుఁజేయఁ జెడుఁగునుమంచిచేయ
మనకువశమౌనె దైవనిర్మాణమగుట
యనుచుఁదెలియుట తెలియుట యట్లు కాన
దానిదీనిఁగ దీనినిదాని గాఁగఁ
జేసిచేయించి పశువులఁజేసి నిజము
చిక్కులెడలించి మూఢులతిక్కఁదీర్చి
యొక్కఁడైనట్టిపరమాత్మ నెక్కుడైన

మక్కువుదయింప శాంతంబుమహిమపొంచి
తపముసేయుంగఁ గృపను తత్త్వంబుఁదెలుపు
దేవదేవుఁడు శ్రీవాసుదేవగురుఁడు
భక్తిహరిఁగన్న సద్గతిఁబడయుదన్న ॥ ౨౦౨

గీ॥ చేయుపనిలేదు పనిలేదు మాయజగము
చేయఁగలదేది! కలదేది? మాయజగము
చేయవిధిలేదువిధిలేదు మాయజగము
మాయధర్మంబు ధర్మంబు మాయజగము ॥ ౨౦౩

క॥ పొగబండి వెనుక నడుపఁగఁ
బగలేకయదానివాఁడు బంధించుక్రియన్
బొగరునఁబాఱెడుజంతులఁ
దగుమార్గమునందునుంప దైవతమటులే ॥ ౨౦౪

క॥ ముందడుగిడక వెనుకబో
వుందగజీవుఁ డచలతశివుండై యటుకా
సందనకర్తృత్వములే
మిందెలుపఁగ శూన్యుఁజేసి మేలొనగూర్చున్॥ ౨౦౫

క॥ వైరాగ్యమునకుజ్ఞానము
కారణమగుఁగాని నిజముగానమియెల్లా!
సారామలమణిగనికొన
నేరనియంధునివిరక్తునిఁగ నెన్నుదురే॥ ౨౦౬

క॥ దేహాత్మబుద్ధిఁ గాల్చెడు
దాహము తపమనఁగఁ బరగు ధన్యులకిదియుఁ
సాహసమునసమకూరెడు
నీహానశింప గురుమూర్తి యింట వసింపన్॥ ౨౦౭

క॥ తనువుఱచి తనువునుఱచుచు
ఘనయోగమునందు సిద్ధికనఁదగుఁదనలోఁ
మనమెపుడుమెచ్చినొచ్చుచు
ఘనకార్యంబొకఁడు చేయగాలేదుసుమా! ॥ ౨౦౮

క॥ తనకన్నవేఱులేదని
కనియుఁ మఱిమఱియుఁదాను గనఁగోరినయ
ట్లనవరతముసృష్టించుఁ
మనలఁదనక్రీడకొఱకు మాధవుఁడౌరా ॥ ౨౦౯

క॥ కవికల్పనయనికొందఱు
కవికళయే పాత్రలందుఁగనపడుననుచున్
భువికొందఱందు రెనన్
గవినానాగతుల మెలఁగఁ గలఁడొక్కండే॥ ౨౧౦

క॥ అభిమానముదుఃఖదము ని
రభిమానముశాంతికరము నగుటనరునకౌ
శుభ మదిసర్వముఁరాముని
ప్రభయని యభిమానముడిగి పరముభజింపన్ ॥ ౨౧౧

క॥ స్వవిషయముతలఁపనివా
నివిషయముర మేశ్వరుండు నిజవిషయముగా
సవరించిశాంతినిచ్చుఁ
దివిభువినొకరీతి ధర్మదీక్షతరింపన్ ॥ ౨౧౨

క॥ ఈశేచ్ఛబీజ మాశా
నాశమ్మునకుదు రిలభవము జ్ఞానముమూలం
బౌ శాఖముద్రమనువగుఁ
బూశివమేసుమిఫలముతపోనగమునకున్ ॥ ౨౧౩

క॥ మనమునకుఁదనువువలనన్
దనువునకున్మనమువలనఁ దద్దయుఁబీడా
జననం బౌరెంటన్జీ
వునికాయూడెన్న సున్నవున్ హరిగన్నన్ ॥ ౨౧౪

క॥ హరిగనసంకల్పంబులు
కరులవలెన్గూలు జీవకాంక్షహరింపన్
హరిఁజేరిగ్రహించుకళే
బరమటమదముడఁచి ప్రీతిఁబ్రకటించుఁదనున్ ॥ ౨౧౫

క॥ సంకల్పములకుశరణము
జంకద్దానికినిపాదు శంకయు జగముల్
బొంకని తెలియుమినది యివి
జంకున్హరిస్మరణచేతఁ జయ్యనజీవా ॥ ౨౧౬

క॥ సంకల్పంబులశంకల
నంకితుఁడౌ జీవుఁడార్తుఁడై భక్తుండౌ
కింకరవృత్తినిగురురుచి
నంకితుఁడును జ్ఞానముద్రనంకితుఁడుగదా॥ ౨౧౮

మత్తకోకిల:-పచ్చిగారియ వెచ్చనేతిని బక్వమైతరియింపగాఁ
నచ్చమైనసనాతనంబులు న్యాయమాటనువస్తువుల్
నిచ్చలుఁగ్రసియించుచుండునులే ప్రపూర్ణతరెండునున్
బచ్చిఁబోలదు వెచ్చపోవును బథ్యమాపురుషుండుతా
నిచ్చవచ్చినయట్లుదానిని నెచ్చుగాభుజియించెడున్
వచ్చుచుండును బోవుచుండు నవస్థలిట్టులనేకముల్
మచ్చరంబునువీడి జ్ఞానముమాధవార్పణఁజేయుచో
సచ్చరిత్రునిస్వీకరించును సంతసించునురాముఁడున్
మెచ్చుచుండెదర మ్మహాత్మునిమేనుగొల్తురు ప్రీతితోన్॥

క॥ అన్నిటసంగమువిడుపది
వన్నెగదా!భక్తికరయ వలపుడుగుటకున్
వన్నెయగుముక్తిఁగోరమి
యన్నిఁటికిన్వన్నె విష్ణునారాధనమే॥ ౨౧౯

క॥ భగవంతునావరించును
భగవతియే భక్తిఁజేయు భగవతియే కాఁ
దగుకార్యముచేయగనా
భగవతియే ముక్తుఁజేయు భగవతియె సుతా॥ ౨౨౦

క॥ క్రీడాసక్తుఁడు దేవుం
డీడగు జోడై పిదపన నేకంబై శ్రీ
లోలత సుఖయించుచు నీ
రేడు జగంబులఁ జరించు నిచ్ఛాప్రవృత్తిన్ ॥ ౭౨౧

క॥ బోధింపఁగ మునిమూర్తియు
శోధింపన్ జగము సొంపు శుభ మొనఁగూర్పన్
సాధుల వేషము దాల్చుచు
సాధించును ముక్తి భక్తసంతతి కతఁడే ॥ ౭౨౨

క॥ ముందును వెనుకను జూడక
సందడి చాలించి ధర్మసంశయములలో
గుందక ధ్యానము బ్రహ్మం
బందున నిల్పు మమలుఁడవై యిక జీవా ॥ ౭౨౩

క॥ ఆర్గుర దొంగల గెల్వక
మార్గమునన్ నరుఁడు ముక్తిమార్గోల్లోపవున్
భర్గుని భక్తుండైనన్
దుర్గమ మెద్దియును లేదు దోషవిదూరా ॥ ౭౨౪

ఆ. వె. పరమభక్తుఁ జేసి ప్రజ్ఞానమీనొంచి
ముంచునట్టులుండు ముంచేఁడతఁడు
గర్వముడిగి తన్నుఁ గాలోకములఁ జూచు
దనుక నట్లు పిదపఁ దనను దెలుపు ॥ ౭౨౫

క॥ కలయిదియని తెలియనిచోఁ
గలలఁ గల్పించు ఘోరకర్మములను శాం
తిలభింపదు హరిలీలలఁగఁ
దెలియమి జీవునికదియగతిగదా సృష్టిఁ ॥ ౭౨౬

క॥ కలలోనగుఘోరక్రియ
వలనుఁగని మేలుకొనిన బ్రదికెడుగతిఁ దా
నిల జేయుఘోరకర్మముఁ
గడుచుఁ సర్వంబు హరియకాగని తనయా ॥ ౭౨౭

క॥ నిలిపినజీవులఁగల చెడు
తలఁపది శ్రీహరికిఁగలదె ధన్యులఁజేయఁ
గలచును చెఱచఁడు దేహుల
నిలనిజభోగాయతనము లీదేహములౌ ॥ ౭౨౮

క॥ తా లేమిఁదనకుఁగర్మము
లేలే వునరునకునీశ్వరేచ్ఛయొకండే
గాలోచితకర్మంబుల
లీలఁ జేయించు ఁజేయులే!మన కేలా॥ ౭౨౯

క॥ తపమనఁబరోపకారము
తపమునసద్విద్య భక్తితాత్పర్యంబుఁ
దపమునముక్తియుశక్తియుఁ
దపమునసర్వమగు రామదాసులకెందుఁ॥ ౭౩౦

ఆ॥ వె॥ సర్వముహరియంచుసారెసారెకుజీవుఁ
డెఱిఁగియెఱిఁగి యాత్మనణఁగఁడౌర!
మమతఁగర్మమెందుమాలిన్యమునుఁబొందు
లేనియెడలవిష్ణులీలసువ్వె॥ ౨౩౧

ఆ॥ వె॥ సిగ్గులేదెజీవ! జీవత్వమేభ్రాంతి
పలుతెఱంగులిట్టిపాట్లుఁదగునె!
యూరకొందిగియుండు ముత్తమోత్తమమది
యాత్మయాత్మయంద యాత్మయగును ॥ ౨౩౨

ఆ॥ వె॥ ధర్మమెఱిఁగి పట్టుదలమాన వేమందు
నేమిసేయువాఁడ వెద్దిదిక్కు
వాసనాబలంబు వైరాగ్యమునఁదగ్గుఁ
దపమువలనవస్తుతత్త్వమమరు ॥ ౨౩౩

క॥ పశ్చాత్తాపముగల్గిన
నిశ్చయముగజ్ఞానమబ్బు నియతాత్ముండై
దుశ్చింతమాని హరినెద
నిశ్చింతఁనిల్పు భక్తినేరుపుజీవా ॥ ౨౩౪

క॥ తుదిమొదలుతెలియరానిది
గద యీజన్మంబు దీనికావిభ్రాంతిఁ
రొందసేయుటాత్మనాత్మఁ
వదలకదర్శించి ముక్తిఁబడయుముజీవా ॥ ౨౩౫

క॥ తనపైఁ దినకుఁగలదయ
జనుఁడెఱుఁగఁడు పూర్ణముసహజమునగుటఁగదా
జననంబాదిగ నాత్మన్
గనుపిదపన్ భక్తవరులఁగనుపట్టిదయన్ ॥ ౨౩౬

క॥ ఉన్నది లేనిది తెలియమి
నున్నదిజీవంబు దానికున్నది మోహం
బన్నాయెన్నటికైనన్
దన్నెదిగింగాంచకునికి ధన్యఁతగాదే ॥ ౨౩౭

క॥ ఉన్నాఁడా! లేఁడా! యను
కొన్నాఁడా! లేకచదువుకొన్నాఁడా! వే
విన్నాఁడా! గురుపదములఁ
గన్నాఁడా! యాత్మశాంతికలుగఁగజనుఁడున్ ॥ ౨౩౮

క॥ సాంబుఁడుపరాత్పరుఁడు వి
శ్వంబగుఁబ్రతిబింబమదియు నదలుచుఁజిత్తా
నంబన్ దేశికునుపదే
శంబునసేవింపసాంబసాయుజ్యమగున్ ॥ ౨౩౯

క॥ జీవత్వశంకవదలక
కావించెడుకర్మమెల్లఁగలుషకరంబౌ
జీవత్వశంకవిడిచినఁ
గావించెడుకర్మమెల్లఁగలుషహరంబౌ ॥ ౨౪౦

క॥ ప్రియమైనదానియందఁ
ప్రియముఁ జూపంగవలయుఁ బ్రియునికిఁదక్కన్
బ్రియవస్తువరసి నీచులు
భయముంగల్పింత్రు పరమపదమునకైనన్ ॥ ౨౪౧

క॥ ఇది తెలుపఁగాదె శక్తియుఁ
బదపదమున జీవతతిని భంగపఱచెడున్
సదమలమతిశివసాంబుని
నెదఁదోఁపఁగఁజేయదయ్యె నెట్టినరులకున్ ॥ ౨౪౨

క॥ సత్యంబగునిజభక్తిని
సత్యముగాఁదోఁచినీకు సత్యంబిదయే
సత్యమగోచరమగుటన్
గాత్యాయనిచరితదెల్పెఁ గవులకునిలలో ॥ ౨౪౩

క॥ తోఁచినదంతయులేనిది
తోఁచునెతత్త్వంబు తానుదోఁచుచునున్నన్
దోఁచుటమానినఁదానై
తోఁచునులోకులకుబొందితో నాత్మందే ॥ ౨౪౪

తే. గీ. చెప్పిచూపంగఁదెలియమి సిద్ధియంత్ర
స్వానుభూత్యేకమానంబ హార్నిశంబుఁ
జెప్పిచూపెడుదానినిఁ దప్పవోలె
సత్తులేకుంటగణియింప రుత్తములిల ॥ ౨౪౫

క॥ తెప్పయగుననుభవంబిలఁ
దప్పయగునొక్కటిమాట తప్పేయగుఁగా
యొప్పగుఁగద కన్నుదిప్పిన
విప్పినదోషంబు బ్రహ్మవేత్తలకెందుఁ ॥ ౨౮౬

క॥ కనఁదగునామము రూపం
బును గ్రియయుంగాక యాత్మముంగనవశమే
తనువునఁగల్గెడుపుల్కలు
కనఁదగుభావంబు తెలియఁగల్గునె జడుఁడుఁ ॥ ౨౮౭

గీ॥ భక్తవరులకుగురులకు బండితులకు
బాంధవులకును బరులకుఁబామరులకు
భూతములకునుస్వాత్మకు భూరిశాంతి
నిచ్చునేకాంతసేవనే మెచ్చవచ్చు ॥ ౨౮౮

గీ॥ ఆత్మతాదాత్మ్యమందున నఖిలవిద్య
లడఁగియున్నవి గురుకృప నదియుఁగలుగఁ
దానుదనయందనిల్చి సంతాపముడిగి
విష్ణుమూర్తినిదాల్చెఁడువిత్తముండు ॥ ౨౮౯

క॥ బోధామృతపోతంబున
సాధులుతరియించెదరట సంసారాబ్ధిఁ
గాధలఁగల్పనఁజేయుచు
వేధఁదిట్టెదరుగాదె వెట్టులుజగతిఁ ॥ ౨౯౦

క॥ అన్నియుఁ దెలిసిన తెలివికి
వన్నియిదుఁ జచ్చినట్లువర్తించుటగా
కెన్నిఁగొనితన్నునితరుల
కన్నఁ ఘనుఁడన్న ముక్తికల్గయుయున్నా ॥ ౨౫౧

క॥ సాంబునికృపచేతన్నా
యంబఖిలంబని తెలిసిన నభిమానముతోఁ
డంబడుజీవుఁడు లేనిజ
గంబెల్లెతోఁచనేమి కైవల్యమగుఁ ॥ ౨౫౨

క॥ తనధర్మమెంత తెలిసిన
వినసీయదుపూర్ణబోధ విజ్ఞతగలుఁగఁ
మనసీయదుశాంతిని గురుఁ
గనసీయదు దేహమాత్మగాభ్రమముంచుఁ ॥ ౨౫౩

క॥ ఎందాఁకవాక్కుమనముఁ
బొందదదో యందాఁకపొందుబోధల నటుపైఁ
జెందదునిజానుభూతిని
బొందుఁ బ్రహ్మంబుఁ దెలియఁబోలునెవ్వైతె ॥ ౨౫౪

క॥ ఉనికిని నేకంబయ్యుఁ
గనునప్పుడు భేదబుద్ధిఁగల్పించెడుగా
వినఁబడుబ్రహ్మంబొకఁడుగఁ
గనఁబడుబహురూపధారిగా నైజంబే ॥ ౨౫౫

క॥ వాచాతీతునగోచరు
లోచనములదోషదృష్టిలోఁబడనీకా
లోచనమునదాచినచో
గాచుఁ నిజవిమలమూర్తి కర్మమునూచుఁ॥ ౭౫౬

క॥ తొయ్యలులుపిల్లలజ్ఞులు
నయ్యలవలెనూఁగునీచు లుత్తమునకెటుల్
నెయ్యమునకువియ్యమునకుఁ
గయ్యమునకు సమతవలయుఁగావె కుమారా॥ ౭౫౭

క॥ చదువఁగలవిద్యలన్నిటఁ
బోదవినయర్థంబు సర్వముఁ హరియనియే
యదిగతముగబహుముఖముల
నదియిదియన కహమటంచు నాత్మసుఖించుఁ॥ ౭౫౮

గీ॥ విక్రమునిభక్తి జ్ఞానినిర్వక్రగతిని
దిరుగుచుండును సిద్ధులఁబరగుచుండుఁ
జింతయేలేదువానికావంతయైన
ముక్తిఁబడయంగ శ్రీరామభక్తిశక్తి॥ ౭౫౯

గీ॥ లోనువెలినొక్కరీతి ప్రధానమరయ
జీవలోకంబులోకంబుఁజేర్చునొప్పఁ
గాననిశ్చింతనంటలోఁ గల్పనంబుఁ
జేసిసామగ్రినొనఁగూర్చు సిద్ధియిదియ॥ ౭౬౦

క॥ అంతర్ముఖుఁడై జగముల
భ్రాంతిందగులకయ యెద్దిప్రాప్తించినని
శ్చింతన్ భజియించిన శ్రీ
కాంతుఁడు శ్రీకాంతుఁ జేయుఁ గైవల్యంబిన్ ॥ ౭౬౧

క॥ శాంతియె సర్వస్వము మతి
మంతులకిలదాన ముక్తిమావరియించున్
గంతుని బాధ హరించున్
స్వాంతమునన్ శివుఁడు తాండవము సల్పెడురా ॥ ౭౬౨

క॥ తెలియమి తెలియుట తెలియఁగ
వలచుట తెలివాత్మదనుచు వైరాగ్యమునన్
నిలుచుటయాత్మగ భవమునఁ
బడియుంబడకుంట కిదియుపాయము జీవా ॥ ౭౬౩

క॥ చాలును జాడ్యము బాలుని
లీలన్ శ్రీలోలు వేయులీలల లోలో
లాలింపవలెను భక్తుల
లాలింపన్ వలెను మాటలా? సేవలచేన్ ॥ ౭౬౪

క॥ పారలస్నియుల్లిగడ్డగుఁ
బారపారకుననుల్లిగడ్డ పారపారవిడనం
తరమున శేషించు మొలక
పర తేజోమయమిధునము భంగిఁ జెలంగున్ ॥ ౭౬౫

క॥ దుర్జయమగుదృశ్యమయును వి
సర్జింపగబోధఁజేసె సారథిగాఁ దా
నర్జుననకుశ్రీకృష్ణుఁడు
మార్జాలముకాష్ఠమట్లు మఱచినభంగిన్ ॥ ౨౬౬

క॥ మఱచినదానినిజ్ఞప్తికిఁ
దఱచుతరచులోనదానుదజ్ఞులబోధల్
కఱచుచుఁగాష్ఠాకృతితోఁ
దెఱచునుజ్ఞాననయన ముపదేశించిదియే ॥ ౨౬౭

గీ॥ ధర్మమాత్మశాంతిదాయకంబని యాచ
రించు నవని బుధుఁడుప్రీతిఁదులువ
దానికోఱకటంచు దబ్బరలాడుగా
ధర్మమూర్తి గురుడు దాల్చుచుండ ॥ ౨౬౮

క॥ తలఁపులకెడమీయక లో
పలిదికైకప్రబలుతపసి బయలుపడెడుచో
నడఁపకదుమికెడుమృగమటుఁ
గడువేగన్గడిచి పూర్వగతిశాంతించున్ ॥ ౨౬౯

గీ॥ స్వస్వరూపానుసంధాన సరణి జగము
నీశునాకునులోలుకుల కేకరీతి
స్వగతిస్వస్థితిద్వంద్వంబు బ్రహ్మమొకఁడ
యాత్మయోగమ్మునందునోమ్మంపుఁదందు ॥ ౨౭౦

ఆ. వె. బ్రహ్మమొక్కఁడతని ప్రభయగుసర్వంబు
ప్రభులుపెక్కురైన నక్రమముగలదె
సృష్టిజాలమందునష్టాత్ములైపోర
సహజమైనయది యసహ్యమగునె ॥ ౨౨౧

ఆ. వె. దీనినరసిగాదె దీనతలేకుంటఁ
జెడఁడుఁ బ్రహ్మబుద్ధివిడఁడు బుధుఁడు
నిత్యమంగళంబు నేర్పుమైసాధించు
దివ్యశక్తిభక్తి దేశికోక్తి ॥ ౨౨౨

సీ॥ సమయోచితంబుఁగాఁజరుగరాదనిగాదు
వేదననీకేలభేదబుద్ధి
సర్వమాతనియందుసమరసంబునుగాంచు
శాంతితోవర్తింపుభ్రాంతివలదు
భేదవర్తనలందుఁ బ్రీతిరామునియందు
నుంచుటయాత్మ సేవించుటరయఁ
జంతఁబాసిననాఁడుశ్రీరామచంద్రుఁడై
సర్వార్థసంసిద్ధిసంగ్రహించు
గీ॥ నావరణమందుఁ బ్రతిబింబమందుబయట
నొక్కరీతినివెలిగెడు నిక్కమాత్మఁ
డొక్కఁడేగద యూరకపొక్కనేల
జీవయావాడఁజూడఁము దేవుఁడౌదు ॥ ౨౨౩

ధర్మాంబనిరంజనుని బెండ్లియాడుమని ప్రోత్సాహపఱచుట

క॥ జనకునిబోధల నజ్ఞత
చనియెనిరంజనునకుఁగొనసాగువివాహం
బనియూదిచెప్పఁదొడఁగెన్
జననియునపుడాత్మజునకుసంప్రీతినిటుల్ ॥ ౭౭౪

సీ॥ కాత్యాయనీపాదకంజంబులర్చించుఁ
జర్చించువేదాంతశబ్దసరణి
నర్పించునజపంబునాయూస్థలంబుల
దర్పించుఁగవిజనఘాటిసూటిఁ
జాలించుఁగర్మంబునాలించునాదంబు
సోలించునిజనాథుసోమనాథుఁ
బాలించుభక్తాళిభావించుముక్తాళి
ధ్యానించుగురుమూర్తిధర్మవర్తి

గీ॥ నించునానందమెదనుబోషించుఁబెంచు
జ్ఞానయోగంబుయోగంబుఁగాలవశతఁ
బూర్ణభావంబునవరసస్ఫూర్తిఁగాంచు
నట్టిబుద్ధిమతిసతిగఁబుట్టెనీకు ॥ ౭౭౫

క॥ శ్రీరామామలభక్తిక్
బారముముట్టంగఁగల్గుపండితులకుసం
సారంబేసారంబా
ధారంబేజాడఁజూడఁదత్త్వముజీవా ॥ ౭౭౬

క॥ విదితాత్మయువిమలాత్మయు
ముదితాత్మయుమోక్షలక్ష్మిమునిజనమునతత
త్పదమాత్మనిలిపి వెలిగెడు
నదిరానిప్రాణయుతయారాధనకున్ ॥ ౨౨౭

క॥ ఆమార్దవకాఠిన్యముఁ
లామానమునిరభిమానమాయానందం
బామంత్రశక్తిఁగనశ్రీ
రామామయమనుట్లుదోఁచురానాతండ్రీ ౨౨౮

క॥ రాగనిఁగనిలక్ష్మింగని
గంగంగనివిభునంగుఁగనికుశలంబా
లింగనిలింగశరీరము
భంగముగనుగునునికరుఁడభగవత్కృపచేన్ ॥ ౨౨౯

క॥ కందాబందముకవితకు
సుందరిహృదయంబుధర్మసూక్ష్మజ్ఞునకున్
చందురుడందము రాత్రికి
నందజికందంబుశాంతియావేయేలన్ ॥ ౨౩౦

క॥ కుందనముసుగుణమణితోఁ
నందంబుగఁగూర్పనుండనాకృతిఁదనరన్
గొందఱుకొనలేమియుకా
కందఱకానందమిచ్చునాశయుహెచ్చున్ ॥ ౨౩౧

క॥ ఖగవాహను బిగికౌఁగిటఁ
దగఁజేర్చి సుఖించువేళఁ దనచందలతన్
దిగనాడి తన్మయత్వం
బాగిందాల్చినకనులనీకునోఁ గుంభంబుల్॥ ౭౮౨

ఆ. వె. పూర్ణభావమందు బుద్ధిలయించినఁ
గాంతిశాంతిదాంతి కలుగుకతన
నిన్నుజూచుచోట నీవయైతానుంట
బుద్ధిమతికిన టీప్రుడమిఁగలదె ॥ ౭౮౩

క॥ ఆముఖమున నవరసములు
నాముఖమున షడ్రసములహో నాగస్థం
బాముఖమున సమరసముగు
నాముఖమే నారిసంబున న్మోక్షానా ॥ ౭౮౪

ఆ. వె. మెచ్చి సర్వమిచ్చు మైత్రైనబోధంబు
నిచ్చు మనసు నిచ్చు సచ్చరిత్ర
హెచ్చుకీర్తి నిచ్చు పిచ్చలవిడినచ్చు
జాతిరూపమూర్తి నాథుకర్త ॥ ౭౮౫

ఆ. వె. తనువు మనువు ప్రహాణము ధైర్యంబు విద్యయు
ధనము సుఖము గొప్పదనము శుభము
శక్తియుక్తిముక్తిభక్తి నినీగనుఁ
దెలియఁజాలవింతచలుపదేల ॥ ౭౮౬

ఆ. వె. నమ్మిచేరువారినయమునఁబాలించి
బుద్ధిచెప్పిచిత్తశుద్ధినిచ్చి
తత్త్వదృష్టినిచ్చిధైర్యంబునీవలె
స్వగురుధర్మనిరతభక్తకామి ॥ ౨౮౭

క॥ ఆనందమొసఁగిప్రోచుట
జ్ఞానముసర్వార్థసారసంగ్రహమదిరా
పానము ముక్తినిధానము
మానితవిద్వద్విభూషమహిమోషగదా ॥ ౨౯౮

ఆ. వె. కమలనేత్రహరికిఁగమలార్చనముసేయు
వేడ్కఁగమలభవుని వేఁడికొనఁగఁ
గన్నతల్లిఁజేసెఁగమలాంగిగాఁగొల్వఁ
గమలనాభుసహజకమలతతిని ॥ ౨౮౯

క॥ హృదయంబాసనమత్కులు
వదనముగరపదములాత్మవనజములగుటన్
వదనముహృదయముశ్రీహరి
సదనములగుఁబూజకుసహజకమలతతియా ॥ ౨౯౦

క॥ కువలయముకువలయమ్మని
కవిజనములువిడిచినారుగదసరిమల్లన్
గువలయములేలకోరిరో
వివరించెద వేడ్కనీకుపినముకుమారా॥ ౨౯౧

క॥ కువలయభక్తులుమర్త్యులు
కువలయనాథుండెయమృతకోశుండనియా
కువలయమువిడిచికవులా
కువలయములఁజేరినారకుంఠితభక్తిన్॥ ౭౯-౨

క॥ తనయుజఠరముననుంచుము
జననీజఠరంబువలదుశాశ్వతపదముకా
గనఁదగునీజఠరంబున
మునిగేయారామరాయముక్తనికాయా॥ ౭౯-౩

మాలినీ॥ సరససుగుణశీలా సచ్చిదానంద హేలా
పరశివరతిలోలా బ్రహ్మవిద్భక్తపాలా
జయతుజయతుబాలా శాంతిసౌభాగ్యలీలా
కరుణకిరణజాలా కాళశైలాగ్రశాలా ॥ ౭౯-౪

గద్యము.

ఇదిశ్రీమదమృతానందనాథగురునాథబోధసుధాబ్ధికన్యాధవ
పదాబ్జసేవాలబ్ధమనీషాజనితోభయభాషాకవితాభూషా
లంకృతకనకావిర్భూతజీవయాత్రాఖ్యమహాకావ్య
సంగ్రహంబునందుజీవాధికారంబనుప్రథ
మోల్లాసంబు
సంపూర్ణము

శ్రీరాము.

శ్రీరస్తు

# జీవయాత్ర.

## ద్వితీయోల్లాసము

క॥ శ్రీశేషమహీధరవా
సా శేషకవీంద్రపోషణాంగీకృతవే
షా శ్రీరామాసద్మా
షా శేషశయనసుచరితలాలింపుహారీ ॥ ౧

క॥ జననీజనకులబోధల
వినిమా ఱెనుజీవుఁడాత్మవిదుఁడగుట నిరం
జనుఁడుగ మునిసన్నిధిశ్రీ
శునాజ్ఞ జుమి శేషగిరిని శుభలగ్నమునన్ ॥ ౨

క॥ నిజముగ ద్విజుఁడై తనపూ
ర్వజన్మవృత్తాంతము గృపఁబ్రకటించిన యో
గిజనులకు మ్రొక్కి మదివా
రిజనేత్రుభక్తిఁ బొగడెను కృతకృత్యుండై ॥ 3

—: నిరంజనుఁడు గురుస్తవము చేయుట :—

క॥ వింటిం దొల్లిటికథలన్
గంటిన్ మీమూర్తులిచటఁ గనుపండువుఁగా
నుంటిన్ మీపదపద్మము
లంటన్ దత్సారమహిమ నజ్ఞత గెంటన్ ॥ ౪

క॥ నగుమొగము ముద్దుపలుకులు
సుగుణంబులు తత్త్వనిష్ఠఁ జూచినభక్తుం
డగు యుక్తుఁడగును ముక్తుం
డగు నీమా మూర్తిమూర్తి నాత్మభజింతున్ ॥ ౫

క॥ అకలంక స్థితినుంటకు
సకలాత్మవునీకుదగును స్వామికినగుగా
వికలాత్ముఁడనాకెటులో
పికవాణీతత్త్వనిష్ఠ పెంపుముప్రీతిన్ ॥ ౬

క॥ జీవాళిశైవపదరా
జీవము జేసెతదమృతము సేవించుటచేఁ
గైవల్యమనితపింపఁగఁ
గేవలకృపఁదద్వీము క్తికే?మీామూర్తుల్ ॥ ౭

క॥ నిజకృపచేసుజనాళిని
నజపదముననిల్పగలుగునంబన్నిన్నే
భజియింపలేమినాకై
నిజమూర్తిందాచియెదుటనిలిచితితల్లీ ॥ ౮

ఉ॥ "లేనిజగంబులేకయగులే" యనులేమవుతేమిఁబాపఁగాఁ
బూనితివాదయామయుఁడుబోధలనజ్ఞతగెంటఁబూనెమీా
పూనికలన్నియున్ సఫలముల్ దగఁజేయగఁబూనినాఁడుబో
శ్రీనిలయుండుదామనలసిద్ధులఁజేసెడు వేడ్క నమ్మరో॥ ౯

సీ॥ నీపదాబ్జసుసేవనియతిమైఁజేసిత
త్కౌముదీలబ్ధవిజ్ఞానసుహిమ
వస్తుతత్త్వంబులవరుసగాఁగన్గొని
యంపరంగమునందునాత్మగూడి

సర్వవాసనలవిసర్జించితిని గురు
మూర్తి నీఋణమెట్టుఁదీర్తునైన
నిర్మలమతితోడ నినుబోలివర్తింపఁ
గలిగినఁజాలదేయలఘుచరిత

గీ॥ నిన్ను మెప్పించి తీర్పించి నీఋణంబు
భవముతప్పించి కైవల్యపదమొసంగి
పూర్ణఁజేయఁగ నేనొల్లఁబోపరాప్త
కామమెన్నఁడు శ్రీరామరామరాము
రూపుఁడవునీవుస్వామి నీప్రాపుగోరి
యడుగడుగునకునీయడుగులనుసరింతు ॥ ౧౦

క॥ తత్తత్త్వయోగభావిత
సత్తామాత్రాత్మమూర్తిసమరససూక్తిన్
బత్తిభజించుటసత్యం
బుత్తమసద్గోష్ఠినిట్టులుంటిని శాంతిన్ ॥ ౧౧

క॥ తెలియమిఁబోయినపోకడ
లలయించెన్ మిమ్ముమంత్రినాచార్యునికే
వలకృపబోధంబొసఁగిరి
లలితాకృతినందఱొక్కలాగుననాకున్ ॥ ౧౨

క॥ హరిప్రేరేపఁగవేఱుగఁ
దరమాచేయంగనేనుదరియింపంగాఁ
గరుణించికూర్చెనన్నిటిఁ
దిరుమలవరధుండనుచునుతించుచుననియెన్ ॥ ౧౩

క॥ జననీ జనకా మునివర
యనుప్రుమునిజగేహమునకునాశీర్వాదం
బొనరిచిమంత్రివరునితో
జనెననతిఁడుతో మగాఁగి నమకుఁలుశుభమౌల్ ॥ ౧౪

క॥ అనవినివారశ్లానా
ననిసెలవీయంగఁజనియెనానంగముతో
ననిశమ్ముజయంతాశ్రమ
మునఁగలమునిజనులబోధమునువారినెదర్ ॥ ౧౫

క॥ చింతించుచునిట్లునునిజ
మంత్రివరుంగూడిభక్తిమెశిరమునన
శ్రాంతంబంజలిఁజేర్చుచు
శాంతిఁగనసచ్చెరువగుసచివాగ్రణికిన్ ॥ ౧౬

— నిరంజనుఁడు గురుబోధమునుస్మరించుట. —

క॥ నీచుఁడనాకెటుజన్మవి
మోచనమననెనదయగుమునిసేవమ్మృగీ
లోచనదయచేనంత
శ్శోచంబునదేశికేంద్రసత్యోపాస్తిన్ ॥ ౧౭

ఉ॥ ఎవ్వరునాకుదిక్కుపరమేశ్వరుఁడివ్విధిదేశికేంద్రుఁడై
యెవ్వనితాశిరోమణిపరాంబికయైననువెంటనంటినా
కెవ్వరిదుష్టవర్తనములేమియుఁజేయకయుండునట్లనిన్
నివ్వననెత్తిసత్పథముఁజేర్చుచునుండినఁగాకచిత్తమా ॥ ౧౮

క॥ యోగీశ్వరసత్కృపచే
నాగమసంసిద్ధికలిగెనన్నృతముల్ గోలఁగన్
శ్రీగురుకృపగల్గిన వాఁ
గాఁగలదెద్దైనవృద్ధికాముల కెందున్ ॥ ౧౯

చ॥ గురుఁడు గురుండు బాంధవుఁడు కోవిదుఁడబ్జదళాయతాక్షుఁడున్
నిరతముఁ గొల్చుభక్తుఁడును నిర్మలహృత్సరసీరుహాలుండు సం
సరణమహాబ్ధితారకము స్వామి నిరంతర మత్పరాయణుం
డరమర లేక ప్రోచుశిశుభాయతదృష్టినిమమ్ము నిత్యమున్ ॥ ౨౦

క॥ అష్టవిధంబుల మూరుల
సృష్టిప్రారంభమందుఁ జిత్రించెనుము
న్నిష్టము నెఱవేర్పన్ మూ
ర్త్యష్టకముందాల్చి నాకునాకరుఁడౌ సఁగెన్ ॥ ౨౧

ఆ. వె. భక్తవత్సలుండు బ్రహ్మజ్ఞుఁడచ్యుతి
పాదభజనపరుఁడు పాపహరుఁడు
సర్వరాజునాఁగ సకలకలాపుండు
విశ్వనుతుఁడు దేశికేశ్వరుండు॥ ౨౨

ఆ. వె. గురునిపాదవారిఁ గొన్నాళ్లుద్రావిన
భక్తుఁడెట్టులైన శక్తుఁడయగు
సక్తుఁడౌను హరినిస్మరియింప వరియింప
యుక్తుఁడగును వేగ ముక్తుఁడయగు॥ ౨౩

ఉ॥ నాకిదుతల్లివై పరమసౌఖ్యముఁగూర్చుచుఁదండ్రివై భువిన్
జేకొనికాచుచున్ సతము సేమముఁగోరెదుసద్గురుండవై
ప్రాకటతత్త్వబోధలశుభంకరమాపదమిచ్చిప్రోచుని
న్నేకరణిన్నుతింపనగునీశ్వరుడీవనుకన్న దేశికా ॥ ౨౪

ఉ॥ ఏనిస్మరించుమాత్రనశుభేచ్ఛజనించునుజీవకోటి కై
వ్వానిసుదర్శనంబువరభక్తులసత్పథమందునుంచు నె
వ్వానియనుగ్రహంబుతడనంబనిలేకవిముక్తుఁజేయునా
దీనదయాళులోకగురుదేవుభజించిభవంబుమించెదన్ ॥ ౨౫

క॥ ఈనాఁటికిఁదెలిసితినా
చేనేమియుఁగాదటంచుస్థిరముగనేడే
పూనెదమానముఁబ్రోవుము
దానినిన్భక్తిమ్రొక్కెదనుగురుమూర్తీ ॥ ౨౬

క॥ నాకున్నేనేతోఁచక
నీకరుణన్సంచరింపనిజముగనీవే
లోకులకుఁగానవచ్చెదు
నాకాయమునందుముదమునన్గురుమూర్తీ ॥ ౨౭

క॥ నడచుచులోవెలిగాలిన్
విడుచుచుఁబలుకుచుబుధులనువినుచునువినకే
గడిపెడుఁగాలమునీకృప
బుడుతఁడునీభజనమందుబోగురుమూర్తీ ॥ ౨౮

క॥ అందఱుయోగ్యులమధ్యను
మందునినన్నిలిపివారికుహాసీయుతచే
డెందముఁగల్మషరహితం
బందంబుగఁజేసినావయాగురుమూర్తీ॥ ౨౯

క॥ దేవేచ్ఛచేతసర్వము
గావింపంబడునుదానిఁగానకమూఢుం
డై వికలతనొందెడుఁగద
నీవాక్యమువినక తెలియునేగురుమూర్తీ॥ ౩౦

క॥ పిత్తముశ్లేష్మమువాతము
విత్తమునన్ జక్కఁబడునెవిధినగుననితా
మత్తనుండన్ వశమా
చిత్తముచిదధీనమగుటచేగురుమూర్తీ॥ ౩౧

క॥ లోఁచూపునీవుదయతోఁ
జూచినఁగదమానముద్రఁజూడఁగలిగితిన్
దోఁచినఁదోఁచగనిమ్ముచ
రాచరమీవనినసర్వమాగురుమూర్తీ॥ ౩౨

క॥ చేయుచుఁగర్మంబులఁదాఁ
జేయనియట్లున్నవాఁడుచేసియునైనన్
మాయనుదాఁటుచునీపద
మేయనిశముఁగొల్చుచుండఁడేగురుమూర్తీ॥ ౩౩

క॥ పంచప్రణవంబులలో
నంచితగతినుంచుకొ నెడునన పాయునినో
మ్మంచుఁగొలిచిత్వత్కృపని
ర్వ్యంచనభక్తినీఁదలంతురాగురుమూర్తీ ॥ 34

క॥ మనముండుచోటనుండెడు
మనమదివిశ్రాంతికొఱకుమనలుచునుండున్
మనమిటునటుఁజెదఱుటచే
మనమునుదనువుననునిల్పుమస్థగురుమూర్తీ ॥ 35

ఆ. వె. మాయమాయమవ్వమహనీయుబోధచే
నిశ్చలాత్మనేననేనయైతి
భక్తిఁగొల్తుముక్తిపర్యంతమాత్మలో
బరమహంసభక్తవరునిగురుని ॥ 36

క॥ ఎవ్వనిసంస్మరణంబున
ముప్వురుమూర్తులనుస్మరణముఁజేయుఫలం
బివ్వసుధఁగల్గునవ్విభు
బుప్వులఁబూజింతుజ్ఞానముఁగృపసేయన్ ॥ 37

క॥ అంతర్యాన్యఁడునుశ్రీ
మంతుఁడుముప్పోకలాఁడుమహనీయుఁడువి
శ్రాంతిపరాయణుఁడుదయా
స్వాంతుడశివసాంబమూర్తిసద్గురుఁడౌరా ॥ 38

క॥ పారగమైజీవులకిల
ధారకమైప్రాణతతికిధన్యాత్ములకున్
దారకమైకుజనాళికి
మారకమైవెలయుమూర్తిమదిస్మరియింతున్ ॥ ౩౯

క॥ భక్తులమోక్షాసక్తుల
యుక్తులముక్తులుగఁజేయుయోజనయందా
సక్తియుశక్తియుఁగలగురుఁ
బ్రాక్తనసుకృతమునఁగంటిఁబ్రణవమువింటిన్ ॥ ౪౦

క॥ ఎయ్యదిగాంచిననితరం
బెయ్యదిగాంచందుసర్వమీశ్వరకృతమం
చయ్యెడలసుఖించునో
యయ్యదియేయాప్తమూర్తియచ్యుతభక్తిన్ ॥ ౪౧

గీ॥ తెలిసతెలిసియుఁసనమదికలతఁబొలు
భవభవమహాబ్ధిలంఘనోపాయమైన
తెప్పనీపాదపద్మంబుతేలియాడు
తప్పకదినమ్ముమమ్మికదాఁటనిమ్ము ॥ ౪౨

క॥ అప్పటికప్పుడుసరియగు
చొప్పునఁజింతించిపలుకుచున్జేయుచునున్
మెప్పించుహరినిఁదపమున
నిప్పించున్ముక్తిఁదేశికేశుఁడుకరుణన్ ॥ ౪౩

క॥ దిక్కన్న లేకయున్నను
దక్కనుబరమార్థమార్గదర్శనమునఁదా
వ్యక్తైక దృశ్యముఁదనలో
నొక్కసుధీరునకుసకలనుతసర్వంబుల్ ॥ ౭౪

క॥ నరులమనియుచూకదదు
ష్కరమనియుందెలిసిముక్తిఁగనవినుగొలువన్
బరమాప్తుఁడవై మమ్ముల్
గరుణంగనుకాలమెపుడుగలుగుముకుందా ॥ ౭౫

క॥ ఛిన్నులమైనిచతఁబ్ర
చ్ఛన్నులమైఖలులఁజేరఁజాలమెటులనో
పన్నగభూషణాధీసం
పన్నులమముఁజేయువలయుభయమువిరహితులన్ ॥ ౭౬

క॥ నిద్రయనిత్యప్రళయము
ముద్రన్సాధించిదృశ్యముల్విడనాడన్
భద్రంబగుమాకెపుడును
భద్రానుజపాదపద్మబంభరతతికిన్ ॥ ౭౭

ఉ॥ నన్నుఁగృతార్థుఁజేయఁగజనార్దనుఁడద్దిర యిట్టివ్యూహమున్
బన్నెనుగన్నతండ్రివలెఁబాలనచేసెనుబూర్ణబోధసం
పన్నుసఁజేసిశాంతినిదపంబొనరింపఁగశక్తుఁజేసెశ
శ్వన్నుతిఁజేసెదన్గురునిశాంతివిధాయినిశేషశాయినిన్ ॥

క॥ కీర్తింతునిన్ను రామ! భ
వార్తిన్ భక్తులకుఁ బాపునాఢ్యుఁడవనిస
ద్వర్తనమున నిలిపెదవని
కీర్తిగ దానిలుపుకొనుము కృపఁజూడుము మమున్ ॥ ౪౯

గీ॥ సమ్మతించినమాదాస్యసరణిధరణిఁ
జేయనెంచినమమ్మెట్లొ సిద్ధవరుల
దృక్కు పడనిమ్ము నీదిక్కు నిక్కముగను
సర్వవిధములఁ గరుణించి చక్రపాణి ॥ ౫౦

క॥ మాయాశీర్వాదంబున
ధ్యేయంబౌ గురుని పాదతీర్థంబునఁ బ్రా
ణాయామబలంబున మో
క్షాయత్తుఁడనైతి మంత్రయతినిన్ రామా ॥ ౫౧

క॥ మకరముకరినింబలెనే
వికలతనొందెం జేఁగాలవేగమునన్నున్
మకరాంకజనకప్రోవుము
త్రికరణశుద్ధిగఁ జరింపఁ దేవనలీవే ॥ ౫౨

క॥ లోపలవెలుపలనొకఁడై
పాపంబులు లేనినాఁడు పాధియునల్లో
లోపంబగు గురుకృపచే
నీపాదముఁ బట్టుసుమహనీయుం డెయగున్ ॥ ౫౩

క॥ ఆకాళికి శ్రీకాంతకు
లోకం బేవలదటంచు లోవసియింపన్
నాకేలలోకబాధలు
శ్రీకాంతపదాబ్జసేవఁ జేసెదఁ బ్రీతిన్ ॥ ౫౪

ఉ॥ కాయమునమ్మి యేవిభునిఁ గానకమూఢులు దానిబుద్బుద
ప్రాయముగానెఱింగి పడరానియవస్థలఁ గ్రుంగియేనిభ
ద్రాయతమూర్తిఁ గొల్చెదరహర్నిశమాహరి సర్వసౌఖ్యసం
ధాయిని శేషశాయినిఁ బునర్భవదోషహరున్ భజించెదన్ ॥

క॥ జ్ఞానియగుమౌని మానియ
పూనుంజిన్ముద్ర దానఁబూర్ణాత్ముండై
గానంగను శ్రీనిలయుని
తోనైక్యము శక్తిసర్వతోముఖస్ఫూర్తిన్ ॥ ౫౬

క॥ సామగ్రియెంతగల్గిన
నేమంబుననున్న నెట్టినేర్పరియైనన్
రాముండామోదింపక
యేమియునొనరింప లేఁడనీశుండగుటన్ ॥ ౫౭

క॥ వెనుకఁ గనముందుఁ గాంచిన
ననంతముగుఁ జూడకుండెనా చింతయ లే
దనవిందునట్టులుండియ
కనుఁగొందున్ రామనిత్యకళ్యాణంబున్ ॥ ౫౮

క॥ హరిలీలసర్వమనిగను
నరుఁడేనారాయణుండునమ్ముచునరులన్
బురుషప్రయత్న మొనరుచు
నరుఁడరయన్నరుఁడ యెన్నినాళ్లకునైనన్ ॥ ౫౯

ఆ. వె. ఊరకుందుచున్న నూఁచెదుజీవుల
నూఁగఁదలఁతు రేనిసాగనీవు
కన్నులప్పగించికడ తేరవలెఁగాక
చేయఁగలదిలేదుసిద్ధమొదు ॥ ౬౦

క॥ చేయుటమానుటదలపఁగఁ
జేయుమిగాఁదోఁచి తోఁచిజీవత్వంబే
మాయఁగఁదోఁచునవలనా
కాయంబే దేవళంబుగదనీకుహరీ॥. ౬౧

క॥ జీవుఁడుతోఁచుటమృత్యువు
దేవుఁడుతోచుటయమందుత్రిపుటిహరింపన్
గైవల్యమద్దిసద్గుస
సేవాఫలమీశ్వరేచ్ఛ సిద్ధమురామా ॥ ౬౨

క॥ లక్ష్మియుమాకొసఁగెడుజయ
లక్ష్మి యులక్ష్మియును మోక్షలక్ష్మియువిద్యా
లక్ష్మియును ధర్మసూక్ష్మము
లక్ష్మివరభక్తసేవలన్ దత్త్వంబుల్ ॥ ౬౩

క॥ సకలాధారులుమేశులు
సకలాధారులునుసరససద్భక్తులనుఁ
సకలాత్ములఁజేసెడుమా
మకగురుమూర్తులుసకలమంగళకరులుఁ ॥ ౬౪

క॥ పలికించినపలుకులు లో
కులకేయనుభ్రాంతితోలఁగుకొలకిటునన్నా
కులపెట్టెజననినిజపద
జలజంబులభృంగమట్లుచక్కంజేసెఁ ॥ ౬౫

క॥ నేవిరమించినపిదపఁ
గావించుచునుండుసర్వకార్యంబులనా
కావేశముగల్పించును
వేవిధములఁబూర్ణుఁజేయువేడుకనుమయే ॥ ౬౬

క॥ నీసంకల్పంబునఁగా
దేసర్వముఁగూడివిడెడు నిలశైలసుతా
శ్రీసద్గురూక్తవిధిని
న్నేసదమలభక్తిఁగొల్వనీజగదంబా ॥ ౬౭

క॥ శ్రీవిద్యాసంపత్ప్రద
కేవలచిన్మూర్తిగురునికిఁజేయందుఁ
వేవిధములనీమూర్తిని
సేవించుసుశీలమబ్బఁజేయఁగదేవీ॥ ౬౮

క॥ చిత్రంబులు మీ లీలలు
పాత్రుం డెట్లగును దెలియఁ బలుకఁగ నేత
న్మాత్రుండు మీ సత్కృపకును
బాత్రుండుగా నున్న నో భవానీ వాణీ ॥ ౬౯

క॥ శుభ సూచన ప్రభవించెన్
విభవంబును విష్ణుభక్తి విమల బ్రహ్మో
న్నుభవంబ భయము గురుకృప
నభయంబున నొసఁగు బాలయుద్యల్లీలన్ ॥ ౭౦

క॥ మోహంబుం బెడఁ బాపుచు
దేహాదులగా చనక దృక్కుగ నిలుపన్
సోహంబు చేసెద నీ (శ్రీ)
కైపీకమామువిశ్వకంబునందెదు వేడ్కన్ ॥ ౭౧

ఉ॥ భూరి వివేకభ లురగుపుఁ ఖ్యాలు సర్వము వీడి నీపదాం
భోరుహము భజింతు నంట ప్రమొక్కెద నన్నుభక్తి కోటితో
జేరి భజించు నట్లు కృపఁ జేసి ప్రమాద పరంపరాపరిక్షా
నారకుఁ ద్రుంచి ప్రీతి నను నాకుము శ్రీకర చంద్రశేఖరా ॥ ౭౨

గీ॥ ఆత్మబోధంబు నుఱవక యంతరాత్మ
నాత్మ నాత్మీయులను గూడియనవరతము
గొల్చి నిల్చిన భక్తులకొలువునుండ
నిమ్ము రామలింగేశ నిన్ను మ్రొమమ్మ ॥ ౭౩

క॥ గురుశిష్యులుజీవాత్మలు
ధరనింగియుస్త్రీపురుషులుదంపతులున్ సం
సరణముతరణముజననము
మరణముకార్యముకరణముమారమణుండే ॥ ౭౪

క॥ మనసునువాక్కునుగాయము
ననుపుగనొకరీతినుంట నానాత్వమునన్
ఘనయోగశక్తికలిమిని
మునులెందున్ జిక్కరైరిమున్ బరమేశా ॥ ౭౫

ఆ. వె. ఆత్మభజనమన్నియమరినపికపనాఁ
గపముగాదుపట్టినెపముగాని
అయ్యవచ్చువటుకునమనసయూఁగునా
రజతగిరినివాసరామదాస ॥ ౭౬

క॥ శాంతియుబ్రహ్మంబనిగురుఁ
డెంతయుఁగృపబోధఁజేయనెఱిఁగియునరుఁడ
శ్రాంతిముభ్రాంతిందగిలియ
సాంతన్ విడనాఁడలేఁడుప్రారబ్ధమునన్ ॥ ౭౭

ఉ॥ లోకముఁజూడఁజూడననులోమవిలోమములేకదాసదా
వాకునువ్యర్థపుచ్చుకొనివారినివీరినిఁజేర్చిలోవెలిన్
గాకనుగుందనేలనుపకారముసేఁతకునేనెవండనా
పోకడలన్నిమానిపరిపూర్ణుభజించెదభక్తకోటితోన్ ॥ ౭౮

ఆ. వె. ఊరకుండువాఁడెయుత్తముండనుటకుఁ
గారణంబునేఁడుగంటిమంటి
నూరకుంట యన్ననొంటినుండుటయన్న
నాత్మయాటయన్ననరయనొకఁడ ॥ [౮౦

ఉ॥ మానమువీఁడియోడి యనుమానము సెందిగృహాంగణంబు
శ్రీవిభజించిపెంచిబహురీతులభంగమునొందగుంది లో
కానికిమంచివానివలెఁగానబడంగఁగృతార్థుఁజేల్లుచీ
మానములేదునీకునభిమానమమానముత్రోసిపుచ్చెదన్ ॥

క॥ తోఁచినహరినింజూచుచుఁ
దోఁచుటమానంగనాత్మతోఁగలియుచునా
లోచనములన్నిమాని వి
మోచనముంజూచుకొనుముముక్తువుఁదలఁతున్ ॥ ౮౧

క॥ సిద్ధునకన్నియుఁదామై
సిద్ధించున్ శాంతికలిమిసిద్ధించుఁగదా
సిద్ధియనఁజిత్తశుద్ధియ
బుద్ధిన్ హరిఁజేర్చుటొండెపూర్ణతయొండే ॥ ౮౨

క॥ ఆత్మార్పణమొనరించివి
శ్వాత్మునియందు ధీఁకభక్తినందితినైక్యం
బాత్మానాత్మలఁదెలుపుమ
హాత్మునిసద్బోధబలిమిహరికృపకలిమిన్ ॥ ౮౩

ఉ॥ కామకళావిలాసముజగమ్మునిజమ్మనినమ్మినెమ్మదిన్
శ్రీమహిళాధవున్బరునిఁజేరిభజించిశివంబుపెంచిని
ష్కాముఁడనై చరించిగురుసన్నిధిపెన్నిధినెంచిమించిస
ద్ధేమమణీలసద్భవనతీర్థముస్వార్థముగాసుఖించెదన్ ॥ ౫౪

క॥ తనకేతావులులేమిని
ఘనయోగమునందుఁదెలియఁగలుగుటచేతన్
గనిస్థైర్యముకైవల్యముఁ
గనియెడునీదేహమందుఁగనకబుధుండే ॥ ౫౫

క॥ సృష్టిపరంపరలెన్నియొ
నష్టంబైచనుటవినియు నయపథముననే
యిష్టమువచ్చినయట్టుల
కష్టింపకవీరివారిఁగాంచుటమేలా ॥ ౫౬

క॥ ఎందాఁకలోకమందున
నిందలువినిపించుపరులనిందించెదనో
నందాత్మజకృపసేయుము
సందడిలేసట్టితావుసరససుజనులన్ ॥ ౫౭

క॥ ఈజ్ఞానమునాకిచ్చిన
విజ్ఞానునినీదుభక్తువివిధార్చనలన్
బ్రజ్ఞాయత్తతఁగొల్చిమ
నోజ్ఞంబగునీదుమూర్తినుతియింతుసదా ॥ ౫౮

క॥ తత్పరులై విహారిం చగ
సత్పురుషుల కేలచిత్రసామగ్రిమదిన్
మత్పతినారాధించివి
యత్పథమునసంచరింతునానందమునన్ ॥ ౮౯

ఉ॥ తప్పులుదిద్దిము క్తుఁడవుతప్పకుమానిజధర్మమునుచూఁడా
జెప్పెనురాజశేఖరుఁడు శ్రీపతియొ ప్పను దప్పదింకమా
కెప్పటికైన మోక్షమనదియీశ్వరద త్తిముశంక లేదుమా
యప్పరమేశ్వరార్చనలనాత్మవరించుసుఖించునాత్మనిన్ ॥

క॥ తెలివియుగలిమియుబలిమియుఁ
గలిగియు నెద్దైనఁ జేయఁగలిగియుఁ దెలియం
గలఁడాతత్వం బాత్మన్
నిలువఁగగీలకము తెలియ నేరనిజడుఁడున్ ॥ ౯౧

క॥ స్వశరీరేంద్రియములుతన
వశములుగాకుండ మెలఁగవారిన్ విరిన్
వశపఱచుక గయత్నం
బశివము దెచ్చుంగదయరయఁగఁబరమేశ ॥ ౯౨

క॥ సంపర్కదోషమేగద
కంపముగల్గించు నాత్మకాంతిహరించున్
సొంపగుజోడేభవముహ
రింపందగునైకక్యబుద్ధి శ్రీహరికరుణన్ ॥ ౯౩

క॥ రాగద్వేషంబులఁ బా
రోఁగని పల్కిన విచారముండు నెయిదిస
ద్యోగిమనోగమనమునకు
బాగగు పాథేయమగుట భక్తి భజింతున్ ॥ ౯౪

క॥ కర్మాకర్మములందతి
నిర్మలుఁడగుఁ దన్మయుఁడు నిజధర్మమునన్
శర్మదమగు నోంకారం
బర్మిలి జీవుఁడు భజించియుజ్జతమించున్ ॥ ౯౫

క॥ హేతువది శిరోజాతము
ప్రీతియురోజాతమగుటఁ బెద్దలు భక్తిన్
నీతియని యమృతమని ని
ర్హేతుకమని సహజమహారికృపయనియెదరో ॥ ౯౬

క॥ సుమనస్స్వాంతవిహారినిఁ
దమోహహారిని సమాధిధర్మజ్ఞులు ధ్యా
నముఁ జేయుచు నెడమీయక
నమోభగవతే నమోయనన్ వినికందున్ ॥ ౯౭

క॥ కలదనిజగముంగలియును
వలదని విడనాడు దాసబాధ గలుగఁ బె
ద్దలచే తేదని వినువే
ళలమించి సుఖించుఁ గన్నులఁ గని భ్రమించున్ ॥ ౯౮

క॥ ఇన్ని విధంబులవలలఁ
బన్నుటయో పన్నుకొనుటొ పరమాత్మానీ
కన్నఁ వేఱేమియులే
దన్నఁ జడుఁడెట్లు తెలిసియానందించుఁ। ౯౯

గీ॥ చచ్చిపుట్టిననాఁడుసంసార మేది?
యేది?మనుతావికృతి వెర పేదబుధున
కేదిజాడ్యంబు శ్రీరామ! యిహపరసుఖ
సాధనం బేది వేదంబుశాస్త్ర మేది?॥ ౧౦౦

ఆ. వె. అష్టసిద్ధులమరెనానందముదయించె
నాత్మమహిమపెంచెనతఁడుపురముఁ
జేరునంతకిట్లుసిద్ధులకరుణకు
మేరదెలియఁదరమె నీరజాక్షి ॥ ౧౦౧

—: నిరంజనుని వివాహము :—

ఆ. వె. రాజధానిఁజేరరాజసుతునిఁజూచి
మంత్రివరుఁడుపెండ్లిమాటలాడ
ధర్మబుద్ధినతఁడుతగుయత్నమొనరింప
మనుడురాయబారమతఁడుచేసె॥ ౧౦౨

గీ॥ శేషగిరిమీఁదఁబెండిలిసేయఁదలఁచి
పెండ్లివారెల్ల విడిసిరిప్రీతితోడ
జరిపిరచటవివాహలాంఛనములెల్ల
బుద్ధిమతిపూర్వపుణ్యాబ్ధిపొంగెననఁగ ॥ ౧౦౩

క॥ విందులతోఁజనిబ్రహ్మా
నందముగాఁగురులఁగొల్చి నరపతిసుతుఁడా
నందపురిఁజేరెసతితో
నందముగాఁబౌరులెల్లనానందింపన్ ॥ ౧౦౪

—: నిరంజనుఁడేకాంతంబున భార్యతో స్త్రీప్రశంస చేయుట :—

ఆ. వె. అంతగొన్నిదినములైనంత నేకాంత
మునను బుద్ధిమతిని గని యొకింత
స్త్రీప్రశంసఁజేయఁ జెంతకు రాఁదీయ
నా పెరాఁగఁబలికెనాతఁడిట్లు॥ ౧౦౫

ఉ॥ నీరధిమేరమీఱఁగ నేరమిఁజీకటిగొందిదూరఁసం
చారముమానిచోరతతిజారజకోరముదప్పిదీరనీ
హారమునిగ్గుదేర ధరనంతట వెన్నెలతీఁగఁబారద్రో
పారమణీమణీహృదయజాలము ముక్కువజ్రికై శౌంద్రుఁడున్ ॥

క॥ నీకృపకు న్నేపాత్రుఁడ
నోకంజదళాక్షినన్ను నోరుగాఁజూడం
బోకుము పెరపోకడలన్
బోకుములోకంబుఁజూడఁబోకుమువీఁకన్ ॥ ౧౦౬

క॥ పదగతిమందంబనిమది
ముదమునన్ జూడఁగోరిముందడుగిడఁగన్
బదములచేతనములగుటఁ
గదలవు నేనేమిసేయఁగలుగుదుఁదరుణీ ॥ ౧౦౭

క॥ బుద్ధిమతిసతిగఁ జేసిన
బుద్ధిమతిందలఁతుఁ బూర్వపుణ్యం బేనా
శుద్ధకీర్తిగనిద్ధాత్రిన్
సిద్ధించెన్ నిజగృహిణిగ శ్రీలన్ బెంచన్॥ ౧౦౯

క॥ శ్రీరామాయణమంతయు
నా రామామణియు బాడనౌనానందం
బౌరాయొడ లెఱుఁగకయా
త్మారాముఁడగుగద విస్మయంతనరామా॥ ౧౧౦

ఉ॥ కాంచిననిన్నె కాంచవలెఁ గారుణికత్వముఁజూపి మేలుగాఁ
బెంచిననీవ పెంచవలె భీతిజనింపఁగ శత్రుకోటులన్
ద్రుంచిననీవ ద్రుంచవలెఁ దోషముఁ బాపి మనంబు జ్ఞానమున్
నించిననీవ నించవలె నిశ్చలభక్తి ఘటింపఁగావలెన్
సంచితమెల్లఁ ద్రుంచవలె శాంతియు ముక్తియు నీవయీవలెన్॥

గీ॥ కరుణఁజూచెడుతరుణులు కలరుగాని
జ్ఞానముండుట కష్టంబు మానినులకు
రెండుగల్గినవారికి దండమిడుదు
భవముదాఁటింపవారె సద్బంధువులిల॥ ౧౧౨

ఉ॥ తల్లియుఁ దండ్రియున్ గురువు దాతయు దైవము నై చరించు సం
ఫుల్లసరోజలోచనను బూజలొనర్చెద నిష్టసిద్ధికిన్
గల్లజగంబుఁ మించఁ గృప నన్ను దేవతలోవఁ గొల్చి రం
జిల్లెద సద్గురూత్తముఁడు చేసిన మేలని సంస్మరించుచున్॥ ౧౧౩

ఉ॥ నారస పత్రనేత్రజలజాతభవుండుసతీమణిన్సదా
ధారణజేయువాక్కున సుధాకరశేఖరుఁడంబకర్ధమై
భారముదాల్చుదేహమున భామమఱొక్కతెమూర్ధమందునీ
వారయులచ్చికిత్తుహృదయంబునయంబుననిట్లుగాంచిసం
సారమసారమన్జనులుసారసనేత్రలగాంచలేనిని
స్సారులు రామరామ! సువిచారతనీమృదుపాదపద్మముల్
గోరిభజించువారికనుకూలపువృత్తిఁజరించుభార్యయే
సారముతారకంబుసరసామృతవృష్టికృపార్ద్రదృష్టినే
భారముఁదోఁచకుండనను పారము జేర్చుమహానుభావవి
స్తారపుభక్తిఁగొల్చెదనుదానిబలంబుననిన్నుగొల్చెదన్॥

క॥ దైవాధీనముసద్గురు
సేవాఫలమాత్మయోగసిద్ధిప్రదమున్
శ్రీవిద్యారూపమునగు
నావనితాసంపదమనసారభజింతున్॥ ౧౧౫

క॥ తలలోఁగలవల విచ్చఁగ
బలమెచ్చగనాదుతపముఫలియించఁగఁగే
వలమూర్తమూర్తిగానీ
లలనారత్నంబుఁగూర్చెలలితాకృతితోన్॥ ౧౧౬

క॥ అనవినికాంతారత్నము
మనమునసంతోషవార్ధిమగ్నతఁగనుచోఁ
గనెశ్రీరామాకృతినాఁ
గనియెన్సర్వార్థసిద్ధిగలవిభుసంతన్॥ ౧౧౭

—: నిరంజనుని సన్నిధికి నన్నంభట్టువచ్చుట :—

ఆ. వె. కాంచికాశిమొదలుగాఁగలక్షేత్రముల్
తీర్థరాజరాజిదేవతాళి
భక్తవరులను నిజభార్యతో సేవింప
బుద్ధిపొడమె రాజపుత్రకునకు ॥ ౧౧౮

గీ॥ సంఘసంస్కారమునకైనచదువులెల్ల
సంగ్రహింపంగదూరదేశంబునందుఁ
జిక్కియున్నయన్నంభట్టుచెవినిఁబడెను
రాజపుత్రుండుఁజాబాలిరాజయోగ
మభ్యసించుటపెండ్లియాటమొదలు
గాఁగలవిశేషములుతానుఁగలఁగియులుగ ॥ ౧౧౯

ఆ. వె. అంతఁబయనమయ్యె నాతురుండై లోన
జీవయెంతపనినిఁజేసె తెట్ట
కేలకిట్టిచెట్టతేలపుట్టెనటంచు
మోసపుచ్చితంచు ముంచితంచు ॥ ౧౨౦

ఆ. వె. ఎంచియెంచుకొనుచునేమియుఁదోఁచమి
బరుగులిడుచునెత్తిబాదుకొనుచు
వెట్టివానివోలెవిప్రుండుసంఘసం
స్కారమింకనవనిసాఁగదంచు ॥ ౧౨౧

గీ॥ చేఁకల్యాణపురమునఁ శ్రీలఁబెంచి
రాజ్యభారంబువహియించి రమణమించి
కనకసింహాసనంబున జ్ఞానముద్రఁ
దాల్చియున్న నిరంజనధరణిపతినిఁ
గాంచె మోదించెఁ బ్రశ్నించెఁ గలువకంటి ॥ ౧౨౨

క॥ అంహతి నెఱుఁగక ప్రియజన
సంహతిసింహాసనమున స్వామింబలెనే
బృంహితశరీరుఁడై నర
సింహా! కూర్చున్న యంతఁ జేరు నెశుభముల్ ॥ ౧౨౩

క॥ అన్నా యిట్టివిచిత్రము
పున్నెము సంఘుముమఱచితి పూర్వస్నేహం
బెన్నఁబుగద మతిమారిన
దున్నట్లుండి యిటు సేయ నుచితంబగు నే ॥ ౧౨౪

క॥ మొన్నగలమాటలన్నియు
నిన్నఁ మఱచితివి పెండ్లి నేఁడనఁగానే
విన్నంతనమ్మ లేదది
కన్నఁ వేఱెట్లుతలఁపఁగలుగుదు చెపుమా ॥ ౧౨౫

క॥ అన్న నిరంజనుఁడిట్లనె
నన్నంభట్టునకు నింతయాశ్చర్యంబే
యన్నా! యన్నన్నా! హరి
కన్నఁ వేఱొండుకర్తగలఁ డేవలఁపఁ ॥ ౧౨౬

క॥ మున్నొనరించినకర్మము
లన్నితొలఁగె వానితోడనాయోజనలున్
జన్నవిమనముననొక్కం
డున్నదిశ్రీరామతత్త్వమూరః యున్నన్ ॥ ౧౨౭

క॥ అదినీవవలంబించిన
మదిసంశయమడఁగు పరమమౌనముకుదురున్
గదబ్రహ్మతేజమదితా
నుదయించున్ బెంచునించునుత్తమపదవిన్ ॥ ౧౨౮

ఆ. వె. ముక్తియన్ననొక్కమూలనుడాఁగునా
నరకమొక్కమూలనక్కియున్నె ?
జీవునందెయుండుదేవుండుతథ్యంబు
తెలియవనఁగ విప్రుఁడలిగియనియె ॥ ౧౨౯

ఆ. వె. ముక్కుమీఁదనుండుమూఁడవకన్నండ్రు
చూడఁజూడనాకుఁజోద్యమయ్యె
కన్నుచెదిరెనేని గన్పించుఁజిత్రముల్
జీవదీనికేమిచెప్పెదీవు? ॥ ౧౩౦

ఆ. వె. నన్నుఁబోలునరుఁడునాకెట్లుగురుఁడౌను
కన్నుముక్కుచెవులునన్నియొకటె
ఉన్నయట్లులుండియూహించుగాఁబోలు
జీవదీనికేమిచెప్పెదీవు? ॥ ౧౩౧

ఆ. వె. చక్రపట్టె మండ్రుచచ్చినవారలఁ
గోసికోసినమ్మి మోసపోతి
నిజముగాంచలేనినిష్ఠ యోగంబౌనె
జీవదీని కేమిచెప్పెదీవు ? ॥ ౧౩౨

ఆ. వె. మతములాఅటండ్రు మౌనంబువిధియండ్రు
నామతతియువేఱు నేమమట్లు
వింత దేవుఁడెట్లువేదంబుబల్కెనో
జీవదీని కేమిచెప్పెదీవు? ॥ ౧౩౩

ఆ. వె. నిజముబల్కఁజాలునిష్ఠలువలదండ్రు
నిష్ఠనిజములేక నిలువదండ్రు
సులభపదములయ్యుస్వోక్తివిరోధముల్
జీవదీని కేమిచెప్పెదీవు? ॥ ౧౩౪

ఆ. వె. పతియదేవుఁడండ్రు పాపంబులేదందు
రతనియాజ్ఞ గొలదియాచరింప
నీతినియమరహితమేతీరుగానగు
జీవదీని కేమిచెప్పెదీవు? ॥ ౧౩౫

ఆ. వె. గుళ్లగోపురములగోవిందుఁడున్నాఁడె
మొద్దుదేవుఁడెట్లు మోక్షమిచ్చు
మందబుద్ధులందువిందారగించుటె
జీవదీని కేమిచెప్పెదీవు? ॥ ౧౩౬

క॥ వేదములుపౌరుషేయము
లాదిగ వర్ణములులేనివయ్యనుమిథ్యా
వాదులుకల్పనఁజేయఁగ
వేదముతోఁగూడనవియువెలసెధరిత్రిన్ ॥ ౧౩౭

ఆ॥ పూర్వకాలమందుఁబువ్వుఁబోఁడులకెందు
పాఠశాలలేదు పరువులేదు
గానవిద్యలేదు జ్ఞానంబులేదయా
జాతరూపమూర్తిసత్యకీర్తి ॥ ౧౩౮

ఆ. వె. నేటికట్టిమాట నోటుగాఁదోఁచదే
పాఠశాలలెందుఁబ్రబలుచుండ
విద్యఁగాంచెవనిత వెజ్జునివదలెఁగా
జాతరూపమూర్తిసాధుకీర్తి ॥ ౧౩౯

క॥ జ్ఞానంబనదానంబా
గానమపానంబలేకఘనమూధనమా
మానంబాలాభంబే
లేనిదిమాకేలచాలులేనృపతియనన్ ॥ ౧౪౦

క॥ చిక్కులబొరలెడిభట్టున్
బక్కననగియిట్లుమిత్రబాధహరింపన్
నొక్కివచించెనునరపతి
తిక్కనివారించిపరమధీరునిఁజేయన్ ॥ ౧౪౧

## —: నిరంజనుఁ డన్నంభట్టును మందలించుట. —

క॥ భుక్తియుము క్తియునొక్కట
భక్తిం జేకూరునంచుఁ బ్రాజ్ఞులు వలుకన్
యుక్తులఖండింపఁగనా
సక్తియగా కిట్లుగల్గుశక్తిజనులకున్ ॥ ౧౪౨

ఉ॥ చక్కనిబోధలన్ వినఁగఁ జాలవు చాలవు భాష్యశాంతికిన్
మక్కువబాంధవాళి పయిమానవుమానవు దుష్టవాసనల్
పెక్కువిధంబులన్ దలఁపుఁ బెంచెదు పెంచెదు సంచితంబు నే
పక్కిఁ దరింతువో తెలియవచ్చునె వచ్చునె నీకుజ్ఞానమున్ ॥ ౧౪౩

క॥ కనిదక్షుండగు దక్షుని
వినియాతనిచరిత మేష వేషముగనియున్
జను లెట్టి వెఱ్ఱులో హరి
మనమున ధ్యానింప లేరు మాపతి దీక్షన్ ॥ ౧౪౪

క॥ పటమగును గపటసూచన
నిటలాక్షుండదియుగ్మమినిశ్చింతుండై
కటకటలయించు లోకము
పటమున్ ధరియించి శౌరిపాలనఁ జేయున్ ॥ ౧౪౫

క॥ తనకాపద గల్గినచోఁ
దనతల్లి మొతననుజంపుఁ దదితరజనులే
మని చెదర నితమినాలిం
గనమొనరించెశినిఁ జడుఁడుగా స్వఁడు గురునిన్ ॥ ౧౪౬

క॥ అకలంకస్థితినుంటకు
సకలాత్ములకొ ఱకుఁగాక చపలాత్ములకుఁ
బ్రకటింతురెగురుజనములు
సుకరంబెట్లగును ధర్మసూక్ష్మంబవ్వా॥ ౧౪౭

క॥ కాదన్నదియానొనఁట
కాదఁటయానొనఁటన్నఁగలకాలంబుఁ
వేదనఁజెందుదురఁటదు
ర్వాదంబులమరగినేటిబాలకులకటా॥ ౧౪౮

క॥ భయమేనయమైతోఁచెఁ
నియమంబులవెట్టిమోలనిష్ఠలవేలా
భయవిరహితపదమేలా
నయమొక్కటిచేయుజన్మనాశముభళిరే॥ ౧౪౯

క॥ భీతినిసర్వముగలుగఁ
భేతాళుండొకఁడెచాలుఁబెఱవారలతో
భూతలమునఁబనిలేదిఁక
నేతీరుననైనభీతియేసాధించుఁ॥ ౧౫౦

క॥ దేవుఁడులేఁడనిలోలత
వేవిధములసర్వమనుభవించునరునకా
దేవునిసత్త్వముతోఁచినఁ
జావేనిజమగునదెంతసాహసమున్నఁ॥ ౧౫౧

క॥ దేవుఁడుకలడని తెలిసియు
నావంతయుసంశయంబునందకసకలం
బేవిధినిషేధముఁగనక
దేవేచ్ఛగననుభవింపధీరుఁడుగాఁడే ॥ ౧౫౨

ఆ. వె. మంచివారిఁజూచిమహనీయులాయంచు
నెంచునీచుపాపమెంచనేల
నీచతకునుదుష్టనీతిగాఁబంధువు
పట్టుఁదలనుగుణముపుట్టుకెల్లు ॥ ౧౫౩

సీ॥ కోరినావారలంచునుజేరివారి
సేవచేఁగొంతకాలంబుచేటుఁగాంచి
నరుఁడుహరిపదద్వయిఁజేరివిరతిఁగాంచు
భక్తిహరిఁగన్నసద్గతిఁబడయుదన్న ॥ ౧౫౪

ఆ. వె. పక్షిపల్కుచుండువృక్షంబుమీఁదన
పుట్టనుండుఁబాముగుట్టుగఁగద
కంటఁబడినయంతఁగాఠిన్యమునుదాల్చుఁ
గలియువలయుఁజెలిమితెలియువలయు ॥ ౧౫౫

ఆ. వె. పాలమీఁదఁబ్రీతిబాలురకిలలోన
ఫలరసంబునందుభక్తులకును
గాఢనిద్రయందుమూఢాత్ములకుఁబ్రీతి
ధన్యులకునుబ్రీతితత్త్వమందు ॥ ౧౫౬

ఆ. వె. పనులు చేయలేనిఁ బనిముట్లఁ దిట్టుఁగా
బుద్ధిలేనివాఁడు బుధులఁ దిట్టు
ధనములేనివాఁడు ధర్మాత్ముఁ దిట్టుఁగా
జన్మరోగమందు శాంతిమందు ॥ ౧౫౭

ఆ. వె. ధర్మబుద్ధి లేదు దయయు సత్యము లేదు
దేవు నెట్లుఁ గాంచు దీనుఁ డకట
పండ్లు లేక చెఱకుఁ బట్టి పీకిన యట్లు
ముక్తిఁ బడయ గురుని సూక్తి శక్తి ॥ ౧౫౮

ఆ. వె. గురునిఁ గొల్వవచ్చు గోవిందుఁ గనవచ్చుఁ
బ్రాణమైన నిచ్చి ప్రబలవచ్చు
మర్మమిచ్చు శివుని మహిమాంకఁ బడిచచ్చు
భక్తవరులఁ గొలిచి బ్రదుకవచ్చు ॥ ౧౫౯

ఆ. వె. దేవుఁడనఁగ వేఱు దేశమందున్నాఁడె
మాయయనఁగ వేఱు మహిమగలదె
తనను గాంచుచోటఁ దగులును రెండింట
గరుడగమనుఁ గొలిచి కడచు బుధుఁడు ॥ ౧౬౦

క॥ అన్యాయపుజీవనమున
ధన్యత్వముఁ గాంచఁ దలఁచు దారిద్ర్యమునన్
సన్యాసము చేఁ బణ్యము
ధన్యత్వము సున్న పప్పుదప్పళమొన్నన్ । ౧౬౧

క॥ పారముముట్టందలచిన
ధీరుండేమైన నేలతిండికి బాధల్
బేరము సేయునుముందుగ
గారెలకై జన్మమెంతకష్టంబకటా॥ ౧౬౨

క॥ బ్రతికెడు కాలంబల్పము
మెతుకులకై పాటుపడుచు మెక్కెడుచోస
ద్గతిగోరరుమతి లేమిని
మృతిమాటయమఱచిహద్దుమీఱినశుంఠల్ ॥ ౧౬౩

క॥ ఏదైనవాగవచ్చున్
వేదంబునుదిట్టవచ్చు విజ్ఞానులతో
వాదంబుఁ జేయవచ్చున్
మోదంబొక యింతలేక మునుగఁగవచ్చున్ ॥ ౧౬౪

క॥ కలిరాజుకృపనుగాకిలఁ
దులువలురచ్చలనునలగఁద్రొక్కంబడరే
వెలయాలియాజ్ఞ చెల్లుట
పలు తెఱఁగులనృపతికృపనుబడయుటఁగాదే॥ ౧౬౫

క॥ కటకటదుష్టులసంగతి
యటవీస్థలమునకు నెక్కుడయ్యెన్ భయమం
దటనుండున్ మృగజాతం
బిటలేకయుయట్టిబాధయేగలుగుఁగదా ॥ ౧౬౬

ఆ. వె. కానరానిబాధకంటిలోనినలుసు
కన్ను తెలుపరాదు కానరాదు
తనకునితరులకునుతచ్ఛాంతిశోకంబు
భట్టయేమిసేయవచ్చునరుఁడు ॥ ౧౬౭

క॥ మతిమంతుఁడుభయమునకై
వెతఁజెందుచుఁదిరుగనేలవెత్తింబలెనే
సతతముహరిపదపద్మము
లతులితగురుభక్తిఁగొల్వనొ విప్రవరా ॥ ౧౬౮

క॥ జ్ఞానికానినాఁడుకాననంబులమెచ్చు
మానిగానినాఁడుమాటమెచ్చు
గొప్పబుద్ధినిజముగురుమూర్తిమెచ్చఁగాఁ
దలనుబుట్టఁబట్టుఁదలనుగాదు ॥ ౧౬౯

క॥ కనఁగలగర్భంబున్నది
కనిమొదశిశువులనునేనకావలయునవే
అనియొంచుకొనువనితఁజూ
చినవ్వరెయిలనెవరైనసిగ్గగుఁగాదే ॥ ౧౭౦

క॥ కానఁ నీచులకిలలో
పోనియఁగుఱధర్మసూక్ష్మమార్జించుటసీ
ధ్యానంబునఁగానందగు
దానికివేఱొండుగ్రంధతతిఁగూడదుసూ ॥ ౧౭౧

క॥ కానఁ గురుకృపకై వి
జ్ఞానులు భజియించుచుండ్రు గద భువిఁ మిథ్యా
జ్ఞానులు శక్తి కొలఁదిన భి
మానముతో వాదములనుమరుగుదురెందున్ ॥ ౧౭౨

క॥ జ్ఞానంబనఁగాఁ దెలియక
గానసభన్ జూడఁ బోవుగతిఁ బరుగిడుచున్
దానన్ స్వేచ్ఛన్ గానక
మానవునిన్ సేవ చేయ మౌఢ్యంబనురా ॥ ౧౭౩

గీ॥ పోషణార్థంబు సహజమౌరోషము నడఁచి
పరుల సేవించి విత్తమ్ము వడయుకన్న
మృత్యువది మేలు బుధులకు సత్యము భువి
వాసనాబలమెంత దుర్వారమకట ॥ ౧౭౪

ఆ. వె. రసములేనివారి రాగమెట్లు ఫలించు
సానమీఁద జలము చల్లకుండఁ
జెక్కపట్టి కొక్క చిక్కనా గంధంబు
మధ్యవర్తి లేని మనువదెట్లు ॥ ౧౭౫

ఆ. వె. కూళలఱచుచున్నఁ గూరుకురాదెందు
మంచిమాట నిద్రమబ్బుఁ దెచ్చుఁ
బూర్వకర్మఫలము పురుషునేమనవచ్చు
వాసనయుడుఁగు గురువరుని కరుణ ॥ ౧౭౬

క॥ నిద్దురయూర్మిళకోరెను
నిద్దురముచికుందు డట్లనేర్పుగఁగోరెన్
ఇద్దఱుపతికైకోరిరి
ముద్దులునిద్రింత్రువిభునిముందరనన్నా ॥ ౧౭౭

ఆ. వె. పూజయుజపముయ్యెమర్యాదలేదయ్యె
విద్దెలేదుదొడ్డబుద్ధిలేదు
గురునిభక్తిలేదుగుణమేమిలేదింక
భవముదాఁటరాదుభ్రాంతిపోదు ॥ ౧౭౮

ఆ. వె. ప్రకృతివాదులంటప్రారబ్ధవాదులు
భేదవాదులంటభీరులంట
వాదమేలభక్తివైరాగ్యమబ్బిన
మాధవార్చకులకుమతములేల ॥ ౧౭౯

ఆ॥ వె॥ సులభశైలినోరస్వోక్తివిరోధముల్
బలుకుచుంటగొప్పప్రజ్ఞయంద్రు
తెలివిమాలినట్టిదీనులబ్రదుకిట్లు
భవముదాఁటరాదుభ్రాంతిపోదు॥ ౧౮౦

ఆ॥ వె॥ ఉత్తచదువుచదువునుత్తీర్ణతకుఁగాదె
నీతినిష్ఠజూడనేతిబీర
భక్తిశక్తియుక్తిప్రబలెవిద్యలయందుఁ
దెలియకూరకిటుఁబలుకదగునె ॥ ౧౮౧

ఆ. వె. ఇలనుసత్యమరయ హేతు హేత్వాభాస
రీతిఁ దెలియుచుండురీతి రెండు
మార్గములనుజూడ మనలనిట్లుసృజించు
శేషగిరివిభుండు శ్రీధరుండు ॥ ౧౮౨

ఆ. వె. కన్ను వినుట యెట్లుకను టెట్లు చెవియును
కొయ్యకరుగు టెట్లుకొలిమినూద
దొడ్డయత్నమునను దొలుఁగునా నైజంబు
పట్టుదలనుఁగుణములుట్టిపడునె ॥ ౧౮౩

క॥ అంగారముదిద్దెడిచో
శృంగారముభంగమైనసిగ్గుననొరులన్
దొంగికనుదొంగవలెవా
రింగనివంకరయినదన రెడుమదినౌరా ॥ ౧౮౪

క॥ తనవలెలోపముగలనరుఁ
గనిసంతసమొందుఁగానికనఁడుగుణంబున్
గనినన్ దుఃఖంబెచ్చెడు
ననుభయమున నోర్వలేమినవ్విధిఖలుఁడున్ ॥ ౧౮౫

క॥ లోకములోఁగలహంబున
కేకారణమేలనరులకీర్ష్యయుచాలున్
లోకమునదుష్టజనముల
శ్రీకృష్ణుఁడుభంగపఱచెఁజిత్రముదీనన్ ॥ ౧౮౬

క॥ భారతకథలంజదివిన
సారంబివ్విధినిఁ దేలుసాధులు తెలుపన్
శేరెను బోధమునకువిన
నేరమి యేయట్లుఁ జేసెనిజముగ నతనిన్ ॥ ౧౮౭

క॥ తెలిసియు మూఢులవలెపా
రలసిరియుద్ధంపురంగమందునదానన్
దెలిసెను హరికర్తృత్వము
జలజాతభవాండమతని జాలంబన్నా॥ ౧౮౮

క॥ కేవలముక్తికిధరలోఁ
గావలసిన జ్ఞానముండఁగాఁజాలునన్
నేవినిన వ్వేదనేతిని
సేవింపఁగ నేలకంపుసిద్ధించినచో॥ ౧౮౯

క॥ నరుఁడుల తాంతములకయిను
దురుననిషునుసీరుభ్రాంతితోనిడనగునే
ధరనుల తాంతమ్మునహరి
చరణమువిడిస్వకృషి నమ్ముజడునింబలెనే ॥ ౧౯౦

క॥ వేదముమూలంబనిత
చ్చోదితకర్మంబుముక్తిశోభనమీయన్
లేదని వేదాంతంబుల
దూఁదన్ బడికొట్టుకొంటమిథ్యాదృష్టిన్ ॥ ౧౯౧

క॥ తపమున్ యోగము కర్మము
నెప మొక్కఁడు దారుకఁ ద్రోయ నేర్చిన యంతన్
జపలాత్ముఁ డౌను గాకటు
సుపథంబున నిలుపు గురునిఁ జూడంగలఁడే॥ ౧౯౨

గీ॥ దేవి సత్కృప నమ్మిన ధీరుఁ డగును
దీనులను వేఁడి బ్రదికిన దేబె యగును
గాన తత్పాదపద్మముల్ ఘనుఁడు గొలుచు
భక్తి గలిగినఁ గల్గును బ్రతుకుఁ దెరువు॥ ౧౯౩

క॥ ప్రారబ్ధం బే సంసృతి
కారణమని లోకులంట కలుషంబుంటన్
ప్రారబ్ధం బెవ్వరిదో
కారణ మన్నిటికి హరియ గాదే విప్రా॥ ౧౯౪

క॥ తనసంగతి తా నెఱుఁగఁడు
విన నెంచున్ గనఁగ నెంచు వీరిన్ వారిన్
ఘనమైన కొలువు దొరకెన్
మనవానికిఁ జెడఁగ వేఱు మార్గం బేలా॥ ౧౯౫

క॥ తన తప్పు తనకుఁ దెలియదు
వినయముగా నుండి వెదకు వేత్తల తప్పుల్
ఘనమైన గురుని సన్నిధిఁ
దన తప్పే తాను గాంచుఁ దత్త్వజ్ఞుండై॥ ౧౯౬

క॥ రోగంబోపిక లేమిని
భోగము రోగభయముమదిఁబొందుటబలమున్
రాగముమిత్రుఁడుసంపద
త్యాగమునిర్భయములేకుఁదత్త్వములేమిన్ ॥ ౧౯౭

క॥ గానముశ్రుతిరహితంబయి
జ్ఞానముగురుభక్తిలేమిగౌరవమొందున్
మానములేమిని ధ్యానము
మౌనములేమినిఁగుదురవుమందులకెందున్ ॥ ౧౯౮

క॥ భరియింతురువరియింతురు
చరియింతురుశిష్యులట్లుశాంతముతోడన్
బరికింతురులోపములన్
దరియింపఁగనెట్లుఁదెలియుఁదత్త్వంబన్నా॥ ౧౯౯

క॥ నతిఁజేసెదుమతిమంతుల
గతిమాలినపురుషపశువు గాసిలఁజేయున్
మతియెట్టులో స్థితియట్టులఁ
గుతుకములేనట్టివారి కూటములేలా॥ ౨౦౦

క॥ అగ్రజులగుటకులేదుకు
శాగ్రమునుంబోలుబుద్ధిసత్సేవయులే
దాగ్రహమునఁగుగ్రహములు
సుగ్రీవులుపలుకులందుశూన్యులుక్రియలన్ ॥ ౨౦౧

క॥ ఓపిక లేమిన్ లోపము
లోపమునన్ దాప మంతలో( గోపంబున్
గోపమువలనన్ బాపము
పాపము బాపండు చేడ నుపాయంబన్నా ॥ ౨౦౨

క॥ చనవున మనమున లాఘవ
మనయము నాచార్యు( జూచి హాస్యము నిత్యం
బును లోపమాచరించుట
వినునది మఱచుటయు( దెలుపవే ముక్తిచ్ఛన్ ॥ ౨౦౩

క॥ తెలిసినది తెలియకున్నది
యలయుఁడు భేదింప భక్తిన లయమను మనో
విలయము గమ్యస్థానం
బలవడినది బుద్ధిలేమి పశ్యాతనికిన్ ॥ ౨౦౪

క॥ లోపము లేక చరింపఁగ
నోపిక లేదయ్యె దానినొప్పకొనెడుచో
లోపము పాపము వీనికి(
దాపము కర్తవ్యమండ్రు తథ్యము విబుధుల్ ॥ ౨౦౫

క॥ అందఱనెంచుట దనకే
యందము లేకుంట పుణ్యులానందింపన్
డెందము గుందుట తనకు
ఛ్ఛం దెలియక జగము మెచ్చ లోలో( బుచ్చన్ ॥ ౨౦౬

క॥ ఎద్దాని నైజమవ్విధి
ముద్దుగఁ గాపాడలేవె మొండివినీవే
దిద్దగఁ బెద్ద వై ప్రజలన్
సుద్దులచే మోసపుచ్చుచున్ మహనీయా॥ ౨౦౭

క॥ నీతికిఁ దప్పినవారల
కేతీరున నైన దుఃఖమే ప్రాప్తించున్
నీతిక్కిలో వెలినైక్యం
బేతగు వేషంబు దోషమే మహనీయా॥ ౨౦౮

ఆ. వె. మూఢుఁ దృష్టిఁ జేయ మొదలు శాస్త్రముపుట్టె
మూఢుఁ డెంత చదువ మూఢుఁడయగుఁ
దృష్టి లేదు భవముతీరమ్ముఁ జేరుట
లేదు బుద్ధి లేదు లేదు శాంతి॥ ౨౦౯

క॥ తలగోరుగుటజలజాతుల
విడిపించుట భాష్య శాంతి విధియుని షేధం
బులు లేమియు బుధదూషణ
ములు చిత్రము ముక్తబంధములు కలిసెరా॥ ౨౧౦

క॥ కేసరులు గర్జనమునస
దాసనములఁ గోరమిని నుదాసీనులుస
న్న్యాసులుగద బూదిని దు
ర్వాసులు తామసమున గురువంచకులు జడుల్॥ ౨౧౧

క॥ ఇంతయసాధ్యపుఁగార్యము
పంతంబునఁ జేయ నెంచిభగవంతుఁడుమా
కాంతుఁడు కలి సకలకళా
వంతునిస్వాంశమునధైర్యవంతునిఁ జేసెన్॥ ౨౧౨

క॥ అందఱుచెప్పఁగసాగిన
మందులువినువారలెవరుమహానీయులనేఁ
డిందఱఁ జేసినకలికిన్
వందనములుచేసి తెలియవలెఁదత్వంబున్ ॥ ౨౧౩

క॥ కలికాలంబునమనుజుల
కలవియెసత్స్వచదువులబ్బినమాత్రన్
జలికాలంబునవలువలు
కలవానికిఁబూర్ణరక్షకలదెమహాత్మా ॥ ౨౧౪

క॥ సత్యాసత్యముదెలియక
జాత్యంధులఁ జేయ నెంచిజాత్యంధతచే
నిత్యముశ్రమలన్ బొందుచు
భృత్యుఁడవై సంచరించితేమహానీయా॥ ౨౧౫

క॥ జాతివ్యక్తులకల్పన
చేతన్ దత్త్వంబు తెలియఁ జేయుటచేతన్
జాతివ్యక్తులకైక్యము
నీతియెసత్పథమనఁదగునేమహానీయా ॥ ౨౧౬

క॥ అందఱనొక్కెడఁ జేర్పఁగ
సుందరమై యుండుఁ జూడఁ జూడ వివేకం
బెందున లేకుండు విజయ
మందెడు మార్గంబు తెలియ రామహనీయా ॥ ౨౧౭

క॥ రూపంబున భేదము త
ల్లోపంబున నైక్యముండు లోకమునంతన్
బాపంబొక్కటి చేయఁగ
నీపాలంబడెను మెచ్చునే నిను జగముల్ ॥ ౨౧౮

క॥ మూఢునివైరాగ్యంబతి
గాఢంబుగ నుండుఁ గష్టకాలమున నెయూ
రూఢజ్ఞానము లేకుని
గూఢంబుగ లోనఁ బాదుకొను మౌఢ్యంబుల్ ॥ ౨౧౯

క॥ వంచించెద లోకంబని
యెంచున్ మూఢుండు కాని యెంతయుఁ దనుదా
వంచించుకొనుచు దాసన్
పంచితముం బెంచుఁ బెంచు సంసారంబుల్ ॥ ౨౨౦

క॥ నిజమెఱిఁగి గురుని పదములు
భజియింపంగల్గి నరుఁడు పండితుఁడైనన్
విజనస్థలముల మెచ్చక
కుజనాళిన్ రచ్చలందుఁ గూడుఁగనున్నే ॥ ౨౨౧

క॥ ఆర్జింపఁబడినపూర్ణత
నార్జించుట యెట్లుమఱల యాయాగతిని
త్రార్జనముచలోకర్తృగా
ధూర్జనులిలనూత్నపద్ధతులుకల్పింత్రౌ॥ ౨౨౨

క॥ సృష్టిపరంపర లెంచిన
నష్టాంత్యుండౌను దేహినానాగతులన్
శిష్టజనసేవలన్ సం
తుష్టింగను మంత్రమూర్తితోఁ గనుహారినిన్॥ ౨౨౩

క॥ అభయంబొసఁగెడు శాస్త్రము
విభుఁడును విత్తంబుఁ దత్త్వవేత్తలు గలుగన్
శుభమై పరఁగెడు స్వస్స
న్నిభమగుసభ సభయగుఁగద నిందకుసభయే॥ ౨౨౪

ఉ॥ మోసముఁ జేయవచ్చు ధనముల్ గడియింపఁగవచ్చు దానిచే
దోసముచేయవచ్చు బుధదూషణమాననవచ్చు నిష్టమా
వేసము వేయవచ్చును నవీనమతంబులబోధఁ జేయుచున్
గాసులకై సహోదరులఁ గల్పనఁ జేయుచుముంచిముగ్గుచున్॥

ఉ॥ బోటివరించిమీకుఁ బరిపూర్ణసుఖంబుల నీయఁబోదు సా
పాటును లేదు కర్మపరిపాకములేదది మున్నె జ్ఞానమా
సూటివినావచించుటలు సూనృతమన్నహుళిక్కి విద్యము
మ్మాటికిలోటునూటికిసుమారుగుణంబులుచాలునంద్రయో
యేటికి సర్వతోముఖుని నీశుభజించెదురిక్తవాంఛ మీ
బోటులకేమిచెప్పినను బూడిదఁబోసిననేతిరీతినౌ॥ ౨౨౫

ఉ॥ ఈఁతకులోఁతులేదు జగదీశ్వరునాజ్ఞకు లాతిలేదుప్ర
ఖ్యాతికిరోఁతలేదు పరమార్థపుదృష్టికి జాతిలేదుసం
ప్రీతికిభీతిలేదవని బ్రేతకుఁబూఁతయులేదు లేదహా
నాతికిఁబ్రీతికాయజునినారికినారికి నీతిలేదు ని
ర్హేతుకమీశుసత్కృపకురీతులు సేఁతలులేవుభూసురా॥ ౨౨౭

చ॥ తెలియమిఁగప్పిపుచ్చికొన దేశికులై చరియింతురక్కటా
కలియుగమందుమూఢు లదికాననియన్నలుచిన్నలైసదా
కొలుతురుభక్తశేఖరులకున్ దులఁదూఁగెడువేడ్కముక్తికా?
వలపునదూరిదూర్చుటకువారికివీరికినైక్యమబ్బెడున్॥ ౨౨౮

క॥ నిజమెఱుఁగరు సుజనాళిని
భజియింపరు దుష్టవార్తఁ బ్రకటింతురుసా
మజవరదుఁడు వారికెపుడ
పజనము సనుకూర్చు జ్ఞానవహ్నిని నార్చున్॥ ౨౨౯

క॥ ఏమహిమలేనినరులకుఁ
బ్రాముఖ్యంబొసఁగు నూత్నపద్ధతులిట్ల
ప్రామాణికులైకల్పిం
త్రీమహి మహనీయులెన్నియేన్ నిశ్చింతన్॥ ౨౩౦

క॥ దేనిందర్శించినఁదన
కానందముగల్గు మనము నాత్మయుఁగలియున్
దానిఁగనుమాప్తమూర్తిఁగ
మానవ! జన్మంబులేదు మరగినదానిన్॥ ౨౩౧

క॥ దూరంబుఁ గొండలునునుపని
యూరకయెంచెదరు చేరి యొడుదుడుకులలో
జారుచుఁబడుచున్ లేచుచుఁ
జేరరు మఱివాని మదినిఁ జేర్పరుగాదే॥ ౨౩౨

ఆ. వె. ఇంకనైనఁ బరులనెన్నుట మానుము
నిన్ను నెంచుకొనకు నీచగతిని
సర్వముహరిలీల సంశయించినగోల
ముక్తి బుధులుధర్మమూలమంద్రు॥ ౨౩౩

ఆ. వె. భ్రాంతి హెచ్చుకొలఁది భక్తి తగ్గును దాన
బలము తగ్గు మొగ్గుఁ బాపమునకు
సిగ్గుబలములేమి సిద్ధించుఁగొఱగామి
లేమియేమి సేయలేదు నామి॥ ౨౩౪

క॥ డీయనడీయనుజందం
బాయెను బరమార్థమబ్బదాయెనులోలో
మాయన్ బాయగలేకిటు
లాయెను మర్యాదఁ గోరుటాయెను నాచేన్॥ ౨౩౫

క॥ ప్రారబ్ధమనుభవింపక
పోరాడిన లాభమేమి బుధుఁడేయైనన్
దారాపత్యాదులభ్రమఁ
జేరక శ్రీహరిహరగురుసేవల నుండున్॥ ౨౩౬

ఆ. వె. అన్నికామములకు నజ్ఞుఁడై యునికియే
కారణంబుగా నజ్ఞానవహ్ని
గామదహన మార్యకర్తవ్య మందురు
కానిదానిఁగూడఁ గామమనరొ॥ ౨౩౭

క॥ కోపాగ్నిదగ్ధమానస
మోపదు తపమునకు శాంతి నుత్సాహమునున్
జేపఁగఁ గాన సతతమా
కోపముపుట్టించెడుఁ జెడుగుబడుగు లేలా॥ ౨౩౮

క॥ ఇదమిద్ధమ్మనువాఁడే
యదిగాదని మఱియునొకటియౌనని యదియున్
మదిఁదృప్తికరము గాదనుఁ
గద మదమో ముదమొ గురునిఁగాంచమిరెయొ కటా॥ ౨౩-

ఆ. వె. మంచిచెడ్డ లెంత యెంచుచుండినయేని
వంచనంబుగాని వన్నెగాదు
స్థైర్యమబ్బదెందు సమరసంబేమందు
స్వాత్మమూర్తితోడ నైక్యమందు॥ ౨౪౦

ఆ. వె. మిత్రవిముఖుఁడైనఁ జిత్రంబుతననీడ
తనకుఁజిక్కదయ్యెఁ దన్నుఁగొనినఁ
దనను వెంబడించుఁ దనయత్నమే లేక
హాళికభిముఖుఁడైన యంతఁజూవె॥ ౨౪౧

ఆ. వె. ఫలముఁబడయఁగోరి పలుపాట్లుపడుచున్నఁ
గర్మముఫలియింపఁగలదె యకట
ఫలముఁగోరకుండ భగవంతు సేవించి
ధర్మమాచరింపఁ దానెతగులు॥ ౨౪౨

ఆ. వె. ఎంతదూరమైన నేగిఁబోవునసృష్టి
నొక్కదానికన్న నొకటిమెఱుఁగు
కాలునిల్వదెందు గణియించుచుండినఁ
జింతఁబాసి పరునిఁజెందకున్న॥ ౨౪౩

—: అన్నంభట్టారకుని పశ్చాత్తాపము. :—

క॥ నావినియన్నంభట్టపు
డీవిధిఁజింతించె నౌర యెంతయుఁగృపతో
నీవసుధాధిపుఁడొసఁగెఁ
గేవలబోధంబు కీర్తికే? యనితనలోఁ॥ ౨౪౪

క॥ లోహామునసా యుజుఁడుసం
దేహమునన స్వేచ్ఛఁదనదు నేర్పననాహా
సాహసమునసా చేసెను
నాహృదయము మందిఁజెఱచనా చెడిపోనా॥ ౨౪౫

క॥ రెపరెపలాడెడు దీప
మ్మువగిది నునికియును లేమి బోధపడదుగా
కపటాత్మునివైదుష్యము
చపలత నన్నింటనుండు సంశయముండుఁ॥ ౨౪౬

క॥ లోకముననుండుపురుగుల
నేకంబులు వారిలోన నెవఁడవునీవీ
కాకన్ శోకింపకుమో
కాకీ! నీత్రోవనీవ కనుఁగొన శుభమా॥ ౨౪౭

క॥ హితమెఱిఁగించెడువారల
గతిఁబల్కుచు నెప్పుడు తమకార్యముకొఱకై
నుతియించుచు భ్రమముంచెడు
నుతచరితులవలన మనసునొచ్చినకతనన్॥ ౨౪౮

క॥ పుస్తకభాండాగారము
నిస్తులమగు శాంతినీయనేర్చుననెడి లో
కస్తవముల నమ్మచునే
వాస్తవముగ మోసపోయి వదలితినానన్॥ ౨౪౯

క॥ నినుగొల్వనినాస్తికులన్
ఘనతమమునఁద్రోసి నీచగతిఁద్రిప్పెదుగా
నినుభక్తిఁగొల్చువారిని
ననయము నుచ్చైఃపదంబునందింతు శనీ॥ ౨౫౦

క॥ నీచర్యలద్భుతంబులు
నీచునిఘనుఁజేయు ఘనునినీచునిఁజేయున్
గోచైన లేకత్రిప్పన్
భూచక్రంబంతకు నధిపునిఁజేయు శనీ॥ ౨౫౧

క॥ హితమెఱుఁగమి మతిచెడుటన్
గతిలేమినిఁ దుచ్ఛబుద్ధి గర్వితమతి నే
నుతికొఱకు నెట్టులేనియు
బ్రతుకుటకున్ బడ్డపాట్లు పతితునిఁజేయన్॥ ౨౫౨

క॥ ఎద్దానియందుద్వేషం
బద్దానిని నాశ్రయించి యడఁగిమెలఁగఁగా
గ్రుద్దెనన దైవ మద్దిర
బ్రద్దలుగావించి మొదడు భంగించెననన్॥ ౨౫౩

క॥ తలలోనిక్రొవ్వువదలెన్
బలువిధముల మోసమయ్యె బాధలు హెచ్చెన్
వలలన్ద్రోయక నీపద
తలమును జేర్పుము తనయుని దయతో రామా॥ ౨౫౪

మాలిని॥ వలదువలదు రామావారినిన్ వీరినింకన్
గలఁచుటదియుమేలా కర్మమున్ బెంచనేలా
కలిమిబలిమి కల్గన్ గల్గునా సౌఖ్యమెచ్చోన్
బుడుతబడితచేతన్ బుద్ధిమైమెల్గఁడోకో॥ ౨౫౫

గీ॥ పూర్వపద్ధతులన్నియుఁబోవిడుచుట
రూపమొక్కటినిలిచెను రూఢిగాఁగ
మనుజపతి మాత్రుఁడే యితఁడనుచుభక్తి
వేఁడెగురుభావమున నిట్లువీడెభ్రాంతి॥ ౨౫౬

క॥ కపటమువిడిచిచింతించెద
పాపములనరయకయు నన్ను నిజకింకరుగాఁ
గృపఁజూచిన జీవించెద
నపకీర్తింబొందకుండ నట్టుఁ జేయవలెన్॥ ౨౫౭

క॥ కృపఁజూడుము చపలాత్మునిఁ
గపటాత్ముని దుష్టభ్రష్టుఁ గఠినాత్మునినన్
దపమునకున్ సామగ్రిని
గృపసేయుము బుద్ధిసిద్ధికృపసేయు సఖా॥ ౨౫౮

ఉ॥ చేసినదోసముల్ తెలియఁజేసినసిగ్గునుఁదెల్పుకున్ననా
యాసము మోసమున్ గలుగునంచిటుఁగుందినలాభమేమివి
శ్వాసములేనివాఁడ నపచారశతంబులు సేసియైననీ
దాసుఁడనౌటనాయెడనుదారతచూపుము పాపుపాపముల్॥

ఉ॥ చేసినవెల్లపాపములు చెప్పినవెల్లనుగల్లలౌటనా
యాసముగల్గెనింకపరిహాసపు జీవనమేలయాత్మస
న్యాసముపొందు నిచ్చగలదన్నియు గూడుటనీపదంబనా
యాసముగాలభించెఁ బరమాప్తసుధీమణి రాజచంద్రమా॥

ఉ॥ కాలముపోవుచుండె పృథగాభవదీయకృపావిహీనతన్
జాలముదాటలేదు సిరసంపద స్వేచ్ఛజరింపలేదువా
చాలతమానలేదుసరిసాధులఁగొల్చుట మున్నెలేదున
న్నేలవయూర్ధ్వదృష్టిఁదరియింపగఁజూడవుమిత్రరత్నమా॥

క॥ దానముఁ జేయుము జ్ఞానము
స్థానము హరియందుఁ జూపు సమరసదృష్టిన్
మానుము మాయలు నా యెడ
మానము వాశీర్వదింపు' మహిపతి కరుణన్ ॥ ౨౬౨

గీ॥ గుణముకుదుర లేదు గోవిందు సేవించు
భక్తగణము లేదు శక్తి లేదు
ముక్తికొఱకు నిన్ను ముమ్మాఱు వేడెద
భక్తపాదపద్మబంభరంబ ॥ ౨౬౩

గీ॥ ఆత్మదమనంబుకూడదిహపరములకు
కీర్తికొఱకయప్పనికినగ్గిలుకొలుపు
వేషధారులనాలించిదోషినైతిఁ
జాలుఁజాలు వేషంబిక సత్యనిరతి
జ్ఞానయోగంబు యోగంబుఁ బూనిగురుని
పాదపద్మార్చనంబునఁ బాపమెల్లఁ
గాపుకొననున్న నాపైను ప్రాపు నీవె
శివుఁడుగురురూపమునవచ్చిచెప్పనంట॥ ౨౬౪

క॥ లోపము లెన్నఁగ నెంచినఁ
బాపఁడు తాళంగ లేడు భవదావాగ్నిన్
బాపము ద్రోయకు మీతని
నీపజ్జన్ నిల్పువిడుచునే? రాజసుతా॥ ౨౬౫

క॥ నాకంటెజడుఁడుదుష్టుఁడు
లోకంబున లేడు సంఘులోలతనిటు నీ
వేఁడ చేసితి నన్నిఁక
నీకృపకున్ బాత్రునిగ గణింపుమునృపతీ ॥ ౨౬౬

ఉ॥ పూటయుగంబుగాఁగఁబరిపూర్ణసుఖంబులు లేములట్లనా
నాటికిదోఁచ హంసహరినాగఁగఁడుంగడుఁబ్రజ్వలింపఁబా
పాటవులందహింపఁగల ప్రాజ్ఞత లేమిఁజరించు మంటసా
పాటుకృపాకరామిగిలెఁబాపఁడనైజననంబుఁగాంచుటన్॥ ౨౬౭

ఉ॥ పుట్టినదాదిగాబలముపోకడగానిసుఖంబు లేదు చే
పట్టుము నేటికైననిజభక్తునిశక్తునిఁజేయుమీకృపన్
జెట్టులఁద్రోచిపుచ్చుమిక శ్రేయముగూర్పుసమాధినీశ్వరున్
గట్టిగనిల్పెదన్ హృదయకంజమునందున రాజచంద్రమా ॥

క॥ శంకలువదలెనునీకృప
జంకన్ బనిలేదు లేదుసంసారబా
తంకములేదు భజనమే
వంకన్ జేయంగఁగలుఁగుపాత్రత గల్గెన్ ॥ ౨౬౯

క॥ ధనమంటిన్ బాల్యంబున
వనమంటిన్గొన్నినాళ్లు వైరాగ్యమునన్
జనమంటి నాకుసంజీ
వనమామూఁటిన్ సుఖింపవచ్చితినీలోన్॥ ౨౭౦

క॥ అన్నంభట్టారకు మొర
విన్న నిరంజనుమనంబు వేగము కరఁగెన్
వెన్నవలెననఁగ నప్పుడు
చిన్నగబోధామృతంబుఁ జేఁపగఁదనలోన్ ॥ ౨౭౧

—: నిరంజనుండన్నంభట్టుననుగ్రహించుట :—

క॥ దీపావళితమమిటునటుఁ
బాపుం బ్రబలిదీపమునకుఁ బారంపర్యం
బాపగిదిఁ గానదానిని
గాపాడుట శుభకరంబు గద యొకరుఁడొకరున్ ॥ ౨౭౨

క॥ కానన్ భూసురునకు వి
జ్ఞానము నా చేనిపుడు ప్రకాశము జేయం
బూనెను దైవం బతఁడుం
బూనెను భక్తియును సర్వముం దెలియంగన్ ॥ ౨౭౩

క॥ అనుకొనుచునిట్టులనియెన్
మనుజేశ్వరుఁ డపుడు విప్రమాణవకునితో
ననఘా పెద్దలఁ గొలువమి
వినుమా యజ్ఞతకుఁ బాదు వినయముఁ గనుమా॥ ౨౭౪

ఉ॥ చెల్లెను దీర్ఘకాలమెటొ చెల్లిరనేకులు మిత్రబాంధవుల్
చెల్లెను దుష్టవర్తనము చెల్లెను దేహము గ్రుడ్డిగవ్వకున్
గల్లజగమ్ము నమ్మి పడిగాపుగనుండుట యేటి న్యాయమా
ఫుల్లసరోజనేత్రుఁ బరిపూర్ణు భజింపుము మేలు మేలగున్ ॥ ౨౭౫

ఉ॥ చేసినదోసముల్ మదినిఁజేర్పక చేర్పుముమాంమహేశువి
శ్వాసముమీఱమీఱకుము స్వాములయాజ్ఞనుధర్మమార్గమం
దాసవహించియెంచకుమహోయనిదాసులదోషులన్నిజా
వాసమువీడివేడకుసువస్తువనాథుల నన్యనాథులన్॥ ౧౭౬

క॥ అపవర్గమొందఁగోరినఁ
బిపీలికపథంబుగాదు వెఱపేదవిహం
గపథంబుఁబట్టి శాంతిభ
వపయోధిందాఁటఁగలవు పరమాత్ముఁడవై ॥ ౧౭౭

క॥ శివశక్తులిద్దఱొకఁడుగ
నవనిన్ జీవుండనంగ సమఱినకతనన్
శివకళబ్రహ్మానందము
భువిసంపదతలఁపశక్తిపూర్ణపుఁగళయై ॥ ౧౭౮

క॥ తనరుచునుండఁగ మానవు
లనయము పరసంగతియెటులాశించెదరో
కనుఁగొండిగ్రుడ్డియన్న
ట్లననయ్యోను దీనిఁజూడనన్నంభట్టా ॥ ౧౭౯

క॥ ఎప్పుడుతనకై తానే
చప్పుడుచేయంగనెంచు ఁజాపల్యముతోఁ
నప్పుడెచప్పగుజీవము
ముప్పేసిద్ధాంతముగును మూఢునకప్పా ॥ ౧౮౦

క॥ చప్పుడుచేయమి లోలోఁ
దప్పక గురుమూర్తిపాద దాస్యము చేయన్
జెప్పన్ వశమే యాతం
డెప్పుడు హరితోడ నైక్యమే గనుభట్టా॥ ౨౮౧

క॥ ఐక్యంబేసిద్ధించిన
లౌక్యపుబాధలు హరించు లలితాకృతిఁ దై
లౌక్యము హరిఁగఁగను మహా
వాక్యార్థములన్ భజించు వాక్కు ఫలించున్॥ ౨౮౨

క॥ వాక్కుంగలిగినవాఁడే
చక్కనివచియింప నాత్మసారం బేవే
ఫక్కుల దక్కునునోటం
జిక్కనుపదములనునొక్కఁ జెలువుఁడచక్కన్॥ ౨౮౩

క॥ తనబుద్ధితనకు మేలగుఁ
దన దేశికుబుద్ధి మేలు తన కేలాయిం
ధనములు నరునకునిల బం
ధనములు పరబోధలకట తనుఁగాల్చుట కే॥ ౨౮౪

క॥ ధ్యానమునన్ సాన్నిధ్యము
దానన్ జ్ఞానంబు భక్తి దానన్ భక్తిన్
ధ్యానించుమూర్తిబలమున్
దానన్ మౌనంబుఁ దత్త్వదర్శనమబ్బున్॥ ౨౮౫

క॥ తత్త్వంబేదర్శించిన
సత్త్వముచే వెలయునతఁడు సామాన్యుఁడే బ్ర
హ్మత్వముసిద్ధించును బా
లత్వముఁగననగు నతనివిలాసమునఁజుమా॥ ౨౫౬

క॥ భ్రమరహితము సుజ్ఞానము
సమరసము విదేహముక్తి సంశయరహితం
బమలము శూన్యహృదయము శు
భమభయము సదాశివంబు బ్రహ్మపదమగున్॥ ౨౫౭

గీ॥ తనువుతోఁచిన మంత్రంబుఁదలఁచుచుండు
మైక్యసాధనమది పరమార్థమరయఁ
దోఁచకుండినఁ గర్మంబుతోడ నైక్య
మొందిస్వస్వరూపము దాల్చియుండు మనసు॥ ౨౫౮

క॥ సందియములఁబొరలక నీ
డెందమునానందమందు శివనిలిపిసత్
బృందము మెచ్చఁగ శ్రీగురు
వందనమే గతిగ నెఱుఁగవలయున్ భట్టా॥ ౨౫౯

క॥ నిజముగఁదెలిసినవాఁడే
భజియించుచుఁ గాచియుండు భగవత్కృపకై
విజనస్థలి గురుపదముల
సుజనావనమౌనముద్రసుఖ మల్పంబే॥ ౨౬౦

క॥ ఆముద్రను సూచించిన
శ్రీమంతునిగురుని మదిని సేవించుచుఁగా
శీమార్గంబుంబట్టుట
క్షేమము హరిహరులపొందు క్షేత్రం బందున్॥ ౨౯౧

చ॥ అరమరలేనిశిష్యునకు నాశయెఱుంగనిసద్గురుండుతాఁ
బరముసుఖంబుఁగల్గు సదుపాయముదెల్పుడునంతరంగమున్
గరుగఁగఁజేయు బోధలనుగర్మముద్రుంచి భరించు నాత్మలో
నిరతముదైవయోగమున నిల్పుసమాధిని సత్ప్రబోధమున్॥

క॥ తానన్నదిలేకుంటన్
నేనన్నది సుఖముఁనుంట నిజముగనెవఁడీ
దీనుఁడు భవభారంబున్
బూనెడు హరిలీల తెలియముగదా భట్టా॥ ౨౯౩

క॥ పరిపూర్ణమైన యాత్మన్
బరిపూర్ణంబగుట ఁదాను బలుమరుఁ గాంచున్
బరిపూర్ణున్ దనుఁగాంచఁగ
వరశిష్యులు ముక్తులెపుడవశ్యంబన్నా॥ ౨౯౪

సీ॥ నిజధర్మమెంతఁగా నిర్వహించునుపర
ధర్మపోషణమంతదగిలినడువుఁ
దనకెంతస్వాతంత్ర్యమునుగోరునితరుల
కంతస్వాతంత్ర్యంబునబ్బఁజేయుఁ

దానెంత సత్యవర్తనము నుండును
బరులనడపడినంత పాటి చేయు
మనుజులం డఱకిట్టి మర్యాదయే గాని
సమయమైనయపుడు సంశయించి

గీ॥ దోషముల నెంచియితరుల వేషధారు
లనుట సహజంబు ఖలులకు నట్లుగాక
తనవ నితరులనొకరీతిఁ దలచుచుండు
నిండు వేడుక యోగీశ్వరుం డొకండు॥ ౨౯౫

—నిరంజనుండన్నం భట్టునకు మంత్రిపదం బొసంగుట :—

గీ॥ తీర్థములనెల్ల సేవించి తిరిగిరాఁగ
బుద్ధిపుట్టెను నాకు నీబోఁటిహితుఁడు
బుద్ధిమతియును వెంటరాఁబోలునయ్య
యనఁగ సమ్మతించెను భట్టు నంతనృపతి॥ ౨౯౬

ఆ. వె. మంత్రిబిలువఁబంచి మర్యాదఁగావించి
పెద్దకాలమీవు పేర్మితోడ
మంత్రిపదముఁదాల్చి మముఁగొల్చి ప్రజకెల్ల
శాంతి పెంచితంచు సంస్తుతించి॥ ౨౯౭

క॥ వానప్రస్థమునడుపం
బూనిననికోర్కె చెల్లుఁబో శీఘ్రముగన్
నేనీభట్టును మంత్రి
స్థానంబుననిల్పితినికధన్యుఁడవుగదా॥ ౨౯౮

గీ॥ ఐనసకుటుంబముగ నిస్పృడతనితోడఁ
దీర్థరాజముల్ సేవించితిరిగిరాఁగఁ
బయనమయ్యెత నెల్లి ప్రవాసమందుఁ
జింతలేదీవ ప్రజల శాసించెదేని॥ ౨౯౯

ఆ.వె. నా సుదర్శనుండు నయముప్పనౌనన
భట్టుఁజూచిపలికెఁ బార్థివుండు
నెల్లిపయనమయ్య నెల్లరహాస్యముల్
బోధపడును క్షేత్రములఁజరింప॥ 300

ఆ. వె. అందఱొక్కరీతి నంగీకరింపంగఁ
బయనమయ్యెనపుడు పార్థివుండు
బుద్ధిమతియుభట్టుముదమునఁదోతేర
మంచిలగ్నమునస్మరించిగురుల॥ 301

—శారదజయంతాశ్రమముఁ జేరుట.—

గీ॥వనజనేత్ర, వారుజయంతమునకు వేగ
రాఁగలరునీవుఁగనియెదురమ్మటంచు
వేఁడనాశ్రమవాసుల ఁజూడఁగోరి
హంసవెంబడిఁజనియె జ్ఞానాంబతోడ
భక్తవరుల కన్యోన్య విశ్వాసమకద ॥ 302

గీ॥ దేవతాజవంబునవారు తెల్లవాఱు
నప్పటికినాశ్రమముఁజేరిరంతలోఁబ్ర
భాతకాలోచితంబుగ భక్తినచటి
వారుశ్రీహరిగీతముల్ పాడిరిట్లు॥ 303

శ్లో॥ శాంతాయ సాధువరదాయ పరాత్పరాయ
గోపాంగనాహృదయపంకజభాస్కరాయ
యోగీంద్రవేద్యనటనాయ భక్తప్రియాయ
ధర్మాయ ధర్మనియమాయ నమోనమస్తే॥ ౩౦౪

శ్లో॥ నందాత్మజాయ నళినాయతలోచనాయ
దుర్యోధనాదినరవైరికృతాంతకాయ
రామానుజాయ పరితోషితదేశికాయ
ధర్మావలంబనధియా మహసేనమస్తే॥ ౩౦౫

శ్లో॥ శ్రీవేంకటేశాంఘ్రియుగాశ్రితానా
మస్మాకమానందభుజాంగృహాణామ్
సత్సేవకానాం భవతారకాణామ్
కిందీయతే దీనజనేన కావ్యమ్॥ ౩౦౬

గీ॥ ఆలకించుచుఁ దాదాత్మ్యమంది పిదపఁ
గలయఁజూచెను హంసయుఁగానరామి
మిత్రుఁడుదయించుచుండనమ్మీననయన
పొంగి తద్ధ్యానముననుండి నింగిఁజూచి
హరిని లోకబాంధవునిటు లభినుతించె॥ ౩౦౭

క॥ వేవిధములఁదలచూపెడు
జీవుల తనువుల్ హరించి సిద్ధులఁజేయం
గావలయు వేయిచేతుల
తోవచ్చెదు నిత్యమీవు తోయజమిత్రా॥ ౩౦౮

క॥ ఆలోనశ్రీఘ్రగతితో
బాలుండా కడరుగుదెంచి ప్రణమిల్లుచునా
సీలాలకలంగానిచనె
వేలోనికి గురునియాజ్ఞఁబ్రియమొప్పహరీ॥ ౩౦౯

క॥ మునివరునిఁ బరమభక్తులఁ
గనిపెన్నిధిఁగన్నయట్లు కాంతయనెభవా
బ్ధినిఁదరియింపఁగవిధియిటు
పనిచెనుమముమిమ్ముఁగొలిచిపరముభజింపన్॥ ౩౧౦

క॥ మీకృపకై వేచుచుఁబలు
పోకలుడిఁగి పూనిధర్మమును జీవదశా
రాకానిశి జరుపఁగనెటొ
వేకువజామయ్యె నన వివేకోదయమా॥ ౩౧౧

క॥ అనఁదల్లీశారద! ర
మ్మని ముని తక్కుశల మరసి యవనిపుతోని
ట్లనియెను నిన్నుఁబ్రశంసిం
చినవనితామణి యిది శ్రితచింతామణిసూ॥ ౩౧౨

క॥ అనిశారదవృత్తాంతం
బును సర్వముఁదెలిసియుంట మునివరుఁడాపెన్
గనిగౌరవమున నిట్లని
యెను మనమున నిముడకునికి నెంతయుఁబ్రీతిన్॥ ౩౧౩

క॥ నీనిర్మలచరితంబే
జ్ఞానము యోగంబు నిత్యకల్యాణంబుల్
దానిడఁజేయునుమాపతి
మానిని దేవుఁడగుదోడమాయికులకనర్ ౩౧౪

గీ॥ కాంచియానందభరితులై కమలనయనఁ
బ్రస్తుతించిరి వారెల్లఁబరమభక్తి
స్వస్వరూపానుసంధానసరణిఁదెలిపె
రాజయోగీశ్వరుఁడు మంత్రరాజిఁగఱపె ॥ ౩౧౫

క॥ అంతర్గాంతామణియును
శాంతియు నిజపూర్వకాంతి సందడిల్గవి
భ్రాంతిర్భజియించుచుశ్రీ
కాంతునినెరనమ్మియుండె ఘనయోగమునర్ ॥ ౩౧౬

గీ॥ అవలజ్ఞానాంబ యొకరాత్రినధికభక్తిఁ
జేరిశారదాదేవి సంసారజలధి
తారకంబైన సదుపాయమారయుచిటు
సంస్తుతించెను సద్భక్తి శార్ఙ్గపాణి॥ ౩౧౭

ఆ. వె. పద్మమధ్యమందు భ్రమరంబు కదలక
నిలిచిలోనిమధువు వలచిత్రాగి
జగముమఱపఁగాంచుజన్మముసఫలతఁ
పద్మనేత్రవగుట ఫలమునీకె ॥ ౩౧౮

గీ॥ వేచియుంటినే నిన్నాళ్లువాచియుంటి
శాంతినీకెప్పుడాయని శారదాంబ ?
పరమహంసమునీంద్రుని కరుణవలనఁ
గలిగెనదినీకునీకృపఁగలుగునాకు
ననఁగనాలించి వీక్షించి యాదరమున॥ ౩౧౯

గీ॥ చిత్తమున నెంచి ప్రీతినాశీర్వదించి
తత్క్షణంబామెఁదరిఁజేర్చి తాపమార్చి
గురునిస్మరియించి చిత్తంబుఁగుదురుపఱచి
బోధసుధనించెనిట్లు సంపూర్ణవృష్టి
శారదాదేవికెంత విశ్వాసమీశ॥ ౩౨౦

—శారద జ్ఞానాంబకుఁదత్త్వోపదేశముఁజేయుట.—

క॥ తెలియుమి తెలియుట తెలియఁగ
వలచుట తెలివాత్మదనుచు వైరాగ్యమునన్
నిలుచుట యాత్మగ భవమునఁ
బడియుం బడకుంటకిది యుపాయముతన్వీ॥ ౩౨౧

గీ॥ దీనిభావంబుఁదెలియసందేహమేల
నిత్యమాత్మనునాత్మలో నిల్పినిల్పి
తపముఁజేయుటయుత్తమోత్తమముతల్లి
సకలశుభములనిచ్చు విశ్వంబుమెచ్చు॥ ౩౨౨

ఆ. వె. సంశయంబుఁబాసి సర్వకాలంబులీ
బోధమరసి యితరగాధలడఁచి
ముక్తిబడయుమమ్మ ముమ్మాటికినిగొమ్మ
కనకలలితగాత్రి కంజనేత్రి॥ ౩౨౩

క॥ కదలినకదలకయుండుట
గద యదిహాయి యాజ్ఞ చేతఁగదలిన యేనిన్
గదలకయున్నను గదలుట
గద తపకై తానునిలువఁగల్గుటతల్లీ॥ ౩౧౪

క॥ ఆత్మీయేతరసంగం
బాత్మకుజాడ్యంబుఁదెచ్చునది హేతువుగా
నాత్మావలోకనసుఖము ఘ
న్యాత్మ[illegible]చే స[illegible]ష్ఫుం సిజాత్మ్యక దయణ॥ ౩౧౫

క॥ శాంతించి స[illegible]సుము
గాంతింగని విజ్ఞానాదికంజంబులన
శ్రాంతిముభక్తి ఘటింతము
స్వాంతమునన్ [illegible] సరసి[illegible]చ్ఛున్॥ ౩౧౬

క॥ తెలిసితిన నటు యెప్పటి
తెలియుము సత్త్వంబుదన్నుఁ దెలియుటఁడుగాన్
వలచుట యిసుకల్కయుము హాఁ
గలియుటకున్ మార్గమున్ద్రముగా చేత్రరుణీ॥ ౩౧౭

ఆ. వె. సత్త్వమాత్మతాదాత్మ్యంబు శంకరంబు
సకలసులభంబు సర్వార్థసాధనంబు
తెలియుమిగదా యితరుల నర్థించుచుంట
ముక్తిఁబడయుముగ సద్గురుసూక్తి ముక్తి॥ ౩౧౮

క॥ తపమొనరింపుము శ్రీగురు
కృపనెంచుము రామచంద్రుఁగీర్తింపుమికే
నెపములనైనఁజొలకుకా
నిపనికిసద్భక్తగోష్ఠినెట్టుసుఖంబుల్॥ ౩౨౯

గీ॥ శోధితుండైనజీవుండు శోకరహితుఁ
డాత్ముఁడానందమయుఁడు బ్రహ్మమునిజంబు
ఎవ్వరీడతనికి నెంచనెపుడుశుభము
జ్ఞానయోగంబుముక్తికిసాధనంబు॥ ౩౩౦

క॥ సంకల్పరహితుఁడైయ
ప్పంకజనాభుని నాఁగఁబరతత్త్వంబున్
గింకరులకుబోధించున్
శంకారహితుండు యోగి జనమాత్రుండే॥ ౩౩౧

క॥ కృతకృత్యుండైనయోగిని
సతతసమాధి పరమాత్మసన్నిధి గనుచు
న్నతిశాంతి నిర్విచారత
రతివిరతులయందు సహజరాగము తన్వీ॥ ౩౩౨

గీ॥ జీవుఁడు పశువు, హవిర్భోక్త, పావకుండు
జ్ఞాన, మాత్మంబు కర్త, సంశయము సమిధ,
సోమిదమ్మమనసు, సదస్యులువిబుధులు,
సోమపానంబు దేశికస్వామిపాద

తీర్థపానంబు, పరమార్థమర్థ, మాత్మ
తర్పణంబగు భూతసంతర్పణంబు,
సమరసంబాజ్యము, ఫలము శాంతి, విష్ణు
కృపధనంబు, సాధనము, నిష్కపటప్రవృత్తి
శక్తి, దీక్షకాలమహర్నిశంబు, విషయ
నిరసనంబుపవాసము, గురువరుండు
తలపనధ్వర్యుడంద్రు, మంత్రంబు ప్రణవ,
మంతరంగంబు శాలయా, నాత్మయజ్ఞ
మునకు నవబృథము సమాధి ముక్తిసిద్ధి,
దయయు సత్యంబు శౌచంబుఁ దత్త్వబుద్ధి
యోగమాత్రైన తపసికియ్యాగమార
పవిత ! వేమేలనిరుపాధికునకు ముక్తి॥ ౩౩౭

గీ॥ ఆత్మశక్తుల కైక్యమనాదిగాఁగఁ
గూడివిడుచుండు పద్ధతిఁ గోరతపడదు
తదతిరిక్తమానాలంబతతివలదన
సహజమాత్మీయమునకు విసర్జనంబె॥ ౩౩౮

క॥ తపమాత్మార్పణమేయగుఁ
దపమనఁగావిష్ణుభక్తి తత్త్వంబేయాఁ
దపమునిరాలంబముగురు
కృపతపముహితము హితులకు నీశ్వరకృతమా॥ ౩౩౯

క॥ ద్వైతా ద్వైతవిశిష్టా
ద్వైతముగఁ ద్రివిధముభక్తి తనకే సర్వం
బాతనికిఁ దనకు సమముగ
నాతనికంతయును దనకునదియ యతనికే॥ ౩౩౧

ఆ. వె. పంచదారపొట్లనుంచుటొక్కటినీరు
పాలుకలుపుటొకటి పంచదార
నీటనుంచుటొకటి నీటినిసుకనుంచు
టొకటికాలునినమునుంచుటొకటి॥ ౩౩౨

క॥ ఎండయుసూర్యుఁడు దలపఁగ
రెండని సూర్యుండు నిజమరీచులలోఁదా
నుండునని యతనిరూపమె
రెండగునని యెంతురీధరిత్రిఁ బహుధా॥ ౩౩౩

గీ॥ శాంతితపముఁబెంచుఁ దపముశాంతినిబెంచు
జ్ఞానముతపమును దపము జ్ఞానమొసఁగుఁ
గృపనుదపముగుఁ దపమునఁ గృపయుఁగల్గు
ముక్తిఁబడయుంగ సద్గురుసూక్తి శక్తి॥ ౩౩౪

క॥ గురువరులు భక్తవరులుఁ
హరిహరులును నాత్మమూర్తులౌటఁగదసుధీ
వరులంతస్సుఖులైగం
దురు సర్వంబాత్మశాంతిఁదొలిపున్నమునన్॥ ౩౪౦

క॥ అభిమానియైనజీవుం
డుభయమునకుఁ జెదరుగాదె యూహింపంగా
నభిమానమె ప్రథ చెఱచుని
రభిమానుం డాత్మమూర్తి యచ్యుతభక్తిన్॥ ౩౮౧

క॥ అహమహమను నభిమానం
బహమహమున్ బెంచుచుండు నఘములు మోహం
బహహా! సంతతతపమే
బహువిధముల దీనిభంగపఱచును దన్వీ॥ ౩౮౨

క॥ నైరస్యమడఁపరసమిల
ధీరులు గ్రోలవలెనని ప్రతినిమిషమారా
ఆరూఢముశైవాలము
పారముముట్టంగ ద్రోయుపద్ధతిగనమే॥ ౩౮౩

క॥ దాహము తీరెడువరకీ
దేహమువంచుకొని పరమదీర్ఘసుసేవన్
సాహసమున నెడమీయక
సోహమ్మని యూహ బాపుచుందురుధీరు ॥ ౩౮౪

క॥ ధీరులు సజ్జీవనమున్
గోరిసవితృదీప్తిఁ గప్పికొనుసర్వంబున్
సారెకుఁగాళ్లం జేతులఁ
జేర్చుఁద త్ప్రాప్తిసంతసింతురు తరుణీ॥ ౩౮౫

గీ॥ నియమవృద్ధికి హేతువనేకమగుట
నైక్యసిద్ధికి నియమంబులరయలేవు
నోటిపాటకు సుతినూటియేటికమ్మ
తల్లి! చిన్ముద్రయేసుమి తారకంబు॥ ౩౮౬

క॥ నిజధర్మాచరణంబున
గజవరదుఁడు సంతసించుఁగర్మముత్రుంచున్
కుజనులమదమడఁగించున్
సుజనాళిన్ జేర్చుఁబరమశుభములఁగూర్చున్॥ ౩౮౭

గీ॥ స్వాభిమానుల సంసర్గమరసిచూడ
దుఃఖభూజంబునకుఁ దల్లిదుంపసుమ్ము
స్వస్వరూపాను సంధానశక్తి ముక్తి
మానినీమణిపూనుము మౌనముద్ర॥ ౩౮౮

గీ॥ తెలిసి తెలియఁడు తెలియక తెలియుచుండుఁ
జిత్రవైఖరి జీవుఁడపాత్రుఁడగుట
నాత్మభజనముకర్తవ్యమందఱకగుఁ
దల్లిచిన్ముద్రయేసుమి తారకంబు॥ ౩౮౯

॥క ఈచిత్రసృష్టినింగల
యాచితిపరికింపధైర్యమబ్బెడుఁగదయే
నీచున్నికైనను నరుఁడటు
చూచుతెలివిగను హరికృపచూచినగాదే॥ ౩౯౦

కం॥ పరులను రక్షించెదనని
పరిపరివిధములను దానుబరితాపముతోఁ
బరిచర్యసేయసాగినఁ
బరులకుఁదనకిచ్చునదియభాగ్యముసుదతీ॥ ౩౫౧

కం॥ స్వాభిప్రాయముమార్చని
లోభిజనులమైత్రితమకులొజ్జనిధీయుల్
శ్రీభగవద్భక్తులసే
వాభిరతిన్ నిత్యసుఖము నందుదురుగదా॥ ౩౫౨

గీ॥ భయమువర్జించి సర్వంబుబ్రహ్మమయము
గాఁగమదినెంచి కర్మంబు కడకుఁద్రుంచి
మించుద్వంద్వంబు సుఖియించు మేలుగాంచు
వనితవేయేలనిరుపాధికునకుముక్తి॥ ౩౫౩

కం॥ యోజనమానినభక్తుఁడు
రాజీవదళాక్షపాదరాజీవములన్
వేజీనసంబుగనికనఁ
డేజాడన్ దదితరముసహించున్ మించున్॥ ౩౫౪

గీ॥ పరులఁగూర్చికదా సదా ప్రబలుచుండు
సంశయజ్ఞానములులేవు స్వవిషయమునఁ
బరులఁ జూడని యాత్మవిద్వరులకేల
సచ్చిదాత్మకము జగత్తుస్వామిసత్తు॥ ౩౫౫

క॥ తెలియనివారెవరిలలోఁ
దెలిసినయట్లాచరించుధీరతలేమిన్
జడులంబలెఁదడఁబడుటయు
నడియాసన్ మోసపోవుటభవునిమాయన్॥ ౩౫౬

ఆ. వె. అన్నయట్టులుండునాచారమేయున్నఁ
గన్నవారిఁ బోలెకన్నవారు
తన్నుపోషణంబు దిన్నగాఁ జేయరో
కనకలలితగాత్ర కంజనేత్ర॥ ౩౫౭

క॥ తోఁచునువెత్తై ప్రతిమగ
దోఁచును గన్గవనుమాయఁదోఁచును దానై
లోచనములఁ ద్రిప్పినచోఁ
జూచుటతోఁచుటయు మానుఁజుమ్మాత్మునకున్॥ ౩౫౮

ఆ. వె. పామరుండుదృష్టిఫలమందునిడిచెడు
ధీరుఁడునిజధర్మదీక్షనుండు
నిత్యమంగళంబునేర్పుమైసాధించు
శిష్టమోక్షదాయిశేషశాయి॥ ౩౫౯

ఆ. వే. కామమెద్దియైనలేమిగావునదాని
లేమి యైక్యసిద్ధి స్వామితోడఁ
గానమిన్నకున్నఘనుఁడన్ననిజమెన్న
ధీరుఁడైస్వధర్మదీక్షనున్న॥ ౩౬౦

ఆ. వె. పూర్ణభావమందు బుసషుండు రాముఁడై
యోగియైననేమి భోగియైన
నేమి కామియైననేమి యేకాంగియై
మోక్షకామియైన ముక్తుఁడైన ॥ 3౬౧

ఆ. వె. చింతఁబాయుటన్న జీవతవిడుటన్న
భ్రాంతిలేమియన్న శాంతియన్నఁ
గామమువిడుటన్నఁ గైవల్యమేయన్న
నీశ్వరేచ్ఛయున్న నెఱుకయన్న॥ 3౬౨

ఆ. వె. గురునికరుణయన్న గోవిందుకృపయున్న
శరణమన్న యోగశక్తియన్నఁ
గర్మనిష్ఠయన్నఁ గైవల్యమేయన్న
నూరకున్నఁ జాలునుత్తమంబు॥ 3౬3

ఆ. వె. సాధుసేవయన్న సమరసంబేయున్న
సకలశుభములన్న జదువులన్న
శక్తిముక్తి భుక్తిసాయుజ్యమేయన్న
ముక్తిబడయరామభక్తి శక్తి॥ 3౬౪

క॥ దృక్కైనిలిచినయోగికి
దిక్కెవ్వరువలదు స్వాత్మదిక్కై యుంటన్
బొక్కఁడు చిక్కఁడు స్రుక్కఁడు
చిక్కఁడు హరిమాయనతనిఁ జేరినకతనన్ ॥ 3౬౫

ఆ. వె. దేవతార్చనమునదీసాక్షితర్పణ
ధర్మదీక్షఁగర్మమర్మమరయఁ
గప్పురంబువోలెకర్మముహరియించు
విష్ణుభక్తితానవిస్తరిల్లు॥ ౩౬౬

ఆ. వె. స్వామిరూపమైన జగముజీవునికెందు
దుర్భరంబుదానిదూరనేని
దానివానిజేరఁ దనరూపమేయది
సహజమైనయెడ నసహ్యమౌనె॥ ౩౬౭

గీ॥ పూర్వపుణ్యంబు గురురూపమున ఫలించుఁ
బాపకర్మంబు బంధులపగిదిఁదగులు
దీనిమర్మంబు దెలియమి దీనుఁడగుచుఁ
బరులనర్థించిసేవించిపాపసమితి
కట్టుకొనుగాని తుదముట్టఁజెట్టఁడైన
నితరసంకల్పములుమానియీశ్వరేచ్ఛ
హరినిభక్తులగురువులనాశ్రయించి
నిత్యము స్వధర్మమందున నిలిచి నిలిచి
ప్రణవమంత్రజపంబునఁ బండితుండు
గ్రహగణంబును దేవతాగణము సకల
జంతుగణమును సంశయమింత లేక
బ్రహ్మమయమని సర్వంబుభక్తిఁ గొలిచి

ముక్తుఁడై మించు విహరించుఁ బూర్ణశాంతి
నాశ్రితులకిచ్చు శరణంబు నన్వయము ప
విత్ర మొనరించు సర్వాళి వినుతిఁ గాంచు॥ ౩౧౮

క॥ తానొనరించుకొనినయెడ
దానిన్ నైష్కర్మ్యమండ్రు తత్త్వవిదులిలన్
దాననఁగా జీవాత్మలు
జ్ఞానికి జీవతయుపాధి స్వాత్మయె యతఁడౌ॥ ౩౧౯

గీ॥ పశువులకు దేహధర్మంబు శిశువులకటు
రసికులకు మనఃప్రీతి నీతి సకలాత్ము
లైనభక్తుల కిలఁ దన్మయత్వ మొసఁగు
సహజధర్మంబు పూర్ణంబు శాంతికరము
తెలియరాదు స్వానుభవమువలనఁ గాని
యారదేశికస్వామికృపార్ద్రదృష్టి
వెట్టి కార్యంబు సాధించు హితము పెంచు
సంచితార్థంబులెల్లను ద్రుంచివైచు॥ ౩౨౦

గీ॥ ఎఱిఁగిచేసెడు కర్మము దెట్టిదేని
దూష్యమందురు సుకవులు తోఁచకునికి
జరగుచుండెడు దానిని సాత్త్వికంబు
గాఁగ గణియింతు పూర్ణసుఖంబు నీఁగ॥ ౩౨౧

క॥ పరుల నొగిఁ దెల్పఁ బూనుట
హరికిం ద్రోహంబుఁ జేయుటంతియ గాకీ
హరిమయమగు విశ్వంబునఁ
బరుఁ డెవ్వఁడు మౌనముఁగ పాటింపుమికన్॥ ౩౨౨

క॥ మౌనము శ్రేయస్కరమున్
జ్ఞానోదయకారణంబు కలుషహరంబున్
సానంద మాప్తపదము భ
వానీగురుసేవఫలము, భవహరము కదా॥ ౩౨౩

క॥ అమనాన యోగరాజము
గామించి భజించుచుంద్రు జ్ఞానులు సతమున్
గామేశ్వరిపదయుగళము
నేమంబున నిల్పి వేడ్క నిజముగ నెదలోన్॥ ౩౨౪

క॥ వినిసంతుష్టింగని శాం
తినిగని కని శక్తి భక్తి తేజంబున్ దాఁ
గనెఁ గనెఁ దమము సరింపఁగ
ననుకాలంబైన నెలవు నానందంబున్॥ ౩౨౫

క॥ జ్ఞానాంబ పుణ్యమే మా
జ్ఞానంబుదయించె సర్వకాలంబులనీ
ధ్యానంబున యోగంబున
మానంబున సర్వమనరె మాధవ! వేగన్॥ ౩౨౬

—నిరంజనుండు తీర్థయాత్రలకు వెడలుట.—

గీ॥ తీర్థయాత్రలకుబయలుదేఱివారు
కాంచిఁ జేరి కామాక్షి నర్చించిరచట
నున్న శ్రీచక్రమును మదినెన్నుకొనుచు
భక్తిఁబొగడిరిదేవిని బద్మనాభ॥ 322

ఆ. వె. వారిలోనిరంజనుఁడు నిర్వాణ సిద్ధి
మిత్రవరునకు నిజసత్కళత్రమునకుఁ
గలుగునట్టులఁ దత్త్వంబు దెలియునట్లు
స్తోత్రమొనరించె నిర్విఘ్నశుభముపెంచె॥ 323

శ్లో॥ పరాంబికాపాదసరోజసేవామ్
నిరంతరంసత్కృతిభిఃప్రపూర్ణామ్
కరోతుమత్పూర్వసుకర్మ సర్వమ్
గుహాత్తమాంఘ్రిద్వయ రూపమాశు॥ 324

క॥ అంబానీరూపేమాం
యంబా కుటిలాత్మగుంక న్యాయంబేమా
యంబైతోఁచుట నుగుణక
దంబా సేవకపరముఁదంబ మదంబా॥ 325

క॥ బాలా నీ లీలయొశివ
లీలయొలోకంబులెల్ల లేవాకలవా
హేలాగతినిటులేలా
చాలఁగఁ జిత్రించుచుంట చలిమలబాలా॥ 326

క॥ కాళీ! నీకీలోకము
కేళియొ నిన్నీశు నెఱుఁగఁ గీలకమో నీ
జాలము నిక్కంబెఱుఁగం
జాలము నీలీలలింకఁ జాలింపుకృపన్॥ ౩౮౨

క॥ మాతా మన్నింపుముకృప
నీతనయుఁడు చేయుతప్పునీసంకల్పం
బేతప్పు వేటులులోఁ
కర్త్రయినిలుచుఁగద సాక్షిగ శివుఁడిదిగనన్ ౩౮౩

క॥ కాళీ పాలితనిజభ
క్తాళీ శివశంకరసుగుణాళీ లీలా
కేళీసమ్మోహితలో
కాళీ నిర్జితమదాసురాళీ కాళీ॥ ౩౮౪

క॥ ఆనందద మానందన
మానందదమంత్రము స్వర్గమందఱుభువిలో
నేనందును నీపదమే
యానందదమనుచు నిజమెయా జగదంబా॥ ౩౮౫

క॥ నీపదముంబట్టినవాఁ
డాపదలంబొరలుచున్న నాశ్చర్యంబౌ
నాపాత్రను దోలిరంగం
బాపగిదిఁజేసె దానినాపఁగవశమే॥ ౩౮౬

క॥ బాలుండేమియుఁ జేయక
చాలఁగ భక్షించుచుండు సరసాన్నంబుల్
బాలుఁడఁగద నేనట్టుల
లీలన్ నీకృపనుగాంతు లే సర్వముమా॥ ౩౮౭

క॥ నీపద సంగతి బీజము
లోపికతోఁ దేనెఁ దెచ్చుచు పెడు నోటన్
ఆపానకముక్షురమై
తాపంబడగించు రామదాసులకంబా॥ ౩౮౮

క॥ నీదాస్యముకష్టము మ
ర్యాదాభంగంబు గురునియారాధనమున్
మోదంబీయదుః నిజకాం
తా దాస్యంబిట్టి బ్రదుకు దబ్బరగాదే॥ ౩౮౯

క॥ నినుస్మరియింపఁగ మంత్రము
వినుతింపంగల్గు ఫణితి వేదార్థంబుః
ఘనయోగబలముకిలిమినిఁ
గనిసాంగోపాంగముఁగను ఘనగురుకృపచేన్॥ ౩౯౦

క॥ పశుపతికింజీవుండే
పశువగు పశువునకు శిశువు పశువుగదా యా
శిశుపశువే యంబాయపఁ
బశువు నే పశుభంగినైన సఁజలుకేయంబా। ౩౯౧

క॥ పశువుంబలెనో కాకిటు
శిశువుంబలెనో జగతివసించును సిద్ధుం
డశనము వసనము దలపఁడు
పశుపతి మార్గంబుఁబట్టుభళిరేయంబా॥ ౩౯౨

క॥ నీతినె జనకునిఁబోలుట
కేతకుఁదనయుంపు ధర్మమేకపయిఁగిసె
వాతని కృపకుంబాత్రుని
నేతీరుంజేయవలెనో యెఱుఁగుదువంబా॥ ౩౯౩

క॥ సుస్తింగాంచినవానికిఁ
దృష్టియగుఁబుసర్భవంబెట్టులఁ గలుగున్
సుప్తియెనిశ్శ్రేయము
సుస్తియుమేల్కొనుట నీదుసూచనలంబా॥ ౩౯౪

క॥ సంకల్పము జన్మంబున్
శంకయుఁగపటంబు వివిధసంచారంబుల్
జంకును నీతత్త్వమునకి
లంకతగాంచిన బుధునకు లలితాత్మునకున్॥ ౩౯౫

క॥ బాలా! నీవేప్రౌఢవు
చాలఁగనీలీలలలోకజాలముఁజేయన్
బాలనఁజేయన్ మాయన్
ఫాలాక్షుని దేహమర్ధభాగముఁజేయన్॥ ౩౯౬

క॥ ఎన్నివిధంబులఁ జదివిన
నెన్నాళ్లకునైన బుద్ధిహెచ్చదుభక్తిన్
నిన్నుంజూచిన సత్పథ
మున్నదినీపాదమందు నొప్పఁగ దేవీ॥ ౩౯౭

క॥ నీచిత్తను శివసత్తున్
నీచిత్తమువచ్చినట్లు నేర్పుగఁ జేర్పన్
దోఁచును సర్వముఁదోఁచదు
నీచందము దెలియునట్లు నీచుఁడు దేవీ! ॥ ౩౯౮

క॥ దేవాంశనుజనియించెన్
జీవుండన లాభ మేమి సిద్ధంబనల
ప్రావిఖ్యాత కణంబుల
నేవైనన్ దగులఁబడు నెయిలలో నంబా॥ ౩౯౯

క॥ నేమంబున యోగంబునఁ
గామంబునఁ గామరహితకర్మంబుననా
రామంబున నామంబునఁ
గామేశ్వరి! నిన్నుగాంచఁగల్గిరిధీరుల్॥ ౪౦౦

క॥ నిలిచెదపదకమలములన్
గొలిచెద గురుభక్తి హానిగోష్ఠిన్ లోలో
బలిసెదబంధరవృత్తిన్
గలిసెద బ్రహ్మంబునీదు కరుణన్ జననీ॥ ౪౦౧

క॥ కామము దహనముచేసిన
నేమము బాధింపుచుండు నీకృపచేను
ద్దామధ్యానము గల్గిన
శ్రీమంతుఁడు దాఁటు ద్వంద్వసీమను బాలా॥ ౪౦౨

క॥ ఏకంబై సకలగుణా
నీకంబై ప్రోచు నెడన నేకంబైల
క్ష్మీకంబై నాకంబై
సాకఁబరమిథునమాత్మశాంతిభజింతుఁ॥ ౪౦౩

క॥ సర్వోపకారకంబుఁ
శర్వారాధనము సకలసాధుహితంబుఁ
గుర్వాజ్ఞానిర్వహణము
సర్వముమా ప్రణవజపము సాయుజ్యమునౌ॥ ౪౦౪

క॥ లోకకుటుంబిని నీపద
మేకమతిఁ గొలుచువారి కేలాభాధల్
సాకెదొ కేకలు వేయుదొ
ప్రాకెద నీపాదపద్మ పంజరమందుఁ॥ ౪౦౫

క॥ నీకంటెఁ జిన్నవాఁడగు
నీకంటెం బెద్దయగును నీయంతగులో
కైకగురుఁడీవయగునఁట
నీకల్పనము ఋదిశివుని నేర్పా దేవీ॥ ౪౦౬

గీ॥ ఛాయకంటె వస్తువది విస్తారమగును
దానికంటెను జిన్నదైన సమమంతు
దాని యంతగ నొక్కటందక్షయమగు
దానిని భక్షింతువందు దనలో దాచుననగ
నారచిచ్ఛక్తి దేవుని నాశ్రయించు
దీనితత్త్వంబు ఋషులచే నీనెరుగం
దెలిసికొనినట్టి విధమును బలికినాడ
బాలితాఖిలలోక కాళీభద్రకాళి॥ ౪౦౭

క॥ కమలద్వంద్వముద్వంద్వము
సమరసమందుండి కాంచు సద్భ్రమరం బే
భ్రమణంబున భ్రమజెందదు
సుమములు నీ పాదయుగము సుస్థిరమదంబా॥ ౪౦౮

క॥ బాలేందుశేఖరుండే
బాలుంబలె బాలనుండి ప్రభవించె నటన్
బాలురముఖ్యం బ్రోవంగం
జాలవె జగదంబ శక్తిచాలదె నీకున్॥ ౪౦౯

క॥ వేదార్థము నీయర్థము
వేదములు నీ రూపుగాంగ వెలసెన్ దేవీ
నాదరసమున మంత్రార్థము
లేదను చేయంగ నమ్మ యెవ్వని కృపతోన్॥ ౪౧౦

క॥ త్రిపురాసుర సంహారము
కపటాకృతిఁ జేయనిన్నుఁ గలియుటచే నీ
కృపఁ ద్రిమూర్తులు పాత్రులు
విపులన్ యత్నింత్రు స్వేచ్ఛ వెట్టులు దేవీ॥ ౪౧౧

క॥ రసమన్నను బ్రహ్మంబఁట
రసములు తొమ్మిది దలఁపఁగ రసఁగలవఁటన
ప్రసమన్నను శాంతమునం
తసమనువారి రసము ఘనతమమగు దేవీ॥ ౪౧౨

క॥ నీ లీలాతత్త్వముఁ గన
ఫాలాక్షుండయ్యె శివుఁడు భక్తుండయ్యెన్
గేలీలోలత నగమై
బాలెన్ నీకృపనుఁ దెలియఁజాలునెడమఁనున్॥ ౪౧౩

క॥ శ్వాసావరోధనం బా
యాసము వేసములగుఁగద యాసనములు స
న్న్యాసము దోసము గురువి
శ్వాసము భక్తియునులేమ శాంతియెటులుమా॥ ౪౧౪

క॥ అసహాయతలోకంబులఁ
గ్రసియించెమకాంతలుండఁ గాళీ! విలయ
వ్యసనం బలసతయున్ నీ
కసమంజస మట్టులగుట నందితినభవున్॥ ౪౧౫

క॥ తెరియింపఁగ గురుకృప నీ
దరిఁజేరితి భవములెల్ల దర్శనమిమ్మా
దరమున దోషమునేటికి
సరి వరమగు నీపదాబ్జసారం బంబా॥ ౪౧౬

క॥ ముక్తికి నాత్మజ్ఞానము
భుక్తికి నానంద మొసఁగుముక్త్యంగనవై
సక్తిఁ భవుఁడు నటింపఁగ
శక్తిపీఠముననుందు సమరసభంగిఁ ॥ ౪౧౭

క॥ పాత్రులఁజేసెదపాత్రుల
శత్రుల మిత్రులను జేయఁజాలుదు నీకై
చిత్రింతు జగమొరులు లో
కత్రియమున వేఱుఁజేయఁగలరె మదంబా॥ ౪౧౮

క॥ లోకము ద్వైత్యానీకము
నాకింకఁ వలదుదానినానుట నఘముల్
సోఁకును భవముల్ దాఁకుఁ
నీకృపలోచూపు నాకునిలుపుము దేవీ॥ ౪౧౯

క॥ భండాసురవధఁ జేయఁగ
గండిమగండెంచులేమిదారుణగతినా
ఖ్యుంమూఁడెఁజిదగ్నినిబ్ర
హ్మాండమునటఁగాంచితి లలితాకృతిచండీ॥ ౪౨౦

క॥ జ్ఞానము శాస్త్రంబులచేఁ
గానందగ దంచుఁ దెలుపఁగాఁ బోలు భవ
ద్ధ్యానముఁ జేయని ఖలుల భ
వానీ! సృజియించెదు చదువగుల ధరిత్రిన్॥ ౪౨౧

క॥ ముక్తింబడయఁగ నీకృప
శక్తియె యని తెలియఁబలుక సాధులఁబూజా
సక్తులఁ జేసితి చిత్రము
శక్తి నీవున్నగడలసారము తెలియన్॥ ౪౨౨

క॥ ఈ రెండు మార్గములచే
నీ రేడుజగంబులందు హితమతి నీచి
త్సారము దెలియం జేసితి
గౌరీ తెలియఁగ నెవండుగలఁడోరుఁడెందున్॥ ౪౨౩

క॥ సంకల్పరూపిణీ నీ
కింకరుఁడన్ గుహునిఁ గూర్చి కేవలకృపతో
నంకముఁ జేర్పుము తనయుని
బొంకంబగు జ్ఞానముద్రఁ బూర్ణత నీవే॥ ౪౨౪

క॥ ఏవేళనో యెచ్చోటనో
యేవిధినో మృతిని బొందు టెవ్వఁడెఱుంగున్
జీవుం డస్వాధీనుఁడు
దేవుండగుణుండు స్వేచ్ఛఁ దిరిగెద వీవున్॥ ౪౨౫

శా॥ ఈకాలంబని యిట్టిహేతువని లేకెట్లైన నాత్మార్థమే
పాకంబుంబొనరించిమించినియమాభావంబుగాఁ జేసిస్వర్
లోకాదుల్ తలక్రిందుఁజేయఁగలుగన్ రూఢిన్ స్వతంత్రాఖ్యవై
లోకైకావనదక్షతన్ దనరుసీలోన న్గురుండుండ శాం
తాకాంక్షన్ మదిలోఁ దలందనను నేలానమ్మిభక్తుండుమా॥

క॥ ఉత్తమపద మొసఁగెద వీ
వెత్తటి శివభక్తవరుల కెందును గరుణా
యత్తత దోషాకరునిన్
నెత్తిని నిల్పుటయె దెల్పు నిజముగనంబా॥ ౨౧౭

క॥ ఊరకవాదంబులచేఁ
బారము ముట్టంగలేరు పశువులువిశ్వం
బారాధించినచోనీ
యారాధన మగునఁగాదెయదియ మదంబా॥ ౨౧౮

క॥ నీ కృపఫలించుసర్వము
లోకమునన్ జంతువులకు లోలత యేలా
చీకాకుఁబొందనీయక
నీకై మరలింపు దృష్టి నిత్యము దేవీ॥ ౨౧౯

శా॥ సాఫల్యంబుగఁ జిత్తగింపు మనిన్ సత్సంఘమే లేదుము
న్నేకర్మంబు నశించెసాధుజనులన్ నిర్భాగ్యులిప్పట్టునన్
బైకొన్నంగనియూరకుండఁదగవా పాపాత్ములంద్రుంచివే
నీకై ప్రోవుము నీదు భక్తివరులన్ నిక్కంబుగాఁ గాళికా॥

క॥ మంగళకరమగు సచ్చి
త్సంగంబున శివుఁడుహరుఁడు సర్వజ్ఞుఁడు ని
స్సంగుఁడు భోగియునగు స
న్మంగళముభయులకు సర్వమంగళసాంబా॥ ౪౩౧

క॥ సహజంబై భయదంబై
యిహపరకల్పనలయందనే కంబౌనా
యహము పశువుంబట్టఁగ
నహానీకాఠిన్యమెన్ననౌ జగదంబా॥ ౪౩౨

క॥ పెంచిన దానిని దానై
త్రుంచుట యన్యాయమనిబుధుల్ పలుకుటయీ
కించిద్జ్ఞుల విషయముని
ర్వ్యంచనగతినిమెలఁగెడు శివకునీకగు నే॥ ౪౩౩

క॥ హేతువు సృష్టికిఁదెలియఁగ
మాతరమా ! విమల భక్తి మాతరమాంకా
దోఁపల్లీ నీ సత్కృప
చేత౯ గురుమూర్తికరుణచేత౯ దక్కు౯॥ ౪౩౪

క॥ మనమున జీవుఁడననుకొని
ఘనతిమిరమునందు నుండుగతినేమార్గం
బునుగనఁడు శాంతికంబా
నినుజూచుచు దక్షిణంబునియతాత్ముం॥ ౪౩౫

క॥ ఆరోగ్యభాగ్యములచేఁ గల్గిన
ధైర్యంబె భక్తియై పుఁదాల్చెను నాలో
నిర్యాణము పర్యంతము
కార్యము నీసేవ బాగుగాదే వాదే॥ ౪౩౬

క॥ జీవేశ్వర భేదంబుల
నావేశము కలుగఁగా నహంతను బెంపన్
నీవే కారణమయ్యున్
దేవి క్రీడింతువు జగతిన్ లయమందున్॥ ౪౩౭

క॥ అంబా నీకృప నాయిటు
లంబల్కెదఁ దనువు పులకలంబడయఁగ స
త్యంబుం బలుకుట నాలో
నింబలుకుటనా నిజముగ నీపలుకుటనా॥ ౪౩౮

క॥ అనియంబాస్తోత్రముఁ జే
సెను మంత్రియు బుద్ధిమతియుఁ జెవియొగ్గి వినన్
జనపతి తీర్థాదులఁ దాఁ
గాని కొనుమనిపనిచె వారిఁ గోవెల భక్తిన్॥ ౪౩౯

క॥ వరదుని కోవెలకవ్వల
నరుగుచు నేకామ్రనాథు నర్చించిరి వే
తిరువన్నామలయుఁ జిదం
బరమును దర్శించి పరమ వైష్ణవభక్తిన్॥ ౪౪౦

## —శ్రీరంగయాత్ర :—

క॥ శ్రీరంగంబే రంగము
సారంగధరుండు రంగసన్నిధిలోఁ గా
వేరీతీర్థంబును సం
సారోత్తారకములు మనసాయటుచనుమా॥ ౪౪౧

క॥ అని ప్రస్తుతించి నరపతి
చనియెను దక్షేత్రమునకు సతియును భట్టుల్
దన వెంట రాఁగఁ గావే
రిని గ్రుంకెను రంగనాథుఁ బ్రీతి భజింపన్॥ ౪౪౨

క॥ చనుచుండ నొక్క వైష్ణవుఁ
డనఘుల మువ్వురను నాపియడ్డముగా ని
ల్చెను ద్వారంబున దర్శన
మునకున్ గాసులనుఁ గోరి మూఢుండంతన్॥ ౪౪౩

క॥ అన్నంభట్టాగ్రహమునఁ
గన్నెఱ్ఱఁగఁ జేసి యిట్లు కఠినోక్తులఁ ది
ట్టెన్నంబిని నోడ లెఱుఁగక
యన్నంబెరుమాళ్లఁ జూచునాసన్ శ్రీశా॥ ౪౪౪

ఉ॥ దేవళమంత నీదియని దేవుఁడు నిన్నె కృతార్థుఁ జేయఁగా
నీవిధిమూర్తిఁ దాల్చెనని యేల భ్రమించెదు వెఱ్ఱికుఱ్ఱఁడా
జీవనమెట్టులో యనెడు చింత మఱంత కలంత పెట్టఁగా
సేవకుజీతగాఁడవయి సిద్ధులదూరకు మోసమౌ సదా

యావలమూర్తి నింగనుచు నైక్యమునొందెడు వారుధీరులీ
పావనభక్తకోటికిటు పాపముసేయుట నీవురోయుటా
గోవులు క్రుమ్మనెంచినను గోవిదుఁడింతయు నాగ్రహించినన్
దైవము తప్పఁజూచినను దాళఁగనేరికి శక్యమౌ నహో
కావుననింకనైన నుపకారముసేయుము భక్తపాళికిన్
వేవురు తిట్టిపోయఁదగ వేయిటు మోహముదాహముక్కటా
యీవికి నీకులేదు సరి యీశ్వరదర్శన మోఁపఁగాఁజుమీ
చేవగలాఁడితండనుచుఁ జెప్పుకొనన్మది నెట్లుగుందెదో
భావిదలంపుమాయసురభావము మానుచు శాంతిఁ బూనుమా
తావులులేవు జీవులకుఁ దజ్ఞులఁగొల్వుమునీకు మేలగున్
దేవుఁడు వేంకటేశ్వరుఁడు దిద్దెడు బుద్ధినిసిద్ధిఁజేసెడున్
సేవల సత్కృపన్నిలుపు నిన్నదనీయెడ నిల్చునిచ్చలున్ ॥

గీ॥ అంతనానంబి తోలఁగభూకాంతుఁడంత
రంగమునఁ బొంగిసేవించె రంగనాథు
బుద్ధిమతియును భట్టును ముందునిలువ
స్వామిఁగీర్తించె నృపుఁడిటు సరసఫణితి॥ ౨౨౬

శ్లో॥ మిత్రంత్వదీయాం శివసార్వభౌమః
సత్రంచసర్వం జగదంతరాత్మన్
చిత్రంకళత్రంచలనాత్మకశ్రీః
పుత్రస్తు సర్వోప్యశరీరఏవ॥ ౨౨౭

క॥ దేవా ! నీసేవయమా
కేవా ! భక్తాళిఁ బ్రోచి యిహపరములనీ
ఠీవా ! నవరసమూర్తివి
కావా భావమున నిల్వఁ గావఁ రావా !॥ ౪౪౮

క॥ మంచికిఁ జెడ్డకు భేదం
బించుకయును నాకు దోఁచదీవిటు స్వేచ్ఛన్
పంచించెదు లోకముక
ల్పించెదు భేదంబు తమము పెంచెదు రంగా॥ ౪౪౯

క॥ ఆపదలఁ గాంచునప్పుడె
నీ పదముల్ గాంచుచుంద్రు నిశ్చలభక్తిన్
శ్రీపతి ! భక్తులకెప్పుడు
నాపదలన్ గల్గఁజేసెదది హేతువుగాన్॥ ౪౫౦

క॥ ఆలించెద నీనాదము
మేలెంచెద భక్తతతికి మిథ్యావాంఛల్
చాలించెద సంసారపుఁ
గీలెంచెదఁ బూర్ణుఁడనయి కీర్తించెద నిన్॥ ౪౫౧

క॥ ఆ కీర్తన నీతోనే
నేకంబై యాడుచుండ నేకాంతమునన్
నీకృపచే నాకెందున్
లోకంబులు దోఁచవాత్మలో శ్రీ రంగా॥ ౪౫౨

క॥ శ్రీపతిరూపంబనిగా
కీపాపముఁ జూచి బ్రదుకు నెవ్వఁడు ధరలోఁ
బాపాత్ములుఁ బుణ్యాత్ములు
నీపాత్రలెవారియందు నేరములేలా॥ ౪౯౩

క॥ మాయలఁబన్నుట నీకే
న్యాయంబా మానుసట్టులా లోకంబ
న్యాయముగా బాధించుట
శ్రేయమయద్వయుఁడవగుటఁ జిత్తమ్మ! రంగా॥ ౪౯౪

క॥ కమలాపతి! నినుజేరఁగ
విమలాత్ముండైనఁ జాలువిజ్ఞతయేలా
భ్రమఁజెందరె నినుగానక
కుమతులు విద్వాంసులయ్యుఁ గోర్కెలఁదగులరే॥ ౪౯౫

క॥ కరుణారసభరణా భవ
హరణా త్వచ్చరణకమలజామృతపానా
చరణకుతూహలమతియగు
శరణాగతునకు శుభంబు శాంతియు రంగా॥ ౪౯౬

క॥ సాంబుఁడు నీమోహినిరూ
పంబుఁగని ప్రాకృతుఁబలె భ్రాంతికలుగఁగా
నంబయని వెంబడింపఁగ
సాంబుఁడు సర్వజ్ఞుడంట సత్యమె రంగా॥ ౪౯౭

క॥ వరముల కొఱకై యజ్ఞులు
వరియింతురు సరియనిన్ను వైరాగ్యమునన్
వరియింతురు గదప్రాజ్ఞులు
వరుఁడవు చిత్రంబు పురుషవరుఁడవు రంగా॥ ౪౫౮

క॥ లోకంబంతయు నీవై
వైకుంఠములోననునికి వలచినగతినే
నీకంటె వేఱులేదని
యేకమతిన్ దెలిసివలతునేకాంతంబున్॥ ౪౫౯

క॥ వైకుంఠంబుననుండియు
లోకములన్నిటిని నీవులోనడచిన యు
ట్లేకాంతంబుననుండియు
నీకళగాఁగాంచుచుందు నే విశ్వంబున్॥ ౪౬౦

గీ॥ కాలచక్రంబు తిరుగును గరుణమాలి
యదియు నీచేతిలోనున్న నాఁపవైతి
కారణంబెంచ స్వేచ్ఛనాక్రాంతుఁడవట
రమహృదబ్జాత భృంగ శ్రీరంగ రంగ ౪౬౧

గీ॥ తప్పుఁజేయుట మాపనితత్త్వబుద్ధి
నిచ్చిప్రోచుట నీపనిఁలచ్చిమగఁడ!
కాకఘూధుండు నిన్నెట్లుగాంచఁగల్గు
సాధుజన కల్పభూజ విస్తార తేజ॥ ౪౬౨

గీ॥ బ్రహ్మమైతివి హరిహర బ్రహ్మమై తి
లోకమైతివి దేవతానీకమైతి
పురుషుఁడైతివి స్త్రీయునపుంసకుఁడవు
దేవతా సార్వభౌమవైతేయ భీమ॥ ౪౬౩

గీ॥ స్వామియద్వైతయగు నీదుశక్తి నీవ
దానినెఱుఁగక మూఢుండు ద్వైతవనముఁ
జొచ్చినీదివ్యతత్వంబుఁ జూడఁడయ్యె
దాసహృదయ నళినపతంగ రంగ॥ ౪౬౪

క॥ కరుణాకర నారాయణ
పరమాత్మా యదుకులేశ భక్తాధ్యక్షా
శరణాగతకులశేఖర
వరదా మముఁ బ్రోవుగరుడవాహనరంగా॥ ౪౬౫

క॥ మాయాపాశము జీవుల
నాయాసముపెట్టికట్ట నంతర్ముఖుఁడై
గాయత్రిఁ ధ్యానించినఁ
బాయుఁ భవబంధమార్తబాంధవ రంగా॥ ౪౬౬

క॥ పావనియంతటివాఁడే
పావనుఁడగుటకునోయేమొ భక్తిఁ గొల్చెఁ
గైవల్యము మాకెటునిఁక
భావంబున నిల్వరా ర్తబాంధవరంగా॥ ౪౬౭

క॥ సారములేమి బుధులు సం
సారముదిగనాడినిన్ను సారెకుఁగొలువన్
ధీరత సర్వజ్ఞులుగా
పారముముట్టెదరు సకల బాంధవరంగా॥ ౪౧౯

ఉ॥ సారసపత్రనేత్రబుధసన్నుతిపాత్ర శుభాంగరంగ సం
సారభవాబ్ధితారకమస్వామి మహాత్మ త్వదీయపాదముల్
సారెకుమ్రొక్కి వేఁడెదను శాంతిని నింపుము నామనంబునే
భారముదోఁచకుండనిను భక్తినిగొల్చెడు భాగ్యమబ్బఁగన్॥

క॥ ఉన్నట్లుండియు నీవో
యన్నా! నిరూపు నీవయాలోకింపన్
భిన్నంబై స్వేచ్ఛా సం
పన్నంబగు విశ్వమగుదు ప్రబలతఁ దండ్రీ॥ ౪౨౦

క॥ నెపమెద్దియైనఁ గానీ
తపమునకున్ భంగమెపుడుఁ దద్దయుఁగలుగున్
దపసులకు నదియతోఁచెడు
నపమృత్యువుగాఁగదాని హరియింపుహరీ॥ ౪౨౧

క॥ తపమనఁగ నీదురూపము
తపమనఁగా నీవు ధర్మతత్త్వము తపమా
తపమనఁగా నమృతత్వము
సుపథము శ్రీరంగనిన్నుఁ జొచ్చుటకదిరో॥ ౪౨౨

క॥ గతులెన్నియైనఁగానీ
స్థితియొక్కటి యాటఁదపము సిద్ధించుట శ్రీ
పతి నీదుకరుణఁగాదే
పతితులఁ బావనులఁజేయు వ్రతమదినీదే॥ ౪౨౩

క॥ కలవలె జగమునుజూడం
గలవాఁడే తత్త్వబుద్ధికలవాఁడుకనన్
గలవాఁడు సర్వమీావని
కలవాఁడగు నీదుకరుణగలవాఁడు హరీ ! ॥ ౪౨౪

క॥ తపియింపఁ గృపనుపొందెదు
కపటంబున్ విడువశాంతి కాపాడెదవే
నెపముననైనను బ్రోచెదు
చపలతలేకుండఁ గొల్వఁజాలినరంగా॥ ౪౨౫

—మధురయాత్ర :—

తే॥ గీ॥ రంగవిభునిట్లు భక్తిమీాఱంగఁబొగడి
జంబుకేశ్వరు దర్శింప సాగిరవల
మధురకేగిరి మీానాక్షి మహిమఁగాంచి
సంచితార్థంబులెల్లను ద్రుంచివైచి
ముక్తివడసినయోగులు మునులుపొగడఁ
దెలిసి యుద్దేవికృపఁగడతేఱఁదలఁచి
భక్తిసేవింపఁ జనిరిప్రభాతమందు
బుద్ధమతివేడ దేవిని బొగడఁదొడఁగె
మంత్రవిదుఁడు నిరంజనమహావిభుండు॥ ౪౨౬

శ్లో॥ త్యక్త్వాదృశ్యమతీంద్రియే శ్రుతివచస్సారాత్మనైకాక్షరీ
మంత్రేణాత్మని వేదనం దృఢతరం కుర్వన్ పృథక్కర్మరతిమ్
స్వచ్ఛందం చరతీహ భక్తవరదో భూత్వా నితాంతం ముదమ్
ప్రాప్నోత్యేవ గురూత్తమాంఘ్రియుగళధ్యానైకపారీణకః॥

క॥ మనమున నితరము దలఁపక
నినుఁ గొనియాడెదను మంత్రనిచయస్మరణన్
ననుగురుభక్తులవుఁ గాము
జననీ నీపాదపద్మషట్పద తతినిన్॥ ౪౭౮

క॥ తాపత్రయమునఁ బొరలుచుఁ
గాపాడు విభుండు లేనిగతి శంకలచే
నీప్రాపుఁ జేరరు గదా
పాపంబవ్వారి బోధపఱచుము దేవీ॥ ౪౭౯

క॥ కాంతారమనాబలమగు
శాంతిన్ బ్రహ్మాస్త్రమంత్ర జపమున సంపా
దింతున్ నీపదముల మో
దింతున్ గురుభక్తి భగవతీ త్వత్కృపచేన్॥ ౪౮౦

క॥ నీచిక్కులు వేషక్కులు
నీచందంబంద మెఱుఁగనేర్తునె నాకా
లోచనమిమ్మిఁక మిమ్ములఁ
జూచెద సంశయము విడఁగఁ జూచెదనంబా॥ ౪౮౧

క॥ నినునమ్మి వానిజనసము
ఘనదోషసమన్వితంబుగానున్ననువే
కనుసఫలత్వము సత్వం
బని తెలిసితి సర్వమీశావరుని తెలిసితింగా॥ ౪౮౨

క॥ ఎన్నివిధంబుల వెదకిన
నున్నదిమాకొక్క తల్లి యుగ్గుంబెట్టన్
గన్నదిమమ్మందఱుం దా '
నున్నదిమాక్రీడఁ జూడను త్సాహముతో॥ ౪౮౩

క॥ కుక్కలఁబందులఁగనుగతిఁ
జిక్కులలోఁ బొరలుచుండుజీవునిగనుచోఁ
డెక్కనుభవముఁ జిక్కక
చక్కని నీచక్కికవలసాయుజ్యంబే॥ ౪౮౪

క॥ తనతపమున సర్వంబగు
ననునాస్తికుఁజేరరాదహర్నిశముం దా
ననుమదముడిగి భజించినఁ
గనుఁద్వాత్కృపఁగార్యసిద్ధి ఘనుఁడు మదంబా॥ ౪౮౫

క॥ అంబానీ సత్కృపచే
తంబరమార్గంబు దెలియఁదగు ననుఁడిల మా
నంబుంభజియించుచు సుల
భంబుగసకలంబుఁ జూచుబ్రహ్మంబుగనే॥ ౪౮౬

క॥ జననీదయఁ జూపుము నీ
తనయుఁడనే ఁజేయుతప్పు దలఁపకుమొదలో
జననము మరణంబెఱుఁగని
ఘనపథమ్మున నిల్పినన్ను గావుము వేగన్॥ ౪౮౭

క॥ సంకల్పరూపమున హృ
త్పంకజమున నిల్చినీవు బహుభంగులనా
శంకలఁ బాపెదుజన్మం
బింకన్ రాఁబోదు తల్లి యీయాభ్రాంతిన్॥ ౪౮౮

ఉ॥ సారవిహీన సంసరణ సాగరమీఁదఁగనేరిశక్యమం
బాగొనసేసి బంభరమ్మునై భవదీయపదాబ్జమందు సం
చారముఁ జేసి మ్రొక్కెదను శంకరతత్త్వవిశారదత్వమే
తీరున నైనఁ గల్గునటుదీవనలిచ్చుచుఁ జేర్చుపారమున్॥

క॥ బ్రహ్మస్వరూపిణీసు
బ్రహ్మాగ్ర్యాంతః కరణనివాసిని జననీ
బ్రహ్మవిదివినుత బగళా
బ్రహ్మపదంబిచ్చినన్నుఁ బాలింపఁగదే॥ ౪౯౦

క॥ పరమాప్తుల భజియింపని
నరపశువులఁ జూచి తల్లి నవ్వకుమమ్మా
నరపశువుగఁ దనుఁగనఁగొను
పురుషుఁడు శ్రీసాంబశివునిపుత్త్రుఁడు కొమ్మా॥ ౪౯౧

38

క॥ సేతువు సంసారాబ్ధికిఁ
బాతకహర మార్యమతము భగవద్భక్తి
ప్రీతికరమగుట సాధులు
నీ తత్త్వంబరసి ముక్తినిరసింతురుమా॥ ౪౯-౨

క॥ లీలామూర్తులఁ దాల్చెదు
నీలోనీ విట్టులాడనేర్చెదు నీవే
పాలించెదు చాలించెదు
కీలెఱుఁగని జీవులు పరికింపరు భ్రాంతిన్॥ ౪౯-౩

క॥ తనమార్గము తాఁబట్టుచుఁ
గనుదెఱచియు మూసియైనఁ గల్లజగంబుల్
కనకుండు ధీరుఁడంబా
నినుఁగను నీలోననుండు నీవైయుండున్॥ ౪౯-౪

క॥ అమృతంబులు సమమయ్యెన్
విమలతపంబునను గాచి వేయఁగవేత్తై
యమృతముఁబోలుట జడమగు
నమృతంబమృతంబయగు నుమానీకృపచేన్॥ ౪౯-౫

క॥ పొగరెక్కిన జీవులనిలఁ
దగుదువువంచింపఁ బిదపధన్యులఁ జేయన్
నగుబాటుఁ జేయకుమునా
దగు జీవనము నగరాజతనయా సునయా॥ ౪౯-౬

క॥ నినుగొలుతు శివునిఁగెలుతున్
ననునీకళగాఁగఁజూతు నావనోనర్తున్
ఘనగురుని, దేవి, భక్తుల
నినుమనమునఁ గట్టివైతు నీవై నిలుతున్॥ ౪౯౭

క॥ జీవత్వశంకఁదగిలినఁ
సేవల సద్భక్తిఁ బ్రణవకీర్తన నీతోఁ
గైవల్యమబ్బు నవ్వల
జీవుండేగాఁడు భక్తశేఖరుఁడంబా॥ ౪౯౮

క॥ ఓంకార రూపిణీ హృ
త్పంకజమున నిల్చి పరమభక్తులఁ బ్రోవన్
శంకలఁబాపంగని నిను
శంకరియని పిల్తుఁగొల్తు శశ్వద్భక్తిన్॥ ౪౯౯

క॥ పుల్లియగాలికి నిటునటు
నల్లాడెడురీతి జీవుఁడల్లాడుఁగదా
పెల్లగునిజకర్మంబునఁ
దల్లినీకృపనునిలిచి తరియించుఁగదా॥ ౫౦౦

క॥ నీలీలలోక జాలం
బౌలేయని భక్తిశాంతి నానందింపన్
దాలేమిఁ దన్మయుండై
క్రీడించున్ యోగి ముక్తికేళిఁజెలఁగించున్॥ ౫౦౧

క॥ ఎద్దేనిఁ జేయఁగలనీ
యొద్దిక గనుఁ గొనుచు జీవులుత్సాహముతో
నెద్దులవలె సంసారము
దిద్దదరేమందు వారి తెలివి మదంబా॥ ౫౦౨

క॥ అమ్మాయనియెద నీలో
కమ్మాయనియెద మనియెద కనకాంబరునీ
విమ్మనియెడుగదము శ్రీని
వాస్మనియెద శాంతనాత్మ నుత్తమగోష్ఠిన్॥ ౫౦౩

గీ॥ వినుతిగావించి మీనాక్షి వేవిధముల
సేతువునఁ గ్రుంకి కాశికిఁ జేరఁదలఁచి
దర్భశయనంబు గడచిరి దారిలోన
క్షేత్రమహిమలు సెప్పుచు సేతుపర్ణ
సము సకుఁగడఁగెను స్వప్నుఁడంతటయనంత!॥ ౫౦౪

క॥ సేతుస్నానము జనులకుఁ
బాతకహారమంచుఁ జెప్పఁబడుగదస్మృతులన్
సీతారాముని దరిజ
మాత్రమున దవెలయనామహిమంబుల్॥ ౫౦౫

క॥ అనియుందుఁ గ్రుంకులిడిరట
జనపతిబోధలఁగఱపుచు సంతర్పణమున్
బొనరిచి దక్షిణలను బె
ట్టెను ద్విజులకు నారలు పొగడిరి స్వప్నునటుస్॥ ౫౦౬

క॥ సేతుస్నానంబయ్యెన్
బ్రీతిన్ శ్రీరామలింగ విభుఁగని కాశీ
క్షేత్రంబుఁ జేరవలయున్
యాత్రాక్రమమిదియయనుచు నటుఁ జేసినొగిన్ ॥ ౫౦౭

—కాశీయాత్ర:—

క॥ ఆనందకాననంబునఁ
గానందగు ముక్తిశివుఁడు కైవల్యంబీఁ
దానై తారకమంత్రం
బీనున్నాఁడనుచుఁబలికి హితముగ నృపుఁడున్ ॥ ౫౦౮

శ్లో॥ గంగాతీరే సకలశుభదే కాశికాయాం ముక్తిమీశం
నిత్యంధ్యాత్వా పరమపదవీప్రాప్నువంతో మహాంతః
త్యక్త్వాచారా బుధజననుతాస్సిద్ధసంకల్పయుక్తాః
మోదంతే తే శివగురు కృపాపాంగ దృష్టిప్రసాదే॥ ౫౦౯

ఆ. వె. ఢుంఢిశేఖరుండు బిందుమాధవుఁడిందు
నుండు లోకనోకరుపొంది సర్వ
జంతువులకు రామమంత్ర విరాముక్తి నీ
నంత్యకాలమందు నైక్యమంద॥ ౫౧౦

క॥ కాశీ! సకల శుభోదయ
కాశీ! భవలతలఁగోసి రయమునఁ బెంపు
మ్మా శంభుపదంబులఁగను
దాశీర్వాదంబుఁ జేసి యభయమీవమ్మా॥ ౫౧౧

క॥ ఈకోవెలలో భక్తులఁ
కాఁకలిదీర్పంగ సాదముంబయొయిచ్చున్
గాకులవలెఁ బరపిండం
బీకష్టాత్ములు భుజింపనేలన్ జాలిన్॥ ౫౧౨

క॥ పొట్టకుఁ బెట్టెడు ముద్దం
బెట్టెడు నాస్తికులనెపుడు ప్రీతింబదముల్
పట్టి భజించెడువారికిఁ
జెట్టయొగాకెట్లు మేఁలుచేకురుఁ గాశీ॥ ౫౧౩

క॥ పొట్టంగొట్టకయన్నము
పెట్టుచుఁజీవాట్లు లెస్సఁబెట్టుచు మనముల్
గట్టుచుఁ బుట్టువుఁగడవం
బెట్టెను పట్టెల్లఁ బ్రోచిపెంచెడు కాశీ॥ ౫౧౪

క॥ మాటలు ధనకోటులుభువి
బూటకములు మోసపుచ్చుబోఁటులు లలినా
నాఁటికిదాఁటెడు నీటులు
కోటలు సుఖయింప నేటికో శివకాశీ॥ ౫౧౫

క॥ నేఁటికిఁగంటిని ముక్తిక
పాటము దీయంగ మేలుపాటము జగముల్
దాఁటెడు బాటయు వెలిలో
నోటికి తాళంబు వేయునుతచరితులనున్॥ ౫౧౬

క॥ బహిరంతరములఁ జూడక
యహహా యిఁకనేమిసేయనౌనను శంకన్
దహతహపడకుము జీవా
యహింశయునునిత్తోడ నైక్యమందెదుదృక్కై॥ ౫౧౭

క॥ లింగనిఁగని లింగనియా
లింగని యాలింగని గురులింగనిఁ గనిలీ
లంగనె లింగశరీరము
భంగము జీవాత్మయోగభంగిని లింగా॥ ౫౧౮

క॥ త్రిపథగవై భక్తులను భ
వపయోనిధిఁ ద్రోయక హరిపదమొసఁగంగా
సుపథముననిల్పిప్రోవ శి
వపదముఁ జేర్చెదవు పొగడవశమా గంగా॥ ౫౧౯

క॥ శ్రీశుండును శ్రీశుండున్
గాశిని వసియించుచుంట గంగయునుంటన్
గాశీవాసంబొసఁగెడు
నాశములేనట్టిపదవి నరులకుననుచున్॥ ౫౨౦

క॥ రంగత్తరంగలేఖా
భంగీకృతరాగతాళభావజ్ఞాంగన్
మంగళకరనిజకరనిక
రాంగీకృతసహృదయాంగనాడిరిగంగన్॥ ౫౨౧

క॥ గంగాస్నానముఁ జేసిరి
గంగాధరుఁ బూజసేయఁ గదలిరి పిదపన్
సంగీతకళానిపుణులు హా
రుంగని నృత్యపు గృప్పను పూజిగఁ బోగడేవా॥ ౫ ౨౨

శ్లో॥ దినకరాబ్జపూర్ణతారేశలోచనమ్
ఘనయోగి హృదబ్జనివాసినమ్
సరసిజాసన కేశవసేవితమ్
సుగుణమ్ గిరిజేశమహమ్భజే॥ ౫౨౩

శ్లో॥ భజామినిత్యం భగవంతమాద్యమ్
స్మరామిముద్దేశికమంత్రరాజమ్
కరోమి భక్త్యా ప్రియమేతు సర్వమ్
శివార్చనంచాత్మని వేదసంగత్॥ ౫౨౪

శ్లో॥ అపరాధశతంమయాకృతమ్
కృపయాశంకర పాలితం త్వయా
సతతం తవదాస్యమీప్సితం
మమసత్యంకురు తత్త్వమాత్మనః॥ ౫౨౫

ఆ. వె అయ్యశక్తి శక్తి యారామమారామ
మంబరంబు జూడనంబరంబ
రేకుమాకుఁదెంచ నీవుమాకుండయ్యె
శబ్దశాస్త్రసూత్ర జాలరచన॥ ౫౨౬

కం॥ సాంబా! సరసాంబా! నే
మంబా! సుగుణాంబ! రామమంత్రంబా! జ్ఞా
నంబా! సత్యంబా! మా
యాంబరము! స్వబలంబ! నీవు! నానందంబీ॥ ౨౭

కం॥ నీపదములనుసరింపక
యాపదఁగడవంగశక్యమా! తెలియమినీ
పాపము చేసినపాపము
లోపికమున్నించియేలుకో పరమేశా॥ ౨౮

కం॥ సకలము నీవశవయ్యున్
సకలాత్ముల మమ్ముఁజేయు సంసారాబ్ధిన్
సుకరముగ దాఁటఁజేయఁగ
సకలము వర్జించినావు సకలకలాపా॥ ౨౯

కం॥ భక్తులఁగూడుచు నిన్నున్
భక్తుల హృదయంబుఁదెలియఁ బట్టదనుయథా
శక్తిగ నీప్రేరణనా
సక్తిన్ వాంఛింపఁగు భిక్షుచాలునుమేశా॥ ౩౦

కం॥ పతితుఁడనై వెతలంబడి
గతినీవని నమ్మి ముక్తికాంక్షన్ జమీన్మా
యంతరముమఱచి భజించెద
సతతము నిజపదమునొసఁగు స్వామివినీవే॥ ౩౧

క॥ తెలుపకయుండుట తెలుపుట
తెలియుటదే వేచ్ఛ పరులు తెల్పఁగ తెలియన్
పలచుట కలచుట మనమని
తెలిసితి బోధాకృతినిను ధీరశరణ్యా॥ ౫౩౨

క॥ కమలాహితచూడామణి
కమలాహృదయేశ మోక్షకమలాధీశా
కమలభవయోగివరహృత్
కమలనివాస సుమనఃప్రకాశ మహేశా॥ ౫౩౩

క॥ తెలిసినపిదపన్ జలనము
పలుచనన్ విడిచియుంట పరమాత్మన్
గలిసిన పిదపన్ జలనము
తెలియమినీభజనమంద్రు ధీరశరణ్యా॥ ౫౩౪

గీ॥ అజ్ఞతాలాంఛనుండు పృధాభిమాని
తన్నుఁగాపాడుకొనఁగ దాఁదల్లడిల్లు
నంగరక్షులలక్షల నమరిచికొను
జిక్కి తాఁబన్నువలలఁ దాఁజిక్కుచుండు
మ్రుక్కుచుండు దేవతలను మూఢభక్తి
భయముసర్వులయందు సంశయము నయము
కలిగికల్పించుకొను సర్వకాలమందు
లేనిసంసారభారంబు దీనగతిని

మాటిమాటికి దిగ్గునమరలుఁదఱలు
జీవుఁడివ్విధినజ్ఞత దేవులాడు
సర్వమీవను గురుబోధ శాంతినొందు
నీవురక్షింపఁ దలఁచిననిముసమందుఁ
దనదుయత్నంబులన్నియు దబ్బరనుచుఁ
దెలిసివర్తించు నీపాదజలజభక్తి
ముక్తుఁడయ్యును సంసారమునఁజరించు
నీదుభక్తులచరితముల్ నిఖిలలోక
పావనంబులగును నీకృపావశమున
నుండిలేకుండి నీలోననుండి యిట్లు
పండితుండగు బరమభక్తుండొకండు
కనకదుర్గామహేశమాకాశకేశ॥ ౫౩౫

గీ॥ నీకు వేఱైన వస్తువులేకయునికి
నీవు నీలోనఁ గ్రీడింపజీవుఁడెవఁడు
పుణ్యపాపంబులనుఁజేయఁ బూనుకొనఁగఁ
సుఖములను దుఃఖముల లెక్కచూచుకొనఁగ
బక్షుపాతివిగానెన్నిపలుకుకొనఁగ
నిచ్చవచ్చినయట్లు చేయించిచేయు
నీకునియమముల్ కల్పించు నేర్పుకొలఁది
కొరపుట్టు దరిద్రమనోరథంబు

దేశికోత్తమ పుత్రుఁడీయాశ లేమి
నాశరహితపదమున ననారతంబు
నుండు నీపాదజలజమందూర కెట్లొ
కనకదుర్గామహేశ భక్తప్రకాశ। ౧౩౬

ఉ॥ ఉండినయట్టులుండుఁ దనువుండిననుండునుగాక దానిచే
నుండునె యీతిబాధ లవియూఁదుచులోకముజ్ఞానవహ్నిలో
మొందుగ వేల్చుధీరునకు మేటితపస్వికిఁ బూర్ణబోధద
గ్ధుండుసదాప్తమూర్తికిఁ బ్రపూర్ణునకాత్మునకంబికేశ్వరా॥

క॥ ధర్మాధర్మజ్ఞానము
ధర్మము జీవునకు జీవదశతొలఁగినని
ష్కర్ముండై తద్ద్వంద్వము
నిర్మలహృదయమునఁ గెలుచునీవై నిలుచున్॥ ౧౩౮

గీ॥ సర్వథా సదా సర్వత్ర సమరసంబు
శాంతి త్వత్పాదభక్తసంసర్గమిమ్ము
ముక్తిఁగాంతుము నీపాదములను హేశ
సచ్చిదానందరూప విశ్వప్రదీప॥ ౧౩౯

గీ॥ ధర్మభేదంబుచేత స్వాతంత్ర్యసిద్ధి
కలుగుననిభ్రాంతి జీవులగలఁతపెట్టు
ధర్మభేదాన నింద్రియతతికి నెందు
దేహిస్వాతంత్ర్యమున్నె సుధీశరణ్య॥ ౧౪౦

గీ॥ సైకమును గప్పనేర్పదినీకెచెల్లుఁ
గాక యివ్విధిలోకులు కాకులట్లు
లేకిపోకడల్ పోదురే కేకలిడుచుఁ
గనకదుర్గాను హేశయాకాశకేశ॥ ౯౪౧

క॥ కాలంబేశూలంబై
జాలియ లేకుండఁ బ్రజలఁ జంపఁగఁ జొచ్చెన్
శూలీశూలంబేలా
మేలా భక్తాళిఁ బ్రోవమికళయె సాంబా॥ ౯౪౨

క॥ యోగవియోగంబులలో
రాగవిరాగంబులు చతురత్వముతోఁ బా
గోగుల్ మఱచుచు వలచెడు
రోగికిఁ దగునీచరణసరోజము నువిలన్॥ ౯౪౩

క॥ కలఁడో లేఁడో తెలియఁడు
తెలియుచు తన్నితరు లట్టిధీసనకును నీ
కిలసామ్యంబమరంగాఁ
గలదా పరమార్థమొందఁ గైలాసపతీ॥ ౯౪౪

క॥ ఎయ్యదికర్తవ్యంబని
యుయ్యలలోఁ నూఁగుగతినినుందునుమనుజుం
డయ్యా! తెలియమినా కా
దయ్యా! నీకరుణలేమి నవ్విధియభవా॥ ౯౪౫

గీ॥ ఐక్యసిద్ధినిఁ బూర్ణత్వమందుఁదలఁప
విధినిషేధంబులేలేవు బుధులకునిల
జ్ఞానికజ్ఞానికొకభంగి జరుగుచుండు
జ్ఞానమునశాంతి భ్రాంతి యజ్ఞానకలన
జ్ఞానులను కర్మతంత్రులఁగలుగఁజేసి
యన్వయవ్యతిరేకములందు స్వస్వ
రూపదర్శన ప్రాప్తసద్రూపుఁడైన
దేవుఁడవు నీకెగాక యీదేహిదేహ
ములు పరులకగునె శరణముగురుపదము
గాఁగనమ్మిన సాధులఁగాచుతల్లి
మమ్ముఁబాలించునున్నిద్రమౌనముద్ర
నిన్నుఁగూర్చెదు వేడుక నిజముసాంబ॥ ౫౪౬

ఆ. వె. ఉల్లమన్యదేవు నొల్లదేమందుదా
నూరకుండునొకట నూరునొకట
రోటరెంటనిల్చు రోకలిచందాన
రజతగిరినివాస రామదాస॥ ౫౪౭

గీ॥ నిముసమేనియు నెడమీక నిర్మలుండు
ప్రణవమంత్రజపమున నీపజ్జనిలిచి
తనకునితరులకేకత్రతారకంబు
కల్పనముఁజేయు మహిమంబు కలిగిమెలఁగు
నీదుకరుణను గురుమూర్తి యాదరమునఁ
గనకదుర్గామహేశ యాకాశకేశ॥ ౫౪౮

గీ॥ వేదసారంబు ప్రణవమై వెలుఁగుచుండ
లంకెవేయించు జీవాత్మలకుగురుండు
దానివెలుఁగున బలమున ధర్మబుద్ధిఁ
త్రిపుటి సంతత మేకాకృతిఁగనొనర్చు
భక్తవరుఁడెందు నీపాదపద్మమందు
భక్తపాలనదక్ష కృపాకటాక్ష॥ ౧౪౯

క॥ తెలియనుగద బాల్యంబునఁ
దెలిసియునీబాలుఁడైతి ఁదెలియఁగవలెనా
తెలియఁగలనా వేత్తై
తెలియఁగ వేఱొండుగలదె త్రిపుటియునీవే॥ ౧౫౦

క॥ రజతాద్రిఁ వసియించుట
గజగమనఁ శక్తి భార్యగవరించుటయుఁ
గజవరదుని భజియించుట
భుజగాభరణంబు భిక్షముంగోరుటనా !॥ ౧౫౧

క॥ ఉన్నదినీవనిదృఢముగ
కన్నఁ వేఱొండుకోర్కెకలుగునెతానే
మన్నఁ విన్ననునెట్టులఁ
నున్నను నీవనుచుముక్తుఁడుండును మేశా॥ ౧౫౨

శా॥ నీకై చూపులు నిల్పఁగా జపనిషన్నవ్యూహము బ్బాయునో
నైకల్యంబుజనించె లోకమున నా వాంఛేరె సర్వంబుమీ
శ్రీకారేకృపఁ జూపుమీతనయునిన్ శ్రీశా యుమాభక్తులన్
నీ కన్నన్ గురుఁ జెన్వఁ డంబకొ యక్కై నీతత్త్వముం దెల్పఁగన్॥

క॥ స్వాతంత్ర్యంబధికారికి
నీతంత్రం బెట్లొ యట్ల నీమనికి నిచ
స్వాతంత్ర్యము దియ యీయఁగ
నోతండ్రీ వెట్టిమేల నుభయము నీవే॥ ౨౨౪

క॥ దైవంబని పౌరుషమని
జీవుఁడిల భేదబుద్ధిఁ జింతించి చెడున్
దేవుఁడీఘటమునఁ దాఁ
జీవుండై నాఁడటంచుఁ జిక్కుఁ హరించున్॥ ౨౨౫

ఉ॥ ఎన్నటికైన నీపదములే భజియింపఁగ వేడ్కలోనమా
కున్నదినిక్కవంబయటులున్నది నీదయదానిఁ బ్రోవఁగా
నున్నదినీవొకండనను నూరకత్రిప్పకుమన్న భక్తిసం
పన్నునిఁ జేయుమన్న యనుమానముపీడి భజింతునిన్ను నో
పన్నగభూషణా పరమపావనపావనభక్తజీవనా॥ ౨౨౬

గీ॥ చేతశ్శ్రద్ధానదీశుద్ధచిత్తజలము
లందునభిషేకమొనరించి యధికభక్తి
దినము నా మాపురీహృన్నళినసునిష్ఠ
మణినిభాత్మలింగంబు సమాధికుసుమ
ములను బూజింతు మనుపమ్మముఁ నన్ను ముంతు। ౨౨౭

క॥ శంకరమూర్తినివారక
పాంచాలశరీరమిలాశముజ్వలయసమ్
బంకాదిమిత్రమధర్శ
శాంకరధరమహాంభజామిసాంబశతసహ్స్ ॥ ౫౧౮

క॥ ఈశమనీశం పూర్ణమ్
దేశికమూర్తింభజామిదీనార్తిహరమ్
శ్రీశాత్మకమాధ్యంభవ
నాశంకరమఖిలభక్తనాదనమనిశమ్ ॥ ౫౧౯

క॥ అంగజకేశవహేతిద
గంగాధరకందర్పగర్వహారసయనాశా
మాంగబాలకృతదేహా
లింగాకృతిసర్వభాలలాంఛనదేవా ॥ ౫౨౦

క॥ శ్రీపశ్చోప్తనిపధ
సపుండిభకు బుధస్థానసమును
నాగభుజంగయోగముసకప
దేవ్రక నిజహృదయసీమనిలనిప్రకాశ ॥ ౫౨౧

క॥ శ్రీశంకరరూపముభవ
నాశంకరసుభయుగంబునానాలయముల్
భాశంకత సపాయిని
కేశవసుతముగుహనవముర్తింతసదా ॥ ౫౨౨

[నిరంజనాదు లయోధ్య దర్శించుట]

క॥ గయుఁడును హరిద్వారంబట
నియతిన్ సేవించి గంగనీరముఁబట్టన్
దయముసఁబ్రయాగఁ జేరిరి
యయోధ్యారామపురినిగని యానందింపన్॥ ౧౬౩

క॥ చనిరాముని సేనంగని
కనిరానందంబు భక్తిఁగనిరౌరా! ము
క్తినిఁగని రచ్చెరువందిరి
కనదుర్లభమిట్టిభక్తి కలిలోననుచున్॥ ౧౬౪

శా॥ ఏఁడీరాముఁడుచూతమన్నఁదరమా! యీరేడులోకంబులన్
బాడింపప్పకసర్వమూర్తులోకఁడై పాలింపుచున్నాఁడు లో
వాడన్ మోహము వర్ధిలంగఁదపమున్ వైరాగ్యసంపన్నుఁడై
తాడక్కుల్ విడువంగమెచ్చుకొనుచున్ దాదాత్మ్యమిచ్చుంగదా

క॥ చనియెనురామవిభుఁడని
మనము వసంశయముమాని మాధవభక్తిన్
వనచరులయ్యు నయోధ్యన్
గనిపాలించెద రిఁకేమికావలయునిలన్॥ ౧౬౬

క॥ అనితద్భక్తినిమెచ్చుచు
వినుతించెను రామచంద్రు వేవిధములన
మ్మనుజపతిభక్తిరసమది
తనతనువున్ దాల్చినట్లు తద్దయుఁబ్రీతిన్॥ ౧౬౭

ఉ॥ రాముఁడు సద్గురుండు రఘురాముఁడు తండ్రి భవాబ్ధిదాఁటు వో
రాముఁడు కర్ణధారుఁడు విరామము నిచ్చును రాముఁడాత్మకున్
రాముఁడు సర్వకామదుఁడు రాజిలు సర్వముఁ దానయై పరం
ధాముఁడు నిత్యరక్షణి యధర్మముఁ బాయనిభక్తకోటికిన్॥

శ్లో॥ శ్రీరఘుకుల సోమం సీ
తారామం జీవ! దశరథాత్మజమాద్యమ్
సారాకారం సకలా
ధారం వాయ్వాత్మజవరదం భజ సతతమ్॥ ౫౬౯

క॥ రామా! భామయు! సోమా!
తామా! సత్త్వము వివేకధామా! అటవీ
సీమయు! ప్రేమము! మేమా
వేమారుం దెలియఁజెప్పవే! శ్రీరామా॥ ౫౭౦

క॥ శ్రీరాముని పాదంబే
సారము సకలేప్సితార్థ సంగ్రహ మఖిలా
ధారము గతభారము సం
సారము శరణంబు సాధుసరసాళికిలన్॥ ౫౭౧

క॥ నీకొఱకై నీవేవే
ప్రాకటభయభక్తులొందఁ బాలించెదవం
చీకొంటెయూరకుండన్
జేకొనుమీసుతుని బ్రోవఁ జింతా కేలా॥ ౫౭౨

క॥ నాతప్పా నీతప్పా
సీతమ్మదిగాని దీనిచిత్రంబప్పా
కౌతుకమునని జేర్పఁగ
సీతమ్మకుఁదెలియఁజెప్ప శ్రేయంబొప్పన్॥ ౫౨౩

క॥ ఏదయస్వామీ నీదయ
రాదయనామీఁద రామరామా యింకన్
బోదయనామనమెందున్
లేదయ వేఱొక్కపదము లేదయ రామా॥ ౫౨౪

ఆ. వె. ఒక్కఁడయ్యు నీవు పెక్కుమూర్తులుగాంచ
శక్తిగల్గె దేనయుక్తిగల్గె
నట్టిదానిఁ గొసఁగుఁడుంబా ప్రసాదంబు
రఘుకులప్రదీప రామభూప॥ ౫౨౫

క॥ శివశక్తుల నెవఁడేనియు
నవినయముగ భేదబుద్ధి నర్పించినచో
భవముఁ దాఁటం జాలఁడు వారిధి !
శివకేశవభేదబుద్ధి చెఱచును గాదే॥ ౫౨౬

క॥ భయమే భక్తికి హేతువ
భయమిచ్చుట నీదుసుస్వభావముగాదే
నియతింగొల్చినయంతనె
దయయే మనముండకున్న ధన్యత రామా॥ ౫౨౭

క॥ వేదాంతసారమది నీ
పాదాబ్జమునందునిల్చి బంభరమైయా
స్వాదనఁజేసెద నేనిఁక
నీదయ శ్రీరామరామ నిర్మలనామా॥ ౫౨౮

క॥ తాళంజాలము జాలము
మేలా గోపాలబాల మిథ్యావాదం
బేలాచాలింపుము నీ
జాలముదయ నేలుము మనజాలముకృష్ణా॥ ౫౨౯

క॥ రాముండని కృష్ణుండని
నీమహిమలు తెలియలేమి నీనామములన్
గామింతురు వేర్వేఱుగ
రామా! శివరామ కృష్ణ రామారామా॥ ౫౩౦

క॥ నామంబేటుఁగొనర్చెన్
నీమహిమలు నిన్నుఁగూడి నిలుచునుగాదే
ప్రేమించిన ప్రహ్లాదున్
భీమాకారంబు బాధపెట్టెనె రామా॥ ౫౩౧

క॥ కోఁతులుపోరెనునీకై
నాతియొసలపించె నిన్ను నయముఁగ దానన్
భీతిజనిరింపఁగఁగట్టితి
సేతువుకపినయనిఁగూడి చిత్రము రామా॥ ౫౩౨

క॥ నీకార్యము సాధింపఁగ
లోకైకగుణుండు హనుమఁడు లోకములోనన్
నీకున్ భక్తునిఁబలెఁడా
నాకారముఁదాల్చెఁగాదె హనుమంతుండై॥ ౫౮౩

క॥ మీకిరువురకున్ భేదము
లేకుండుటఁదెలుపు నిట్టిలీలలు చేయన్
మీకెప్పుడు శివరామా
కాకున్నన్ మిమ్ముఁదెలియఁగలరే లోకుల్॥ ౫౮౪

క॥ పంచాక్షరి జపియించెను
పంచాస్యుఁడు రామమంత్రపఠనముఁ జేయన్
సంచితములు ప్రమాదఁగనో
పంచుట మంత్రద్వయంబు ప్రభువులు రామా॥ ౫౮౫

క॥ నీలీలలద్భుతంబులు
ఫాలాక్షుఁడు పద్మజుండు భక్తుండెఱుఁగున్
శ్రీలలనారత్నమెఱుఁగు
బాలుండేమెఱుఁగుఁ దెలియఁబలుకు ముకుందా॥ ౫౮౬

ఆ. వె. నిన్ను నమ్ముచుంట నీపాదపద్మముల్
గొలుచుచుంట దేవిఁదలఁచుచుంట
మాయఁబఱచునంట మాకేమిరాతంట
రఘుకులప్రదీప రామభూప॥ ౫౮౭

సీ. రామచంద్ర గురుండ రాజీవనేత్రుండ
శ్రీకరుండ విబుధశేఖరుండ
శంకరునిసఖుండ సత్యస్వరూపుండ
భక్తబాంధవుండ పార్థివుండ॥ ౫౮౮

ఆ. వె. చిక్కులేనియట్టి జీవనమొక్కటి
చక్కనైన త్రోవదిక్కుఁజూపి
ఇతరలోకసురయనీ వెంతకృపనీకు
రవికులప్రదీపరామభూప॥ ౫౮౯

గీ॥ నిన్నుఁగాంచిన దాసుండు సన్నుతించు
లోకమంతయు నీవంచు నాకళించు
కాని ప్రపంచములోఁబడి కష్టమొందు
దేహతాప [illegible] నీము॥ ౫౯౦

ఆ. వె. రామచంద్రపాదరాజీవమకరంద
పానమత్తభృంగబంభరంబు
[illegible]దముసముదమందెఁ బడె ముదముసందె
రవికులప్రదీప రామభూప॥ ౫౯౧

ఆ. వె. నిన్నుఁ జేరఁగోరి మిన్నకుండినవారి
సంశయంబు పాపసంచయంబు
నాశమొందుగాక యాశతో జీవతా
[illegible]గుచున్న [illegible]ముసున్న॥ ౫౯౨

ఆ. వె. నిన్నుమఱవఁదోఁచు నిక్కంబువిశ్వంబు
దానిమఱవఁదోఁచె నవపుర మేశ
నన్ను నేనుమఱచియున్నవంతయునీవు
దేశి కేశ సకలధీప్రకాశ॥ ౫౯౩

ఉ॥ ఆసకు మేర లేదు తనునా క్షణభంగురముందు సౌఖ్యమా
వీసము గానరాదు తగవే దయలేదన ధాత కాతఁడున్
జేసినటీశ్వరేచ్ఛ వలచేఁ గురుఁడట్లు స్వతంత్రుఁడౌట వి
శ్వాసము లేమిఁ దత్తరము సర్వము నీదయ రామ నీదయా॥

క॥ రామార్చన రామార్చన
కామేశ్వరియర్చనట్లు కామార్చనయా
సామీప్యము సాలోక్యము
స్వామీ సారూప్యమట్లు సాయుజ్యంబౌ॥ ౫౯౪

క॥ శ్రీరామాంతస్సంచా
రారాముఁడు భక్తుఁడజుఁడు హరి యాత్మగుణం
డా రామాంతస్సంచా
రా రాముఁడ సకలజగదభిరాముఁ డిలన్॥ ౫౯౬

క॥ తాఁదోఁచుటయే బీజము
భేదము పూరాంబు కర్మవేదము పువ్వౌ
వేదన ఫలముగ ఘనము ప్ర
జ్ఞానము నకుఁ బౌదఁ జతు సుజ్ఞానంబౌరా॥ ౫౯౭

క॥ నీదఁటయీకల్పన మప
వాదముమాకంట భ్రాంతివాడిన జన్మం
బేదియులేదఁట నిజమిది.
నీదయ శ్రీరామరామ నిఖిలాత్మహరీ ॥ ౧౯౮

క॥ తెలియుటలేదది సరియే
తెలియమియును దెలియదయ్యె దిద్దుటపనిగా
వలచినజడులకు నూరక
కలిలోఁవాగుటయె భుక్తికారణమయ్యెన్ ॥ ౧౯౯

క॥ ఇటుచేసెదు నినుఁగాంచినఁ
దటుకునగాయత్రిమంత్రతాత్పర్యంబ
బ్బుటయరుదా కరివరదా
యెటుచేసినఁజేయఁగలవుహితముగస్వామీ ॥ ౨౦౦

క॥ అనియెదవనుకొనియెదు జీ
వునిక్రియఁబన్నెదవు లోనవ్యూహములన్ భ్రాం
తినిశాంతి నీయసర్వము
కనితుది సమకూర్తువీవకా వెముకుందా ॥ ౨౦౧

క॥ నీయందు మనసునిల్పఁగ
నేయిట్టులఁజేయుచుందు నీవెనిజముగా
నోయీ పన్నగశాయీ
నీయంతటివాఁడవీవె నిఖిలంబీవే ॥ ౨౦౨

41

ఆ. వె॥ బద్ధమైనవనము శుద్ధమయినభంగి
బద్ధుఁ జేసినను బ్రబుద్ధుశుద్ధు
సిద్ధుఁ జేసితయ్య శ్రీరామనీపాద
పద్మములను నిలుతుభక్తిఁ గొలుతు ॥ ౯౦౩

క॥ లింగరహితుండవగుట ని
నుంగనరా దట్లుమాయనుంగనరా ద
య్యంగనకు నీకు వేఱగు
గంగాబ్రహ్మేశులఁగాన రాదు మురారీ ॥ ౯౦౪

క॥ వేదంబు నిన్నుఁ దెలియ
న్లేదని చెప్పంగవింటి నేఁ దెలియుదునే
నీదయయిది సదయదా
మోదర! యీవే భజింతు నుత్తమపదవిన్ ॥ ౯౦౫

క॥ సహజంబగు నీక్రీడకు
నిహపరములు పెంచి త్రుంచి యెంతయు నీలో
రహిమీరసంతసించెద
నహిశయనా నిన్నుఁ బొగడ నా నెటుచెపుమా ॥ ౯౦౬

క॥ నీకన్న వేఱు లేదని
నేకతమున నైనఁ బురుషుఁ డెఱిఁగిన చోనీ
లోకంబారాధించుఁ
జేకొనుఁ గైవల్యపదము సిద్ధమనంతా ॥ ౯౦౭

క॥ ఉన్నదియున్నట్లుండుట
కన్నన్ దత్త్వంబు వేఱెకలుగునె నీవే
యున్నదనికనియుజీవుఁడు
పన్నన్ దానే మొజన్మబంధము రామా॥ ౬౦౮

క॥ పలుభంగుల యోజించుచుఁ
గలవరముం జెందుమనము కాంచనునిన్నన్
బలుభంగులఁ జరియించుచుఁ
దలఁపుననిన్నిల్పఁగాంచుఁదథ్యము రామా॥ ౬౦౯

క॥ వచ్చినటులుండి నీలోఁ
జొచ్చినపురుషునకు లేవుసూ బాగోగుల్
నిచ్చలులోలోనాసన్
బుచ్చెడు జీవునకుఁ దప్పవుగదముకుందా॥ ౬౧౦

క॥ చాపమునటు కనిపించుచుఁ
గంపము కల్గించు బుద్ధిగల్గెడు ననినో
ష్పింపఁ దోడఁగౌద వదిమా
కింపుగ భవబాధఁ బాపునే గద రామా॥ ౬౧౧

క॥ కొట్టుట నివలెఁ దెల్పుచుఁ
బెట్టండన్నంబు ప్రియము పొసఁడుగద తాఁ
బట్టినపట్టదిచదునఁట
పట్టయుఁదెలియండు తెలియఁబల్కఁడు తానున్॥ ౬౧౨

క॥ కృతకృత్యుఁడైన బాలుఁడు
కృతికృత్యుల్ జనకుఁగాంచి కీర్తించును స
ద్గతినిచ్చితనను సద్గురు
సుతుఁజేసినధీరుని పురుషునిఘనునిన్నుల్ ॥ ౭౧౩

క॥ పీఁడుట ద్వంద్వములుగవే
కూడుటధర్మమగునీకుఁగూడఁగవిఁడగాఁ
క్రీడకుఁజేసినజగములఁ
బీడించుట పెంచుటయును బ్రియములగుహరీ ॥ ౭౧౪

క॥ తనకర్తృత్వముతానే
కనినన్ మునివృత్తినిల్వఁగాలేఁడుహరీ
మనమదిచలియింపఁగనా
గునుబిదపన్ నీదుకరుణకొఱకుఁదపించున్ ॥ ౭౧౫

క॥ నీకీర్తనసేవఁజేసియు
లోకోత్తరరీతిఁజేసి లోలతవిడుచున్
గాకుత్స్థతిలక వానికి
నీకరుణన్ గల్గుముక్తినిజముగనిందే ॥ ౧౭ ౭

క॥ తానస్వతంత్రుఁడఁటమే
నేనస్థిరమఁటత్వదీయమేసంకల్పం
బౌనఁటచేయన్ జెలుపన్
బూనునవాగ్దానమునకుఁబూనునటహరీ ॥ ౭౧౭

క॥ పూనినఁ బూనెను దెలియక
మానుటయుఁ కనైన మేలు మహనీయతయున్
ధ్యానము కుదురుట నీపై
జ్ఞానోదయకారణంబు కలుషహరంబున్ ॥ ౬౧౮

క॥ అహమను పశువుం బట్టెద
విహపరముల శాంతిఁ గూర్తు వెంతయుఁ బ్రీతిన్
వహియింతు భారమంతయు
నహిశయనా నిన్ను నమ్మి యర్థించిన చోన్ ॥ ౬౧౯

క॥ కింకరహృదయము హ్రదమగు
సంకల్పము పంకమందు సమరసము రసం
బోంకారము సుమమహిప
ర్యంకా నినుఁ జేరు ధ్యానమది వాసనయై ॥ ౬౨౦

క॥ మలినప్రకృతిం గెలువన్
వలె శుద్ధప్రకృతిచే నవల రెంటిన్ లో
పలనడఁపన్ బురుషుండై
వెలయున్ నీ పేరుఫలము వేముక్తుండై ॥ ౬౨౧

క॥ హృదయమున నిల్పుకొనిన్
వదలక యితరంబునందు వైరాగ్యమునన్
బదపదమునన్ మాఱెదు
గద నీ భక్తుండు తెలియక చపలుని వలెన్ ॥ ౬౨౨

క॥ నిజధర్మమరసినడువుట
గజిబిజిలేకుంట సర్వకాలంబులనీ
భజనము సేయుట తపమగు
గజవరదా గురుసపర్యకై నల్యంబుల్ ॥ ౬౭౩

గీ॥ ఎంతచెట్టునకంతియయెంచ గాలి
యనెడునామెతనిజమురా మనుష్య సంద్రడి
పెక్కు లిడుమలుకష్టముల్ నిక్కవముగ
బెంచి మొదలంట ద్రుంచెద పేర్మిభవము ॥ ౬౭౪

ఉ॥ ఏటికిసృష్టి భేదమది యేటికి నేటికిరా కపోతలుల్
మాటికిమాటికిన్ గ్రమము మారుట యేటికిరిక్త వాంఛలన్
బోటదియేటికో తెలియబో హరినీకటా శ్రీవధూటికో
వాటమెఱుంగనీ త్వరకవాటముదీసి భవంబుదాటెదన్ ॥

౮. తే॥ నీనికేతనంబు నీశంఖచక్రముల్
వాహనంబు భక్తవరునిసిద్ధ
పఱచి ముందునిల్పి పాలింపనున్నావో
భక్తవరులభవమువలనరామ ॥ ౬౭౬

క॥ నిజసామర్థ్యంబుననిన్
భజియింపగనెంచువాని బయసాధ్వేదవం
గజబాధల దుర్మేధల
గజిబిజగల్పించి భ్రాంతుగా జేసి హరీ ॥ ౬౭౭

క॥ నానావస్థలనీయెడ
ధ్యానమునిలుపంగ వానిదరిఁజేర్చెదవా
ధ్యానమునిలుపఁగవలసిన
జ్ఞానమ్ముగలుగంగ మాయకల్పనరామా ॥ ౬౨౮

క॥ నీకట్టులోఁ జుట్టంబటు
పోకున్నఁ జీవుభంగముఁ జేసెదు తాఁ
డాఁకకయెద్దియుసాక్షిగఁ
బోకడశుద్ధుఁడగు వానిఁబోషింతువహో ॥ ౬౨౯

క॥ పరమేశపార్థసారథి
యరయఁగ విశ్వంబుదానినాడింపంగా
మరనీవఁటనీదఁటవే
చరమార్థంబిచ్చి మమ్ముసాకుముకరుణన్ ॥ ౬౩౦

క॥ ఏమేమో రోవచేయున్
లోమనసుదిదానిమాటలో బడనీకో
రామానిరతమునీపద
మేమరగెదునట్లు బుద్ధినేలుము కరుణన్ ॥ ౬౩౧

క॥ నినుఁగదియునాత్మజః మునఁ
దనువది కదలుభవదాజ్ఞఁదనుపరులూఁపన్
మనమిఁక శాంతినిఁ బొందున
మనస్కమనఁగనిద్రియుండు మాపతిభక్తుల్ ॥ ౬౩౨

కం॥ ఆఁగవలెనన్న గోలఁదిని
రేఁగును సంకల్పవితతి రేభగవంతా
రాగము మానెను నీకృప
నాఁగును దప్పమిఁకను మాకుసాధుశరణ్యా ॥ ౬౩౩

కం॥ శాంతిన్ని పదములన
శ్రాంతము సద్భక్తిఁ గొల్చు సాధులకిలనే
కాంతంబునని చింతన
హంతన్ విడనాడి నిల్వనా శ్రీకాంతా ॥ ౬౩౪

కం॥ మానుటసర్వము భజనము
బూనుట నీయాజ్ఞదలను బూనుట నొక కా
లానన్ గల్గును సీతా
జానీ నీకృపను బరమసాధులకెందున్ ॥ ౬౩౫

కం॥ శాంతింగల్గించితివ
త్యంతము సత్కృపను నాకు దానిని స్థిరగా
వింతువనినమ్మెదను మా
కాంతా సర్వత్ర నీవకాపాడవలెన్ । ౬౩౬

గీ॥ తానుదోఁచిన తన్మయత్వంబు లేదు
తన్మయుండైనయప్పుడు తానులేఁడు
దీనితత్త్వంబు నీకృపఁ దెలియఁగలుగు
ధీరవరులకు నైక్యమీదేశికుఁడవు
దేవతాసార్వభౌమ దైతేయభీమ । ౬౩౭

గీ॥ తాను శేషించి చేయ నెంతైన నేమి
తన్మయత్వంబునకు లాజ్ఞాశక్యము - యశ
నీకటాక్షంపు కలిమి సందేహ మొదల
భక్తుఁడై పట్టినవానికిఁ బరమపదము
దేవతాసార్వభౌముఁడై తేయ భీమ ॥ ౬౩౮

కం॥ ధీరుఁడై గురుపదములఁ
గోరుచు లోకాళిఁ గూడఁ గోరనివాఁడై
యారక నిల్చిన జీవుఁడు
సీహాప్రఁదాల్చు భక్తి నేర్పిది రామా ॥ ౬౩౯

కం॥ నైష్కర్మ్యసిద్ధి నీయఁగఁ
బుష్కలముగఁ గలుగు బాంధవులు స్నేహితులున్
నిష్కల్మషహృదయుఁడనై
కిష్కింధపతీశ భక్తికీర్తన నుందున్ ॥ ౬౪౦

కం॥ ఏమంచు! నేమియందున్
నేమందుఁడ! నన్ను బ్రోవ నేర్చెదు నీవే
యేమను మాన్ర రామయ్యా
నా మొరలాలింపుమయ్య సమ్మతినయ్యా ॥ ౬౪౧

కం॥ చూచినకొలఁదిని మోహము
రేచును కనుఁగొననిచో హరీ! జగమెటులో
మోచనము నిన్నుఁ గొల్చుట
సంచిత్తము వచ్చినపుడు సఫలము ఘనమున్ ॥ ౬౪౨

క॥ జీవముతోఁ సంఘటించుకున్
జీవునకును భేదంబరయఁ జాలము రామా
నీవొక్కఁడవు ప్రకాశింపఁగఁ
దేవుఁడు జీవులకు లేమి ద్వంద్వము లేపీ ॥ ౬౪౩

ఆ. వె. మంచిచేయుచుందు ముంచివేయుచునుందు
మంచిచెడ్డలీప్రపంచమందు
నీదులీలలగుట నిత్యమొకులందన్నుఁ
బోల్చియెంచనేల పురుషసింహా ॥ ౬౪౪

గీ॥ నీవు చేసిన చేఁతయే జీవుఁడెందుఁ
జేయుచుండును నిక్కంబు మాయగాదు
కన్నులమూసెద [illegible] గంతలుగట్టి దలఁచి
నీకు నానందముదయించుఁ దాఁక రామ ॥ ౬౪౫

ఆ. వె. నిన్ను నీవు చూడ నిక్కంబు శ్రీరామ
చిత్రకుండవైతి చిత్రమైతి
నిఖిలమందు నిన్ను నీయందు నిఖిలంబు
చూచి చూచి శాంతిఁ బ్రోచుచుంటి ॥ ౬౪౬

క॥ ఈదాసులఁ బ్రోవ్రమునీ
పాదంబులఁ బడినవారు బాలురెఱుంగన్
గాదే [illegible]
రాదే [illegible] బమ్ము కృపన్ ॥ ౬౪౭

క॥ ఎప్పటికప్పుడు క్రొత్తఁగఁ
గప్పక దనుమాయ నెంతొ కష్టము రామా
చెప్పఁగవలెనా! నీకృప
తప్పక లేదొకొ తెప్పదరిఁ జేర్పంగన్ ॥ ౬౮౮

క॥ జీవులకెవ్విధి ముక్తి స్వ
భావోదురతిక్రమ మయని ప్రాజ్ఞులు పల్కన్
శ్రీవల్లభ నీకృపయే
గావలె వేఱొండు త్రిప్పఁగలదా యీ ముక్తిన్ ॥ ౬౮౯

గీ॥ రామ నీక్రీడ కేయగు రాజ్యమందు
నియమమే లేదొకండవై నెట్టుకొనుటఁ
బట్టుదలతోడ వర్తించి పశువులైరి
తెలివిమాలిన జీవులు తెలియనీవె ॥ ౬౯౦

గీ॥ మరణమను మాటమఱపించి మనుజపశువు
లకు వృథాశ్రమ భ్రమణంబు వెలయఁజేయును
కల్పనముఁ జేసి క్రీడింతుగా దెహాసు
తనదు కర్మంబటంచు నెంచును జనుండు ॥ ౬౯౧

ఆ. వె. పరులవలనఁ దనకుఁ బరులకుఁ దనవల
నభయముండ రాదు నతియుఁ జలదు
నిన్నుఁ గోరువాఁడు మిన్నకుండినఁ జాలుఁ
బన్నగేంద్రశాయి భవ్యదాయి ॥ ౬౯౨

క॥ వలచుటమానినబుధుఁడిల
నిలుచుర్ నీపాదభక్తినియతాత్ముండై
నిలుచునుస్వాత్మఁగుణస్పృహ
నిలుచుంగద ప్రణవమంత్రనిష్ఠముకుందా ॥ ౬౫౩

క॥ కించిజ్జ్ఞులమోరామా
వంచనమొనరింపకీక వాత్సల్యమునన్
నించుముజ్ఞానమునిన్నేది
సంచితసద్భక్తిఁగొల్తు సామాన్యముగన్ ॥ ౬౫౪

క॥ అపరాధశతముచేసెను
కపటాత్ములనునమ్మి గానఁగలవాఁడవునన్
వుపరాత్పరమమునగుచు
తపోనిష్ఠఁగృపాసింధుఁడయిగనిల్పుమిఁకన్ ॥ ౬౫౫

క॥ కంపింపకరంపకయ్యను
తింపంగలఁడెట్లు సురనదీసుతుఁడీవే
నింపనిచోఁదనహృదయము
సంపూర్ణకృపార్ద్రదృష్టి శాంతిన్ రామా ॥ ౬౫౬

క॥ వలదీఁకవాదమునీతోఁ
గలసినయందాఁక భక్తికలిగినఁజాలున్
బలుచేఁదనంబగునితరము
వలచుట గొలుచుటయు వలదువలదు ముకుందా ॥ ౬౫౭

క॥ ఎమ్మెయిగురుపదములనే
సమ్మతిహృత్సనునిల్పి శాంతిఁ దాంతిఁ
నెమ్మదిఁగొల్చుచుశ్రీహరి
నోమ్మనిశాంతింతు నిజమ హాన్నతపదవిఁ॥ ౬౧౫

గీ॥ శ్రీజగన్నాథుసేవించి శివముపెంచి
పాండురంగనియర్చించి భవముద్రుంచి
కోరినాల్లాపురంబునఁ గోదువతీర
లక్ష్మిఁ భజియించి యాత్రసులక్ష్యముంచి
క్రమముమీఱఁగ సేతువుఁగంగఁగలుపఁ
జనుచుసద్భక్తివిడిసిరి స్వామి సిరి
భద్రగిరిసీమదర్శించి భద్రముఁగని
వేధనుపొట్టిసురకోటి వేడ్కమీఱఁ
జేరియాత్రను సంపూర్తిఁజేసి శేష
గిరికిగిట్టునదిరిగిరి కేవలునకు
భక్తినాత్మార్పణముఁ జేయభాగవతులు
తత్పరత్వంబువర్ణింపఁ దరమెశ్రీశ ॥ ౬౧౯

ఆ. వె. శ్రీశ వేంకటాద్రికేశవ పరమాత్మ
భాసమానమూర్తి భవ్యకీర్తి
సాధుహృదయవర్తి స్వాత్మానుసంధాన
చక్రవర్తి రామచంద్రమూర్తి ॥ ౬౨౦

క॥ శంకరతాండవతోషిత
పంకజనేత్రాకటాక్షపరిపాలితస
త్కింకరసమూహభవనా
శంకరచరణాబ్జయుగళసరసిజనాభా ॥ ౬౬౧

మాలినీ॥ హరిహరవిధిరూపం హ్యర్కరక్షాప్రతాపమ్
కలిమలహరదక్షం కామజిత్సత్కటాక్షమ్
సరససుజనగేయం సాత్వతాంభాగధేయమ్
పరమపురుషమీశం భావయే వేంకటేశమ్ ॥ ౬౬౨

గద్యము

ఇది శ్రీమదమృతానందనాథగురునాథబోధసు
ధాబ్ధి కన్యాధవపదాబ్జసేవాలబ్ధమనీషాజని
తోభయభాషాకవితాభూషాలంకృత
కనకావిఖ్యాతజీవయాత్రాఖ్య మహా
కావ్యసంగ్రహంబునందు దేవాధి
కారంబను ద్వితీయోల్లాసంబు
సంపూర్ణము
శ్రీరామ

శ్రీరస్తు

## తృతీయోల్లాసము

[వేంకటాచలయాత్ర]

క॥ శ్రీశ! వరప్రద! కేశవ
శ్రీశంకర! శేషభూష! శ్రితపోషక! స
ద్దేశిక! యాలింపుము కృప
నీశుభచరితంబు భక్తినే వివరింతున్ ॥ ౧

క॥ ఆశ్రితసచ్ఛరణంబగు
నీ శేషమహీధరంబు నృపతినిఁ జేర్చెన్
శ్రీశివకేశవభేదము
లేశము లేనట్టిభక్తి లే పూర్ణంబై ॥ ౨

క॥ తిరుమల తిరుమల నిజముగఁ
దిరుపతి చే క్షేత్రమయ్యెఁ దీర్థంబులచేఁ
బరగును వేంకటగిరియై
పరమార్థముఁ గోరు భక్తవరులు వసింపన్ ॥ ౩

క॥ నీస్థానముఁ జేరి నృపుఁడు
స్వస్థానముఁ జేరినట్లు శాంతింగని యా
త్మస్థితి వేంకటనాథా
సుస్థిగ సద్భక్తిఁ బొగడ చన్నిన్ననివెన్ ॥ ౪

శ్లో॥ శ్రీవేంకటేశం శ్రితదాసపోషమ్
యోగీశ్వరేశంనుతపార్వతీశమ్
సూర్యాబ్జనేత్రంసురలోకమిత్రమ్
వందేసుకీర్తిం పరమాత్మమూర్తిమ్ ॥ ౫

శ్లో॥ నిరాలంబంమార్గం హరిపదశివానందలహరీ
ప్రసాదాజ్ఞానాతిస్వయమపినశక్నోతిగమితుమ్
సదాకర్మాసక్తస్సకలనిగమాలంకృతసుధీః
వృథాయత్నంకుర్వన్‌గురుజనపదాంభోజవిముఖః ॥ ౬

క॥ శ్రీధరశంకరనీలప
యోధరవర్ణాంగమంత్రయోగపతంగా
నాథహృదయానుషంగా
బోధామృతగంగసకలభువనశుభాంగా ॥ ౭

క॥ శంకరసేవితచరణా
వేంకటరమణానుతగుణవిశ్వసుశరణా
పంకజనయనాభరణా
సంకటహరణాసకరుణసజ్జనతరణా ॥ ౮

క॥ పోషితరమాసుగుణమణి
భూషితసకలాంగదాసపుణ్యవిశేషా
ఘుషద్ఘోషాసహనా
శేషాచలవాససుజనసేవితవేషా ॥ ౯

క॥ రోషారుణలోచనదృక్
శోషితదోషాచరద్విగగోచర యోష
ద్దోషాసహానా శ్రీమణి
భూషితహృదయారవిందబుధనుతవేషా ॥ ౧౦

ఆ. వె. ఒకటియౌలోకమగుదు వొకటయులోకంబు
నాదుచిత్రమూర్తి వేదువౌర
నిన్నుఁదెలియనేరనునీవసేవాఁడవు
శేషగిరినివాస శ్రీనివాస ॥ ౧౧

గీ॥ బాధతొలఁగించినీప్రాపుపదిలపఱచి
ముక్తిగావించినీపాదభక్తిపెంచి
యెట్లుపాలించెదో వేంకటేశనన్ను
నిన్నునమ్మినభక్తుండనిజమునిజము
వ్యక్తిభేదంబులెంచఁబ్రసక్తిలేదు
సక్తియునులేదులేదహోహాముక్తిదాన
ద్వైతవాసనపోచ్చు ముదంబుచచ్చుఁ
గానసర్వంబునీరూపుగాభజించు
భక్తిసరుసకునిందందుఁబరమపదము ॥ ౧

క॥ ఔదాసీన్యమువ్యక్తివి
భేదములసహించునేర్పువేదాంతరసా
స్వాదనముఁదోషహీనుయు
సదగుగుసుకృతానగల్గునిల్చునసంతా ॥ ౧౩

క॥ నీసౌజన్యపుకలిమియు
నాసామర్థ్యంపులేమినామదికిఁ గారాఁ
జేసితిశ్రమతోనైనన్
దాసునిధన్యునిగఁజేయుఁదగునికఁ శ్రీశా ॥ ౧౪

క॥ హరిహరులసఖ్యమారా
పరమాప్తునికరుణలేకభావమునందున్
బరికింపనేరిశక్యము
హరపుత్రునిఁజంపిపట్టివాఁడుహితుండే ॥ ౧౫

క॥ ఆకారంబేలేదఁట
సాకారతనువునసఖుఁడునాత్మకుమటనీ
వేఱంబయ్యెనుభేదం
బేకల్పనఁజేయునెద్దిహేతువుస్వామీ ॥ ౧౬

క॥ పాకారిప్రముఖులకున్
నీకపటముఁదెలియనీవునీకృపలేకో
నీకల్పనలోఁబాత్రల
కాకలుషపుఁబాపుగతియొహరిహరనాథా ॥ ౧౭

గీ॥ స్వాత్మతనియంగఁదనియు నాత్మాధినాథు
[illegible]ంబుఁ[illegible]న్నిచినియుఁ
గాని[illegible]ఋష్యాదిశ్రేష్ఠసంఘటనముపకు
దేవసాధన[illegible]ద్ధియుఁగాదుభువిని

స్వానుభూత్యేకమానమార్యాళిశరణ
ముండిలేకుండుమార్గమేయుత్తమంబు
నిరతమాత్మావలోకననియతిదప్ప
కుండజీవుండుతపమునమండి వెలుఁగ
దేహనౌకభవాంబుధితీరమునకుఁ
జేరనడిపించుచుండుఁబో శ్రీగురుండు
మధ్యఁదోఁచినఁదోఁచునుమాయజగము
దానిహింసించుచుంటనీధర్మముకద
భక్తజనులకుసంసిద్ధిప్రబలునట్లు
కాలరూపంబుఁదాల్చినిష్ఠారణముగ
లీలఁజేయించిచేసెదీరేడుజగము
లాత్మతృప్తికిశక్తికినంతరాత్మ
వేద వేదాంత వేద్యసద్విబుధసాధ్య ॥ ౧౮

క॥ నగుమొగముసహజమయ్యెఁగ
నగపతినీవిట్లువీరనారాయణుఁడై
యగపడుటకలియుగంబున
నొగిదుష్టులశిష్టవృత్తినుంపుటకేకదా ॥ ౧౯

క॥ చూపిననందుకొనఁగలుగు
బాపలుమున్నెన్నఁగలరుప్రకృతములేర
పాపలఁబథముననిల్పఁగఁ
గోపింబలేఁగొండమీఁదఁగూర్చుంటిబళీ ॥ ౨౦

క॥ నామస్మరణముకంటెన్
క్షేమంబుగఁ గొల్చినిన్నుఁ జేరెడుమార్గం
బేమియునితరములేదఁట
కామేశా శ్రీనివాసకలుషవినాశా ॥ ౨౧

క॥ శరణార్థులరక్షించెడు
బిరుదమునీదౌటశుభము పెంపుమమాకున్
సురవినుతభుజగభూషణ
పరమేశా శ్రీనివాసభవభయనాశా ॥ ౨౨

క॥ సంకల్పమునీదనియున్
జంకెడుమందునకువిడునె సంశయముహరీ
గొంకకనిత్యమునీకున్
గింకరుఁడై యొడలుమఱచికీర్తింపనిచోన్ ॥ ౨౩

క॥ యోగికిమానముఁబూనిన
సాగునుసద్వృత్తముబ్రహ్మసాయుజ్యంబే
తాఁగల్గునన్నినీకృప
వేగమసమకూరుమాకు వేంకటనాథా ॥ ౨౪

క॥ చేయుటచేఁగాదెద్దియు
మాయుటచేసర్వమగునుమునిఝుదిగనిన్
డాయునుబంచేంద్రియముల
మాయునునీర్మమతశాంతిబూర్ణుఁడగుహరీ ॥ ౨౫

క॥ చేయించునీదుమాయయు
చేయున్ జేయించుకొనునుజీవుండిటులౌ
నాయాయవస్థఁదగుగతి
న్యాయమెమెప్పింపమెచ్చనరులకునృహరీ ॥ ౨౬

కం॥ నీకృపమాపైరావలె
నోకేశవసర్వశక్తియుతునకునీకే
సాకన్ భారంబైనన్
మాకెవ్వరుదిక్కుధర్మమార్గముఁదెలుపన్ ॥ ౨౭

క॥ అనుసన్కంబనఁగసతత
సమాధితాదనకులేమిజనులకునికియున్
సమరసమైక్యమునీతోఁ
జుమిశేషాచలనివాసశోభనవేషా ॥ ౨౮

క॥ ఏమియుఁజేయఁగలేనిఁక
నేమైననొనర్తుగాకయెటౌనీపదముల్
కామించెదఁగామించెద
సేమంబుననిలుపునన్నుశ్రితమందారా ॥ ౨౯

క॥ తపమనఁగబ్రహ్మచర్యము
తపమనశాంతియునుదాంతితత్త్వజ్ఞాన
మ్ముప్రకృతిసర్వంబునునీ
కృపయేశ్రీవేంకటేశశ్రితజనభూషా ॥ ౩౦

క॥ తపమున నిను సేవించున్
దపమున నఘ మడఁచు సర్వతంత్రములందున్
దపమున స్వాతంత్ర్యముఁ గను
దపమున నీరూపు నీవు దనుజవిదారీ ॥ 3౧

క॥ పిల్లలపోషణ తల్లిది
యల్లరి బాపంగ మంత్రమాచార్యునిదే
పిల్లని దగు జనకుఁడు రం
జిల్లఁగ కృషి సేఁత సిద్ధి శ్రీహరినీదే ॥ 3౨

క॥ శివశక్తు లిద్దఱొకఁడని
కవిజనములు పొగడుచుండ్రు గద చిత్రంబే
భువి నేఁడా మూర్తిత్రయ
మవిరళగతి దిరుమల నిటు లైక్యంబందెన్ ॥ 33

ఉ॥ భ్రాంతి నశించెఁ గర్మను విపాకము గాంచె శివంబు పెంచె స
చ్ఛాంతి ఘటించె సంతతము స్వాంతము ముక్తికి నిన్ వరించెఁ దా
నెంతయు వేంకటేశ భజియించి తరించెను మేలు మేలు వ
ర్ణింతుఁ ద్వదీయ భక్తులఁ దృణీకృత యుక్తుల నిత్యముక్తులన్ ॥ 3౪

క॥ భోశంకర మృత్యుంజయ
కాశీపతి సేవితాంఘ్రికమలా స్పృహారీ
శ్రీశా పన్నగభూషా
శ్రీశేషాచలనివాస శ్రితజనపోషా ॥ 3౫

గీ॥ మామకభ్రాంతిబాపుముమధువిదారి
బ్రహ్మమయుఁడనని వినివిరక్తిలేమి
వాసనాబలముగదయెవ్వారికైన
వాసనహరించుదేవతాబలముకలిమి
శేషగిరివాసనతదాసశ్రీనివాస ॥ ౩౬

క॥ జీవత్వము హరియింపఁగఁ
గైవల్యంబీఁగసర్వగతులఁగరుణన్
గావలయునుబాలాజీ
కేవలశూన్యునిగఁజేసి క్రీడించునను ॥ ౩౭

క॥ శంకరపదపంకజ మక
శంకరఁగొల్చెడుమహాత్ములలితాకారుల్
పంకజనాభుని నిన్నుఁగని
శంకలుహరియించు రంగ! సద్గురులింగా ॥ ౩౮

క॥ కాలాధీనులుజీవులు
చాలుదురెటు నీచిత్రజాలంబెఱుఁగన్
గేలెత్తిమొక్కులిడునీ
బాలుంగాపాడుకొనుము భక్తునశక్తున్ ॥ ౩౯

క॥ జీవభ్రాంతినివిడఁగా
దేవార్పణ జేసినాఁడ దేవేరిరంగలన్
సేవాపరాయణుండ
సేవాంఘ్రిన్ బ్రోవవలయు నిజమువహింగార్ ॥ ౪౦

క॥ అప్పా సంసారాబ్ధిం
దెప్పా సుగుణములకుప్ప దీనుని జేయన్
గొప్పా తెలియఁగఁజెప్పన్
చప్పా నుతిఁజేయమొప్ప దాసునితప్పా ॥ ౪౧

క॥ నీలీలాకేళులకీ
బాలుఁడు తన తెలివిచేత బహిరంగైక్యం
బేలా యత్నించెదరది
గోలయగాకెందు శాంతిఁగొలుపునె యజా ॥ ౪౨

క॥ సేవింపలేమి నిన్నెద
భావింపఁగలేమి నెట్లొ వాంఛితముల్
దేవా కామించెదరఁట
నీవే కామజనకుఁడ వనిరి కేమి హరీ ॥ ౪౩

క॥ నీమంత్రరాజజపమునఁ
గామము చేకూరుఁ దుదకుఁ గామమడంగున్
గామముఁ బెంపగఁ ద్రుంపగ
స్వామీ హరిహరుఁడవీవు సకలాత్ములకున్ ॥ ౪౪

క॥ తారకము మనశ్శోధన
కారక మంగళాఘహారకము సంసారో
త్తారక మాధవనామ[illegible]
న్నార[illegible] లునీవు [illegible]నుసవా ॥ ౪౫

గీ|| ఎంచి యెంతసిద్ధాంతీకరించుకొనిన
నిల్వఁజాలదేని నీయందునిలుచుభంగిఁ
జ్ఞాతములన్నియునీవయచ్యుతుఁడవగుట
ధీరులాత్మాభిముఖులైరి దేహయాత్ర
నంతరంగంబు శాంతించువంతదనుక
సర్వథాసదాసర్వత్ర సమరసంబు
కలిగిమెలఁగిరి సిద్ధసంకల్పులైరి
శేషగిరివాస నతదాస శ్రీనివాస ॥ ౪౬

ఉ|| నీచరణాబ్జదర్శనము నీచులకబ్బునె? లోకమేమియుం
దోఁచకపూర్ణభావమున నొక్కమనంబునునిగ్రహించిధ
ర్మాచరణంబుఁ జేయుచునిరంతరభక్తి శివంబుపెంచిశే
షాచలగహ్వరంబులనుధ్యానముసేయక వేంకటేశ్వరా॥ ౪౭

గీ|| శ్రోత్రబిచ్చగానిపగిదిఁగూంథనాది
వేదవేదాంతతత్త్వసంపాదనమును
నట్టిభ్రాంతినశించినయంతవింతఁ
స్వస్వభావంబదిబయలుపడునుగాదె
మెత్తుత్రోలఁగించితానెంత మొత్తుకొనిన
గుండుతేలునెమునుఁగునేజెంబునదిని
ధీరులిట్లాటఁగద చేరనీనుదీన
జనులజములనియెంచివిశ్వప్రదీప ॥ ౪౮

క॥ అనివేఁకటుంబినుతియిం
చినపిమ్మటభక్తవరులఁజేరుచువిడుచున్
దనపతియుమంత్రివరుఁడున్
మునమునిపుత్రమునముక్తిమాదర్శింపన్ ॥ ౪౯

—: నిరంజనాదులు జయంతమునకుఁ బోవుట. :—

క॥ జాబాలిఁదీర్ఘమాడఁగ
బాబుల దర్శింపమనము వలచెడుననియా
జీవతవిడిచినజీవుఁడు
కేవలసంప్రీతివెడలెఁ గీలెడలింపన్ ॥ ౫౦

గీ॥ నిరుపమానాశ్రమముఁజేరభక్తులరిగి
[illegible] శ్రేష్ఠార్థిఁ
జే[illegible] ద్వారా
కాంచిపోచియున్నారు మీయనుమతికిని
తెలుపు మునిశిష్యునివారి లోనికిఁబిలువఁ
బాసపనాముప్వ్రగసువచ్చి ప్రణతిఁజేయఁ
గూర్చుండంగ నియమించి కుశలమరసె
నంతరంగంబుపొంగ ననంతరముని
రంజనునిఁజూచిపలికె ధర్మాంబ తండ్రి
యెన్నినాళ్లయ్యెఁజూచి మీరెచటనుండి
వచ్చుచున్నారువే తెల్పవలయుమువ్వు
రనఁగఁదానాశ్రమము విడిచినదిమొదలు

పెండ్లియాదిగాఁగల సర్వవిషయము లాఁగఁ
జెప్పియాత్రాక్రమంబును జెప్పనవల
బుద్ధిమతినట్లు భట్టును బుజ్జగించి
యాత్మ మోదించె ధర్మాంబ యుండ నచట
శాంతినుండఁగ శారదాకాంతఁ జూచి
భక్తి దళుకొత్తి నెవ్వారి పడతి యనుచు
లోన యోజించుచుండె నసగి గుంకు
నడుగఁ దలఁచియు నడుగక యూరక భట్టు ॥ ౫౧

క॥ నిజపుత్రాగమనంబున
స్వజనుల సద్గోష్ఠి రాజచంద్రుఁడు లోనన్
గజవరదుఁ గూర్చి మ్రొక్కెన్
నిజాంతరంగంబు పొంగ నెసరున నిటులన్ ॥ ౫౨

క॥ అంతఃకరణముల ముఖము
లంతేవాసులు నలువుర హంబ్రహ్మాస్మి
త్యంతర్వాక్యనిహాంసం
బింతియ పురుషోత్తమ గురుఁడీవ సుఖంతన్ ॥ ౫౩

క॥ నీపాదసాక్షి శివునకుఁ
దాపాపో మన్నసింకఁ దత్త్వార్థుల మై
నీపాదముఁ బట్టినమా
కాపదలన్నియును శమనమందె వెరామా ॥ ౫౪

ఆ. వె॥ కనకదుర్గ సేవ ఘనవిఘ్నకుమూల
మనెదనట్లనాకు మనుటకునిలఁ
దద్వయంబుఁ గొల్చి ద్వంద్వంబు దాఁటితి
ననుచుఁ జింత సేయునవసరమున ॥ ౫౫

—: నారదాగమనము. :—

క॥ శ్రీరామనాయకేచ్ఛ
చేరేయింబవలుగడపి సిద్ధుం డైసం
సారాబ్ధినీఁద నేర్చిన
నారదముని ముఖ్యుఁడటకునాఁడేతెంచెన్ ॥ ౫౬

క॥ నిత్యం బా శ్రీసిత్ర్రిగ్రత
కృత్యుఁ డై సంచరించు కేశవపౌత్రుం
బ్రత్యుత్థానముఁ జేసితి
యత్యంతముభక్తితోడ నాశ్రమవాసుల్ ॥ ౫౭

గీ॥ చేసియుచితాసనమున నాసీనుఁ జేసి
స్తోత్రమొనరింప నబ్జజసుతుఁడుపరమ
హంసరాజశేఖరులఁ బ్రశంసఁ జేసి
కృపఁగటాక్షించెధర్మంబుఁ గేరవాణి
శారదాదేవిఁ జూచెనుగౌరవమునఁ
బెరలనాశీర్వదించుచుఁ బ్రీతిఁ బలికె ॥ ౫౮

కం॥ మిమ్ముం జూడఁగ నానం
దమ్మావ్యాసనాథుఁ దాత దయఁ బనుపంగాఁ
జిమ్మిటు నేనరుదెంచిని
జమ్మాగోష్ఠిని గనుట రసన దెట్లన్నన్ ॥ ౫౯

క॥ సంచారము చాలించిపి
రించి దర్శించి చిరతరీతి నిజగముల్
ముంచెడు నజ్ఞానంబున్
వంచించు నుపాయ మెఱుఁగ వలెనని వేడ్కన్ ! ౬౦

క॥ కలియుగమునఁ గలవింతలు
నలుగుఁ గువిన్నపముఁ జేయ నప్పుచునినికాఁ
గలకార్యముఁ దెల్పఁగ
నలవియె హాహాహూహులకైన ననుచున్నాతోన్ ॥ ౬౧

క॥ అవధారు భక్తి నారద
భువి నిజయంత్రాశ్రమంబు ముక్తిద ముకలిన్
బ్రవిమలభక్తుఁడు శేషుం
డవతారము దాల్చెఁ బరమహంసగ నందున్ ॥ ౬౨

క॥ ఆయాశ్రమమును గృపనా
రాయణదేవుండు వేంకటాద్రీశుండై
పాయక ప్రోచుచునుండున్
శ్రీయుతుఁడై భక్తవరుల శ్రేయంబునకై ॥ ౬౩

ఆ. వె|| పరమహంసశిష్య వరుఁడొకఁడు గలఁడు
రాజశేఖరుఁడను రాజశేఖ
రుండు రాజశేఖరుండో యనంగనాఁ
గౌతుకంబుమిమ్ముఁగనఁగఁగలిగె || ౬౪

క|| అనవిని మునివర ధన్యుం
డను బారంపర్యవర్ణనము నీచేనే
వినుటనని మ్రొక్కె ననిరం
జనుఁడతనిన్ భట్టుచూడ నాగనుపేక్షన్ || ౬౫

క|| నారదుఁడదిగని సర్వవి
శారదుఁడగుటన్ ద్వదీయసంశయమును నేఁ
దీరిచెదనంచుఁ జెప్పఁగఁ
బ్రారంభముఁ జేసె నిట్లు పరమప్రీతిన్ || ౬౬

—: శారదపూర్వవృత్తాంతము. :—

క|| ఈశారదచరితము విన
నాశించెదవీవు భట్ట యది యెఱుఁగుదునీ
యాశయము సర్వమెఱుఁగన్
జేసెదఁ జెవిసంపుమిపుడు చేసెద వినుమా || ౬౭

ఆ. వె|| ఈమెచరితఁ దెలియ నేరికిశక్యంబు
మునికి రాజశేఖరునకుఁ దక్క
నీదుప్రశ్నమునకు నేర్పుమైఁ బ్రత్యుత్త
రంబు నీయుఁ గౌతుకంబు నాకు || ౬౮

ఆ. వె॥ పొడమె నేఁడె బ్రహ్మముఖమునఁదెలిసిన
వాఁడనగుటఁ దెలియఁబలుకవలతుఁ
దృప్తినీకునాకుఁ బ్రాప్తించునద్దాన
ననమహాప్రసాదమనియె భట్టు ॥ ౧౯

క॥ విను శారదపూర్వభవం
బునశ్రీ సీమంతమందుముదమునధరియిం
చినజీవమణియటంచున్
వినిచెను దచ్చరితతాత వివరింతునొగిన్ ॥ ౨౦

క॥ క్రీడార్థముకమలజుఁడొక
నాఁడాశ్రీదేవిఁజూడ నయగతిఁజనఁగన్
నీలాలకతనశిరమునఁ
డాలిచెనొకధవునినంచుఁదహాతహాపడుచున్ ॥ ౨౧

క॥ పరిపుష్టునిశిరమునని [illegible]
తరుణీమణి [illegible] డగ్ర[illegible]హాహా
తెరమాభ[illegible]యిఁ పఁగనీ
కరణిన్ నిజభార్యచేయఁగాఁబూనెనుగా ॥ ౨౨

క॥ అనిచింతించుచు సంశయ
మునువెల్లడిపుచ్చె నజుఁడుముదితయు వేయి
ట్లనియెను భయవిరహితయై
వినయమునన్ బ్రహ్మమనము వెన్నగఁగరుఁగన్ ॥ 23

క॥ స్వామీ మీప్రతిమయె చూ
డామణిఁగని యిట్లుపల్కుటతగునె? యనగాఁ
దామరసభవుఁడుసిగ్గున
నామణినింగాంచికాంచి యారాయుమనుచుఁ ॥ ౭౪

క॥ నాకిట్టిభ్రాంతిదోషము
నీకునుగల్పించుమణికినిజమొకనిమునం
బోకాంతజడతగలుగఁగ
నాకెంతయుఁజూడఁగోర్కెనా హంసనగేఁ ॥ ౭౫

క॥ నగుటకుఁగారణమేమన
ఖగరాజంబనియెనిట్లు కమలజుతోడఁ
దగుదురుజీవులుభ్రాంతికిఁ
దగునే? మీవంటివారుతగులం దానఁ ॥ ౭౬

క॥ అనుటయునాహంసంగని
వనజభవుండౌర యింతవదరెదునాతోఁ
గనుశాంతినమ్మి యిఁకభ్రాం
తిని బాపఁగు ది యమనఁ దెలియుదువుకదా ॥ ౭౭

క॥ తేజముతగ్గుటభ్రాంతియు
నోజఁగలిగెడినిశోక్కయోజఁజుమ్మా
యాంజీవమణికినీకని
రాజీవభవుఁడన హంసరాజంబనియెఁ ॥ ౭౮

క|| కపిలుండై గురుఁడయ్యెన్
గపటాకృతితోడ మోసగాఁడయ్యె సుతుం
డుపచారంబపచారము
విపరీతపుచర్య చేసి వేడుక సించెన్ || ౮౯

ఆ. వె|| మున్ను దినుచు నోరు కన్నతల్లికిఁ జూపి
లోకజాలమందు లోసకలము
జూపి యైనఁ దన్నుఁ జూడ సీడ జూఁడని
మోసగాఁడు కృష్ణమూర్తి యగునె || ౯౦

క|| నా తల్లీ నే సట్టుల
నేతీరున నైన సుతుఁడ నేకడి పిల్లాకున్
జేతోమోదంబీయఁగ
నీతిన్ నటుసంబుఁ జేయ నేర్తునె భక్తిన్ || ౯౧

క|| వినయమును నెపుడు సేవిం
చును గద యిటు కొంటె జగముఁ జూడక యోగం
బునమును క్రీఁగాంచు వేడుక
జననీ మిమ్ము తనికరుణ సాకుము పీఁకన్ || ౯౨

క|| అనవిని వాణియు బ్రహ్మం
గని పరిహాసమున కైనఁ గాంతా మీరి
ట్లనఁ జెల్లునె నిక్కువమై
జనుఁగద మీనోటమాట జారిన యేనిన్ || ౯౩

ఆ. వె॥ ఎప్పు డాశ్రయించు నీజీవమణినన్ను
నిన్ను మోయుచుండు నిజముహంస
జడతభ్రాంతితలఁపఁజనునెట్లువీరికి
భక్తవరులఁద్రోవఁబ్రభుఁడవీవ ॥ ౮౪

క॥ కానఁగ వేదీనికి నె
ట్లైనఁగ బరిహారమిప్పు డారయుఁదగునా
లోనఁగ లోసఁగ శాంతం
బే? నాథా! మనకనంగనెంతయుఁగనుఁగ ॥ ౮౫

క॥ ఏకాంతభక్తరక్షణ
మోహంజదళాక్షి! యింతయొప్పునె! నీకుఁగ
నాఁకంబడుటఁగ మనచేఁ
బోకడలై దైన్యనవారిఁబొందునెయఘముల్ ॥ ౮౬

గీ॥ నీశిరంబునుండి నిముసంబులోమణి
జారితిరిగినిన్నుఁజేరఁగలదు
ఒక్కనిముసమయ్యెఁ బెక్కువత్సరములు
మనుజతతికిదేవ మానసహూట ॥ ౮౭

ఆ. వె॥ ఆంధ్రదేశమందు నాఁపినాకినితీర
మందుసోమశిలకు సనతిదూర
మందుఁజ్యోతముగాఁగ నాఁడురూపునుదాల్చి
జీవయాత్రనడుపుఁజిత్రగతిని ॥ ౮౮

క॥ చ్యుతమైనజీవమునఁదియు
మ్యుతభక్తిన్ శారదాంఘ్రి శుభమాలఁబడయున్
నుతికెక్కిన యోగిజగాఁ
బతితులవలెఁగామిబ్రహ్మావాసనఁ బలిమిన్ ॥ ౮౯

ఆ. వె॥ గురులవెదికికొనుమునుఁగొని త్రికాలమునసొసు
శిలసుబుద్ధిఁజేసుఁ బేరురాజ
హంసమొకఁడతిరజయింత్రాంత్రిసముసుకుఁ
దోఁడి తెచ్చుభక్తి తోడసంగ ॥ ౯౦

ఆ. వె॥ పరమహంసమునియుభక్తిఁ బొందఁగు
రాజశేఖరుండు రమణీయుఁడు
స్వస్వరూపమెఱుఁగఁబలుకు సుపటశాంతిఁ
దపముచేయుఁబరుల తారమూన్చు ॥ ౯౧

తే. గీ॥ స్వస్వరూపంబు దెలియుటజడపు లేమి
శ్రీశరంబున ప్రీతినిఁ జేర్చు దనుక
శ్రీశరంబున ప్రీతినిఁ జేర్చు చుండుఁ
దనకునితరులకొకరీతిఁ దానెకంబు ॥ ౯

ఆ. వె॥ రాజశేఖరునకుపసఁబుస్సుఁ దైపుట్టి
స్వస్వరూపమతనివలననేసి
రంజసాఖ్యఁదెలిసి గాఁజిల్లునీహంస
రాజమఖిలసిద్ధులొజఁబొంది ॥ ౯3

ఆ. వె॥ సర్వతీర్థములను సద్భక్తి సేవించు
సుకృతినాదమునను సాత్త్వికినను
యంతసౌఖ్యనాఁదు హంసయోగి రద
భక్తిఁ దెచ్చి గురుని పదముఁ జేర్పు ॥ ౯౪

ఆ. వె॥ కామరూపుఁడగుటఁ గలహంసఁగామూలుఁ
గిరికమున జురాపుఁ దెప్పఁ దోనెడు
యాత్రికాత్తిఁ జేసి యాత్రికులను జూచి
చూడబడును బ్రభీ యతికోటియెల్ల ॥ ౯౫

ఆ. వె॥ శాస్త్రవరుఁడ సర్వతంత్రంబులందున
భారమును హింబించి ప్రబలుచుండ
సమానధర్మనము దు సరసీలనించంజ
నుండునాఁగ నుండునుత సుజ్ఞానము ॥ ౯౬

ఆ. వె॥ నన్నుఁ జేరుదనుక నారాయణధ్యాన
మును నురాజధర్మమునఁ జరించు
రాచతపసియనఁగఁ బ్రజల శాసించుచు
రాజధానినుండు రమణతోడ ॥ ౯౭

గీ॥ శ్రుతికిఁ గటువులయ్యు సుదతిశుభకరములు
సు పెవ్వాయీజడత్వ భ్రాంతులివ్విధమున
సద్యశముగూర్చిలీల జిజ్ఞాసువులకు
ముక్తినీఁజాలుటను శాంతి మూలములగు ॥ ౯౮

గీ॥ పరమహంసమునీంద్రుండు కరుణఁజూచి
సకలసకలకళావిస్తారగరిమ
నాంపనార్థక్యమునకున్నె భూమిలోన
శారదాపీఠమును నిల్పు శారదాంబ ॥ ౯౯

సీ॥ అనుటయును వాణి సంతోషమునఁ దేలె
భక్తసంగులకు శాంతిని భద్రమొసఁగు
దేవి శారదాదేవి సందేహములు
ఈచరిత్రంబు పుట్టించు నేరికైన
వినఁగఁగడువింత నాకు నవ్విధినిగలుగఁ
జేరితాఁ గటిమనవిఁ జేసికొంటి ॥ ౧౦౦

క॥ ఘనులగునాంగలసంద
ర్శనమెట్టులఁ గల్గునాకు జనకా? యనన్
గనిముని యురాజశేఖరుఁ
డనుగలరాశ్రమమున నిపుడు నిరంజనుఁడున్ ॥ ౧౦౧

క॥ తనయాత్రాపూర్తికాఁగాఁ
జనుదెంచెను భార్యతోడ సచివాగ్రణితో
మునినిన్ గురువులఁజూడఁగఁ
దనయా! యెల్లరనుజూడఁదగునటచనినన్ ॥ ౧౦౨

క॥ అనవినుటయె తడవుగ నేఁ
జనుదెంచితినిటకుఁ బరమసాధులమిమ్మున్

గని నులకువిందొనరిచి
తిని భట్టాయనుచు బయలు దేఱుచుమునినిన్ ॥ ౧౦౩

క॥ జనవిభునిరాజశేఖరు
వనితామణిశారదాంబ వరుసగ ప్రీతిన్
గనిపోయివచ్చెదను న
న్ననుపుడనుచువీణెమిాటి హరిస్మరియించెన్ ॥ ౦౪

క॥ నారాయణ నారాయణ
నారాయణ యదుకులేశ నళినాక్షహరీ
గౌరీజానిపరాయణ
శ్రీరామారామ రామ శ్రితజనకామా ॥ ౧౦౫

క॥ ఆరావము చెవిఁజొచ్చిన
నోరూరెన్ వారికెల్ల నుడువంగన మా
నారాయణాయయుని యోం
కారముతోనినిరటుమము కారముపీడన్ ॥ ౧౦౬

— అన్నంభట్టు పశ్చాత్తాపము. —

ఆ. వె॥ మునియుఁదాతలోకమున కేగగాభట్టు
పెన్నిధిఁగనుగొన్న పేదవోలె
శారదాంబవలనసదుపదేశముఁగోరి
చింతచేసెమట్టిచెంతనిట్లు ॥ ౧౦౭

శా॥ కూటంబెట్టఁగఁగుస్తలీగసురతింగూడన్ దరింపంగహో
క్రీడాసక్తినిగూడివిడిచితిఁగదా రేలుంబసల్లందటన్
బాధించదప్పకనిన్ను గొల్చుబుధులం బాటింపకేరీతి నే
నాడాడన్ వృధచేసితిన్ జననమున్ హాస్యాస్పదుండైతినీ
జాడం దెల్పెడు దేశికున్ హితులనున్ సద్భక్తి సేవించినీ
బాలుండై విహరింతుఁద్రుంతుభవమున్ బ్రజ్ఞాసినిమ్మా హరీ॥

క॥ అనుచితకర్మంబులనిటు
మనువుంజెడఁగొట్టఁబోకు మర్యాదయనీ
కనినన్ వినకయునన్నిటు
లనుమానంబులనుముంచ నగునేజగమా ॥ ౧౦౯

క॥ చేయనిదుష్కృతిలేదిల
వేయనివేషంబులేదు వెలయాలికినా
కేయెడభేదములేదుగ
ఛీ! యని నన్ననివాడు ఛీ! లేడుగదా ॥ ౧౧౦

క॥ కోటికిఁబందెము వేయుట
కూటికిముమ్మాటికాత్మఁగూడుటకా ఛీ!
యేటికిసంసారంబిక
నాకేఁదత్త్వంబుసఖుఁడు నాహృదయమునన్ ॥ ౧౧౧

క॥ ఎందఱివేడితిఁ గూడితి
నెందఱి నెందఱిమనమునకెక్కఁగబోధల్

తొండరఱఁబాడితినడుగక
ముందే నన్ బోలునాడు ముందెందుఁగనన్ ॥ ౧౧౨

క॥ ఎన్నివచించిననేమగుఁ
బన్నమ పురుషార్థము జగమ్ముల్ విష్ణుమయం
బన్నమహాత్ములపల్కది
విన్నన్ దృశ్యముగఁగన్నవిభుఁడేయన్నన్ ॥ ౧౧౩

క॥ వేదంబా శాస్త్రంబా
మోదంబా తన్నువలచుముదితలకృపచే
సాదంబా లేదేమియు
సోదరభావంబదయయు యోర్పా నేర్పా ॥ ౧౧౪

క॥ ఈవేసంబాదోసము
మోదంబున బుధులమీఁద మోపుచుఁ దనమ
ర్యాదన్ గొని మూడెటునా
సోదరభావంబదేటికో పరమేశా ॥ ౧౧౫

క॥ దయలేనికపటమిథునము
నయవిదులనిపించుకొనుచు నలువురిలో లో
భయమునమాపిరివిడిచెడు
శయనమునందైనఁ బాడుశవముం గీర్తిన్ ॥ ౧౧౬.

క॥ ఆదరమెఱుఁగనివారల
మాదిరిఁగని సంశయంబుమానుము మనమా
జూదరులుపొట్టకూటికి
వాదంబులు సేయుచుంద్రు వైరుల్? హితులా ? ॥ ౧౧౭

క॥ నింబఫలంబునకునుగా
లంబుగడపఁ దీపిగల్గులాగునఁగడయో
యంబౌ మూర్ఖునికినినం
త్యంబునఁగూర్చెదవదెట్లొ ధర్మలవంబుల్ ॥ ౧౧౮

క॥ మాయారహితయయగుటల్
మాయంగడవంగఁజాలుమానవుడిలదుర్
జ్ఞేయంబగుబ్రహ్మముఁగను
నాయమకృపనందినిల్చె నారమేశా ॥ ౧౧౯

క॥ కనకాచలసాయకపా
వనకరచరణాబ్జసేవ వనరుహనాభుల్
గనిముక్తిఁగనెడుశారద
గనియోల్ ద్వంద్వాత్మకంబుగా సర్వంబుల్ ॥ ౧౨౦

క॥ శారదశిరోమణియొయీ
శారదకరుణింపన ను సర్వముగాదే
శ్రీరామతత్త్వమీయఁగ
నీరాముల్ బోలువార లిలఁగలిఁగలరే ॥ ౧౨౧

ఆ. వె. నారదమునిమాట నవరత్నములమూట
యనుచుభట్టునమ్మి యనియెశార
దాంబపదముబట్టు చంబ్రపోవుమనుచు
విన్నదానిఫలముఁగన్నయట్లు ॥ ౧౨౨

ఆ. వె. తల్లిరాజపుత్రుదయచేతనిన్నాళ్ల
వింటిబోధలవలఁగంటినిన్ను
బీజమంత్రములను బ్రీతిని శ్రీవిద్య
నొసఁగిప్రోవసుదతియొప్పసంద్రు ॥ ౧౨౩

గీ॥ మఱియుబీజమంత్రములకుమహినిఁజూడ
రెండుసిద్ధారిచక్రంబునందురవల
విప్రులకునుపదేశమీవిప్రులంద్రు
కానవినువేడెదనునన్నుఁగరుణఁగనుము ॥ ౧౨౪

—: శారదభట్టునకుఁదత్త్వోపదేశంబుఁజేయుట :—

క॥ అనవినినిరంజనుండా
నని శారదయునుగరుణసుఖాసీనుంజే
సెను దీక్షాతత్త్వముఁజే
సెను దక్షిణమందుభట్టు శ్రేయంబొప్పన్ ॥ ౧౨౫

ఆ. వె. ఇచ్చెమంత్రమువల నీనెంచిబోధంబు
చెప్పఁదొడఁగెనిట్లుశ్రీవధూటి
శిరమునందుఁజేర్చుచిట్టిబోటి యహహా
పలుకవశమెయతనిభాగ్య మీశ ॥ ౧౨౬

క॥ ఘనసంప్రదాయరీతిన్
మునిశిష్యుల కట్లవారుబుధజనులకొగిన్
వినిపింప సద్గురుముఖ
మున నేవిన్నట్లునీకు ముదమునవినుతున్ ॥ ౧౨౭

క॥ జలజభవుఁడుల్లసిల్లఁగ
నిలసద్భక్తులకుముక్తినీయన్ రహినాఁ
జలజాక్షుఁడవతరించున్
ఖలులహరింప సుజనులకుఁగల్యాణంబిన్ ॥ ౧౨౮

క॥ తల్లికిఁదత్త్వముఁదెలుపుచు
నెల్లప్పుడుతండ్రిదండనెడబాయకజ్ఞా
నోల్లసమునగురువై ప్రజ
నెల్లఁగొలిచి దీర్చునుఋణమెల్లరకొకఁడై ॥ ౧౨౯

క॥ అందఱుజీవులుహరిలో
నుందురుజీవునివలెనతఁడుం జనులందుఁ దుం
దందఱునాశివమూర్తిని
నుందుఱతఁడు మొదటిమూర్తినొందుచుఁదనరన్ ॥ ౧౩౦

క॥ కలలోఁగనుమూర్తులలో
పలఁదానొకఁడయ్యుఁ దెలివిఁబడసినచో నా
కలఁగలయనుభవమంతయుఁ
దలపునఁదనకేవచ్చుఁ దథ్యమురుకా ॥ ౧౩౧

క॥ ఆరీతిలోకమంతయు
నారాయణులీలలగుచు నలువురితో నే
దారినోయుండియు నుపసం
హారంబొనరించువేళహరియైనిల్చున్ ॥ ౧౩౨

క॥ రాముఁడుజగతినినువలె
నేమేమోచేయుచుండ నేనుతనికిల్
సోమునితోఁజంద్రికవలె
వేమఱు మఱొనంగఁబూర్వవేషముఁదాల్చున్ ॥ ౧౩౩

క॥ చంద్రుఁడుగ్రుంకినపిదపన్
జంద్రిక నడిలఁగలగనిజాగ్రదవస్థన్
బొందినఁదద్గతజీవులు
నుందురె యెందైన మఱలకు దురె తోడ్తోన్ ॥ ౧౩౪

క॥ తనకలలోఁదానొండై
కనునితరుల వారు తానుఁ గలవిరమింపన్
దనతోడలోననుందురు
తనపూర్వపుమూర్తిఁదాల్చుతరిగతిలేమిన్ ॥ ౧౩౫

క॥ ఇలమిథ్యయయ్యుఁదద్గత
లలితాద్భుతగురుసుబోధలాభకరముయాఁ
గలబావిఁబడినకోమఘుడుం
దలశబ్దముసున్నమెలకువదిగుణముసున్నన్ ॥ ౧౩౬

క॥ ఏచేనోగనుచుండిన
నీచేనునఁబంటపండునే తెలియుమియా
యాచేలన్ యాచించుట
నీచముటుచపలాత్ములపుటనిజముఖత్రిన్ ॥ ౧౩౭

క॥ తనకై తా జేసినకృషి
తనలో నేఫలముఁ గాంచుఁ దదితరులందుర్
దనబలమున్వ్యర్థపుచ్చిన
మనుజులకాత్మీయమహిమమహి నెటుఁగలుగుర్ ॥ ౧౩౮

గీ॥ దిక్కుతోఁ జకపసులసాధింపుచుంట
లేనియోగ్యత కల్పింపఁబూనుకొనుట
విద్యలని చెప్పుదురు మూఢవితతి కెందు
నూరకుండినవాఁడెపో యుత్తముఁడిల ॥ ౧౩౯

గీ॥ దిక్కు వేఱొండుఁగలదని చిక్కుచుండు
బక్కజీవుండు భవమునఁ జిక్కియుండు
దృక్కు హరిదిక్కుఁ ద్రిప్పక చిక్కుచుండు
ధరణి చిన్మాత్రయేసుమి తారకంబు ॥ ౧౪౦

గీ॥ మ్రొక్కుచుండును దీనుల కక్కటకట
మనుజపశువిట్లు హరిమాయనుమిమఁగాదె
తిరుగుచుండును జగమునఁ దెలివిమాలి
జ్ఞానసాధనమెందేని మౌనముద్ర ॥ ౧౪౧

క॥ పారాయణమొనరించెద
రూరక తెలియంగఁజాలరో యనుకొన్నన్
బారుఁశిధరరుచిఁ జూచిన
కాంచికితజ్ఞానమాత్రవచ్చునె మత్తుర్ ॥ ౧౪౨

క॥ శివుఁడెప్పుడుశివుఁడేగద
శివునిశివాశివమయముగఁజేయుట తలఁపన్
శివశక్తియెశక్తినిజము
శివుఁడదిగతముగగదా వశీకృతుఁడయ్యెన్ ॥ ౧౪౩

క॥ ఎప్పటికెయ్యదితగునది
తప్పక మనమునకువచ్చు దైవంబిచ్చున్
దప్పగుఁజుమ్మాతగులం
బెప్పుడు క్రీడింపుమాత్మతృప్తికి శాంతిన్ ॥ ౧౪౪

క॥ కాలము రాకయ తెలియుట
కాలము రాఁదెలియుకునికి కల్లసుమీయీ
కీలెఱుఁగుము లోలత్వము
జాలింజాలింపు మాత్మశాంతికివిప్రా ॥ ౧౪౫

క॥ సరిగాఁగూర్పగ నేర్పది
నరుఁడారయుశాంతిలేమి నలిగెడుఁగదత
త్పరుఁడై చింతలఁగుందక
సరిగాఁగూర్చునుమనంబు సరిగాగురిగా ॥ ౧౪౬

క॥ జీవత్వమనగనొరులకు
గేవలసత్పురుషునట్లొగిన్ గనపడఁగా
గావలసినయత్నముసు
మేన్మవిధిబరికింపమిత్ర యిదిలోపంబే ॥ ౧౪౭

క॥ తనకుంగలగుణదోషము
లనుదితరులఁదెలియకుండ లాలింపంగాఁ
బదిపూనుటజీవత్త్వం
బనఁదగుఁగపటంబువేష మనఁదగుఁదమముఁ॥ ౧౪౮

ఆ. వె॥ కొలదియత్నమునను గొప్పఫలంబులఁ
గోరుచుంట జీవకోటికెందు
సహజమౌట ముక్తిసాధించుచుందురు
స్నానములనొ శాకదానములనొ॥ ౧౪౯

క॥ మృత్యువుతత్త్వముఁదెలియఁడు
మృత్యువుసమయమును దెలియఁడికనిజధర్మం
బత్యంతభక్తిసల్పడు
మృత్యువునిత్యంబుసత్యమితనికిఁబ్రదుకే॥ ౧౫౦

క॥ నీకెవ్వరుబందుగులిల
నీకెవ్వరుహితులువిప్రనీ వెవడవునీ
వారుగజనమాలింపఁగ
లోకము లెల్లహరియాజ్ఞలో మెలఁగంగన్॥ ౧౫౧

క॥ ఒకనాఁడొకఁడగుమిత్రుం
డొకనాఁడాతండెశత్రుపూరకుఁడగుని
వికలతమానుమువిప్రా
సకలంబుఁద్రిప్పఁజక్రిచాలునునీకా॥ ౧౫౨

కం॥ తపఁబడును జెడుగుఁ జేయఁగఁ
ఋడఋణ్ బుణ్యాత్ముఁ డట్లుపుణ్యముఁ జేయన్
దడఁబడుఁ బాపి జడుండగు
గపుగునఁ బోగడుఁ ద్రెగడును బరాధీనులనన్ ॥ ౧౫౩

కం॥ రాముఁడుసోముని మిత్రుఁడు
భీముఁడుకృష్ణునికి హితుఁడు వింటి వెయనుచున్
దాసుని యెదరనఁ గొని యెద
రీమహి జడులందఱరయ శ్రీశునిభృత్యుల్ ॥ ౧౫౪

కం॥ కలయ నెదఁ గల్లయుని యెద
వలయుని యెద వార్ధియ నెద వలదని యెద నీ
ఁఖలఁగనఁగలవన్నియుజం
చలములునా కీశ్వరునకు శాశ్వతగుణముల్ ॥ ౧౫౫

గీ॥ పదపదార్థసంయోగంబు ప్రాణపదము
తద్వియోగంబుచేఁ బదతతినిఁ గోరఁ
బ్రతిమవలెనుండుఁ బ్రాణరహితముగఁగద
యర్థమెప్పుడుఁ బద మైత్రినమరియుండు
రనఁబదము వేఱుగాగ నిరర్థకంబు
పలుకునర్థంబు లేకుండఁ బలికెనేని
హానిదెలియక జగముల మరగునట్లు
కానహరిభక్తిఁ గనినచోఁ గలదుముక్తి ॥ ౧౫౬

సీ॥ దేనిరూపంబు దానినేఁ బూనుదాని
విడిగ ననుభవించుటయన్న వింతగాదె
ప్రతిమగల్గినమాత్రానఁ బ్రాణమున్నె
ధరణిఁ బ్రాణంబుఁ బ్రాణియే తాల్చుఁగాక
విష్ణుమూర్తిరూపంబ యీవిశ్వమరయ
దానిఁ గోరుచుమఱచు నవ్వానిజీవుఁ
డట్లుగాననదియగు నిరర్థకంబు
హరికిసహజంబు నిత్యంబుసార్థకంబు ॥ ౧౫౭

క॥ ధీరుఁడు వైదికజనులన్
దూరఁడు పామరులతోడ దుర్వాదములన్
బోరఁడు గౌరవమొందేఁ
గోరఁడు విషయములనెదనుగూరఁడు విప్రా॥ ౧౫౮

క॥ ఏరఁడుపరదోషంబుల
జారఁడుధ్యానంబునుండి జగమువొగడఁగా
నూరఁడు సంసారంబున్
గోరఁడు తత్త్వమసివాక్యగురుయోగమునన్ ॥ ౧౫౯

క॥ తారఁడునిట్టటుసిద్ధుల
గోరఁడు నెద్దేనిఁ జేయఁగోరఁడు భీతిన్
బారఁడుమృత్యువుఁగనియున్
జేరఁడుగర్భం బదేమిచేసియు మరలన్॥ ౧౬౦

క॥ ఈసద్గతిఁగల్పింపఁగ
ధీసాక్షిగఁ జేయుఁ బరమధీరుని జేయన్
శ్రీసద్గురూక్తిఁ బోలునె
యేసాధనమైనఁ దెలియరేమందుజడుల్ ॥ ౧౯౧

క॥ తెలిసియుఁ దెలియరుజడులని
తెలిసియు కాఁబోలు బుధులు దెలుపుదురు కృపన్
బలుమఱునొకఁడే తత్త్వం
బలవడునే జడులకదియుఁ బ్రారబ్ధమునన్ ॥ ౧౯౨

ఆ. వె॥ మధ్యరాల నర్ధమండలాకృతిగోడ
గట్టి పిడపవానినెట్టునట్లు
బాలువాతగుణము వాసిఁజేయగనుల్లి
గడ్డనమలి నోరుకడుగునట్లు ॥ ౧౯౩

ఆ. వె॥ వాసనాత్రయంబు వైరాగ్యవహ్నిని
హుతముఁజేసియైన సతతపరమ
పురుషపాదసేవ బోధామృతంబున
నైనఁ గడిగియైనహాతముచేసి ॥ ౧౯౪

ఆ. వె॥ మొదటిమూర్తిఁ బాల్పు ముదముననాత్మందు
జీవశంకఁ బాసి చింతఁగోసి
కన్నుమూసి తెఱచి కాంచకకాంచియు
గాంచనాంబరుని మదిఁగాంచుచుండు ॥ ౧౯౫

క॥ ఎంచమినితరము దేనిని
నుంచునొ మనమందునుంచి యుడుగక కలముఁ
జాంచల్యము మను స్థైర్యం
బంచితధర్మంబు పరమహంసలకిలలోన్ ॥ ౧౬౬

క॥ వివిధార్థములాగిదాన్ని
యవనిన్ లభియింపఁబొందునానందముతోఁ
గవిదైన నజ్ఞుఁడస్సన్
దవిలెడునవ్వానిలోలతన్ జూమి తానై ॥ ౧౬౭

క॥ విను ప్రాయశ్చిత్తంబన
మనస్సమాధానమగు దమముఁ జెఱున్నన్
గనుఁగొన సర్వము బ్రహ్మం
బనువాదం బెన్నుసున్న యాత్మస్థితిచేన్ ॥ ౧౬౮

క॥ రూపము ద్రవ్యమునొక్కఁడఁ
బ్రాపించిన ప్రాణపదము పరమైహిపరం
బాపదనొసఁగును శ్రీహరి
రూపుగఁ దెలియనిజమలకు రూఢిగజగమున్ ౧౬౯

గీ॥ విష్ణుఁ గాంచిన విశ్వంబు విశదమగును
విశ్వము నుజూడ విష్ణుని వెదకలేదు
నరుఁగనిన గుఱితించుఁ జిత్తరవు దాని
గనిననరునిగుర్తించుట కల్లగాదె ॥ ౧౭౦

క॥ ఊఁతగుగురుభక్తి స్వకృషి
యాఁతన్నైర్వ్యంగలోతు నిచ్ఛ యువలయుఁ
భూతలమునభవజలనిధి
నేతన్మాత్రుండుకడచునే విప్రవరా ॥ ౧౭౧

క॥ లోతుగదింపకదిగకయు
యాఁతన్నైర్వ్యంగఁగలఁడె యిలనెవ్వండో
నాతీరుననసహాయుం
డై తరియించుభవము గురునాజ్ఞ మనీషిఁ ॥ ౧౭౨

క॥ జంకకరామపదముని
శ్శంకతఁదాల్చుబుధమానసము గ్రుంకకతా
గింకర్తవ్యమ్మనదాగిఁ
బంకజమై తేలియాడుఁ బంకముపైఁపైఁ ॥ ౧౭౩

గీ॥ భూతపంచకమునఁబుట్టుఁబోలియుఁబెరుఁగు
నొక్కరీతినిభూతము లుంచుకొట్టు
లొక్కరూపంబుతోడను నిక్కనుట్లు
సహజసంస్కారమదిపృద్ధిఁ జరుగుచుండు
దోహదంబెద్దియైన సందేహమేల ౧౭౪

క॥ దుర్గుణముల సుగుణంబుల
దుర్గమముగుతత్త్వనిష్ఠఁ దోలుచు శాంతిఁ
దుర్గాశర్వాదంబున
నిర్గుణుఁడైయుంచు నెవరి నేఁబూజింతుఁ ॥ ౧౭౫

ఆ. వె॥ గంటగంటకుమడిఁ గట్టనేర్చినయంతఁ
జిత్తశుద్ధిగలిగి చెలఁగునెవఁడు
బల్లెమున్నబంటు బలమేడఁగానవచ్చుఁ
బూఁతపోఁతకాక ప్రీతియగునె॥ ౧౭౬

క॥ జ్ఞానము క్రియాజనకమే
యానానందంబుగల్గు ననుభవమునసే
కానక మాకిఁకఁ జాలుక
జ్ఞానం బేయనగరాదుగద విప్రవరా ॥ ౧౭౭

క॥ జ్ఞానంబున నీఁదుటకై
తానెంతయుయత్నపడఁగఁదగునంతియగా
తానన్నదినిదరించుట
కానాయభ్యాసగరిమనౌగాక యోగీ ౧౭౮

క॥ సగమందునసగమిందునఁ
దగవాబిగియింపమనము ద్వంద్వాత్మకమీ
జగ మదితోఁచనిస్పృహఁ
ఖగవాహానుఁడొసఁగుశాంతిఘన యోగమునన్ ॥ ౧౭౯

క॥ ఆరాధనవలదందురు
నారామలభక్తిఁబలుకఁజాలునఁటబళీ!
నేరరునిల్వఁగఘణిఁగన
పేరాజగమందు నైక్యవేత్తలువిప్రా॥ ౧౮౦

క॥ ఐహికమెద్దియుఁ గోరక
సాధనమున భక్తికాంతసరససుఖించున్
దేహముఁ దెలియక భక్తుఁడు
సోహమ్మని జపము చేయుచో విప్రవరా ॥ ౧౮౧

క॥ జలజముఖమయ్యు లోనన్
జడాశయము పంకముంట సరసులు గనిలో
వెలి నుపయోగించుటకున్
వలనై నదిగాని కతన వలతురు చూడన్ ॥ ౧౮౨

గీ॥ ఆత్మతృప్తికిఁ గొఱగాని యల్పబుద్ధి
చేతఁ ద్రిప్పంగఁబడెదు దుశ్శీలురకట
మోహవారిధిఁ గ్రుంకి తమోభివృద్ధిఁ
జేయుచుందురు తమదుష్టచేష్టితములు ॥ ౧౮౩

క॥ లోకంబాకులమొందిన
నీకేమి భయంబు లేదు నీకై నీవే
లేకుంట లోకమేటికి
శ్రీకరుఁ డీశ్వరుండె నిఖిలచిన్మయుఁ డగుటన్ ॥ ౧౮౪

క॥ ఆనందరసముఁ గ్రోలెడు
జ్ఞానులకెందేని పూర్ణశాంతి యొసుమీ వై
శ్వానరుఁ డాజ్యాహుతినె
ట్లూనూర్ధ్వముఖుండుగాఁ డె యేపున నెందున్ ౧౮౫

క॥ పాపంబులమదినొంచక
తాపంబులఁబాపునట్టిధన్యుని శ్రీవి
ద్యాపారంగతుసద్గురు
సాపాతముఁగొల్చుటన్న నాశ్చర్యంబే ॥ ౧౮౬

క॥ శ్రీవిద్యాసంకల్పం
బేవిధమునఁగల్గఁజేసె నెవ్వఁడుమనలో
నావిధులన్నియుదానికిఁ
గావలసినవగుటవాఁడ కావించునొగిన్ ॥ ౧౮౭

క॥ తలలోనిచిక్కువిడుటకుఁ
బలుభంగులదువ్వి చిక్కుపడవలెనుగదా
తలలోనిచిక్కువిడుటకు
పలుమరుహరిదిక్కుదృక్కుపడవలెవిప్రా ॥ ౧౮౮

క॥ ఎయ్యది యెవ్విధిజరగిన
నయ్యలలోనూఁగునట్లులుండనివాఁడే
చయ్యనవిధియునిషేధం
బెయ్యెడలన్ లేనిపథము నేగనుభక్తిన్ ॥ ౧౮౯

క॥ అహహాయహంకృతితొలఁగఁగ
నహముల్ నిశియున్ విడువక యాత్మధ్యానం
బిహముల్ బరముల్ దలఁపక
సహనముతోఁజేయునొను సమరసదృష్టిన్ ॥ ౧౯౦

క॥ స్వాత్మీయాలంబమునుమ
హాత్ములుపల్కెదరుభువినిరాలంబముగా
స్వాత్మీయేతరసంగం
బాత్మన్జెఱచుటనిజముపరాలంబంబై॥ ౧౯౧

క॥ పుట్టుటలో గిట్టుటలో
గుట్టెఱుఁగంగలఁడెయెంతకోవిదుఁడైనన్
బట్టవలెగురునిపదములు
నట్టవలెన్మాయభక్తినిన్విప్రవరా ॥ ౧౯౨

క॥ తనకొఱకతానుదేహము
తనయాత్మన్గూడురీతితథ్యములోకం
బనయముహరియాశ్రయముం
గనుచుండున్దానునిల్వఁగావిప్రవరా॥ ౧౯౩

క॥ అక్షీణవైభవంబున
సాక్షిగఁదానిలిచిజగముచాయకుఁజనకే
వీక్షింపఁ గలిగియుండిన
మోక్షంబఱచేతనుండుమునివరునకిలన్ ॥ ౧౯౪

క॥ క్షమకలుగున్భ్రమవదలిన
భ్రమవదలునుభేదమడఁగఁబలువిధములబ్ర
హ్మముదోఁచెడుననఁదనతోఁ
దనమునుభేదంబువాంఛతద్దయునడఁగున్ ౧౯౫

క॥ సత్యము శ్రీహరిజగముగ
నిత్యము వెలుగంగ నీవు నే నెవరిలలో
కృత్యము దెలియుట తాఁదన
కృత్యము లేదంచు నుంట కృతకృత్యతకున్ ॥ ౧౯౬

క॥ పరులకు బాధయొనర్పమి
పరబాధ సహించు నేర్పు పరతత్త్వంబుల్
గురుమంత్రము ప్రజ్ఞానము
చరమార్గంబీయఁజాలు సమత వహింపన్ ॥ ౧౯౭

క॥ దనుజానీకము చక్రా
గ్నిని మున్ హరి వేల్చినట్లు నియతాత్ముండై
ప్రణవాగ్ని వేల్చుచుండున్
ముని యెంతయుఁ బూర్వకర్మమును నిశ్చింతన్ ॥ ౧౯౮

క॥ నిజధర్మాచరణంబే
సుజనుల మెప్పించు సకలశుభములఁ బెంచున్
నిజ తేజోదర్శనమున్
గజవరదుని భజనమహాను గైవల్యమె యగున్ ॥ ౧౯౯

ఆ. వె. ప్రణవమంత్రమెన్నఁ బ్రాజ్ఞులసొమ్మన్నఁ
గన్నతల్లిఁ బోలుఁ గాంతఁ బోలు
నాత్మమూర్తిఁ బోలు నన్నియునీఁజాలు
బీజమ యపవర్గ భూజమునకు ॥ ౨౦౦

క॥ విద్యాలతాలవాలం
బోద్యము సర్వార్థసంగ్రహంబగుఁ బ్రణవం
బుద్యనురహితునకొసఁగుఁగ
సద్యస్సాయుజ్యముఁ ద్రుంచు సాధులు విప్రా ॥ ౨౦౧

గీ॥ దివ్యమంగళవిగ్రహుని సత్యమహిమఁ
గాంచి సుజ్ఞాని యుండు మేధావి కాంచఁ డెద్ది
మహాత్మ నాత్మను నాత్మచేత సులభభక్తిఁ
గొల్చి హరికృపఁ బూర్ణుఁడై నిల్చియుండు ॥ ౨౦౨

క॥ నిజధర్మము భజియింపక
సుజనుండనిపించుకొనఁగఁ జూచుచు జగమున్
భజియించెను మోహంబున
నిజధర్మంబీశ్వరేచ్ఛ నేరఁడు తెలియన్ ॥ ౨౦౩

గీ॥ సన్యసించినపిదప సంసారమందుఁ
గలుగు లేములు కలుములు గానరావు
శ్రీనివాసుని పదములఁ జేరికొల్చు
సిద్ధునకు లేవు విధులు నిషేధములిల ॥ ౨౦౪

క॥ మనమిటు నటు చలియింపక
తనయాత్మన్ గూడుచుండి ధన్యతగాంచున్
దనగురులకు శిష్యులకున్
ఘనశాంతిన్ గూర్చుచుండుఁగద సతతంబున్ ॥ ౨౦౫

క॥ కలజగములన్ని హరియని
తెలియుట తెలియుటయు కాక ధీచాతురిచే
పలువిధములఁ బరజనముల
వలలఁ బడ ద్రోయుటదియు వలచెడునదియే ॥ ౨౦౬

క॥ ఎంచనిచో జగములఁ దాఁ
గాంచఁడు విశ్వంబుఁ దన్ను గాంచక యుండున్
గంచుకము లేక విభుఁడై
మించున్ ద్వంద్వానుభూతి మేలుం గాంచున్ ॥ ౨౦౭

క॥ తననిద్ర యమరణాంబని
తన కెప్పుడు విదితమగును దత్త్వం బపుడే
కనువిరతియు ఘనభక్తియుఁ
గనిదానన్ యోగనిద్రఁ గనుగద విప్రా ॥ ౨౦౮

క॥ నీనా భేదము లేనిదె
యానందంబందు నుండు నఖిలజగంబుల్
నానాక్షర సంతానము
లీనంబగుఁ బ్రణవమందు లీలన్ వినుమా ॥ ౨౦౯

క॥ భేదము పెంచుచు దానన్
మోదించుచుఁ గడుపు కాలమును దుర్మేధన్
భేదని తెలియఁడు జగమ్ముల్ బ్ర
బోధమునన్ గోరుదురానందముండఁడేలా ॥ ౨౧౦

క॥ మలినాగారము దేహము
నెలవగు నజ్ఞతకు మనము నీచుఁడు తాఁ జం
చలములిపియనుచుఁ గనుచున్
గొలువఁడు జీవుండ దేటికో విప్రవరా ॥ ౨౧౧

గీ॥ సాధుబుధతారకంబు సద్బోధకంబు
సకలశరణంబు ప్రణవంబు శంకరంబు
సర్వశబ్దార్థబీజంబు సమరసంబు
మంత్రరాజంబు నిత్యంబు మదస్మరిపు ॥ ౨౧౨

క॥ లోకాతీతత్వంబున
శ్రీకరమగు పరమపదము చేకురుదానన్
దాఁకఁడు వేఱొకదానిని
లేకుండున్ హరినిగూడి లీలాకేళిన్ ॥ ౨౧౩

క॥ చెప్పించు నగాఖ్యంబులఁ
దప్పించును జన్మభరము దారుణభీతిన్
నొప్పించు దుష్టమనముల
మెప్పించు బుధాళి మంత్రమిత్రము విప్రా ॥ ౨౧౪

ఉ॥ దేవతలుల్లసిల్లఁబర దేవతదర్శనమీఁగ సద్గురుల్
సేవలసంతసిల్ల మఱచెన్ గద దాసుఁడు సర్వదృశ్యమున్
గేవలదృక్కుగా నిలిచి కీర్తియుఁ బూర్తి సహించి మించి తా
నావలమూర్తితోఁ గనుచు నైక్యము భక్తులఁ గూడియాడుచున్ ॥

ఉ॥ అందఱుబంధుగుల్ హితులునందఱుయోగ్యులుభక్తులాదురే
మందునభూసురాతలఁపనందఱుస్వార్థపరాయణుల్ సుమీ
యిందఱనమ్మిచుంటతగవేదురదృష్టపుఁగాలమక్కటా
మందునిఁజేయుచుండఁదరమాయొకమాత్రపువానికూరకే
సందియముల్ హరింపబుధసన్నుతమూర్తి నిరామమూర్తిగో
విందువరింపుకన్నులకువిందొనరింపుసుఖింపుమింపుమై॥

క॥ ఫలవాంఛవలనఁగర్మం
బులుసఫలతగాంచవండ్రుముక్తికిసత్సే
వలుచేయుజడుఁడుదానిని
నడుగడుగునఁగోరిమఱచుహరిభజనంబున్ ॥ ౨౧౭

క॥ తనునితరముప్రేరేపఁగ
మనుగడనడుపుటయొతఃముమహానీయతయో
గనిధానంబగుముక్తియుఁ
దనకైతానడువభవముతగులునువిప్రా ॥ ౨౧౮

క॥ తనమనమునహరిఁజూచుచు
తనునితరముపట్టిత్రోయఁదలయూచుచులే
కునికిఁగనిముక్తుఁడందురు
జనులెంతయునతనిఁబ్రీతిసాఁకుదురవనిన్॥ ౨౧౯

క॥ నీచులలోచనములకున్
దోఁచుటతద్దోషమలినదూషితమైమున్
దోఁచెనుసీలాంగంబని
దాఁచునుహరిమూర్తిలోనఁదాదాత్మ్యమునన్ ॥ ౨౨౦

క॥ తెలియక తెలియఁగవలెనను
దెలియండితరంబుతనువు తెలియక యున్నన్
తెలియును దత్త్వము బ్రహ్మము
గలియును గురుపాదతీర్థకలనన్ విప్రా ॥ ౨౨౧

క॥ పట్టుదలమానిహరి నట
గుట్టుగభజియించి తెలిసికొనఁదగుఁగద మే
ప్పట్టున నైనను దత్త్వము
పట్టినగురుమూర్తిపదముఁ బాయక విప్రా ॥ ౨౨౨

గీ॥ బ్రదికియుండియుఁ జచ్చినపగిదినుండు
నిస్పృహుండైనయోగిసందేహమెడల
బ్రహ్మతాదాత్మ్యబుద్ధిసక్రమముగాఁగఁ
బలుకుభావించుఁ జేయుసర్వత్రనొకట
యత్నమేలేదువానిమాహాత్మ్యమేమొ ॥ ౨౨౩

క॥ ధారుణి గురువిడిచిననరు
నారాయణుఁడేనిఁ బోషణమొనర్పఁడుసూ
నీరమువిడిచిననీరజ
మారవిశోషించుఁగద దయారహితుండై ॥ ౨౨౪

క॥ సిద్ధికినిర్వచనంబది
బుద్ధింజర్చింపఁ దెలియఁబోలునె యొందున్
సిద్ధుంగనిద్వంద్వంబుల
బుద్ధిందలఁపకతత్త్వమొఁగనకుండన్ ॥ ౨౨౫

క॥ నానాత్వమందు నైక్యము
గానక గ్రంథంబులందుఁ గలుగు నుజ్ఞానం
జ్ఞానై
జపియొద వాదిని యెదవది
జ్ఞానిం గని శాంతిఁ గాంచక నిదె మొదవవలెన్ ॥ ౨౨౬

క॥ ధైర్యంబున ననిఁ జేసెడు
కార్యంబుల గ్రంథములఁ గనుటా వినుటా
దుర్యోజనలన్ మనుటా
వీర్యముగను గొనుటగాక వీరుల పడుమా ॥ ౨౨౭

క॥ అర్థింపని వ్యర్థులనున
మర్థింపుచు వారి వెంట మాటికిఁ దిరుగన్
స్వార్థము నెఱవేరదటుప
దార్థమునన్ లేదిఁక పరమార్థ మెటులనో ॥ ౨౨౮

క॥ పులి తన్ను మ్రింగ రాఁగా
వలదిది ఘోరాఘమనెడు బ్రాహ్మణు భంగిన్
దులువలు నీ సుస్థితిఁ గని
విలపింతురుగా దెసీకు వెట్టియుటుంచున్ ॥ ౨౨౯

క॥ ప్రవిమల మతి గురుపదమే
యవధారణఁ జేయుము ఇంక నైనను వెలచే
నవయౌవనమంత యుఁజనె
భవతారకమగు కవన [illegible] ॥ ౨౩౦

క॥ వనితయొ? కవిత? యటంచున్
మనమునసంశయమువలదుమహిసంసారం
బునుజెంతురుకులకాంతలు
ఘనబోధంబిచ్చువనితకవితయెబాలా ॥ ౧౩౧

క॥ వనితాజనములకలిమినిఁ
దనుతాపమువాయురామతత్త్వముదెలియున్
వనవాసంబీక్రియనా
కనుకూలంబగునెయనకుమారామమునన్ ॥ ౧౩౨

క॥ ఘనులుందురుమునులుందురు
వనమందిరమందులక్ష్మివసియించునురా
తనుతాపముతనుతాపం
బునుబోవునువారిసేవపుణ్యముబాలా ॥ ౧౩౩

క॥ వనమేజీవనమగునీ
వనుకూలతనుండుమచటనారామంబే
ఘనసంసారంబగురా
మునులందఱుభక్తకోటిముదమగుబాలా ॥ ౧౩౪

క॥ రాకేందువదనదరికిన్
రాకుండగమొక్కుచుండురాజీవాక్షున్
లేకుండుబాధదానన్
జేకొనుకైవల్యమింకసిద్ధముబాలా ॥ ౧౩౫

క॥ ఇల్లద్దెకిచ్చితివి నీ
యిల్లాలాపరుగులిడును హితమతినీవీ
యిల్లాలినింటియయ్యను
నెల్లప్పుడుఁగొల్వశాంతి హెచ్చును విప్రా॥ ౨౩౬

ఆ. వె॥ ఆత్మశాంతికిఁగొఱఁగానియల్పబుద్ధి
చేతఁద్రిప్పంగఁబడెడుదుశ్శీలురకట
మోహవారిధిఁగ్రుంకితమోభివృద్ధి
చేయుచుందురుతమదుష్టచేష్టితముల॥ ౨౩౭

క॥ ఆత్మత్రయపోషణమది
స్వాత్మత్రయతోషణమున నలయక యేధ
న్యాత్ములుచేసెదరఁటదు
ష్టాత్ములకవ్వారిచరితలారయవశమే॥ ౨౩౮

క॥ మరణస్మరణమ్మునగురు
చరణమ్ములవెదకికొనునుశరణంబనిసం
సరణంబుదాఁటుశ్రీపతి
కరుణఁగురుబోధమహిమఁగాంచునువిప్రా॥ ౨౩౯

క॥ అనుభవములేనినరులకు
ననుమానముహెచ్చుహెచ్చునభిమానంబుఁ
గనువారినెల్లవాదం
బునకీడ్చుటవారినైజముగదధరిత్రిన్॥ ౨౪౦

క॥ తెలియమి నితరుల నెంచుట
ఫలమగు జ్ఞానస్వానుభూతిఁబడసినవారి
న్నఁడుఁగోరుపరవాదం
బుం దాల్తురు మౌనముద్రఁ బో విప్రవరా ॥ ౨౪౧

తే. గీ॥ దుష్టసంగతిదగ దెంతశిష్టుఁడైనఁ
గుండ రాతినిదగులఁబగులును గాని
రాయికుండకు నాశ్రయమీయఁ దాన
లొంగిపోవును వే మేలభంగమూను ॥ ౨౪౨

గీ॥ ఇతరజనయోగ మెప్పుడుఁ బతితుఁ జేయుఁ
జేయు నాత్మీయజనయోగ మేయనఘుని
బాగునోగులేమునదసద్యోగకలనఁ
దెలియమెట్టులోఁపల్కెచెవుడుపకద ॥ ౨౪౩

క॥ కానన్ నీకుఁ బ్రమానముఁ
బూనుము సద్గురునిపాదపూజలు పనిగాఁ
బూనుము యోగములోనన్
బూనుము జ్ఞానంపుముద్రఁ బూర్ణత గలుగున్ ॥ ౨౪౪

క॥ నమ్మినబుధాళికిగురుప
దమ్ములు దమ్ములగు శివపదమ్ములగును ద్వం
ద్వమ్ములగును గవితతసుప
దమ్ములనుపదేశవిధిపదమ్ములు వత్సా ॥ ౨౪౫

క॥ ధ్యేయము సదుపాయము స
ద్గేయంబభిమానహారముక్తిప్రదముఁన్
గాయత్రీమంత్రార్థం
బేయుగుఁ బరమార్థదంబు హితకరముగదా ॥ ౧౪౬

క॥ తాలేనని తెలియుటచే
మేలేమియు లేదుగాని మిథ్యాజ్ఞానం
బీలీల నాశ్రయింతురు
కాలోచితలౌకికకర్మకాంక్షసమూహముల్ ॥ ౧౪౭

క॥ మనమెపుడు శాంతినుందుఁన్
మనమపుడే గోల్పోఁగలము మాన్యపదముల్
మనఁగలము మాధవాకృతి
మనమది శాంతించు స్మరణమాత్రనఁ గాదే ॥ ౧౪౮

క॥ ఒక్కటి రెండుగ నుండుఁన్
జక్కఁగ నా రెండు నొకట సామ్యము నొందుఁన్
నిక్కంబొక్కండయ్యుఁన్
దక్కిన జీవులకు భేదదర్శనమొసఁగుఁన్ ॥ ౧౪౯

గీ॥ పుట్టినపుడె చావు మొదలు పెట్టు మనిషి
జన్మకర్మంబుఁ బెంపఁడు సాధు వెంచఁ
దాళిఫలము చెట్టు విడిచి ధరణిఁ గూలు
నంతదనుక నుబడుచుండు సంతతంబు

జననిగర్భంబునందుండిజారునరుని
జన్మమాదిగమరణంబుజరుగువట్లు ॥ ౨౫౦

క॥ ఉరగంబునకిలబలక్షర
మరయఁగనిజవిషముపరులనదియేచంపు౯
బరధర్మాచరణంబటు
నరులకువిషతుల్యమగుటనచ్చపుముసికి౯ ॥ ౨౫౧

క॥ ముక్తునకద్దియులేదఁట
యుక్తులనూహించువారికుండునెజీవ
న్ముక్తియువిదేహముక్తియు
యుక్తుండాకొంటెఁదెలియునొకటిగవిప్రా॥ ౨౫౨

క॥ మనముననరిషడ్వర్గము
లనయముజనియింపకుండునట్టులఁజేయ౯
మనుజులయెడతప్పుగాదది
మనమిటునటుఁజెదరనీఁకుమహాశయతక్కై ॥ ౨౫౩

క॥ సంకల్పపంకజాతక
ళంకుఁడుజీవుండుకర్మలాంఛనఁజెందె
శ్వాంశోపార్జితదేహుఁడు
వేంకటపతిసర్వజ్ఞునునిశ్చయముమఱచు౯ ॥ ౨౫౪

క॥ అంతయుమిథ్యయగు నవ
స్థాంతరమున దానికొఱకహోవాదమునీ
వెంతయు నభిమానంబున
భ్రాంతిఁ బెంచెదవు విప్రబద్ధకమెందుఁ॥ ౨౫౫

క॥ జగదాత్ముఁడు శ్రీరాముం
డగుటఁగదాధన్యులయ్యు నాత్మాలంబుం
డగురాముని నిష్కారణ
ముగఁగొలుతురు దేహమాత్మమునుదగులుగతిఁ॥ ౨౫౬

క॥ వేతనమునకై భృత్యులు
ఖ్యాతికిఁగలవారు డబ్బుకై నిరుపేదల్
భీతినిఁగ్రూరులుస్వాత్మ
ప్రీతిగధీరులును నీతిఁ బెంచెదరిలలోఁ॥ ౨౫౭

ఆ. వె॥ తేలిపోవుచుండుదీర్ఘంబుపైఁగాష్ఠ
మదిప్రవాహవేగమందినట్టు
లాత్మసహజమైనయానందమయ్యయో
మూర్ఖతతికివిషయములనుబొందు॥ ౨౫౮

ఆ. వె॥ చేయఁగోరుదానిఁజేసినదానినిఁ
గూర్చిచింతయాత్మకుదురుచెఱచు
నాచరించుకర్మమానందమేయిచ్చుఁ
గవులుబ్రహ్మమరయఁగర్మమంద్రు॥ ౨౫౯

క॥ చేసినదానికిఫలముల
నాసింపమినిముసమైననాలోచింపం
గాసాగమిభావికినా
దాసీన్యముప్రకృతకృతిని ధన్యునిఁ జేయున్॥ ౨౬౦

క॥ చూచుటమానుట వెనుకకుఁ
జూచుటసర్వంబునాత్మఁజూచుటయటుపై
వేచుట హరిపదమునమన
మూఁచుట సర్వంబుమఱచియుండుటయెటులో॥ ౨౬౧

క॥ గురుమిత్రరుచినిదెల్పఁగఁ
బరమార్థమరందముసఁగభక్తాళికిమో
క్షరమానిలయంబగుటకు
నరవిందంబయ్యెసహృదయహృదయహారా॥ ౨౬౨

క॥ గురుమిత్రచరణసేవా
చరణాతురశిష్యహృదయజలజమువిచ్చున్
బరమార్థైకపరాయణ
వరభక్తాళియమృతంబుఁబడయుచుమెచ్చున్॥ ౨౬౩

ఉ॥ దేహివసించుదేహమునదీనునిభంగిఁగృశించునంతలో
నూహాజనించుసద్గురునినుత్తముఁగొల్వఁదదీయబోధచే
నీహానశించుయోగమున నెంతయుశాంతివహించుభక్తితో
శ్రీహరినెంచుమించుభవసింధువువేగఁదరించురాముఁడై

ఉ॥ కోరిభజించుసాధులకుఁగోవిదులుజ్జ్వలపూర్ణతత్త్వమున్
సారపువాక్కులందెలిపిశాశ్వతసౌఖ్యమునిచ్చిప్రోచుచున్
భారముఁజేరునంతకునపారకృపాకరదృష్టిచేసహా
స్రారమునందునిల్పఁగలరాప్తులసాటియెవండుధారుణిన్ ॥

క॥ హాహాహూహులసఖ్యమరయఁగఁ
బరమోత్కృష్టంబునిజముబ్రహ్మానుయులువా
రిరువురయినఁదచ్చరితలు
పరమాద్భుతభేదభంగిఁబరగుంగాదే ॥ ౩౬౬

క॥ గుణములుగణములుసేవక
గణములురూపములుకృతులుగాథలుశక్తుల్
గణుతించిభేదమైక్యముఁ
బ్రణుతింతున్స్వాత్మధర్మపరతన్ విప్రా ॥ ౩౬౭

ఆ. వె॥ తెలిసినట్టిఁడేనుదెలియఁడువీఁడన్న
తెలివితెలివియగునెద్విజవరేణ్య
బ్రహ్మమయముజగముభ్రాంతియౌవైకుంఠ
పాళియందుఁబెద్దపామువోలె ॥ ౩౬౮

—: పరమబోధ :—

క॥ దుర్జయమగుదృశ్యమునువి
సర్జింపన్బోధఁజేసె సారథిగాఁదా
నర్జునునకుశ్రీకృష్ణుఁడు
ఘూర్జాలముశాస్త్రమట్లుమఱచినభంగిన్ ॥ ౩౬౯

క॥ మఱచినదానినిజ్ఞప్తికిఁ
దఱచుతరుచుచుఁబోనందానుదక్షజ్ఞులబోధల్
కఱచుచుఁగాఢాప్తాకృతితోఁ
దెఱచు మనుజ్ఞాననయనముపదేశంబిదియే ॥ ౨౨౦

క॥ అమనస్కమనఁగ మనమది
విమలమగుటవడినిమలమువిడుదిగఁబడఁబున్
గ్రమమెఱుఁగమిలేకుంటని
సుమతులువచియింతురదియుఁగూడునెవిప్రా ॥ ౨౨౧

క॥ తలఁపులకడమియాయకలో
పలిద్విక్క్రప్రబలుతపసిబయలుపడెడుచో
నడువకదుమికెడుమృగమటు
కడువేగంగడచిపూర్వగతిశాంతించున్ ॥ ౨౨౨

సీ॥ స్వస్వరూపానుసంధానసరణిజగము
నీకు నాకునులోకులకేకరీతి
స్వగతిస్వస్థితిద్వంద్వంబుబ్రహ్మమొకఁడ
యాత్మయోగమ్మునందునోమ్మందువిందు ॥ ౨౨౩

క॥ తెలియమితెలియుట తెలియఁగ
వలచుట తెలివాత్మదనుచువైరాగ్యమునన్
నిలుచుట యాత్మగభవమునఁ
బడియుం బడకుంటకిదియుపాయమువిప్రా ॥ ౨౨౪

క॥ అనుభోగ్యసుచుజీవుఁడుండఁగఁ
దనమార్గముతానుబట్టుదైవముభళిరే
కనికవఁపురెంటినాత్ముఁడు
తనకన్యంబొందులేమిఁదాదాత్మ్యమునన్ ॥ ౧౭౫

క॥ చింతయునిశ్చింతయుని
శ్చింతగనేకలుగుచుంటచేనారెంటన్
స్వాంతయుస్వాతంత్ర్యములే
దంతయుఁబరమేశ్వరేచ్ఛనగుటన్ విప్రా ॥ ౧౭౬

క॥ కృతకృత్యుఁడుండుఁగాస్థా
కృతినిర్వృతినొందుచుండుఁ గేవలమాత్మ
స్థితినుండునెందుఁగనఁడుత
దితరములిరుపాధికుఁడయి యులఁగలిగినైనన్ ॥ ౧౭౭

ఆ. వె॥ కట్టెగృహముత్వష్టకట్టెగృహస్థునా
వార్తపుట్టినట్లువసుధలోనఁ
జేయుజీవుఁడంచుఁజేయునీశ్వరుఁడంచు
వార్తతెలిసిమెలఁగవలయుబుధుఁడు ॥ ౧౭౮

క॥ ఈపద్యములాలించినఁ
బాపముశమియించుజన్మభరముహరించున్
బ్రాపగుహరిచరణంబునఁ
బ్రాపించున్భక్తిముక్తిభాగ్యముమించున్ ॥ ౧౭౯

క॥ విని శారదాంబ నివ్విధి
వినుతించెఁ బరమశాంతి విప్రుండమ్మా
విని తనకై జనియించిన
దని పరమేశ్వరునికరుణయనిసర్వంబుల్ ॥ ౨౫౦

—:అన్నంభట్టు శారదాంబను స్తుతించుట:—

శ్లో॥ శ్రీదేవీంతాం మహామ్నాదిపరాం భావయే బ్రహ్మనిష్ఠామ్
సర్వార్థానాం సరసవచసాం సాధులోకస్య దాత్రీమ్
మిత్రాకారాం నిబిడతమసో యోగినీం హంసవేద్యామ్
నిత్యాగ్రాహ్యాం గురుకరుణయా పద్మనేత్రాం పవిత్రామ్॥

దండకము:—శ్రీమానినీ పాద సేవారతిన్ సాధుసత్సంగతిన్ బుద్ధి శ్రీభారతీ నిన్ను భావించెదన్, సక్తి సేవించెదన్ భక్తిఁ గావించెదన్ నీదుసంకీర్తనల్ సాధుభక్తుండనై శక్తియుక్తుండనై పాపముక్తుండనై సిద్ధనారీశ్వరీ భక్తలోకేశ్వరీ యోగిసద్ధర్మ్య మజ్ఞానవిచ్ఛేదకంబా ర్తిసంహారకంబైనతత్స్వార్తికి నానందవార్ధిం దగన్నిల్వ నీకుం దగుం దల్లి సద్ధేమవల్లీ సుయోషిన్మతల్లీ నమస్తే నమస్తే నమస్తే నమః ౨౫౨

క॥ నీయందనుండు భక్తుఁడ
జేయుండై సేవకులకుఁ జేయుండై స
ద్గేయుండై సిద్ధుండై
చేయుండై హికము వాంఛ సేయఁడు జననీ ॥ ౨౫౩

క॥ తల్లీ కవిజనకల్పక
వల్లీసాధ్వీమతల్లి పరసుపుర మహాఫు
ల్లారవిందమందిర
తల్లక్షణలక్ష్మితాత్మ ధర్మశుభాంగీ ॥ ౧౮౪

క॥ జీవేశ్వరైక్యమబ్బఁగ
భావాతీతాత్మనయ్యుభక్తులకొఱకై
యీవిధిజనియించుటరయ
నీవేముక్త్యంగనవుగ నిజమునితల్లీ ॥ ౧౮౫

క॥ ముట్టితిఁ గైవల్యాబిలు
పుట్టితివేఱొక్కమాఱుపురుషోత్తముఁడా
పట్టుగనిల్చెనునాయెడ
నుట్టిపడుఁ గరసములెల్లనుత్తమశాంతిక్ ॥ ౧౮౬

క॥ వందనమొనరించెదనీ
కుందనయుఁడనగుట భక్తకోటులతో నా
నందంబునననసించుము
సుందరపదములనుజూపుచుఁ జగదంబా ॥ ౧౮౭

ఉ॥ కోరితపంబుఁజేయుననుకూలపువృత్తినినున్ననిన్ననే
నారయనెంతవాఁడఁ బరమాత్మనీదగుదృష్టినాపయిన్
బారఁగసర్వపాపములఁబాఱఁగఁదోలితిఁబూర్వపుణ్యవి
స్తారముఁగద్వదీయపదసారము(గోలిభవాబ్ధిదాఁటఁగాఁ
భారముఁగంటిఁగంటి శివపాదముఁదొంటిఫలంబునమ్మరో ॥

ఉ॥ నమ్మినపుణ్యపూరుషులు నాశములేనిపదంబునన్నివా
సమ్ముఘటింప సర్వమునసారముగామది నెంచిమించి స
త్యమ్మున్ స్మరింపుచున్ బరసుధాత్మికవృత్తిఁజరించుచుందు రే
ఘమ్ముబువోలెసంతతము భక్తులుగొల్తురునీపదాబ్జముల్ ॥

క॥ సర్వముఁ దెలిసితి నని నే
గర్వితమతిఁ ద్రోల్లి కన్నుఁ గానక యిటులన్
బూర్వంపుఁబుణ్యవశమున
నిర్వాణంబొసఁగినావు నీవైకుంఠా ॥ ౨౯౦

క॥ పొగరెక్కిన దుర్జనములు
నగుదురు నన్నీపదభజనంబునఁ దగులన్
పగరెక్కిన నాలుకతన్
దగునా సొగసైనసప్పుదప్పళ్ళెమ్ముచున్ ॥ ౨౯౧

క॥ కంటిన్ నీకృపమూఁటిని
గంటిన్ రెంటిన్ గడవఁగఁ గంటిన్ మార్గం
బంటిన్ నీనామముచే
గొంటిన్ గైవల్యపదము కుదుపఁగ దల్లీ ॥ ౨౯౨

ఉ॥ కాలమువ్యర్థపుచ్చుట యకారణవైరము దుష్టవాసనా
జాలమునందగుల్కొనుట చంచలభావము రిక్తవాంఛలున్
జాలిసినాఁటిభాగ్యమది చాలుగనీపదపద్మసారమే
శ్రీలెసభాగ్యసంపద్మునిను గప్పఁగ నీ మహిమ ... సత్కృపన్

క॥ జీవేశ్వరైక్యమీయర్థ
నీవేగదదివ్యశక్తినిజముగనన్నుఁ
గావుముయుష్మత్పదరా
జీవములేసుమ్మనాకుజీవనమంబా ॥ ౨౯౪

క॥ జపవిధివిధవిద్యలగుర
కృపసంపాదించినీవుకేలూఁతయిడఁ
నెపమొకటిగలుగదేశము
చపలుఁడనైయింకఁదిరుఁగఁజాలనుదల్లీ ॥ ౨౯౫

క॥ ఓమ్మనియెదఁదవదాసో
హమ్మనెదసతతసమాధిసోహమ్మనెదఁ
హుమ్మనెదబంభరమునై
కమ్మనితేనియలఁగ్రోలఁగఁగుురుసూక్తిఁ ॥ ౨౯౬

క॥ తలఁచుగభవాబ్ధి దరిచితి
వెలిచితిబడబాగ్నిఁజూచివిజ్ఞతకై వే
పలిచితిసద్బోధలచే
మఱచితిసర్వంబునిన్నుమాత్రముమఱవఁ ॥ ౨౯౭

క॥ కీర్తింపఁగలనెనీస
ద్వర్తనములఁగల్గుమహిమ వైరాగ్యంబుఁ
మూర్తీభవించెవాకని
చేర్తుఁగాకెదనుజ్ఞానసిద్ధికిదేవి ॥ ౨౯౮

క॥ సన్నిధియేబలమందురు
విన్నపమేనొకఁడొనర్తువినఁదలఁచినచోఁ
గన్నమ్మాకన్నిమ్మా
సన్నిధిని౯నిలిచితపముసల్పెదఁజుమ్మా ॥ ౨౯౯

క॥ గంగాయమునావాణీ
సంగంబునజలకమాఁడిసద్గురుమూర్తి౯
సంగముఁబాయుటకైయు
ప్పొంగుచునేఁగొల్చుచుంటపుణ్యముగాదే ॥ 300

క॥ తనవారనిపెఱవారని
మనమునఁదలపోయరాదుమనవారైన౯
మనసిచ్చిమాటలాఁడుట
యనుకూలవృత్తినుంటయదిసౌఖ్యంబౌ ॥ 30౧

క॥ నిన్నుఁజేసెనుమమ్ముఁజేసెను
గన్నుఁగొననొకదేవుఁడన్నజ్ఞానంబున్న౯
మనలందఱనొక్కఁడనిటు
గనిముదముంగాంచువాఁడుగాఁడేవాఁడే ॥ 30౨

క॥ కథలంజెప్పుచుబాలుర
సధములఁజేసెదరుతల్లి యాధ్యాత్మోక్తుల్
బుధసేవాపరతంత్రుల
కధికారముకొలఁదిధరణి నబ్బెడివిగదా ॥ 303

క॥ వినుతించిప్రణవబీజం
బునునిముఁగని మోదమందిముక్తిపదంబున్
గనిభక్తకోటిఁగొల్వఁగ
ననుకూలతబ్రహ్మవిద్ధుఁడనై విహరింతున్ ॥ ౩౦౪

క॥ నీసన్నిధినివసించిన
వాసననశియించునపుఁడు వైరాగ్యమునన్
జేసినతపముఫలించును
దాసీనుండౌనుభక్తుఁడౌముక్తుండౌ ॥ ౩౦౫

క॥ నీసన్నిధిఁగల్పింపుము
నీసత్వముచేతఁదెలుపునీతత్వంబున్
నీసరినీవుసద్గురు
కేసరిమిమ్మిరువుర నెదఁగీర్తింతుసదా ॥ ౩౦౬

క॥ సన్నవనందనవనహా
విన్నపమేనొకఁడౌనర్తువినఁదలఁచినచో
నిన్నేనమ్మినగురువు
త్రున్ననుదీవింపుమమ్మరోనిత్యమ్మున్ ॥ ౩౦౭

క॥ తల్లీనీమృదుపదముల
నుల్లంబుననిల్పిభక్తుఁడుత్సాహామునన్
గల్లజగంబులఁగానక
మెల్లనద్వంద్వంబుమించుమేలుంగాంచున్ ॥ ౩౦౮

క॥ వర్ణింపలేమినాలుక
పూర్ణంబగుతత్త్వముఁదెలుపుభవద్వాణిన్
గర్ణరసాయనమంచుభ
వార్ణవమున్ దాఁటునాధులర్థింత్రుసదా ॥ ౩౦౯

క॥ ఐనన్ గీర్తనఁజేయఁగఁ
బూనితినాయందుఁగరుణఁబూనుమునాచే
నైనన్ గాకున్ననునీ
వైనంగృపఁబల్కనీయవాజగదంబా ॥ ౩౧౦

క॥ తనబాధఁదొలఁగఁజేయఁగఁ
దనయుఁడుకన్ భక్తికలదుతల్లినిసేవిం
పనుగాదుకాదుకాదది
మనమెఱుఁగనిదొంగతనముమహిలోఁగలదే ॥ ౩౧౧

క॥ అవశంబైమనముండఁగ
శివశివతనకొఱకయనఁగఁజెల్లునెలేదా
శివపరమేయనిదబ్బరఁ
దవిలివచింపంగనగునెదాసునిభక్తిన్ ॥ ౩౧౨

క॥ వేదాంతముయోగంబున్
వాదములన్ వేఱువేఱుభక్తుండైనీ
పాదద్వంద్వంబేయనుఁ
గాదేసేవాఫలంబుగాదెమదంబా ॥ ౩౧౩

క॥ అంతయు మిథ్యయ యనుచా
శాంతవచించిన నబద్ధ మేయగుఁ గలలో
వింతయబద్ధము మెలఁకువ
నంతయు శూన్యము సమాధియందున నంబా ॥ ౩౦౪

క॥ దుర్మార్గుఁడ నేననినా
మర్మముఁ దెలుపంగ వినియు మాతల్లి నా
కర్మఫలం బెట్టిదో కద
ధర్మం బెఱిఁగించితివి నను ధన్యునిఁ జేయన్ ॥ ౩౦౫

క॥ కొంటెన్ జేసిన పుణ్యం
బుంటన్ గుణమయుల నెప్పుడును మాపాలచేతన్
బంటయుని యెంచుచున్ని
ష్కంటకమైనట్టి పథముఁ గాంచుట జననీ ॥ ౩౦౬

ఆ. వె॥ పెక్కు బంధములును బోక్కులు చిక్కులు
వలను బోలు సృష్టి వలచు నెఱఁడు
పురుగు వోలె నొక్కటఁ బురుషోత్తముని స్మరి
యించుచుండు భవముఁ ద్రుంచుచుండు ॥ ౩౦౭

క॥ శక్తికి సృష్టించెడుచో
శక్తియె లేకుండె భక్తిసారముఁ గోలన్
ముక్తం బై యాసారము
సక్తిన్ శ్రీ శారదాంబ సరణి జనించెన్ ॥ ౩౦౮

క॥ కోటికినైనన్ గాదవే
నాఁటికి లేదమ్మ నిన్ను నమ్మిన కతనన్
నూటిగఁ దత్త్వముఁ దెలుపఁగ
నాకున్ నీబోధ హృదయ నళినము బోఁటీ ॥ ౩౧౯

ఉ॥ శ్రీమాత్రాకృతి బ్రహ్మవిద్య సిరులన్ బ్రేమంబునన్ మాకునీ
భామారత్నము శారదాంబ సృజియింపం బద్ధదంచంతరా
రామానీకము మెచ్చుచుండ వినిస్వర్గాది భ్రమల్ లేమి శ్రీ
రామారాధనదీక్షఁ గాంచి శివమున్ బ్రార్థించి సేవించెవన్ ॥

క॥ వినుతించి శారదాంబన్
ముని సన్నిధికేఁగి యోగిముఖ్యులు గొలువన్
గనకాంబరాతత్త్వము ప్రజ
కన పుగబోధించు హంస నతులితభక్తిన్ ॥ ౩౨౧

క॥ కనియన్నంభట్టారకుఁ
డని మొచుపభవాక ప్రీతి నానానసఁగా
మునికృపనానందపురం
బున మార్కండజకుఁ గుశలముగ దాయనుచున్ ॥ ౩౨౨

— పరమహంస నన్నంభట్టు స్తుతియించుట —

శ్లో॥ అచ్యుతానందయోగీశమ్ దేశికేశం మునీశ్వరమ్ ।
త్రికూటవాసినం వందే భక్తాభీష్టప్రదాయకమ్ ॥ ౩౨౩

శ్లో॥ శాంతిస్సదాయస్యకృపాకటాక్షాత్
జ్ఞానంచమేయస్యవచోఽనృతత్వాత్
ముక్తిస్తుయద్దర్శనమాత్రలాభాత్
తస్మైగతింసద్గురుమాశ్రయేఽహమ్ ॥ ౩-౨౮

శ్లో॥ జానేనజానేపరమార్థసారమ్
జానేనదానేకిముపిప్రవీణః
జానేఽభిమానేఽహముపేహ్యానిమగ్న
స్థానేఽసమానేత్వయిభక్తిరస్తు॥ ౩-౨౯

శ్లో॥ మాతాపితాసర్వకళాసునేతా
దాతామహాత్మాబుధసేవితాత్మా
యోమేఽభవత్తారకమంత్రమూర్తిః
వందేముకుందప్రియభక్తమార్యమ్ ॥ ౩-౨౩

శ్లో॥ వాణీంగిరీశంవనజాతనేత్రమ్
బృందారకారాధితపాదపద్మమ్
వందేగణేశంభవవిఘ్ననాశమ్
సందేహవిచ్ఛేదకదక్షమాప్తమ్ ॥ ౩-౨౨

శ్లో॥ ధర్మార్థకామాన్విపరీతదృష్ట్యా
సంత్యజ్యముహ్యంతవిముక్తిలోభాత్
లోకేబుధాస్తారకమాత్మనిష్ఠమ్
జానంతిభక్త్యాపరమార్థదృష్ట్యా ॥ ౩-౨౮

శ్లో॥ సంగంపరిత్యజ్యగురూక్తమంత్రమ్
నిత్యంస్మరన్నస్మిముకుందమాద్యమ్
మౌనంసమాశ్రిత్యగురుప్రసాదాత్
ప్రాప్తస్సదాశంపదమాత్మనిష్ఠమ్॥ ౩౨౯

శ్లో॥ చిన్ముద్రయాభద్రముపార్జయత్వమ్
మౌనీభవస్వాత్మనివేదనాఢమ్
ఇత్యేవయోబోధయతీశ్వరేశో
నఃపాతునిత్యంశరణార్థినస్సః ॥ ౩౩౦

శ్లో॥ దేశికేశమహా[illegible]ందే
రమ్యంరా[illegible]ఘానమృతమ్
పిబంతంయో[illegible]భి[illegible]జ్ఞేయమ్
జ్ఞానముద్రాంకితంసదా ॥ ౩౩౧

శ్లో॥ భవసాగరతరణేమమ
భవతుసునోవృత్తిరభవభవ్యాపిమలా
తవచరణధ్యానపరా
శివరామబ్రహ్మతత్త్వసిద్ధిసమగ్రా॥ ౩౩౨

శ్లో॥ లోకానపిసకలాన
స్తోకానందాన్ కురుష్వసుజనానస్మాన్
స్వీకృతభక్తాన్ యుక్తాన్
శ్రీకరశాంతించదేహిశివకైవల్యమ్ ॥ ౩౩౩

క॥ శ్రీశంకరరూపముభవ
నాశంకరమభయదంబునానాకరమున్
పాశుపతంబనపాయిని
కేశవనుతమగుప్రణవముఁగీర్తింతుసదా ॥ ౩౩౪

క॥ నీస్తోత్రపఠనమయ్యది
యస్తోకానందదంబహర్నిశమున్ వి
శ్వస్తుత్యభక్తకోటికి
వస్తుజ్ఞానంబునిచ్చువైరాగ్యంబున్ ॥ ౩౩౫

క॥ మూర్తిత్రయరూపమున
తీర్థప్రదమార్తిహరముదివ్యమనఘమున్
మార్తాండకోటితేజ
స్స్ఫూర్తిఁదనరారుమూర్తిబుద్ధిఁజేర్తున్ ॥ ౩౩౬

జ॥ జగములునిజలీలంజే
యఁగఁబెంపఁగసంహరింపనోటజలధినిం
పుగయోగనిద్రఁగనియెడు
ఖగవాహనుఁడిచ్చుమనకుఁగల్యాణంబుల్ ॥ ౩౩౭

క॥ ఆస్తికులమగుటనీదుప్ర
శస్తంబగుబోధకతనసద్గురుమూర్తీ
స్వస్తియెమాకెపుడుభవదు
పాస్తిఁబ్రహ్మానుభూతిభగవత్ప్రీతిన్ ॥ ౩౩౮

క॥ గురుమూర్తిబుణముదీర్పఁగఁ
దరమానావంటితుచ్ఛతమునకునతఁడే
కరుణించిముక్తుఁజేయుర్
స్థిరకల్యాణంబుమాకుసిద్ధించుఁగదా ॥ ౩౩౯

క॥ శంకరచరితననుమనుప
శంకలడఁపబోధమెపుడుజపియింపంగా
నోంకారమంత్రమిాగురు
వేంకటపతిమమ్ముఁబ్రోచు వేడుకఁగూర్చున్॥ ౩౪౦

క॥ వరదుఁడునాగాభరణుఁడు
పరమాప్తుఁడుయోగినుతుఁడుబ్రహ్మాంబచలా
కరుఁడునుబిల్వప్రియుఁడగు
తిరుమలహరిహరుఁడుమమ్ముఁదీరముఁజేర్చున్॥ ౩౪౧

సీ॥ భాషాబ్ధినిలమహాభాష్యనౌకనమర్చి
శిష్యులదాఁటించుశేషమూర్తి
నిర్వాణనాథుండుసర్వజ్ఞుఁడగుటస
న్మంత్రోపదేశానమంత్రమూర్తి
శ్రీరామభక్తుండుశ్రితజనపోషణ
నచ్యుతారాధననచ్యుతుండు
వేదవిహితధర్మవేదాంతవేద్యుఁడా
నపవర్గమార్గంబుకృపనొఁజూప

స్వాతంత్ర్యముననొప్పుసర్వతంత్రములందు
నుపకారబుద్ధినిసుమతుఁబతియు॥

గీ॥ ఇట్టిసద్గురుపాదంబుఁబట్టినట్టి
పుట్టులేనిఘనునిపట్టిపట్టుపట్టి
యుట్టిపడనవరసముల్సముచితఫణితిఁ
బల్కునాలించిపాలింపుపద్మనాభ॥ ౩౮౨

గీ॥ పరమభక్తుండుదాసుండుపార్థివుండు
నిన్నుఁగీర్తించుచుంటచేనిర్మలుండు
దనను బాలించుఁగాతనిరంజనవిభుఁ
డార్యనుతగుణవంత యనంతశాంత॥ ౩౮౩

క॥ వినుతింపమువ్వురాశ్రమ
మునఁగలపెద్దలకుమ్రొక్కిముదముపనానం
దనగరికిఁజనిరిశాంతిం
గనియాత్రాఫలమునపుడుగనిశ్రీనాథా॥ ౩౮౪

గీ॥ దిగువతిరుపతిలోఁగలదేవళములఁ
జేరితద్దేవతాళినర్చించియోజఁ
జనుచుబద్మసరోవరమునమ్రుగుంకి
సూర్యనారాయణునిఁగొల్చిసొంపుమీఱ॥ ౩౮౫

క॥ అంగజజననినలర్చెల్
మంగాంబన్ భక్తిఁగొల్చిమాధవ! వారాఁ
డంగపిలతీర్థమునఁజని
గంగాధరుఁబూజచేసికదలిరిపిఁదన్ ॥ ౩౮౭

—: శ్రీకాళహస్తియాత్ర :—

ఆ. వె॥ అధ్వమందుఁగాళహస్తినినాదిదం
పతులఁగాంచఁగ్రుంకిస్వర్ణముఖిని
భక్తిపల్లవింపభట్టువొగడెనిట్లు
నూత్నదీక్షగరిమనుంకుఁజేసి ॥ ౩౮౮

శ్లో॥ మనసిజకుసుమాస్త్రాత్ మానినీదృష్టిపాతాత్
పశుగృహధనదారాపత్యసంసర్గదోషాత్
పరశివగురుసేవాప్రాప్తవిద్యాభిమానాత్
పటుతరభవపాశాత్ పాతునఃపార్వతీశః ॥ ౩౮౯

శా॥ మున్నాకన్నఁడుపండితుండెకవియేపూజావిధానంబునేఁ
గన్నాఁడేగురుసన్నిధిన్ జడులచీకాకేలచీ! కాకతాఁ
గన్నిచ్చెన్ గురుభక్తినంచుఁగృపతోఁగైవల్యమీయంగనే
నన్నీయన్ మఱియేమిసేయఁగలవో నాతండ్రియూహించితిన్
జెన్నాముక్తినిగూడఁగామమడఁతో శ్రీకాళహస్తీశ్వరా ॥

ఉ॥ నిత్యముసంధ్యలందురమణీయముగాఁగఁద్రిమూర్తులోకకృ-
త్యముసేయుచుండరమణీమణిసంతసమందునట్లుగా [ఢక్కా
సత్యముసీవునీపదముస్మృతిదేవికొసంగఁబూర్ణమా
నృత్యపురంగమిాభ్రమరనీరజరంగముచంద్రశేఖరా ॥ ౩౫౦

శ్లో॥ సదాత్వత్పాదాంభోరుహయుగగతాభక్తిరమలా
మమాభీష్టంసర్వంజననిసఫలంసత్యమకరోత్
మదోన్మత్తోzహంతేపదకథముపాసా మమ శివే
సుతత్త్వంహ్యాత్రైకోగుణఇతిమహానందభరితః ॥ ౩౫౧

క॥ దేవీంధ్యాత్వాకాళీం
భావాతీతాంచసకలభక్తాభయదామ్
జీవేశ్వరైక్యభావమ్
కైవల్యంభజతికోపిఘనగురుభక్త్యా ॥ ౩౫౨

క॥ శిశువులబలెఁజరియించెడు
పశువులకుంబతియెనీకుఁబతిలోకములకా
వశపఱిచెదునీమాయా
వశుఁడైనీయందునిలిచెబలమునబాలా॥ ౩౫౩

క॥ గంగాధరసంగంబున
గంగయొపార్వతియొసుఖముగాంచెదరౌరా
యంగనలిద్దఱుపోరఁగ
మంగళకరుఁడయ్యెమాకుమావరుఁడంబా ॥ ౩౫౪

క॥ కనిపర్వ్వమంగళయునన్
ఘననామముఁ దాల్చెనక్తిగంగయు వేవే
శశకాంబడుపాదముఁబ
ల్లైనుజిత్రమయూఁదువారిఠీవిమద్ధంబా ॥ ౩౫౫

క॥ హరిహరమూర్తిద్వయముఁ
బరమార్థపుదృష్టిఁజూడఁబరమాత్మయయుం
చరసియొకాఁబోలునటు కు
చరితలెగంగయుభవానిశంకరమూర్తుల్ ॥ ౩౫౬

క॥ ఏపద్యమందునైనన్
నీపదవర్ణనముఁజేయనిజముగనంబా
నీపాదపద్మసారమె
ప్రాపగుఁగఁద్యానిఁగొల్చుభక్తాళికిలన్ ॥ ౩౫౭

క॥ ఆసారమంచుఁదెలియక
మాసారమటన్ననోటిమాటలులోటే
వీసముఁదమ తెలివినినగు
నేపమయంబునకుఁదోఁచదెద్దియుబాలా ॥ ౩౫౮

క॥ పలికినదానినిఁబలుకుచుఁ
బలుకును వేఱొండుపలుకుభక్తులువాగడన్
పలుకులునీపదనీరజ
గళితసుధాధారలగుటఁగాదే దేవి ॥ ౩౫౯

క॥ కైలాసంబౌనిలయము
పాలించెడువేళజగముభక్షించెడువో(
గోలాహలముంజేసెడు
వేళన్ నీ(వెందునుందువేశివకాళీ ॥ ౩౬౦

క॥ లోకముకొలిమియయన(గా
లోకమునన్ జీవతతికిలోలతయేలా
తా(కిన(దెలియునువే(డిమి
నీకరుణకుమొఱ్ఱ(బెట్టనేర్చునుదేవీ ॥ ౩౬౧

క॥ పండితు(డగు(బామరు(డగు
మొండియగునువా(డెయుత్తముండగుధరలో(
బండున్ బచ్చిగనుండున్
జండీ నీపన్నుగడలజగములుమెల(గన్ ॥ ౩౬౨

క॥ స్మరణంబెంతయొనర్చిన
మరణముపర్యంతముండుమఱపుయిదానిన్
నరు(డెప్పుడుమఱవకయుహరి
చరణంబులుగొల్చెనేసద్గతి(బడయున్ ॥ ౩౬౩

క॥ చారునముంచినగరి(బెన్
నారంబుండియును(దెలియ(జాలదుగదయా
ధారుణి(జెడ(దిరుగుచుజడు(
డారామునితత్త్వమెఱు(గ(డరబోయటులే ॥ ౩౬౪

క॥ కరుణాకరశంకరనీ
చరణాబ్జమునజహరిసకలసన్నుతమునం బో
భరణముతదీయసేవా
చరణముకరణమువిముక్తిసంపదవడయన్ ॥ ౩౬౫

క॥ బంధురవాగ్ఝరినీపద
బంధమునన్ జిక్కుకొనమిఁ బ్రమత్తుఁడౌ రా
యంధత్వముఁగనెమత్తత
సంధతకున్ మూకతయదియాపాపఫలముగన్ ॥ ౩౬౬

క॥ పదములుగాంచకమూర్ఖై
పదములుగాంచుటకుఁగనులు బాగుగఁదెలుపన్
ముదముడిగియుంతయున్ద్వ
త్పదముసఁగనిక నెనుబరమపదమునుదం బో ॥ ౩౬౭

క॥ దేవీస్తవరాజమువిని
జీవుండిలభయముదక్కిసిద్ధముతుదకున్
నీవాడఁజేరగలఁడౌ
నీవాఁడభవమువాడనిజముగ సంబో ॥ ౩౬౮

క॥ నీపదహంసకనాదం
బాపట్టికిజోలగాఁగహంసంబైతో
రూపరులగువనితలఁగని
చేపట్టఁడుముక్తికాంతఁజేరెడుకోర్కెన్ ॥ ౩౬౯

క॥ తనువున్ మనువున్ నమ్మించు
మనమునఁ జిత్రించువిధుల మనుజుఁడు ధరలోఁ
దనకుందాఁ దోఁచమిచే
ఘనుఁడగు నీబలము గలుగుకతన మదంబా॥ ౩ ౦

క॥ అన్నియుసాధనములనఁగఁ
గన్నమ్మా! దేనికన్నఁ గరుణఁ దెలిపెనీ
యున్నది లేకున్నదియను
కొన్నదిసున్నయని యాత్మఁ గొల్చెదు కొఱకే॥ ౩౨౧

క॥ దెబ్బలుపడుటకు భేదం
బబ్బదు కొట్టుటకు భేదమబ్బదె ధరలో
నబ్బునె శమదమములు దా
నబ్బక యైక్యంపు జ్ఞానమది జగదంబా॥ ౩౨౨

క॥ మూర్తిత్రయముగతిబుధులు
కీర్తించుట నెపుడు నిన్నుఁ గేవల మార్యా
వర్తము శివశక్త్యాత్మక
మూర్తి నివారకము నయ్యెనంబా శక్తిన్॥ ౩౨౩

క॥ బాలా! లోకముతోనా
కేలా సద్గురుని పదము లేదలో నిలుపన్
మేలో దేహాంతము నే
లేలెమ్మను కాననములు లేపా మనఁగన్॥ ౩౨౪

క॥ సాంబోక్తరీతిఁగోమరుఁడు
హ్లీంబగళాయైనమయనియెప్పుడుజపియిం
పంబలముకల్గితారకు
నింబలములతోడఁగూల్చెనీకృపగాదే॥ ౩౭౫

క॥ అంధుండై లోకంబున
గ్రంధిన్ విడిపించుగురునిఁగానక తానే
గ్రంధంబులసేవించుచు
బంధముకల్పించుకొనునుభళిరేబగళా॥ ౩౭౬

క॥ లోకోపకారమగునఁట
నాకైనే మొఱఁగుచుంటనాప్రీతికినై
నీకొఱకై నీవేయిటు
చేకొనిబల్కుదువనికనిశ్రేయంబుండున్॥ ౩౭౭

క॥ నీవుండుదేవళంబే
జీవుండోపద్మనేత్రచిత్సుఖపాత్రా
నీవిమలంబగుమూర్తిని
సేవింపఁగహేతువద్దిసిద్ధులకెదలోన్॥ ౩౭౮

క॥ చేసినదోసముమఱవం
జేసెదనికనైనభక్తిఁజేసెదయోగా
భ్యాసముఁజేసెదగురుకృప
నీసన్నిధిజపముసేయనిల్చెదబోలో॥ ౩౭౯

క॥ పదుగురునొక్కఁడునీమృదు
పదసేవంజేయుచుండభవదీయుండై
పదములమఱినినుఁదేల్చన్
గదయభవుండాత్మబోధఁగైవల్యమునన్ ॥ ౩౭౧

క॥ కనుదమ్మివిచ్చిచూచిన
ఘనశంకరమఘకరముసుఖంబుగసగమ
య్యునుగాంతిగల్గియుండుటఁ
గనినిన్ శంకరియయుందుఁగాజ్ఞానాంబా॥ ౩౭౨

క॥ తమమునమునిఁగిననావా
క్యములెట్లుప్రమాణమగునుగలదోలేదో
మమకారబీజమదినీ
విమలంబగుదృష్టిఁజూడవేజ్ఞానాంబ ॥ ౩౭౩

క॥ తపియించెదుననుఁజూచినఁ
గృపరాదాజ్ఞానముద్రకీలెఱిఁగింపన్
త్రిపురాసురసంహారిణి
జపియింతున్ నీదుమంత్రజాలముసతమున్ ॥ ౩౭౪

క॥ పలుకుటనవరసములొలుక
నలుకుటదేహంబుభక్తుఁడుత్సాహమునన్
జిలుకుటభవసాగరమున్
గలుగుటబోధంబునీదుకరుణన్గాదే॥ ౩౭౫

క॥ కన్నమ్మవుమముఁగరుణన్
గన్నమ్మవునమ్మతిమముఁగాంచుచులోనన్
విన్నపమాలించుటకై
యున్నమ్మవుచూడనీవయొకతవయమ్మా ॥ ౩౮౫

చ॥ మదనుడఁగెన్ వనుంబుడిగెమన్గురుసేవలఁబూర్వవాసనల్
వదలెనుశంకరంబగుచుభక్తిజనించెభవాబ్ధిదాఁటఁగా
ముదమునవిన్నుఁగాంచునుముముక్షువునాహృదయాబ్జమం
పదములనేభజించెదనపారకృపాకరదృష్టిఁజూడుమా ॥ [దునీ

క॥ శివశివశివయనసతతము
సివమెక్కనశిష్టజనులసేవించినచో
శివులగుదురుభువిజీవులు
శివశివశివభక్తిఁదిట్టిచెడుదురుగాదే ॥ ౩౮౬

క॥ శ్రీరామరామయనుచున్
నారాములభక్తిఁబల్కుసత్పురుషులని
త్యారాధనఁజేసినవాఁ
డారాముఁడుసాత్మతృప్తినారాకాకృ ॥ ౩౮౭

క॥ సోహంమంత్రార్థానుభ
వాహ్వాతతిమిరుఁడగుచుఁదనువారబ్ధంబున్
మోహమువిడిచిభజింపఁగ
సాహసమునవిన్నుఁజేరుసాధుశరణ్యా ॥ ౩౮౮

క॥ కొనియాఁడి శైవమిథునముఁ
దనయాత్రీ చక్రమునకుఁ దగురీతి నిన
ర్చనయొనరిచ్చి చనిమెనిరం
జనుఁడును బుద్ధిమతి వెంట సాఁగఁగఁ బురికిన్ ॥ ౩౯౦

గీ॥ చేరి యానందపురమును శీఘ్రగతిని
గనెను ధర్మును రావించి యవనిపతియు
మాత్యపదము భట్టునకిమ్ము మంత్రి! తపము
సేఁతదగు నీకుఁ గోరినరీతిఁ బూర్వ
మెన్నియో విధముల నాకు హితముగ ఆపి
శ్రమలఁ జెందితివిఁక నైన శాంతివలదె
మెద్దికోరవ నీనుంటె సిద్ధచరిత
వనమునందైన నానందవనమునందు
నైన ననుజయంతమందైన నాత్మశాంతి
కలుగు నన భట్టుఁ బిలిపించి గౌరవమున
ముద్ర నిచ్చెను సభలోన ముదముతోసు
దర్శనుండంత భట్టందిదాని భక్తిఁ
బ్రజకు నివ్విధిఁ దెల్పె విశ్వాసమెసఁగ ॥ ౩౯౧

సీ॥ గురుపాదపద్మంబుఁ గొల్చి మించినవాఁడు
గోవిందుపదభక్తిఁ గోరువాఁడు
దుష్టబుద్ధులకుఁ దాదూరమైయున్నాఁడు
శిష్టాళిసంగంబుఁ జేరువాఁడు

వేదశాస్త్రపురాణవిజ్ఞతగలవాఁడు
భక్తజనులబోధపఱచువాఁడు
మంత్రశాస్త్రంబందుమహిమగాంచినవాఁడు
నాశారహితుఁడుయోగీశుఁడరయ

ఆ. వె॥ విన్నవాఁడుమున్ను వేదాంతవాక్యముల్
కన్నవాఁడుసిద్ధిఁగన్నవాఁడు
భక్తవరులనెందుఁబాలించుచుండుని
రంజనుండుశత్రుభంజనుండు ॥ ౩౯౭

ఉ॥ కొందఱుయోగియండ్రుమఱికొందఱుభోగియటండ్రువారిలోఁ
గొందఱుయోగులుంటమఱికొందఱుభోగులునుంటఁదానువా
రందఱికన్నిరీతులుగనైకనిపించుటదానికేమివే
గందరియించునాధనముఁగాంచెనుమావరభక్తిఁదన్నుస
ద్బృందముమెచ్చముక్తికయిప్రీతినిఁబూనెనుజ్ఞానయోగమా
నందమునిచ్చునీమనుజనాథునిఁగొల్చినమీకుమేలగున్ ॥

క॥ హెచ్చగునీతనిబుద్ధిన్
విచ్చెన్హృదయాబ్జమందు వేడుకమీఱన్
జొచ్చెన్సద్గురువరుఁడట
నిచ్చెనతనిగుణముమెచ్చియిహపరసుఖముల్ ॥ ౩౯౮

క॥ వినుఁడీజననీజనకులు
వినయంబున వేదవేద్యు వేడుకఁగొలువన్

జననంబందినఘనుఁడఁట
కనుఁడీతనిఁబరమపదముఁగనుఁడీఘనుఁడీ ౩౯౫

ఆ. వె॥ ఫాలనేత్రుఁబోలుఁబద్మాక్షుఁబోలెను
నజునిఁబోలునితఁడుద్విజునిఁబోలు
శక్తియుక్తిభక్తిజపతపంబులయందు
రాజమాత్రుఁడెటునిరంజనుండు ॥ ౩౯౬

తే. గీ॥ తత్త్వమస్యాదిసద్వాక్యతత్త్వమెఱిఁగి
స్వస్వరూపానుసంధానసరణిఁదిరుగు
నితఁడుజీవాఖ్యఁబరగుటయెట్లుదగుని
రంజనుండునిజమ్ముగరాచతపసి ॥ ౩౯౭

సీ॥ ఆశ్రమంబులునాల్గునామ్నాయవిధిఁబ్రోవ
హంసయాచ్చటరాజహంసయిచట
ధర్మసూక్ష్మముస్థూలధర్మంబుఁగఱంగ
హంసయాచ్చటరాజహంసయిచట
మణికాంతిశ్రీశిరోమణికాంతియిటరాజ
హంసంబుదీపించుహంసయచటఁ
దంత్రశక్తిమహామంత్రశక్తినిరాజ
హంసయిచ్చటనిల్చుహంసయచటఁ

గీ॥ పంచుకొనినట్టులుండిరాయంచమాఱియుఁ
దత్తదుచితంబుఁగాఁగూర్పధర్మములొగి

నచటనిచటనురాజ్యమందంతినౌర
కర్మభూమినిబుట్టుజిజ్ఞాసువులకు ॥ ౩౯౮

సీ॥ శారదోపాస్తినిశారదాసూక్తిని
రాజహంసలకుసర్వత్రశాంతి
సింహాసనంబునసిద్ధాసనంబున
రాజహంసలకుసర్వత్రశాంతి
ముద్రాధికృతినిజముద్రాధికృతినిహా చా
రాజహంసలకుసర్వత్రశాంతి
అత్యంతసద్భక్తినానందమునివృత్తి
రాజహంసలకుసర్వత్రశాంతి
దానభోగంబులజ్ఞానయోగంబుల
రాజహంసలకుసర్వత్రశాంతి
ఆజ్ఞాన్నభుక్తిబ్రహ్మానందభుక్తిని
రాజహంసలకుసర్వత్రశాంతి
మనుభక్తిపరసోక్తిమనుశక్తిగురుసూక్తి
రాజహంసలకుసర్వత్రశాంతి
శేషాద్రిపతికృపశేషభూషణుకృప
రాజహంసలకుసర్వత్రశాంతి ॥

గీ॥ సాక్ష్యమునుసౌఖ్యమునులలిఁబొలుచుచుండు
ధరజయంతమ్మనునురాజధానిలోన
శారదాపీఠమునరాజచక్రమునకు
రాజయోగంబుజరగునిర్వక్రగతిని ॥ ౩౯౯

క॥ భయవిరహితపదవింగని
నయగతినిటుపలికెభట్టునలువురువాగడఁ
జయముంగూర్చుచునృపతికి
జయంతమునుబ్రజనునించెశాంతిఁబ్రీశా ॥ ౪౦౦

శ్లో॥ ఆనందరూపాయ మహేశ్వరాయ
వేదాంతవేద్యాయ పరాత్పరాయ
భోగీంద్రతల్పాయ సురార్చితాయ
శ్రీవేంకటేశాయనమశ్శివాయ ॥ ౪౦౧

క॥ సత్క్రియచేయఁగలేకుఁజ
మత్కృతినిన్నెపుడునేనుమహాసీయులతో
మత్కృతినారాధించెదఁ
ద్వత్కృపకుఁసాక్ష్యమిదియెతథ్యముశ్రీశా ॥ ౪౦౨

క॥ శ్రీశావిశ్వేశమహే
శాశేషాచలనివాసనాథుసుపోషా
ఆశీర్వదించిభవజల
రాశిఁదాటింపుదాసురాలినిగృపతోఁ ॥ ౪౦౩

క॥ కనకముపశ్చిమముఖమై
కనియెఁలోహంపువార్తకనకాంబరయా
కనకంబార్యోక్తులచే
ఘనతేజఃపుంజమాటఁగనికసెశాంతిఁ ॥ ౪౦౪

క॥ కనకాంబరనీపదముల
ననిశము సేవింపఁదృప్తినందుట నెట్టుఁబో
కనిలిచియుండెనుగదయి
మ్మనమెంతయుఁబూర్వపుణ్యమహిమ౯ గాంతి౯ ॥ ౪౦౧

క॥ వందనమో జగదీశా
వందనము ముకుందభక్తవరదా శుభదా
వందనమో శ్రీశాన్సి
కుందనయాను నన్నేలుకో పరమేశా ॥ ౪౦౨

గీ॥ ముక్తికల్యాణమంటపమున వసించు
రామచంద్రుండు తోడుగారాఁగ జీవ
యాత్ర సల్పెద మెట్లొ సచ్ఛాత్రవరుల
మమ్మునతఁడై యొనర్చనిజమ్ము సుమ్ము ౪౦౩

క॥ పరమార్థైకపరాయణ
వరభక్తవ్రాతసర్వవస్తుసమేతా
మురళీధర ముక్తిప్రద
విరజావరతీర్థపాద వేంకటనాథా ॥ ౪౦౪

ఆ. వె॥ సకలచక్రమందు సకలచక్రమునందు
మంత్రమందు రాజతంత్రమందుఁ
గలిని ముక్తి శక్తి కళయుఁ గాంతియునుంట
శ్రీకృపావశమున మాకు శాంతి ॥ ౪౦౫

క॥ భద్రముభద్రార్థులకుఁ
ముద్రాధరులకును యోగిపుంగవులకుఁ జి
న్ముద్రాధికారులకును సు
భద్రానుజపాదపద్మబంభరవృత్తిన్ ॥ ౪౧౦

ఆ. వె॥ పరమహంసవేద్యపదహంసకోజ్జ్వల
హంసయానరాజహంసయాన
నలినభవునికొమ్మ నారాయణునికోడ
లమ్మలోకమునకు నాత్మమాకు ॥ ౪౧౧

క॥ తనతల్లిఁ జేరి స్తన్యం
బనుకూలతఁ ద్రాగువేళ నటునిటు నిజవా
హనమరుగకుండఁ జల్లఁగఁ
గనుగణపతి మమ్ముఁ గృపను గను జగదంబా ॥ ౪౧౨

క॥ నిజధర్మాచరణంబున
గజవరదుఁ గొల్చి నిత్యకళ్యాణంబుల్
భజియించుపథముఁ దెల్పెడి
నిజీవయాత్ర సుజనులకు నిశ్చలభక్తిన్ ॥ ౪౧౩

క॥ ఈమార్గము సూచించిన
శ్రీమంతుఁడు సద్గురుండు శ్రితజనరక్షా
కాముండాత్మారాముఁడు
నామది వసియించుఁ గాత నందాత్ముండై ॥ ౪

క॥ దీనిన్ వినిచినవ్రాసిన
జ్ఞానంబుదయించుజన్మకలుషముపాయున్
సానందంబగుపదమే
గానందగుభక్తకోటిగానముసేయన్ ॥ ౪౧౫

ఆ. వె॥ చెట్టుక్రిందపక్షిజీవుండు పైనున్న
పక్షి నాత్మఁజూడఁబైకి నెగురఁ
దథ్యమాత్మయొకఁడు తానునీడయటంచుఁ
దెల్పుజీవయాత్రకల్పనగము ॥ ౪౧౬

క॥ ధ్వనిసారమగుట దేనిని
వినిసాధులు మేనుమఱచివీఁకన్ దనతోఁ
గనిసారూప్యముతరియిం
త్రనిసామెతయట్టికృతినిహరియే ప్రోచున్ ॥ ౪౧౭

క॥ చండీముండితసాధుళి
ఖండిసుబోధితనయపదకాననచారా
ఖండమనస్సంతాపసు
దండితపామరజనౌఘదాహాంబుదమా ॥ ౪౧౮

మాలినీ॥ గరుడగమనసేవాకామసంలబ్ధయోగాత్
పరమగురుకటాక్షప్రాప్తసంబోధసారాత్
నిఖిలభువనశిక్షానిర్మలానందరక్షా
సకలసకలదోషాసంహారత్యేవముద్రా ॥ ౪౧౯

మాలిని॥ రజతగిరివిభుశ్శ్రీరాధికావల్లభేశ
స్వహృదయహృదయాబ్జాదిత్యభూతాంతరాత్మా
హిమగిరితనయాశ్లేషాత్మయోగాభియోగః
పరశివగురుమూర్తిః పాతునశ్చంద్రచూడః ॥ ౮౨౦

మాలిని॥ కరధృతమురళీసంభూషితాస్యంరమేశమ్
నిజభజనపరాణాంగోపగోపీకలాపమ్
మృదుమధురవచఃపీయూషదాతారమాప్తమ్
పరశివకవితోషంభావయేకృష్ణవేషమ్॥ ౮౨౧

శ్లో॥ మంగళం వేంకటేశాయ
కమలాంతరవాసినే
దేశికేంద్రతనూజాయ
రామభక్తాయమంగళమ్ ॥ ౮౨౨

గద్యము

ఇది శ్రీమదమృతానందనాథగురునాథబోధసు
ధాబ్ధికన్యాధవపదాబ్జసేవాలబ్ధమనీషాజని
తోభయభాషాకవితా భూషాలంకృత
కనకావిఖ్యాతజీవయాత్రాఖ్య మహా
కావ్యసంగ్రహంబునందుబూర్ణాధి
కారంబునుత్తృతీయోల్లాసము
సర్వముసంపూర్ణము
శ్రీరామ
ఓమితిశివమ్.

చెన్నపురి.
శ్రీహరి ముద్రాక్షరశాలా
ముద్రితము.